





వ్యక్తిత్వ వికాసం

సైకాలజీ,జ్ఞాపక,మానసిక శక్తి

బాడీ సైకాలజీ






సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
• Rashtrapati Bhavan • CMU-Books • Sanskrit • TTD,Tirupathi • Kerala Sahitya Akademi	• INSA	• Times of India • Indian Express • The Hindu • Deccan Herald • Eenadu • Vaartha	• Tamil Heritage Foundation • AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బాడీ



సైకాలజీ



కంఠంనేని రాధాకృష్ణమూర్తి

ఈ పుస్తకం రాయటానికి ఉపకరించిన గ్రంధాలు :

1. Manwatching
   - *Desmond Morris*

2. Bodywatching
   - *Desmond Morris*

3. The Naked Ape
   - *Desmond Morris*

4. Intimate Behaviour
   - *Desmond Morris*

5. Woman's Body
   - *Dr. Mirium Stoppard*

6. Eye to Eye
   - *Peter Marsh*

విషయసూచిక



1 మన దేహం

సృష్టిలోని జీవుల దేహాలన్నిటిలోకి మానవ దేహాన్ని మించిన విచిత్రమైనది మరొకటి లేదు. జంతువులన్నీ నాలుగు కాళ్ళ మీద నడిస్తే మనం రెండు కాళ్ళ మీద నడుస్తాము. జీవజాలపు దేహాలన్నిటిలోకి మనది అతి మృదువైన, సున్నితమైన శరీరం.

చిన్నపాటి ముల్లుకు కూడా మన శరీరం గాయపడుతుంది. ఆత్మ రక్షణార్థం మిగతా జంతువుల్లా మనకు కోరలు లేవు. పంజాలు లేవు. పొలుసులు లేవు. విషపూరిత గ్రంధులు లేవు. అయినా మనం మిగతా జంతువుల్నీ, జీవుల్నీ జయించి ఈ భూమండలాన్ని ఏలుతున్నాము. విచిత్రం కదూ?!

నాలుగు కాళ్ళ నడక నుంచి మనం రెండు కాళ్ళ నడకలోకి ఎలా వచ్చామన్నది చెప్పటం కొంచెం కష్టసాధ్యంగానే ఉంటుంది. ఎందుకంటే రెండు కాళ్ళ మీద కంటే నాలుగు కాళ్ళ మీద నడుస్తున్నప్పుడే శరీరం బ్యాలెన్సు సక్రమంగా ఉంటుంది. అలాగే రెండు కాళ్ళ మీధ కంటే నాలుగు కాళ్ళ మీద మనం రెట్టింపు వేగంతో నడవటం, పరుగెత్తటం కుదురుతుంది.


ఇందుకు ఉదాహరణ - మనకంటే జంతువులు వేగంగా పరుగెత్తటం! మరి అంతటి అసౌకర్యవంతమైన రెండు కాళ్ళ మీద నడకకు మనం ఎలా వచ్చాము? ఎందుకు వచ్చాము??

రెండు కాళ్ళ మీద నడక అలవడటానికి సంబంధించి రెండు మూడు రకాల సిద్ధాంతాలు చెప్పబడుతున్నాయి. వాటిలో ఒకటి -

ఆదిమ మానవుడు అడవిలో పళ్ళు, ఫలాలు, దుంపలు ఏరుకునే స్థితి నుంచి మైదాన ప్రాంతంలో వేట ద్వారా ఆహారాన్ని సంపాదించుకునే స్థితికి వచ్చేసరికి మైదాన ప్రాంతంలో పొడుగాటి దుబ్బు, రెల్లు పైగా

దూరానికి చూడటం కోసం వెనకకాళ్ళ మీద లేచి నిలబడాల్సి వచ్చింది అలా వెనక కాళ్ళ మీద మాటిమాటికీ లేచి చూడాల్సి వచ్చిన అవసరమే అతడికి క్రమక్రమాన వెనక కాళ్ళ మీద, అంటే రెండు కాళ్ళ మీద నడిచే అలవాటును సంతరించి పెట్టింది.

రెండో సిద్ధాంతం ప్రకారం మానవుడు ఏరోజు ఆహారాన్ని ఆరోజు సంపాదించుకోవటం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆహారాన్ని నిలవచేసుకునే తెలివిని సంతరించుకునే నాటికి అతనికి ఒకచోట నిలవ చేసుకోవటం కోసం పెద్ద పెద్ద బరువైన ఆహారాల్ని దూరాల్నించి మోయాల్సి వచ్చింది. అందుకోసం అతను ముందు కాళ్ళను చేతుల కింద ఉపయోగించుతూ వెనకకాళ్ళ మీద నడవటాన్ని అలవాటు చేసుకున్నాడు. అదే నేటి మన రెండు కాళ్ళ నడక!



ఏ సిద్ధాంతం కరెక్టు అయినాగాని మొత్తం మీద అతను నాలుగు కాళ్ళ నడక నుంచి రెండు కాళ్ళ నడకలోకి వచ్చాడు! ఫలితంగా అతని శరీరపు రూపురేఖల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. అవేమిటంటే :

- నాలుగు కాళ్ళ మీద ఉన్నప్పుడు నేలకు సమాంతరంగా ఉన్న వీపు కాస్తా రెండు కాళ్ళ నడకకు వచ్చేసరికి నిటారుగా అయింది.
- అంతకు మునుపు వొంటి నిండా ఉన్న వెంట్రుకలు పోయి చర్మం అనేక భాగాలలో నునుపుగా అయింది.
- ముందు కాళ్ళు చేతుల కిందికి మారాయి.
- Flatగా ఉన్న ముందు పాదాలు వస్తువుల్ని పట్టుకోవటానికి వీలుగా అరిచేతులయ్యాయి.

మానవ దేహపు విశ్లేషణ

ఇలా మానవ రూపం కింద రూపుదిద్దుకున్న దేహంలో ఏమేమి అవయవాలు ఎంతెంత పరిమాణంతో ఉన్నాయో తెలుసా?

మానవ దేహం మొత్తంలో :

- 208 ఎముకలున్నాయి. వాటి బరువు సుమారున 20 పౌన్లు
- 600 కండరాలున్నాయి. శరీరం బరువులో వాటి మొత్తం బరువు సుమారున 35 నుంచి 45 శాతం


మధ్య ఉంటుంది

❑ శరీరం మొత్తంలో సుమారున 5 నుంచి 6.8 లీటర్ల దాకా రక్తం ప్రవహిస్తుంటుంది. ఈ రక్తం మొత్తాన్నీ నిరంతరంగా శుద్ధి చేస్తుండే గుండె తన జీవిత కాలంలో చేసే పని ఒక టన్ను బరువును 150 మైళ్ళ ఎత్తుకు ఎత్తినంత ఉంటుందంటే అతిశయోక్తి కాదు.

❑ చిన్నపిల్లల ఆట బొమ్మంత సైజున ఉండే మన మెదడు అతి పెద్ద కంప్యూటర్ చేసే పనిని అవలీలగా చేస్తూ తనను తాను ప్రోగ్రాం చేసుకుంటూ శరీరంలోని నరాల వ్యవస్థనంతటినీ పని చేయించుతుంటుంది.

❑ మన ఊపిరితిత్తులు రోజుకు 500 ఘనపుటడుగుల గాలిని హ్యాండిల్ చేస్తుంటాయి. అంటే అంతటి గాలిని అవి రోజూ లోపలికి పీల్చుకుంటూ బయటికి వదులుతుంటాయి.

❑25 అడుగుల పొడవుండే మన ఆహార నాళాల వ్యవస్థ జీవితకాలం మొత్తంలోనూ సుమారున 50 టన్నుల ఆహారాన్ని శరీరానికవసరమయ్యే శక్తి కింద మారుస్తుంటుంది.



అతి పొట్టి స్త్రీ

❑కిడ్నీలు రోజుకు 45 గ్యాలన్ల నీటిని ఫిల్టర్ చేస్తుంటాయి.

❑మన శరీరం పైభాగాన ఉండే చర్మం 17 చదరపుటడుగుల వైశాల్యం కలిగి ఉండి ఒక డాక్టరు చెప్పినట్లుగా ''రక్తాన్ని శరీరం లోపలా వర్షాన్ని శరీరం బయటా ఉండేట్లు చూస్తుంటుంది''.

❑ఉఛ్వాస నిశ్వాసలతో సజీవంగా ఉన్న మన ఈ దేహం ఎంత సంక్లిష్టమైనదో అంతటి సున్నితమైనది కూడా.

మానవ రూపంలో ఉన్న ఈ జంతువు కాలక్రమంలో భాషను నేర్చింది.

కళలను కనిపెట్టింది. సైన్సును ఆపోసన పట్టింది. క్రీడలలో ప్రావీణ్యాన్ని సంపాదించింది. రాజకీయాలు, మతం, శిల్పాలు, కళలు మొదలైన అన్నిటినీ నేర్చుకుని ప్రపంచాన్ని జయించింది. అదే సమయంలో తనను తాను నాశనం చేసుకోవటమూ మొదలెట్టింది....

మూడు అంకాల డ్రామా

మన దేహపు జీవితం మూడు అంకాల డ్రామాగా ఉంటుంది.... ఈ ముందు కనిపిస్తున్న నాలుగు చుక్కలలో ఒక చుక్క అంత బుల్లి సైజులో ఉండే తల్లి అండం నుంచి ప్రారంభమవుతుంది దీని జీవితం. ఈ అండం తనను సస్యవంతంచేసే Zygote అనబడే పురుష వీర్యంలోని కణంకంటే 2000 రెట్లు పెద్దగా ఉంటుంది.

Zygote సంయోగంతో సస్యవంతమైన అండం ఎదుగుతూ వివిధ అవయవాల కింద రూపుదిద్దుకుంటూ 266 రోజులు గడిచేసరికి తల్లిగర్భం నుంచి బయటపడి రెండవ అంకాన్ని ప్రారంభించటానికి సిద్ధమవుతుంది.

తల్లిగర్భం నుంచి బయటపడ్డ పాపాయి 25 సంవత్సరాలు గడిచేసరికి శారీరకంగా పూర్తి పరిపక్వతను చెంది మరో 10-15 సంవత్సరాలకు మానసిక పరిపక్వతను సంపాదించుకుంటుంది .

మూడవ అంకం ప్రారంభం కాబోయే లోపు ఇంటర్వెల్‌లో (40వ యేడు ఆ ప్రాంతాల) శరీరం మధ్య వయసు సంక్లిష్టతలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మధ్య వయసు ముగిసే సమయానికి మూడో అంకంగా వృద్ధాప్యం మొదలవుతుంది.

ఏ రకమైన జబ్బులూ యాక్సిడెంట్లు లాంటివి ఎదురు కాకపోతే వృద్ధాప్యం మరో 30-40 ఏళ్ళపాటు ఉంటుంది. వృద్ధాప్యం పొడుగుతా శరీరం వొడిలిపోతూ



క్రుంగిపోతూ వొకటొకటిగా శరీరంలోని శక్తుల్ని కోల్పోతుంటుంది. ఇదంతా క్షీణదశ...

తల్లిగర్భం నుంచి బయట పడ్డ సమయానికి మానవ శరీరం 19 నుంచి 21 అంగుళాల పొడవుతోనూ 6 నుంచి 8 పౌన్ల బరువుతోనూ ఉంటుంది. యుక్త వయస్సు వచ్చేసరికి ఈ బరువు టూకీన 20 రెట్లు పెరుగుతుంది

5 సంవత్సరాలు వచ్చేసరికి పిల్లవాడు 43 అంగుళాల పొడవు దాదాపు 41 పౌన్ల బరువుకు చేరుకుంటాడు. అప్పటికి సుమారుగ 2000 పదాల దాక పలికే స్థాయికి వస్తాడు. అక్కడి నుంచీ స్కూలు మొదలు -

18 సంవత్సరాలు వచ్చేసరికి మగపిల్లలూ, ఆడపిల్లలూ తమతమ గరిష్టస్థాయి ఎత్తు, బరువులకు చేరుకుంటారు.

25 సంవత్సరాలు వచ్చేసరికి మనిషిలో శారీరక ఎదుగుదల ఆగిపోతుంది ఎముకలూ కండరాలూ పూర్తి పటిష్ట స్థాయికి చేరుకుంటాయి. అయితే బుద్ధికి సంబంధించిన శక్తియుక్తులు మాత్రం ఇంకా అభివృద్ధి చెందుతూనే ఉంటాయి.

34-40 సంవత్సరాలు వచ్చేసరికి సృజనాత్మకతా, కొత్తకొత్త విషయాలను కనిపెట్టగలిగే శక్తీ గరిష్టస్థాయికి చేరుకుంటాయి.

50వ సంవత్సరం వచ్చేసరికి పురుష హార్మోనుల ఉత్పత్తి తగ్గిపోవటం మొదలయి సెక్సు కలాపాల సంఖ్య యవ్వనం నాటి కంటే సగానికి సగం తగ్గిపోతాయి. స్త్రీలలో అండోత్పత్తి ఆగిపోయి మెనోపాజ్,అంటే ముట్లుడగటం మొదలవుతుంది.

80వ సంవత్సరం వచ్చేసరికి ఇంకా బతికి ఉంటే అయా స్త్రీ పురుషులలోని ఎముకలు పెళుసుబారి చిన్న చిన్న దెబ్బలకే విరిగిపోవటానికి సిద్ధంగా ఉంటాయి. చర్మంలో సాగే గుణం పోతుంది. చాలా మందిలో తాత్కాలిక జ్ఞాపకం (Short term Memory) క్షీణించుతుంది. అయితే కొందరు మేధావులలో ఇది నూరవయేటి నాటికి కూడా నిలిచి ఉండటం కద్దు. అక్కడక్కడా ఒకళ్ళూ అరా 120 ఏళ్ళు దాకా బతికిన వాళ్ళు కూడా లేకపోలేదు. జపానులోని ఇజుమి అనే వ్యక్తి అలాంటివాళ్ళలో ఒకడు. 1985 జూన్‌లో అతను తన 120వ పుట్టిన రోజు పండగను జరుపుకున్నాడు. ఆ తర్వాత అతను మరింకెన్నేళ్ళు బతికి ఉన్నాడో మాత్రం తెలియదు.

ఎత్తు, బరువు

మనుషుల శరీరాలన్నీ ప్రాథమికంగా ఒకే రకంగా ఉన్నా మనిషినుంచి మనిషికీ ఒక జాతి నుంచి మరో జాతికీ మధ్య మనుషుల ఎత్తుల్లో తేడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

అమెరికాలోని అతి పొడుగరి ఒకతను ప్రపంచంలోని పురుషులందరిలోకీ ఎతైనవాడుగా నమోదు కాబడ్డాడు. 8 అడుగుల 11 అంగుళాలు అతని ఎత్తు. 8 అడుగుల 1 అంగుళం ఎత్తుగల చైనాలోని ఒక స్త్రీ ప్రపంచంలోని స్త్రీలందరిలోకీ పొడుగరిగా నమోదు కాబడింది.

హాలెండ్‌లోని 23.2 అంగుళాల ఎత్తున్న స్త్రీ ప్రపంచంలో కెల్లా అతి పొట్టి స్త్రీగా నమోదు అయింది. ..


వీటిని బట్టి తేలేది ఏమిటంటే మనుషులలోని అతి పొడుగైన వ్యక్తి మనుషులలోని అతి పొట్టి వ్యక్తికంటే నాలుగింతలకంటే పైనే ఉంటాడన్నమాట!

ఇక బరువు సంగతి చూసినప్పుడు మరింత అసాధారణమైన తేడా కనిపిస్తుంది. మనుషులందరిలోకీ అతి బరువాటి వ్యక్తి అమెరికాలో ఉన్నాడు. అతని బరువు 1400 పౌన్లుగా లెక్కకట్టబడింది. 'లెక్క కట్టబడింది' అని ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే అంతటి మహాకాయుడిని కరెక్టుగా తూకం వేయటానికే కుదరలేదట. అతి తక్కువ బరువు కల స్త్రీని మెక్సికోలో కనుగొన్నారు. 17 సంవత్సరాల వయస్సులో ఆమె 4.7 పౌన్ల బరువు మాత్రమే ఉన్నదట.

దీనిని బట్టి ప్రపంచంలోని అతి బరువైన వ్యక్తి అతి తేలికపాటి వ్యక్తికంటే 300 రెట్లపైనే ఉంటున్నాడని తెలుతోంది కదూ?! సృష్టిలోని మరే జాతి జీవులలోనూ ఎత్తు, బరువులలో ఇంతటి వైరుధ్యం కనిపించదు. ఏ స్వల్పంగానో ఉంటుంది తప్ప!

అలాంటి ఆశ్చర్యదాయకమైన వైవిధ్య భరితమైన మానవదేహం గురించి, వివిధ Situationsలో దాని ప్రతి స్పందన, ప్రవర్తనల గురించి తెలుసుకోవాలనిపించటం ఎవరికైనా సహజం అవునా?!

అదే 'బాడీ సైకాలజీ'!



చక్కిలిగింతకు అందరూ ఒకే విధంగా స్పందించరు. కొందరికి ఎన్ని గిలిగింతలు పెట్టినా నవ్వురాదు. కొందరికి కొద్దిపాటి గిలిగింతలు పెడితే చాలు ఉలికులికి పడుతూ ఎగిరెగిరి పడుతూ కిలకిలా కేరింతలు కొడతారు ఎక్కువ మంది ఈ రెండో బాపతు వాళ్ళే అయి వుండటం సహజం.



చంకలలోనూ, పొట్టపక్కల, అరికాళ్ళ మీదా గిలిగింతలకు సంబంధించిన Sensitive Spots వుంటాయి.

మనకు మనం చక్కిలిగింత పెట్టుకోలేమెందుకని?

అయితే ఎంత సెన్సిటివ్‌గా వుండే వాళ్ళకు కూడా తమకు తాము గిలిగింతలు పెట్టకోబోతే నవ్వురాదు. అందుకు కారణం వాళ్ళకు మెదడు ముందుగానే శరీరానికి గిలిగింతలకు సంబంధించిన వార్నింగ్ సిగ్నల్స్‌ని పంపటం!

మీకు మీరు గిలిగింత పెట్టుకోవటానికి అరికాలు మీద చేతిని వుంచబోయే సరికి మీ మెదడుకు ముందుగానే ఆ సిగ్నల్ అందిపోయి అరికాలు మీద మీ చేయి తాకినా [illegible] గిలిగింతగా కంటే ఒక స్పర్శగా జ్ఞానాన్ని రిజిస్టర్ చేసుకుంటుంది. ఇంక మీకు [illegible] బొంద!!

అదే వేరే వ్యక్తి వేళ్ళు మీ పాదాన్ని తాకినప్పుడు ఆ సంగతి ముందుగా తెలియదు కాబట్టి దానిని గిలిగింతగా రిసీవ్ చేసుకుంటుంది మీ మెదడు!

మరో మాటలో చెప్పాలంటే మీ మెదడుకు ముందుగా తెలియకుండా వుంటేనే అకస్మాత్ స్పర్శను అది గిలిగింతగా స్వీకరిస్తుంది.


మరి గిలిగింత సమయంలో మనం నవ్వుతామెందుకని??

ఇందుకొక ఉదాహరణను తీసుకోవచ్చు :

ఒక పిల్లవాడికి మీరు చక్కిలిగింత పెట్టారనుకోండి. నిజానికి చక్కిలిగింత దాడి చేయటం (Attack) లాంటిది. మీరు చేస్తున్న దాడి పరాచికానికి సంబంధించినది అనుకున్నా కూడా పిల్లవాడు తనపాదాన్ని, శరీరాన్ని వెనక్కు లాక్కుంటూ తప్పించుకో జూస్తాడు. పరాచికంతో కూడుకున్న దాడి అయినా దానిని తప్పించుకునే ప్రయత్నంలో పిల్లవాడి శరీరంలో కొంత టెన్షన్ Build-up అవుతుంది. ఆ టెన్షన్‌ని కిలకిలా నవ్వుల రూపంలో బయటికి రిలీజ్ చేసుకుని అతని శరీరం రిలీఫ్ చెందుతుంది. చక్కిలిగింత సమయంలో మనం నవ్వటానికి కారణం కూడా అదే. శరీరంలో ఏర్పడ్డ టెన్షన్‌ని రిలీజ్ చేసుకోవటం!

మనకు మనం చక్కిలిగింత పెట్టుకున్నప్పుడు శరీరంలో టెన్షన్ అంటూ ఏర్పడదు కాబట్టి మనకు నవ్వాల్సిన అవసరం వుండదు. అందుకే మనం నవ్వము!!





2 తల వెంట్రుకలు

మన శరీరంలో బాహ్యానికి కనిపించే అవయవాలన్నింటిలోకీ విచిత్రమైనవి తలవెంట్రుకలు! సృష్టిలో మరే ఇతర జీవికి మనకున్నట్లుగా తల మీద ఇంత పొడుగాటి వెంట్రుకలు లేవు. మన పూర్వీకుడైన ఆదిమ మానవుడికి కేశాలంకరణ కోసం ఇప్పుడు మనకున్నట్లుగా దువ్వెనలు, బ్రష్‌లు, కత్తెరలు లాంటివి ఉండేవి కావు.

మానవ పరిణామంలోకి మార్పు చెందిన తర్వాత దాదాపు పది లక్షల సంవత్సరాల దాకా అతను వొంటిమీద బట్టనేది లేకుండా మిగతా జంతువుల్లాగా నగ్నంగానే తిరిగాడు. అప్పట్లో అతనికి శరీరం నిండా దట్టంగా వెంట్రుకలు ఉండేవి. కాలక్రమేణా అవి కాస్త రాలిపోయి అతని చర్మం మృదువుగా తయారయింది.

ఒక్క తలమీది వెంట్రుకలు తప్ప!

వొత్తుగా, పొడుగ్గా, మిగతా జీవులకు భిన్నంగా....

తలమీది వెంట్రుకలు మనిషిని మిగతా జీవుల్నుంచి వేరుచేసి 'వీడు మనిషి' అని చెప్పటానికి సూచనగా ఉండేవి. మరోరకంగా చెప్పాలంటే మానవజాతికి కేతనం లాంటివి తల వెంట్రుకలు!

పురుషులకు పొట్టిగా స్త్రీలకు పొడుగ్గా

మానవుడు అభివృద్ధి చెందుతూ సంస్కృతి, సంస్కారాలను అలవర్చుకునే దశకు వచ్చేసరికి అతని తలమీద వెంట్రుకలలో కూడా మార్పు చోటు చేసుకుంది దుస్తుల్ని ధరించి అతను అలంకరణను అలవర్చుకునే నాటికి స్త్రీల వెంట్రుకలు పొడవుగానూ పురుషుల వెంట్రుకలు పొట్టిగానూ ఉండటం ఫ్యాషన్ అయ్యింది. మీరు ఏ దేశానికయినా వెళ్ళండి. ఏ సమాజాన్నయినా చూడండి, స్త్రీల వెంట్రుకలు

పొడవుగా పురుషుల వెంట్రుకలు పొట్టిగా తప్ప మరో రకంగా కనిపించవు.

శరీర ధర్మరీత్యా వెంట్రుకల పెరుగుదల స్త్రీ,పురుషులిరువురిలోనూ ఒకే రకంగా ఉంటుంది స్త్రీకి పొడవుగా పురుషుడికి పొట్టిగా ఉండటమనేది కేవలం ఫ్యాషన్ తప్ప ప్రకృతిపరమైనది కాదు వెంట్రుకలనేవి నేడు సమాజంలో `Gender Signals' కింద, స్త్రీ పురుష లక్షణాలకు సూచకంగా ఉపయోగపడుతున్నాయి.

వెంట్రుకల్ని మనం కత్తిరించుకుంటాము షేవ్ చేయించుకుంటాము. ట్రిమ్ చేయించు కుంటాము. రంగు వేయిం చుకుంటాము. తలపాగా చుడతాము. టోపీ ధరిస్తాము. స్త్రీలయితే మెలితిప్పి జడలు వేసుకుం టారు. సిగ చుడతారు. పూలు పెట్టుకుంటారు .

ఈ రకంగా పురుషుడుగానీ స్త్రీగానీ తల వెంట్రుకలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చి అలంకరణ చేసుకుంటారు. అందాన్ని ఇనుమడింప జేసుకునే ప్రయత్నంలో ఆధునిక మానవుడికి తల వెంట్రుకలు ముఖ్యసాధనంగా ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు.

ఇంత ప్రాధాన్యత కలిగిన వెంట్రుకలు శరీర ధర్మరీత్యా ఎలా ఉంటాయో పరిశీలించితే :

తల మీద లక్ష వెంట్రుకలు

ప్రతి మనిషి తలమీదా సుమారున లక్ష వెంట్రుకలు ఉంటాయి. ఏ కారణంవల్లో తెలియదుగాని వెంట్రుకల సంఖ్య ఆయా వ్యక్తుల వొంటి రంగును బట్టి మారుతుంటుంది. తెల్లగా ఉండేవాళ్ళ తలమీద నల్లగా ఉండేవాళ్ళ నెత్తిమీద కంటే ఎక్కువ వెంట్రుకలుంటాయి. బంగారు రంగు జుత్తు కలవాళ్ళకు తలమీద 1,40,000 వెంట్రుకలుంటే గోధుమ రంగు వెంట్రుకల వాళ్ళకు 1,08,000 ఉంటాయి. ఎర్రటి వెంట్రుకల వాళ్ళకు 90,000 దాకా ఉండవచ్చు.

మన తలమీద ప్రతి వెంట్రుకా ఫాలిసిల్ Follicle అనబడే చర్మపు సంచిలోంచి పుట్టుకు వస్తుంది ఆ సంచి అడుగున పాపిలా (Popilla) అనబడే కుదురు ఉంటుంది. అనేకానేక రక్తనాళాల ద్వారా ఈ కుదురుకు వెంట్రుక తయారీకి అవసరమైన ముడిపదార్థాలు సరఫరా చేయబడతాయి. అవి అక్కడ కేశకణాల కింద మార్చబడతాయి. ఈ కేశ కణజాలం కుదురు నుంచి పాత కణాన్ని నెడుతూ పైకి పొడుచుకురావడం ప్రారంభిస్తాయి. చర్మం కింద ఉండే కుదురులోంచి పొడుచుకు వచ్చే ఈ కణజాలం చర్మపు సంచిలోంచి బయటికి వచ్చేసరికి గట్టిపడుతుంది. మనకు బయటికి కనిపించే వెంట్రుక ఇదే. **ఈ వెంట్రుక రోజుకు మిల్లీమీటరులో మూడోవంతు చొప్పున పెరుగుతుంది.**

వెంట్రుక జీవితకాలం ఆరేళ్ళు

ఏ వ్యక్తికి కానీ ఒక వెంట్రుక జీవనకాలం 6 సంవత్సరాలు. అంటే మంచి ఆరోగ్యంగా ఉన్న యువకుడి వెంట్రుకను కత్తిరించకుండా అలా ఉంచేసితే

రాలిపోబోయే సమయానికి అది 42 అంగుళాల పొడుగు ఉంటుందన్న మాట దీని అర్థం ఉంగరాలు తిరగని సాఫీ వెంట్రుకలు కల యువతీ యువకుల తల వెంట్రుకలను కత్తిరించకుండా అలా వదిలేస్తే అవి వాళ్ళ వీపు వెనుక మోకాళ్ళ దాకా వస్తాయని చెప్పుకోవచ్చు. అదిమ మానవుడి దశలో వున్న పూర్వీకులు వీపు వెనుక ఇంత పొడుగాటి వెంట్రుకలు వేలాడుతుండగా చెట్ల మధ్య నుంచి పరుగెడుతూ ఉంటే ఎలా ఉండేవాళ్ళో ఒక్కసారి ఊహించండి, ఎంత చిత్రమైన దృశ్యం కనిపిస్తుందో...

ఏ క్షణంలోగానీ ఏ వ్యక్తికయినాగానీ **తలమీద వెంట్రుకలలో 90 శాతం ఎదుగుతూ ఉంటే 10 శాతం ఎదుగుదల లేకుండా అలా పడి ఉంటాయి. ఈ ఎదుగుదల లేకుండా పడి ఉండటమనేది సుమారుగా 3 నెలల పాటు ఉండి ఆ తర్వాత ఆ వెంట్రుకలు రాలిపోతాయి.**


వెంట్రుక రాలిపోవటమంటే అది కుదురు [illegible] కుదురు నుంచి ఒక వెంట్రుక ఊడిపోగానే [illegible]

జరిగి అది మళ్ళీ మరో ఆరు సంవత్సరాలపాటు ఎదుగుతూ వస్తుంది. ఆ ఆరు సంవత్సరాలు కాగానే అంతకుముందు వెంట్రుకలాగే అది కూడా ఎదుగుదలను కోల్పోయి మూడునెలలపాటు నిశ్చేతనంగా ఉండి ఆతర్వాత రాలిపోతుంది

ప్రస్తుత మన ఆయుః ప్రమాణాన్ని బట్టి చెప్పాలంటే **ప్రతి వెంట్రుక కుదురునుంచీ 12 సార్లు వెంట్రుకలు మొలుస్తాయి.** కుదురు లోంచి

బట్టతల పురుషుడిలో సెక్సు ఎక్కువా?

ఆండ్రోజన్ అనబడే పురుష హార్మోన్ల అతి ఉత్పత్తి బట్టతలకు ముఖ్యకారణంగా చెప్పబడుతోంది బట్టతల చూడటానికి అందంగా ఉండదు నిజమేకాని సెక్సీగా కనిపింపచేస్తుందని ఎమాత్రం కొందరంటారు ఇందుకు ఉదాహరణకు అనుపమ్‌ఖేర్, అమ్రిష్‌పురి లాంటి నటుల్ని చూడవచ్చు



సెక్సు సామర్థ్యానికి, సెక్సు హార్మోనుల ఉత్పత్తికీ సంబంధం ఉంది. సెక్సు హార్మోనుల ఉత్పత్తికీ బట్టతలకూ సంబంధం ఉంది అంటే బట్టతలను సెక్సు సమృద్ధత్వానికి సూచనగా తీసుకోవచ్చా??

యవ్వనంలో ఉన్నవాళ్ళ విషయంలో దీనిని ఒప్పుకోవచ్చు! కాని వయస్సు పైబడి బట్టతల ఉన్న వాళ్ళ మాట?!

వయస్సు పైబడుతున్న కొద్దీ మనుషులలో సెక్సు వాంఛ తగ్గిపోతుంది వాళ్ళు బట్టతలవాళ్ళు కానీండి, ఒత్తు జుత్తువాళ్ళు కానీండిగాక. కాకపోతే వయస్సు పైబడుతున్న సమయంలో బహుశా బట్టతల వాళ్ళలో సెక్సు వాంఛ మిగతా వాళ్ళలోకంటే కాస్త నిదానంగా తగ్గవచ్చు.

మరొక విచిత్రమైన ప్రశ్న ...

లెక్క ప్రకారం వయస్సు పైబడ్డాక సెక్సు ఉత్పత్తి తగ్గిపోతుంది సెక్సు హార్మోనుల ఉత్పత్తి తగ్గిపోయింది కాబట్టి వాళ్ళ బట్టతలల మీద వెంట్రుకలు మొలవాలి కదా, మరి మొలవటం లేదెందుకని?

అంతకుముందు దాకా సెక్సు హార్మోన్ల ఉత్పత్తిలో నీరసంగా పడిఉన్న వెంట్రుకల కుదుళ్ళు బహుశా వృద్ధాప్యపు భారంలో మిగతా అవయవాల లాగే ఇంక పనిచేయలేని స్థితికి వచ్చి ఉండటం కారణం కావచ్చు!



వెంట్రుక నిరంతరాయంగా అలా పెరుగుతుంటూ పోతే [illegible]
అడుగుల పైచిలుకు పొడవు గల వెంట్రుకలు ఉంటాయి [illegible]
అరుదు. మన దేశానికి చెంది మద్రాసు పక్క నివసించే [illegible]
యోగికి ఇలా 26 అడుగుల పొడవుగల వెంట్రుకలు ఉండే [illegible]
తను శరీరానికి మించిన పొడవున్న వెంట్రుకలు [illegible]
లేకపోలేదు.

బట్టతలోపాఖ్యానం

వెంట్రుకలు పెరగటానికి విరుద్ధమైనది వెంట్రుకలు [illegible]
ఉన్న వెంట్రుకలు కాస్తా రాలిపోయి నిగనిగలాడే బట్టతల [illegible]

బాల్యంలో ఎవరికీ బట్టతల రాదు. యవ్వనం [illegible]
పురుష హార్మోనుల ఉత్పత్తి ఉధృతమై, ఆ సమయంలో [illegible]
వెంట్రుకల కుదుళ్ళను పనిచేయనీయకుండ స్తంభింపచేస్తుంది. [illegible]
నెత్తి పైభాగాన ఎక్కువగా జరుగుతుంది. నెత్తి పైభాగాన ఉండే [illegible]
మరో వెంట్రుకంటూ పెరగక ఆ భాగం ఇక నున్నగా తయారై [illegible]

బట్టతల కావటమనేది నిదానంగా జరిగే ప్రక్రియ. [illegible]
తప్పించుకోగలుగుతారు కాని ప్రపంచం మొత్తం మీద అయిదుగురు [illegible]
యవ్వనాంకుర దశ నుంచీ బట్టతలకు అంకురార్పణ జరుగుతుంది. [illegible]
నిదానంగా చాపకింద నీరులా అతనికి తెలియకుండా జరుగుతుంది. [illegible]
మందికి 30 ఏళ్ళ వయస్సు వచ్చేసరికి బట్టతల తయారైతే 60 [illegible]
యేళ్ళు వచ్చేసరికి బట్టతల కనిపిస్తుంది.

ఆడవారిలో బట్టతల కలవాళ్ళను మనం చూడలేము. కాని వాళ్ళలో చాలామందికి వయస్సు పైబడే సరికి వెంట్రుకలు పలచబడటం మాత్రం కనిపిస్తుంది.



బట్టతల రాకుండా నివారించ గలమా?

నివారించవచ్చు! అందుకు ఒకటే ఒక్క మార్గం ఉంది. యవ్వనాంకురం జరగబోయే సమయానికి సెక్సు హార్మోనులు ఉత్పత్తి కాకుండా అతడిని స్ట్రేట్ చేయటం! అంటే కొజ్జాగా మార్చటం!! దీనికి బుద్ధి, జ్ఞానం ఉన్న



వెంట్రుక శక్తి

ఆరోగ్యంగా ఉండే మనిషి తలవెంట్రుకల కుండే శక్తి చెప్పుకోదగ్గదే. అతడిని జుట్టు పట్టుకుని పైకి లేవనెత్తినా లేక ఈడ్చినా అవి తెగకుండా ఉండే అవకాశం వుంది. చైనా సర్కస్ క్రీడాకారులు కొందరు తల వెంట్రుకల ఆధారం మీద ఉయ్యాల లూగటంలో ప్రసిద్ధులు.

వెంట్రుకలకు సాగే గుణం కూడా ఉంది. తెగేదాకా వెంట్రుకను లాగితే అది *20* నుంచి *30* శాతం దాకా పొడవుకు సాగవచ్చు.



వాళ్ళెవరూ ఒప్పుకోరు. బట్టతలే నయమంటారు. అవునా....

కొజ్జాలలో బట్టతల కల వాళ్ళెవరూ కనిపించరు. ఒకరూ అరా ఎవరన్నా అలా కనిపించారంటే వాళ్ళు బాల్యంలో కాకుండా చాలా తర్వాత కొజ్జాలుగా మార్చబడిన వాళ్ళయి ఉంటారు. బట్టతల రాకుండా నివారించే మరో మార్గం కూడా ఉంది. వారసత్వంగా పూర్వీకులెవరూ బట్టతల లేనివాళ్ళ కుటుంబంలో జన్మించటం. ఇది మన చేతిలో లేని పని!

మనిషికీ జంతువుకీ తేడా

శత్రువులను చూసినప్పుడు కోపంతోగానీ భయంతోగానీ జంతువులకు

తలమీద వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి [illegible]
మెడమీద వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి [illegible]
వాటి శరీరం అసలు పరిమాణం కంటే పెద్దగా [illegible]
కలుగచేస్తుంది. ప్రకృతి వాటికి అమర్చిన సౌకర్యం ఇది

కాని మనిషికి అట్లా కాదు కోపం [illegible]
వెంట్రుకలు జంతువులకులా లేచి నిలబడవు [illegible]
వెంట్రుకలు పొడవుగానూ బరువుగానూ ఉండటం. [illegible]
ఎక్కడో ఎప్పుడో మనమీ శక్తిని కోల్పోయి ఉంటాము

మన సమీప బంధువులైన స్తన్యజీవులకీ మనకీ [illegible]
వాటిలా మనకు కూడా సెబాసియస్ గ్రంథులుంటాయి [illegible]
ఉండే ఈ చిన్న చిన్న గ్రంథులు సెబమ్ అని పిలువబడే [illegible]
చేస్తాయి వెంట్రుకలు మృదువుగా మెత్తగా ఉండటానికి [illegible]
గ్రంథులు అతిగా నూనె పదార్థాన్ని తయారుచేస్తే ఆ [illegible]
ఉంటాయి తక్కువగా తయారుచేస్తే పొడిగా [illegible] ఉంటాయి

వెంట్రుకలనంటిన దుమ్ము, మట్టిని వదిలించుకోవటానికి [illegible]
చేస్తుంటాము ఇది అవసరమే అయినా అతిగా తలస్నానాలు చేయటం మూలంగా వెంట్రుకలో ఉండే సెబమ్ పోయి నష్టం కలిగే అవకాశం ఉంది. అలాగే అసలు తల స్నానం చేయకపోవటం కూడా నష్టాన్నే కలుగచేస్తుంది.



మూడు రకాల వెంట్రుకలు

ప్రపంచవ్యాప్తంగా మూడు రకాల వెంట్రుకలు గుర్తించబడ్డాయి. ఉంగరాలు తిరిగి ఒత్తుగా గుబురుగా ఉండే

నీగ్రోల వెంట్రుకలు, పైకి కిందకి వంపులు తిరుగుతూ కెరటాల్లా ఉండే కకాసియన్ జాతివాళ్ళ వెంట్రుకలు, సాఫీగా ఉండే మంగోలియన్ల వెంట్రుకలు

వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ మూడు జాతి రకాల వెంట్రుకలూ ఏర్పడ్డాయన్న ఒక సిద్ధాంతం ఉంది. ఉదాహరణకు నీగ్రోలకు తలమీద పైకి ఒత్తుగా ఎత్తుగా ఉంటాయి వెంట్రుకలు. నీగ్రోలు మరీ ఉష్ణ దేశాలలో ఉంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. పైనుంచి పడే వేడిమి మాడు మీదకు చేరకుండా ఈ వెంట్రుకలు మధ్యలో అడ్డుకుంటాయి. అయితే చలి ప్రదేశాలలో ఉండే వాళ్ళకు కూడా చలి నుంచి రక్షించటానికి ఇలా వెంట్రుకలు ఉండాలి కదా? కాని ఉండటం లేదు... ఎందుకని?

దీనికొక కారణం ఉంది కకాసియన్లుగా పిలవబడే వారు రకరకాల వాతావరణ పరిస్థితులలో జీవిస్తున్నారు. మంచుగడ్డ కట్టే స్కాండినేవియా లాంటి దేశాల నుంచి వేడి విపరీతంగా ఉండే అరేబియా దేశాలు, మన భారతదేశం దాకా వ్యాపించి ఉన్నారు. వాళ్ళందరికీ ఎండ నీగ్రోలలా సూటిగా నెత్తిమీద కాకుండా ఎక్కువ సమయాన ఏటవాలుగా మెడమీద పడుతుంది. జుత్తు నిటారుగా నెత్తిమీద కాకుండా పొడవుగా భుజాల మీదికి జారి ఉండటం మూలంగా వీళ్ళ బుజాలకీ మెడకీ ఎండ నుంచి రక్షణ లభిస్తుంది.

మంగోలాయాడ్స్‌గా చెప్పబడేవాళ్లు ఉత్తరాన సైబీరియా నుంచి దక్షిణాన అలాస్కా, అమెజాన్ అడవుల దాకా వ్యాపించి ఉన్నారు. పొడవాటి వెంట్రుకలు కకాసియన్ల లాగే వీళ్ళకు కూడా బుజాలకీ మెడకీ రక్షణ కవచాల కింద ఉపయోగ పడుతుంటాయి.

ఇప్పటిదాకా వెంట్రుకల సహజస్థితి గురించి చెప్పుకున్నాము. ఇప్పుడిక వెంట్రుకలను కత్తిరించి కృత్రిమంగా ఎందుకు చేస్తుంటారో చూద్దాము.

పురుషశక్తికీ, అధికారానికీ చిహ్నం వెంట్రుకలు

వెంట్రుకలను పొట్టిగా కత్తిరించటం పురుష చిహ్నంగానూ, పొడవుగా ఉంచేయటం స్త్రీ చిహ్నంగానూ చెప్పుకున్నాము కదా! కాని ఒకప్పుడు వెంట్రుకలు అధికారానికీ బలానికి చిహ్నంగా ఉండేవి. సీజర్ అన్న చక్రవర్తి పేరు వినే ఉంటారు. డిక్షనరీ ప్రకారం 'సీజర్' అంటే వెంట్రుకలు కలవాడు' లేక 'పొడుగాటి వెంట్రుకల వాడు' అని అర్థం. అలాగేకైజర్, జార్ అన్న చక్రవర్తుల పేర్లకు కూడా అదే వ్యుత్పత్త్యర్థం వస్తుంది. అంటే పూర్వం పొడుగాటి వెంట్రుకలు స్త్రీలకే కాకుండా నాయకులకు కూడా ఉండేవన్న మాట!

పొట్టిగా కత్తిరించుకున్న వెంట్రుకలు మొరటు దనానికి సూచనగా కనిపిస్తాయి. మిలటరీ వాళ్ళ జుట్టు చూడండి. ఆ జుట్టుతో వాళ్లెంత మొరటుగా కనిపిస్తారో! పొట్టి జుట్టు ద్వారా పురుషులు తమ మొరటుదనాన్నీ పొడుగాటి జుట్టు ద్వారా స్త్రీలు తమ మృదుత్వాన్నీ చాటుతుంటారు.

వెంట్రుకలనేవి స్త్రీ పురుషులిరువురికీ తలమీదా జననేంద్రియాల వద్దా,

బాహు మూలాల్లోనూ ఉంటాయి కాని పురుషులకు మా [illegible] ఛాతీ మీదా, కాళ్లూ చేతుల మీదా కూడా మొలుస్తాయి. అంటే [illegible] మొలుస్తాయి. అంటే వొంటి మీది వెంట్రుకలు పురుష [illegible] సూచనలు. అలాగే గడ్డం, మూతి మీది వెంట్రుకలు కూడా పురుష [illegible] నిలుస్తుంటాయి.

ఎవరినన్నా అవమానించాలంటే పూర్వం అతనికి శిరో [illegible] తీసేవాళ్ళు. అది అతడి పురుషత్వాన్ని పరిహసించటం కిందికి [illegible] బలవంతులూ భాస్వాములూ బలహీనుల్నీ తక్కువ వాళ్ళనూ కించపర [illegible] చేసేవాళ్ళు.

జుట్టులో ఆ మనిషి జీవం ఉంటుందా?

జుట్టుకు సంబంధించి మనలో రకరకాల మూఢనమ్మకాలున్నా [illegible]

గుండు గొరిగించుకోవటం మత రీత్యా ఒక రకంగా ఉపయోగపడుతుంది. తిరుపతి వెళ్లి మనం గుండు గొరిగించుకుని వస్తాము. అది భగవంతుడి ముందు మనల్ని అర్పించు కోవటం! అంటే మన అల్పత్వాన్ని అంగీకరిస్తూ ఆయన ఔన్నత్యాన్ని ఒప్పుకోవటం!

బౌద్ధ బిక్షువులు తల గొరిగించుకుని నున్నటి గుళ్ళతో ఉండటానికి కూడా ఇదే కారణం.



తిరుపతికి పోయి గుండు ఎందుకు కొట్టించుకుంటావు?

బుద్ధుని ముందు, బౌద్ధమతం ముందు తమ అణకువను ప్రదర్శించు కోవటం!

మనో విశ్లేషణా తత్వవేత్తలు ఇలా గుండు గొరిగించుకోవటాన్ని పురుషత్వాన్ని ఖండించటానికి (కాస్ట్రేషన్‌కి) సింబల్ (చిహ్నం)గా చెబుతుంటారు.

బౌద్ధ బిక్షువులు ఎంత కఠిన బ్రహ్మచర్యాన్ని పాటిస్తారో తెలుసు కదా?! దానిని బట్టి వాళ్ళు తాము పురుషత్వాన్ని విసర్జించుకున్న సూచనగా గుండు గొరిగించు కుంటున్నారని అనుకోవచ్చు!



ఆ మనిషి ఆత్మ లేక జీవశక్తి ఉందని నమ్ముతారు కొందరు. చేతబడులు చేసేవాళ్ళను చూడండి, తాము చేతబడి చేయదల్చుకున్న వ్యక్తి జుట్టును సేకరించి దాని ద్వారా అతడి మీద చేతబడి చేయటానికి ప్రయత్నిస్తారు.

కొన్ని చోట్ల ప్రియుడు లేక ప్రియురాలు తాము ప్రేమించిన వాళ్ళకు తమ జుట్టును కొద్దిగా కత్తిరించి దాన్ని లాకెట్‌లో పెట్టి ప్రేమగా బహూకరిస్తారు. హేతుపరంగా చూస్తే ఇది వాళ్ళ జ్ఞాపకార్థమే అయినా తమ ఆత్మను తాము ప్రేమించిన వాళ్ళ శక్తికి ధారపోసి ఇస్తున్నట్లుగా నమ్ముతారు వాళ్లు.

యోధుల ప్రేమ

మధ్యయుగాలలో యోధులు తమ ప్రియురాళ్ల జననేంద్రియ రోమాల్ని శిరస్త్రాణంలో దాచుకుని యుద్ధభూమికి వెళ్ళేవారని అంటారు.

ఇష్టమైన వాళ్ళు గాని, అందమైన వాళ్ళు గాని తటస్థపడ్డప్పుడు స్త్రీ పురుషులు అరచేతితో జుట్టును సవరించుకోవటాన్ని చూస్తుంటాము. 'నీ దృష్టిలో నేను అందంగా కనిపించా' లనే భావనకు సూచన అది. అంతేకాదు, అవతలి వాళ్ళకు తన ఇష్టాన్ని సూచించే ఆహ్వానం కూడా!



ఆత్మీయులు చనిపోయినప్పుడు కొందరు స్త్రీలు తమ జుట్టును పీక్కుంటూ ఏడుస్తారు. కొన్ని సందర్భాలలో నయితే అలా పీక్కుంటుండగా ఊడి వచ్చిన జుట్టును శవం మీద జల్లుతారట కూడా. ఇది కొందరు తమ దుఃఖాన్నీ విషాదాన్నీ ప్రదర్శించే పద్ధతి!

ఎవరూ ఇంకొకళ్ళ నెత్తి మీద చేయి వేయరు. ఎవరన్నా మన నెత్తిమీద చేయి వేస్తే మనకు కోపమూ, చిరాకూ కలుగుతాయి.

తలమీద చేతిని పెట్టటం ఆ మనిషిని అణగదొక్కటం లేక ఆర్పివేయటం కిందికి వస్తుందనే ఒక సెంటిమెంటుంది మనకు. బలిచక్రవర్తిని ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు. ఒట్టు వేసేటప్పుడు ఎవరి మీదయితే ఒట్టు వేస్తున్నామో ఆ మనిషి తలమీద చేతిని పెడతాము. ఇది ఈ సెంటిమెంటుకు సంబంధించినదే?!

ఆశీర్వాద సూచకంగా కూడా తలమీద చేయి ఉంచటం జరుగుతుంది. గుడిలో శఠగోపం పెట్టడం ఇలాంటిదే.

మురిపెంగా, మెచ్చుకోలుగా కూడా పిల్లల నెత్తిమీద, ఆత్మీయ మిత్రుల తలమీదా ముద్దుగా చేతితో చిన్నగా చరుస్తాము.

ప్రేయసీ ప్రియులు కూడా ఒకరి జుట్టును ఒకళ్లు ప్రేమతో సవరిస్తారు, చెరిపేస్తారు. ముద్దు పెట్టుకుంటారు.






పొడుగాటి జుట్టు మృదువుగా పట్టులా ఉండి ఎదుటివాళ్లలో సెక్సు కోర్కెల్ని రెచ్చగొట్టే విధంగా ఉంటుంది అందుకే సెక్సు పరమైన ఆంక్షలు అధికంగా ఉండే సమాజాలలో స్త్రీలు తమ జుట్టును కనిపించకుండా దాచుకోవాలన్న ఆంక్షలు కూడా ఉంటున్నాయి ఈ కారణంవల్లే విక్టోరియా కాలంనాటి ఆంగ్ల సమాజంలో స్త్రీలు బయటికి వెళ్ళేటప్పుడు తలకు జేబుగుడ్డలాంటి వస్త్రాన్ని కట్టుకుని గానీ వలలాంటి టోపీని ధరించిగానీ జుత్తు కనిపించకుండా చేసుకుని వెళ్ళేవారు.

జుట్టును వదులుగా వదిలేసే స్త్రీ లూజ్ ఉమనా??

ముస్లిం సమాజాలలో స్త్రీలు తలకు బురఖా ధరించటానికి ఒక కారణం కూడా ఇదే వాళ్ళ అందమైన జుత్తు పరాయి పురుషులను ఆకర్షించ కూడదని!

హిందూ స్త్రీలు జడ వేసుకోవటం ద్వారా తమ జుట్టు అందం పరాయి పురుషులను రెచ్చగొట్టకుండా ఉండేట్లు చూస్తారు. ఈ కారణంగా వల్లే జుట్టును వదులుగా వదిలేసి రోడ్డు మీదకు వచ్చే స్త్రీనీ ఆమె కార్యెక్టర్‌నీ సమాజం కొంత అనుమానంగా చూడటం జరుగు తుంది ఆమె ఎంత ఫ్యాషను కోసం నీటుగా దువ్వుకుని వదిలేసినా కూడా అలాంటి స్త్రీలో లూజ్ ఉమన్ లక్షణాన్ని గమనిస్తారు కొందరు

పాత సినిమాలలో మీకెక్కడా హీరోయిన్ తను జుట్టును వదులుగా వీపు మీదకు వదిలేసి ఉంచటం కనిపించదు .ఒక్క అంతరంగిక సెట్టింగ్‌లో తప్ప (అంటే బెడ్‌రూమ్ సీన్‌లో తప్ప). అదే నేటి సినిమాల్లో చాలా మంది హీరోయిన్లు అనేక సందార్భాల్లో జుట్టును వీపు మీదికి వదిలేసి నలుగురిలోకి రావటాన్ని చూస్తున్నాము దీన్ని కూడా మారుతున్న సమాజపు నైతిక విలువలకు దర్పణంగా తీసుకోవచ్చు!





3 కనుబొమలు



కనుబొమల విషయంలో చింపాంజీలకూ మనకూ ఎంతో తేడా కనిపిస్తుంది. చింపాంజీలకు కనుబొమల మీద మనలా వెంట్రుకలు ఉండవు. అంతేకాక చింపాజీ తలభాగం కనుబొమ నుంచే ప్రారంభమవుతుంది. అంటే వాటికి నుదురు ఉండదు.


మనకు మాత్రమే పైకి ఇంత పొడుగున నుదురు వ్యాపించి అక్కడి నుంచి 'మాడు' మొదలవుతుంది. పరిణామానుబంధం కల ఈ రెండు జాతి జీవులలోనూ ఈ తేడా ఉండటానికి కారణం మెదడు సైజుల్లోని తేడా!

మనిషికి నుదురు ఎలా ఏర్పడింది ?

చింపాంజీ మెదడు సుమారు 400 ఘనసెంటీమీటర్ల పరిమాణం ఉంటుంది. ఆధునిక మానవుని మెదడు సుమారుగా 1350 ఘనసెంటీ మీటర్లు ఉంటుంది. మెదడు పరిమాణం పెరుగుతున్న కొద్దీ, ముఖ్యంగా తల ముందు భాగంలో, మనిషికి దాని రక్షణ కోసం నుదురు భాగం అవసరమయింది. అలా మన కళ్ళ పైభాగాన నుదురు భాగం ఏర్పడింది.



కోతి అస్థిపంజరాన్నీ, మనిషి అస్థిపంజరాన్నీ పోల్చి చూసినప్పుడు కోతికి కంటి ఎముక (రిమ్ భాగం) సరిగ్గా కంటి



పైభాగాన గోపురంలా బలంగా పెద్దగా ఉంటుంది. కంటిరక్షణ కోసం ఇది!

కోతి మెదడు దాని తలలో వెనక ఎక్కడో చిన్నగా ఉంటుంది కాబట్టి ఆ మెదడు రక్షణకోసం ప్రత్యేకంగా నుదురంటూ అవసరం లేకపోయింది. కాని మనిషికి అట్లా కాదు. అతని మెదడు పెద్దగా తల ముందు భాగానికి చొచ్చుకొని వచ్చింది. దాని రక్షణ కోసం అతనికి నుదురు అంటూ కావాల్సి వచ్చింది.

మూడ్స్‌ని వ్యక్తీకరించటానికి కనుబొమలు

మనిషి కనుబొమలు తలపై నుంచి కారే చెమట, వర్షపు బిందువులు లాంటివి కంటిలో పడకుండా ఉండటానికి పనికి వచ్చేవన్న అభిప్రాయం ఒకటి పూర్వం వాడుకలో ఉండేది. అది పాక్షిక సత్యం మాత్రమే. కనుబొమలు మన మూడ్స్‌ని వ్యక్తీకరించటానికి కూడా పనికివస్తాయి. ఉదాహరణకు :


కనుబొమల్ని కిందికి వంచటం

కనుబొమల్ని కిందికి వంచామనుకోండి, అది మన కోపాన్ని సూచిస్తుంది. కనుబొమల్ని కిందికి వంచుతున్నప్పుడు అవి రెండూ దగ్గరకు వస్తాయి కూడా. అల దగ్గరకు వచ్చినప్పుడు కనుబొమల మధ్య చర్మం నొక్కుకుపోయి పైకి నిలువుగా చిన్న



చిన్న గీత లేర్పడతాయి. ఇలా ఎన్ని గీత లేర్పడతాయనేది ఆయా వ్యక్తులను బట్టి ఉంటుంది. కొందరికి ఒక గీత ఏర్పడవచ్చు, కొందరికి రెండు గీతలు ఏర్పడవచ్చు, మరికొందరికి నాలుగు గీతలు కూడా పడే అవకాశం ఉంది.

కనుబొమల్ని కిందికి వంచటమనేది రెండు సందర్భాలలో ఏర్పడుతుంది. ఒకటి కోపంతో అవతలి వాళ్ళమీద ఎటాక్ చేయబోయినప్పుడు, రెండోది బాధనుంచి లే అవతలి వాళ్ళ నుంచి తనను తాను రక్షించుకోజూస్తున్నప్పుడు. ఈ స్వయం రక్షణ కోసం అనేది మట్టుకు ఎక్కువగా కంటి రక్షణ సందర్భంలోనే అవుతుంది.




కనుబొమల్ని పైకి లేపటం

కనుబొమల్ని పైకి లేపినప్పుడు నుదురు మీద చర్మం నొక్కుకుని అడ్డంగా గీతలు పడతాయి. కనుబొమల్ని పైకి లేపటం మనకే కాదు ఏప్ కుటుంబ జాతి జంతువులలో కూడా ఉంది. కనుబొమల్ని పైకి లేపటం దృష్టిని పదును పెట్టుకునే చర్యలో భాగం. మిట్ట మధ్యాహ్నం ఎండలో కంటికి చేతిని అడ్డం పెట్టుకుని దూరానికి చూసే మనిషిని గమనించండి, అతని కనుబొమలు పైకి లేచి ఉంటాయి. దృష్టిని పదును పరచుకునే చర్యే కదా ఇది!

కోతులకు వాటిని భయపెట్టే జంతువేదయినా ఎదురైనప్పుడు పారిపోవటానికి ముందు అవి కనుబొమల్ని ఇలా పైకి లేపి చూస్తాయి. (బహుశా సినిమాలలో చాలా మంది దీనిని గమనించి ఉండవచ్చు!) ఆ సందర్భంలో వాటిలో రకరకాల మనోభావాలుంటాయి. అటాక్ చేయాలనీ, ఆగి క్యూరియాసిటీతో ఆ భయం గొల్పుతున్న విషయమేమిటో చూడాలనీ లేక పారిపోతే నయమనీ.... ఈ బాపతు సంఘర్షణల్లో కొట్టుమిట్టాడుతున్నప్పుడు కోతి ఇలా కనుబొమల్ని పైకి లేపుతుంది.

కోతీ, మనిషీ ఒకే రకంగా ప్రవర్తిసారు కాబట్టి ఈ కనుబొమలు పైకి లేపటాన్ని మనిషికి అన్వయిస్తే అతగాడు ఏదేని సందిగ్ధావస్థలో ఉన్నప్పుడు అలా ప్రవర్తిస్తాడని చెప్పవచ్చు. ఒక మనిషికి ఎవరిమీదన్నా జోక్ వేసినప్పుడు నవ్వు వస్తుంది. కాని ఆ మనిషి ఎదురుగానే ఉన్నాడు, నవ్వితే అతనికి కోపం వస్తుంది, అనిపించినప్పుడు అతను నవ్వుతాడు. అతని కనుబొమలు కూడా పైకి లేస్తాయి. అంటే ఒక రకమైన వెక్కిరింపుతో కూడుకున్న నవ్వు సందర్భంలో కనుబొమలు పైకి లేస్తాయని అనుకోవచ్చు.

కనుబొమల్ని పైకి లేపటం, కిందికి వంచటాల్ని భౌతికపరంగా పోల్చి



వాసినప్పుడు ఒక సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది. ఉదాహరణకు మనకు భయాన్ని గొల్పే ఒక సంఘటన ఎదురయిందనుకుందాం అప్పుడు మనం కంటి రక్షణకోసం కనుబొమల్ని కిందికి వంచుతామా లేక దృష్టిని విశాలం చేయటానికి పైకి లేపుతామా? అది ఆ క్షణాన మన మెదడు విచక్షణా జ్ఞానం ప్రకారం కనుబొమల్ని పైకి లేపటమో కిందికి వంచటమో చేస్తాము.

మనం బాగా కోపంతో ఉండి అవతలి మనిషిని కొట్టబోతూ వాడు తిరిగి మనల్ని కొట్టే అవకాశం ఉందనిపించినప్పుడు కనుబొమల్ని కిందికి వంచుతాము. వాడు మనల్ని కొట్టే అవకాశం ఏ మాత్రమూ లేదనిపించినప్పుడు. (అంటే వాడు దుర్బలుడో లేక మన కింది వాడో అయి ఉంటే) కనుబొమల్ని పైకి లేపుతాము.

ఒక కనుబొమను కిందికి దించి మరో కనుబొమను పైకిలేపటం

ఒక కనుబొమను కిందికి దించి మరో కనుబొమను పైకిలేపటం అందరికీ



సాధ్యమయే పనికాదు నిజానికిది పైన చెప్పుకున్న రెండు మూడ్స్‌కీ మధ్యరకం. ఇలా పెట్టిన మొహంలో సగభాగం కోపమూ, సగభాగం భయంవంా కనిపిస్తాయి. ఒక రకంగా తృణీకార భావానికి ఇది పనికి వస్తుంది. విమర్శనా పూర్వకంగా చూడటం ఇది!

కనుబొమలు ముడివేయటం

కనుబొమల్ని రెంటినీ పైకిలేపి దగ్గరగా జరపటాన్ని కనుబొమలు ముడివేయటం అంటాము. తీవ్రమైన వేదనలోగానీ ఆందోళనలో గానీ ఉన్నప్పుడు ఇలా కనుబొమల్ని



ముడివేయటం జరుగుతుంది. తలనొప్పి మందుల అడ్వర్‌టైజ్‌మెంట్లలో మనమీ బాపతు మొహాల్ని చూడగలుగుతాము.

కనుబొమలు ఎగరేయటం

క్షణంపాటు కనుబొమలు పైకి లేచి అదే క్షణంలో కిందకి వచ్చేస్తాయి. స్నేహపూర్వకమైన పలకరింపు వ్యక్తమవుతుంది ఇందులో. సామాన్యంగా మనకు సన్నిహితుడైన మనిషి అనుకోకుండా ఎదురయి అతను కొంచెం దూరంలో ఉన్నప్పుడు ఇలా కనుబొమల్ని ఎగరేస్తాము. ఈ సందర్భంలో మనం తలను కూడా కొంచెం పైకి ఎగరేస్తాము. చిరునవ్వూ చిందిస్తాము. కనుబొమల్ని ఎగరేసే సమయంలో మనమీ రెండు పనుల్నీ తప్పకుండా చేస్తామనీ అనలేము.

అదంతా అవతలి మనిషి పట్ల మనకుండే ఇష్టాన్ని బట్టి ఉంటుంది!

మగ కనుబొమలు దట్టంగా - ఆడ కనుబొమలు నాజూకుగా

కనుబొమలు స్త్రీ పురుష లక్షణాల్ని కూడా తెల్పుతుంటాయి. పురుషుల కనుబొమలు వొత్తుగా దట్టంగా ఉంటాయి. ఆడవారి కనుబొమలు పల్చగా కొంత నాజూకుగా ఉంటాయి.

అందుకే బ్యూటిషీయన్స్ లేక సౌందర్య స్పృహకల స్త్రీలు కనుబొమల షేప్ విషయంలో చాలా ప్రాముఖ్యత నిస్తారు. సన్నగా ఆర్చీలలా తీర్చిదిద్దుతారు వాటిని. శతాబ్దాల తరబడి నడుస్తోందీ నగిషీ

మేకప్‌లో భాగంగా కొందరు ఆడవాళ్లు కనుబొమలు వొత్తుగా ఉంటే పల్చగా ఉండటం కోసం కొన్ని వెంట్రుకల్ని ఎలక్ట్రాలిసిస్ లాంటి పద్ధతుల ద్వారా పెరికి వేయించుకుంటారు.

అయితే మగవాడిలా రఫ్ లుక్‌తో ఉండాలనుకునే కొందరు ఆధునిక లలనలు మాత్రం తమ కనుబొమలు వొత్తుగా ఉన్నా కూడా వాటినలాగే ఉంచేసుకుంటున్నారు. ఇందుకు 'బ్లూలగూన్' హీరోయిన్ ఒక ఉదాహరణ! అలాగే హిందీ హీరోయిన్ కాజోల్ కనుబొమలు కూడా....





4

కళ్ళు

జ్ఞానేంద్రియాలన్నింటిలోకీ కళ్ళు చాలా ముఖ్యమైనవి. బాహ్య ప్రపంచానికి సంబంధించి మనం లోపలికి స్వీకరించే సమాచారంలో 80 శాతం కళ్ళద్వారానే జరుగుతుందంటే కళ్ళకెంత ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు.

అంగుళం వ్యాసపరిమాణంలో ఉండే మానవనేత్రం అతి సున్నితమైన అవయవం. కనుగుడ్డుకు వెనకభాగాన ఉండే రెటీనా అనబడే అతి సున్నితమైన పొరలో 137 మిలియన్లు అంటే 13 కోట్ల 70 లక్షల కణజాలం ఉంటుంది. ఈ కణజాలం మనం చూస్తున్న విషయం యొక్క సమాచారాన్ని మెదడుకు చేరవేస్తుంది.

రెటీనా కణజాలంలో మళ్ళీ రెండు రకాలున్నాయి. 'రాడ్స్'గా పిలవబడే కణజాలం 13 కోట్లు ఉండే 'కోన్స్'గా పిలవబడే కణజాలం 70 లక్షలుంటాయి. రాడ్స్ నలుపు తెలుపు రంగుల్ని మాత్రమే గుర్తించటానికి పనికివస్తే 'కోన్స్' మిగతా రంగుల్ని గుర్తించటానికి పనికి వస్తాయి.

బాల్యం నుంచి యవ్వనం లోపు మన శరీరంలోని వివిధావయవాలు విపరీతమైన పెరుగుదలకు గురవుతాయి. ఆఖరుకు మెదడు కూడా. కాని కళ్ళు మాత్రం అతి స్వల్పంగా తప్ప పెద్దగా ఎదుగుదల లేకుండా అలాగే ఉండిపోతాయి.

ఇష్టానికి అయిష్టానికీ మధ్య కనుపాపలాడే ఆట!

కంటి మధ్యభాగంలో నల్లగా కనిపించే కనుపాప ఉంటుంది. వెల్తురు ఈ కనుపాప నుంచి లోపలికి ప్రవేశించి రెటీనా మీద ప్రతిఫలిస్తుంది. బయట వెల్తురు తక్కువగా ఉన్నప్పుడు కనుపాప బాగా వ్యాకోచించి వీలైనంత ఎక్కువ కాంతిని లోపలికి స్వీకరించటానికి ప్రయత్నిస్తుంది. అదే బయట బాగా ఎక్కువ కాంతి

ఉన్నప్పుడు కనుపాప కుంచించుకోవటం ద్వారా తక్కువ కాంతి లోపలికి వెళ్ళేట్లు చూస్తుంది. కళ్ళు విప్పార్చి చూడటం, చికిలించి చూడటం అనేది వీటివే!

ఎక్కువ కాంతి తక్కువ కాంతిని చూడటం లాగానే తనకు ఇష్టమైన వస్తువు, మనిషి, లేక విషయాన్ని చూస్తున్నప్పుడు కూడా కనుపాపలు మామూలు సమయంలో ఉండే సైజుకంటే పెద్దగా అవుతాయి. అయిష్టమైన విషయాన్ని చూస్తున్నప్పుడు కనుపాపలు మామూలు సైజు కంటే చిన్నగా, మరీ గుండు సూది అంత సైజుకి కూడా అవుతాయి. దీనిని ఒక చిన్న ఉదాహరణ రూపంలో చెప్పవచ్చు -

ఒక అమ్మాయికి బాగా ఇష్టమైన వ్యక్తి ఎదురయ్యాడనుకుందాము. అతనంటే ఆమెకెంతో ప్రేమ, ఆరాధన, ఎడ్మిరేషన్ ఉంటాయి. అలాంటి వ్యక్తి కనిపించినప్పుడు అతడి రూపం మొత్తాన్నీ లోపలికి (హృదయం లోపలికి) తీసుకోవాలన్న తపనతో నా అన్నట్లు ఆమె కనుపాపలు బాగా విశాలంగా తెరుచుకుంటాయి. కళ్ళు విప్పార్చి చూడటం అంటాము దీనినే. అదే తను ద్వేషించే లేక అసహ్యించుకునే వ్యక్తి ఎదురైనప్పుడు అతని రూపం తన లోపలికి అసలు ప్రవేశించకూడదన్నట్లుగా ఆమె కనుపాపలు అతి చిన్నగా అవుతాయి.

కనుపాపల్ని చిన్నగా చేయటం, పెద్దగా చేయటం అన్నది మన స్వాధీనంలో లేని అసంకల్పిత చర్య. కావాలనుకున్నా మనం కనుపాపల్ని చిన్నగా చేయలేము. అలాగే పెద్దగానూ చేయలేము. **అందుకే మనం అబద్ధాల్ని నోటితో చెప్పగలం గాని కళ్ళతో మాత్రం చెప్పలేము.**



కనుపాప చుట్టూ 'ఐరిస్' అనబడే కండర చక్రం ఉంటుంది. కనుపాప చిన్నగా అవటానికిగానీ పెద్దగా అవటానికిగానీ 'ఐరిస్' చక్రపు సంకోచ వ్యాకోచాలు కారణభూతమవుతుంటాయి.

నీలి కళ్ళూ, తేనె కళ్ళూ, నల్లకళ్ళూ

'ఐరిస్' వర్ణం మనిషి నుంచి మనిషికి మారుతుంటుంది. లోకంలో కొందరు నల్లకళ్ళ వారుంటారు. కొందరు తేనె కళ్ళ వారుంటారు. కొందరికి పిల్లి కళ్ళుంటాయి.. ఇలా వివిధ రంగుల కళ్ళు అని మనం చెబుతున్నామంటే అదంతా ఈ 'ఐరిస్' రంగుని బట్టే

కళ్ళ చుట్టూ కళ్ళను కాపాడుతూ కనురెప్పలు ఉంటాయి. కనురెప్పల చివర్ల మృదువుగా మెరుస్తూ వంపు తిరిగిన వెంట్రుకలుంటాయి. వీటినే కనురెప్ప వెంట్రుకలు అంటున్నాము. కనురెప్ప వెంట్రుకల మొదళ్ళ కింద ఉండే చిన్న చిన్న గ్రంథుల కారణంగా ఈ వెంట్రుకలిలా మృదువుగా మెరుస్తూ ఉంటాయి



కనురెప్పల్ని మాటిమాటికీ మూస్తూ తెరుస్తూ ఉండటం మూలంగా కనురెప్ప వెంట్రుకలు కంటి కార్నియా భాగాన్ని సదా తడుపుతూ సహకరిస్తుంటుంది.

ముక్కు పక్కల కంటికి పైభాగాన.

ఏడుస్తున్నప్పుడు ముక్కు చీదుతావెందుకని?

శుభ్రం చేస్తూ ఉంటాయి. అయితే ఇందుకు పైకనురెప్ప కింది భాగాన ఉండే అశ్రుగ్రంధి స్రవించే కన్నీరు కూడా కొంత



కిందిభాగాన, రెండు కన్నీటి నాళాలుంటాయి ఇవి ముక్కు లోపలికి ఉన్న కన్నీటి తిత్తికి కలుస్తాయి. మనం విషాదోద్వేగంలో ఉన్నప్పుడు అశ్రుగ్రంధులు కన్నీటిని అధికంగా ఉత్పత్తి చేస్తాయి. ఆ సమయంలో ఆ నీరు కన్నీటి తిత్తి ద్వారా ముక్కులోంచి బయటికి జారుతుంది కన్నీటి తిత్తి పట్టనంత అధికంగా కన్నీరు ఉత్పత్తి అయితే ఆ నీరు కళ్ళలోంచి బయటికి వచ్చేస్తుంది తీవ్రమైన వేదనలో ఏడిస్తూ రోదిస్తున్నప్పుడు కళ్ళవెంట నీళ్ళు కారటమూ ముక్కు చీదటమూ ఈ కారణంవల్లే జరుగుతుంటుంది

పొగలో నిలబడ్డప్పుడు కూడా కళ్ళను నీళ్ళతో తడిపి రక్షించటం కోసం అశ్రుగ్రంథులు కన్నీటిని అధికంగా ఉత్పత్తి చేస్తాయి. అందుకే అలాంటి సందర్భాలలో కూడా మన కళ్ళ వెంట నీళ్ళు వస్తాయి!





జరుగుతుంటుంది. అలా అని ఈ ఐరిస్ వివిధ రంగుల్లో ఉంటుందనీ కాదు. నిజానికి ఐరిస్ వర్ణం ఒకటే. కాకపోతే అది పల్చగా, చిక్కగా, మధ్యరకంగా ఉండటాన్ని బట్టి కళ్ళు మనకలా వివిధ రంగుల్లో కనిపిస్తాయి. ఉదాహరణకు ఐరిస్ పల్చగా ఉంటే నీలికళ్ళుగా కనిపిస్తాయి. చిక్కటి వర్ణంలో ఉంటే గోధుమరంగు లేక తేనెకళ్ళుగా కనిపిస్తాయి. మరింత చిక్కగా ఉంటే కళ్ళు నల్లగా కనిపిస్తాయి.

కళ్ళరంగు ఆయా ప్రాంతపు శీతోష్ణ పరిస్థితుల కనుగుణంగా ఉంటాయి. శీతల దేశాలలో ప్రజలకు - అంటే తెల్లవాళ్ళకు - పుట్టిన పాపాయిల కళ్ళు పుట్టిన సమయంలో నీలం రంగులో ఉంటాయి. అయితే పెరిగి పెద్దవుతున్న కొద్దీ ఈ వర్ణం చిక్కబడి వాళ్ళ కళ్ళు క్రమంగా నలుపు రంగులోకి మారతాయి. కొద్ది మందికి మాత్రం ఈ చిక్కబడటం జరగక వాళ్ళ కళ్ళు నీలంగానే ఉండిపోయే అవకాశం వుంది. ఉష్ణదేశాల ప్రజలు - అంటే నల్లవాళ్ళకు - పుట్టిన పాపాయిల కళ్ళు మాత్రం పుట్టినప్పటి నుంచి పెరిగి పెద్దయే దాకా నల్లగానే ఉంటాయి.

మనవి మీననేత్రాలూ జంతువులకు గుండ్రటి కళ్ళు

కనుపాపనీ, ఐరిస్‌నీ మూస్తూ 'కార్నియా' అనబడే పారదర్శక పదార్థం ఒకటి ఉంటుంది. ఆ చుట్టూ ఉండేదే మనకు తెల్లగా కనిపించే కనుగుడ్డు. కళ్ళలో ఈ తెల్ల భాగం కనిపించటం ప్రాణికోటి మొత్తంలో ఒక్క మనిషికి మాత్రమే ఉంటుంది. ఈ తెలుపుభాగం లేకపోవటం మూలంగానే జంతువుల కళ్ళు గుండీల్లా గుండ్రంగా కనిపిస్తాయి. మన కళ్ళు అందంగా మీనరూపంలో ఉండటానికి కారణం ఈ తెల్లభాగమే! మన సమీప బంధువులైన కోతుల్లో కూడా కళ్ళ చివర్ల చర్మం కుడివైపుకీ ఎడమవైపుకీ లాగిపెట్టినట్లు కనిపించినా కళ్ళలో తెల్లభాగం మాత్రం కనిపించదు.

కళ్ళలోని తెల్లభాగం లేకపోవటం మూలంగా జంతువులు తల తిప్పితే తప్ప అవి ఎటు చూస్తున్నదీ మనకు తెలియదు. కాని మన కలా కాదు. కళ్ళలోని ఈ తెలుపు భాగం మూలంగా తల తిప్పకుండానే కుడివైపుకు చూస్తున్నామో, ఎడమవైపుకు చూస్తున్నామో మూలలకు చూస్తున్నామో ఎదుటివారికి స్పష్టంగా తెలిసిపోతుంటుంది.

కనురెప్ప వెంట్రుకల విశేషాలు

మన కనురెప్ప వెంట్రుకలు తలమీద వెంట్రుకలు, కనుబొమల వెంట్రుకలలా వార్ధక్యంలో తెల్లబడకపోవటం ఒక విశేషం. ఒకో కంటికీ మనకు 200 కనురెప్ప

వెంట్రుకలు చొప్పున ఉంటాయి

కింది కనురెప్పకంటే పైకనురెప్పకి ఎక్కువ వెంట్రుకలుంటాయి కనురెప్ప వెంట్రుకలు కూడా ఒకసారి రాలిపోయాక మళ్ళీ పుట్టుకు వస్తాయి కనురెప్ప వెంట్రుకల జీవితకాలం కూడా కనుబొమల జీవితకాలం లాగే ఉంటుంది.



స్త్రీ పురుషుల కళ్ళలో తేడాలు

స్త్రీపురుషుల కళ్ళలో కొద్దిపాటి తేడాలున్నాయంటే కొందరికి ఆశ్చర్యం కలగవచ్చు స్త్రీల కళ్ళకంటే పురుషుల కళ్ళు స్వల్పంగా పెద్దగా ఉంటాయి. అయితే స్త్రీ కళ్ళలోని తెల్లభాగం పురుషుల కళ్ళలోని తెల్లభాగం కంటే నిష్పత్తిలో పెద్దగా ఉంటుంది అందుకనే వాళ్ళ కళ్ళు విలక్షణమైన అందంలో కనిపిస్తాయి

మానవ దేహంలోని అవయవాలన్నింటిలోకీ కళ్ళు చాలా అసాధారణమైనవి టేబుల్ టెన్నిస్ బంతి సైజుకు మించని మన నేత్రం ఏకకాలంలో 15 లక్షల సమాచారాలకు (మెసేజీలకు) ప్రతిస్పందించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందంటే ఆశ్చర్యపడాల్సిన విషయం కాదా మరి!

మిగతా జంతువుల్లా మన మొహం పొడుగ్గా ముందుకు పొడుచుకుని ఉండకుండా చదునుగా అణిగి ఉండటం మూలంగా మనం బైనాక్యులర్ దృష్టిని కలిగి ఉండి దూరాన్ని గానీ లోతును (Depthని) గానీ కరెక్టుగా అంచనా వేయగలిగే స్థితిలో ఉన్నాము. చెట్ల కొమ్మల మీద గెంతుతూ పళ్ళూ ఫలాల్నీ తిని బతికే వానర దశలో మనకు దూరాన్ని అంచనా వేయాల్సిన అవసరం బాగా ఉండేది. అందుకు అనుగుణంగా మన మొహం చదును స్థితికి పరిణామం చెంది ఉంటుంది.

కళ్ళు అలిసిపోతాయి జాగ్రత్త !

పూర్వం అనాది దశలో మన కళ్ళు ఇప్పటికంటే ఇంకా ఎక్కువ దూరాన్ని చూడగలిగి ఉండేవి. కాని ఆధునికతను సంతరించుకుంటున్న కొద్దీ మనం ఎక్కువ దూరాన్ని చూడగలిగే సామర్థ్యాన్ని కోల్పోతూ వచ్చాము

ఆటవిక దశలో మనం ఇప్పటిలా పడక కుర్చీలలో కూర్చొని చిన్న చిన్న అక్షరాల్ని చదివే వాళ్ళం కాదు. అప్పట్లో మన జీవనాధారం వేట కాబట్టి సుదూరపు దృశ్యాన్ని చూడాల్సిన అవసరం ఉండేది. దూరపు దృశ్యాన్ని చూడటం కంటే దగ్గర దృశ్యాన్ని చూడటానికే కళ్ళ మీద ఎక్కువ శ్రమ పడుతుంది. అంటే అనాది మానవ దశలో కంటే నేటి ఆధునిక కాలంలోనే కళ్ళమీద అధిక శ్రమ పడుతోంది!

ఆధునిక మానవుడు గంటలకు గంటలు అతి దగ్గరలో ఉండే పుస్తకాన్ని చదవటం లేక టీ వి.ని చూడటం లాంటి కార్యక్రమాల మూలంగా అతని కంటి

కండరాలు ఓర్చుకోలేక అలసటకు గురవుతున్నాయి. అసలు సమస్య అతనలా గంటలకు గంటలు దగ్గర దృశ్యాన్ని చూడటం కాదు. ఆ చూడటంలో వైవిధ్యం లేకపోవడం. అలా తదేకంగా చూడటాన్ని మానేసి అతను మధ్య మధ్యలో దృష్టిని పక్కలకు మళ్ళించి కళ్ళకు విరామం ఇస్తే కంటి కండరాలకు అలసటను తప్పించినట్లవుతుంది.

చత్వారానికి కంటి అద్దాలు

కళ్ళకు విశ్రాంతినివ్వకుండా అతిగా అలసటకు గురిచేయటం మూలంగా కంటి చూపు దెబ్బతింటుంది. కంటిచూపు దెబ్బతినటం మూలంగా మనం వస్తువుల్ని సరిగ్గా చూడలేకపోవటం మాత్రమే కాక తరచుగా తలనొప్పులకు కూడా గురవుతుంటాము.

ఎదుటి వస్తువుల్ని సరిగ్గా చూడలేకపోవటాన్ని మనం చత్వారం అంటున్నాము. చత్వార పరిష్కారానికి కంటి అద్దాలు వాడుకలోకి వచ్చాయి.

చత్వారం ఈ ఆధునిక యుగంలోనే కాదు, 'రాత' అంటే అక్షరాలు కనిపెట్టిన నాటి నుంచే దీనికి అంకురార్పణ జరిగింది. పూర్వం వృద్ధులూ జ్ఞానపరులూ చత్వారం వస్తే యువకుల చేత చదివి వినిపించుకునే వాళ్ళు. అయితే చత్వార పరిష్కారానికి కంటి అద్దాలు ఎప్పటి నుంచి వాడుకలోకి వచ్చాయి?

క్రీస్తుకాలంలోనే సెనెకా అనే రోమన్ దేశస్థుడు తన చత్వారాన్ని అధిగమించడం కోసం నీళ్ళు నింపిన గ్లోబును భూతద్దంలా ఉపయోగించి రోము లైబ్రరీలో కూర్చుని చదివే వాడని చరిత్ర చెబుతోంది. అంటే చదవటంకోసం అతను ఎంతగా కష్టపడ్డాడో అర్థం చేసుకోండి....

కంటి అద్దం నుంచి కళ్ళజోడులోకి



13వ శతాబ్దంలో రోజర్ బేకన్ అనే ఆంగ్ల తత్త్వవేత్త చిన్న అక్షరాల్ని పెద్దగా కనిపింప చేయటానికి గాజు పలకల్ని ఉపయోగించ వచ్చునని రాసాడు. కానీ ఇంగ్లాండులో ఎవరూ అద్దాల్ని తయారు చేయటానికి ప్రయత్నించినట్లు కనపడదు.

కానీ 13వ శతాబ్దపు అంతానికి వచ్చేసరికి ఇటలీలో చత్వారం ఉన్నవాళ్ళు చదవటానికి వీలుగా నిజమైన కంటి అద్దాలు తయారయ్యాయి. కొంచెం అటూ-ఇటుగా ఆ కాలంలోనే మార్కో-పోలో తన యాత్రలో చైనీయులు కంటి అద్దాలు వాడటాన్ని చూసినట్లుగా రాసాడు.

మూడు కనురెప్పలు

ముక్కుకు రెండువైపులా కంటి మొదటి భాగంలో చిన్న మాంసపు ముద్దలాంటిది కనిపిస్తుంటుంది. ఇదేమిటో తెలుసా? ఇది మన మూడో కనురెప్ప! ఉపయోగించకపోవటం వల్ల పరిణామ క్రమంలో ఇది పనికి రాకుండా ఇలా ఉండిపోయిందిగాని వాస్తవానికి ఒక దశలో మనకు ఈ మూడో రెప్ప




అంటూ ఉండేది. పరిణామ క్రమం లోని ఒకానొక దశలో మాట!

వర్షంలో కారు ముందు అద్దాన్ని తుడవటానికి వైపర్ బ్లేడు ఎలా ఉపయోగపడుతుందో అలా కొన్ని జీవులకు ఈ మూడో రెప్ప ఉపయోగ పడుతుంటుంది. మిగతా రెండు రెప్పల్లా పైకీ కిందికీ కాకుండా ఈ మూడో రెప్ప కంటి పక్కలకు ఈ వేపు నుంచి ఆ వేపుకు మూస్తూ తెరుచు కుంటుంటుంది.

కొన్నిటికి ఈ మూడో రెప్ప రంగుల్లో ఉండి దూరాన ఉండే తమ సహచరులకు సిగ్నల్స్ పంపటానికి ఉపయోగిస్తే మరికొన్నిటికి సౌం దర్యకంగా ఉండి ఎండ నుండి కళ్ళను కాపాడటానికి 'సన్‌గ్లాస్' కింద ఉపయోగపడుతుంది. నీళ్ళలోకి డైవ్‌చేసే కొన్ని రకాల బాతులకు ఈ మూడో రెప్ప సౌందర్యకంగానే కాక కొంత మందంగా కూడా ఉండి నీటి అడుగున ఈదుతున్నప్పుడు కళ్ల రక్షణకు ఉపయోగపడుతుంటుంది.

మనం నీటి వడ్డున భూచ రంలా కాక నీళ్ళలో జలచరాల్లా జీవించటానికి కూడా అలవాటు పడి ఉన్నట్లయితే బహుశా ఈ మూడో రెప్ప నేడు ఉన్నట్లుగా నిరుపయోగంగా చిన్న చర్మపు ముద్దలా ఉండటం కాకుండా పక్కలకు మూస్తూ తెరుచుకుంటూ కనిపించేదేమో....



పైన చెప్పిన వస్ని చత్వారానికి సరిగ్గా సరిపోయే అద్దాలు కావు. 15వ శతాబ్దం నాటికి చత్వారానికి సరిపోయే సైజు అద్దాల తయారీ ప్రారంభమైంది. 18వ శతాబ్దంలో బెంజమిన్ ఫ్రాంక్లిన్ రెండు కళ్ళకూ ఏకకాలంలో ఉపయోగించగలిగే 'కళ్ళజోడు'ను కనిపెట్టాడు. 1887కి వచ్చేసరికి స్విట్జర్లాండులో కాంటాక్ట్ లెన్స్ తయారీ విజయవంతమైంది.

స్టేటస్‌కోసమూ, ఫ్యాషన్ కోసమూ కళ్ళజోడు

కళ్ళజోళ్ళు ప్రారంభ దశలో చత్వార పరిష్కారానికి ఉద్దేశించబడ్డా తర్వాత తర్వాత సాదా అద్దాలతో స్టేటస్‌ని చూపించుకోవటానికనీ, ఫ్యాషన్ ప్రదర్శన కోసమూ కూడా వాడుకలోకి వచ్చాయి.

కళ్ళజోడు ఫ్రేముపై రిమ్ము మందంగా బరువుగా ఉంటే అది ఆ వ్యక్తికి లేని గాంభీర్యాన్ని తెచ్చిపెడుతుంది. ఫ్రేము గుండ్రంగా పెద్ద పెద్ద అద్దాలతో ఉంటే కళ్ళకు విశాలత్వాన్ని తెచ్చి పెడుతుంది. కళ్ళజోడు మొహంలో ఒక భాగం కాకపోయినా ఆ

చైనావాళ్ళ కళ్ళు ఉబ్బి ఎందుకు కన్పిస్తాయి?



చైనీయులు, నేపాల్, టిబెట్టు దేశాలకు చెందిన ప్రజల కళ్ళు ఉబ్బెత్తుగా ఉండటాన్ని గమనిస్తాము. కళ్ళు ఇలా ఉబ్బెత్తుగా ఉండటం తీవ్రమైన చలి నుంచి రక్షణకోసం ఉద్దేశించబడింది వీళ్ళ కళ్ళ పైరెప్పల మీద 'ఎపికాంథిక్ ఫోల్డ్' (Epicanthic Fold) అనే దళసరి చర్మపు మడత ఒకటి ఉండటంవల్ల వీరి కళ్ళు ఇలా కనిపిస్తాయి.

ఈ మడత ఏ జాతి వాళ్ళ కయినా తల్లిగర్భంలో ఉండగా ఉంటుంది. తల్లిగర్భం నుంచి బయటపడే సమయానికి తొలగి పోతుంది కాకపోతే పుట్టుక నుంచి పెరిగి పెద్దయేందాకా కూడా ఉండటమన్నది మాత్రం కేవలం పైన చెప్పుకున్న లాంటి కొన్ని తూర్పు దేశాలకు చెందిన వాళ్ళలో మాత్రమే ఉంటుంది. తీవ్రమైన చలిలాంటి వాతావరణ పరిస్థితుల నుంచి రక్షించుకోవటం కోసం వీళ్ళ కళ్ళే కాక మొహమంతా కూడా ఇలా ఉబ్బుతనాన్ని సంతరించుకుంటుంది.



వ్యక్తి భావ వ్యక్తీకరణలో అది చెప్ప దగ్గ మార్పునే తెచ్చిపెడుతుందంటే అతిశయోక్తి కాదు.



నటనకు నల్ల కళ్ళజోడు

ముఖ్యంగా నల్ల కళ్ళజోడు మన భావాల్ని ఎదుటివారికి తెలియకుండా కప్పి పెట్టటానికి బాగా ఉపకరిస్తుంది అనుక్షణం కృత్రిమమైన మాటలు చెబుతూ అబద్దాలతో బతికే రాజకీయ నాయకులకు నల్ల కళ్ళజోడు బాగా ఉపకరిస్తుంది. ప్రెస్ కాన్ఫరెన్స్‌లకూ, మీటింగులకూ, పొలిటీషియన్లు నల్ల కళ్ళజోళ్ళు పెట్టుకు రావటానికి కారణం ఇదే -

నల్ల కళ్ళజోడు ధరించే మనిషిని ఎప్పుడూ నమ్మకూడదు. అతను మన నుంచి ఏదో దాస్తున్నాడనీ, మనతో అబద్ధమాడుతున్నాడనీ అర్థం చేసుకోవచ్చు. నల్ల కళ్ళజోడు పెట్టుకు తిరిగే రాజకీయ నాయకుడు ప్రజా సేవకుడు ఎప్పటికీ కాదు. ప్రజల ముందు అతను అబద్దాలు చెబుతూ బతుకుతున్నాడనేందుకు నల్ల కళ్ళజోడు వెనకభావాలు దాచుకోవటమే ఉదాహరణ ! అయితే కుర్రవాళ్ళు ఫ్యాషన్ కోసమూ, మిగతా వాళ్ళు ఎండనుంచి రక్షణ కోసమూ రంగుల కళ్ళజోళ్ళను (నల్ల కళ్ళజోడుతో కలుపుకుని) ధరించటాన్ని మాత్రం ఈ కోవలోకి తీసుకూడదు....

అధికారి చూపులూ, చిరుద్యోగి చూపులూ

కళ్ళు మనభావాల్ని తెలుపుతుంటాయి. ప్రత్యేక పరిస్థితులలో తప్ప కింది ఉద్యోగి తనపై అధికారి కళ్ళలోకి చూసే ధైర్యాన్ని చేయడు. ఉదాహరంకు అణకువగా స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి నలుగురు కలిసే ఫంక్షన్‌కు వెళ్ళినప్పుడు అక్కడ ఎవరెవరున్నారా అని మొదట నలువేపులకూ పరిశీలనగా చూస్తాడు. తనపై అధికారి ఎవరన్నా కనిపిస్తే ఫంక్షన్ అయిపోయే దాకా తరచుగా అతను ఆ అధికారివైపు చూస్తుండటం పనిగా పెట్టుకుంటాడు. ఎవరన్నా ఏమన్నా జోకు వేసినా లేక వ్యక్తిగత అభిప్రాయాన్ని తెల్పినా ఇతను వెంటనే తన అధికారివైపు చూస్తాడు. అధికారి ఉద్దేశ్యం ఏమిటన్నట్లుగానూ అతని రియాక్షన్ ఎలా ఉందో తెలుసుకుందామన్నట్లుగానూ -



ఇక ఆ అధికారి విషయానికి వస్తే ఇలాంటి సందర్భాలలో అతను తనకింది ఉద్యోగివైపు అసలు చూడటానికే ప్రయత్నించడు. నువ్వంటే నాకు

లెక్కచేస్తున్నట్లుగా ఉంటుందతని వాలకం. కింది ఉద్యోగితో పొరపాటున మాట్లాడాల్సి వస్తే అతని మొహంలోకి అధికారి సూటిగా చూస్తాడు. కింది ఉద్యోగి ఆ చూపుల్ని తట్టుకోలేక తను మాట్లాడుతున్నా లేక సమాధానం చెబుతున్నా మధ్య మధ్య చూపుల్ని పక్కకి తప్పించేస్తుంటాడు. పిల్లీ ఎలుకా ఆటలా ఉంటాయి వాళ్ళిద్దరి మధ్యా చూపులు.

గూండాల చూపులూ, ప్రేమికుల చూపులూ

అదే పనిగా ఒకరి కళ్ళలోకి ఒకళ్ళు చూసుకోవడం రెండు సందర్భాలలో జరుగుతుంది. ఒకటి ప్రేమించుకుంటున్నప్పుడు, రెండోది ద్వేషం లేక కోపాన్ని సూచించుకుంటున్నప్పుడూ.

నగరాలలో గూండాలు, రౌడీలు ఒకరి మొహంలోకి ఒకళ్ళు అదే పనిగా చూసుకుంటున్నారంటే వాళ్ళ మధ్య యుద్ధం ప్రజ్వరిల్లబోతోందని అర్థం చేసుకోవచ్చు. అందుకే గూండాలెప్పుడూ ఒకరి మొహంలోకి ఒకళ్ళు సూటిగా చూసుకోరు. వీలైనంత త్వరగా చూపుల్ని వేరే వేపుకు మళ్ళించటానికి ప్రయత్నిస్తారు. అయితే ఇక్కడ మరొక ఇబ్బందీ ఉంది. అలా చూపుల్ని తప్పించేసే రౌడీ ప్రత్యర్థి ముందు తన బలహీనాన్ని ఒప్పుకున్నట్లు అవుతుంది.

కన్నీరు

ఎక్కువ సమాజాల్లో ఉద్యోగాధారితులైన పురుషుల కంటే ఉద్యోగాధారితులైన స్త్రీల కళ్ళలోని అశ్రుగ్రంథులు ఎక్కువ చురుకుగా పనిచేస్తాయి. అయితే ఇది ఆ స్త్రీల శరీర నిర్మాణ విలక్షణతా లేక ఆయా సమాజాల సంస్కృతులు అలవర్చిన లక్షణమా అన్నది ఇదమిత్థంగా తేలని ప్రశ్న. ఏమైనా ఇది ఆయా సమాజాలు స్త్రీలకు నిర్దేశించిన లేక అలవర్చిన లక్షణంగానే అనిపిస్తుంది.

కన్నీటికి సంబంధించి మరొక్క మాట! కన్నీరు మన కళ్ళను తడిచేసి శుభ్రంగా ఉంచటానికి మాత్రమేకాక బ్యాక్టీరియా నుంచి రక్షణ కూడా కల్పిస్తుంది. కన్నీటిలో



'లైసోజైమ్' (Lysozyme) అనబడే ఒక ఎంజైమ్ ఉంటుంది. అది మన కళ్ళలోకి ప్రవేశించే బ్యాక్టీరియాని నశింపజేసి మన కళ్ళు ఇన్ఫెక్షన్‌కి గురికాకుండా కాపాడుతుంది.





ప్రేమికుల విషయంలో అలా కాదు. ప్రేయసీ ప్రియులు ఒకరి కళ్ళలోకి ఒకరు ఎంతసేపు చూసుకున్నా అది అవతలి వాళ్ళను ఛాలెంజ్ చేయడం కిందికి రాదు. సరికదా ప్రేమ వ్యక్తీకరణకిందికి వస్తుంది. అలా చూసుకుంటున్నప్పుడు ఇద్దరూ తమకు తెలియకుండానే అవతలివాళ్ళ కనుపాపలు ఎంత నల్లగా, పెద్దగా అవుతోంటే అంతగా తమ పట్ల ప్రేమ ఉందని ఆనందంతో తల మునకలవుతారు. అదే చిన్న చుక్కలా కుంచించుకుపోతుంటే తమ ప్రేమలో ఎక్కడో ఏదో లోపముందని అనీజీగా ఫీలవుతారు.

రకరకాల చూపులు

ఒక మనిషి చూపుల్ని బట్టి అతని మూడ్ ఎలా ఉందో అతని అభిప్రాయం ఏమిటో చూచాయగా తెలుసుకోవచ్చు. నిత్య జీవితంలో మనం రకరకాల మనుష్యుల తాలూకు రకరకాల చూపుల్ని గమనిస్తుంటాము. వీటి గురించి ఇక్కడ వివరంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు గానీ అయినా స్థూలంగా చూద్దాము.

చూపులు వాల్చటం

చూపులు వాల్చేయటం లేక నేలచూపులు చూడటం బిడియాన్నీ అణకువనీ సూచిస్తుంది. ఇంతకుముందే చెప్పుకున్న అధికారి ముందు ఉద్యోగి చూపులు ఈ కోవలోకి వస్తాయి. చూపుల్ని వాల్చటం ద్వారా 'నీ ముందు తల వంచుతున్నా'ననే భావన వ్యక్తమవుతుంది.



స్త్రీపరంగా చూస్తే మరో అన్వయం ఉంది. పురుషుడి ముందు చూపుల్ని తప్పిస్తూ అటూ ఇటూ చూసే స్త్రీ 'చంచల స్త్రీ' అవుతుంది. అదే చూపుల్ని వాల్చి నేల వేపుకు చూసే స్త్రీ వినయవతి అయిన సంప్రదాయక స్త్రీ కిందికి వస్తుంది.

సీరియస్‌గా చూడటం



సీరియస్‌గా చూసే చూపుల్లో కనుబొమలు పైకిపోయి కొంత కోపం కనిపిస్తుంది. కళ్ళు విప్పారి పెద్దగా ఉంటాయి. కళ్ళు విపార్చటంలో ఇష్టమూ, కనుబొమలు పైకిపోవటంలో కోపమూ.... ఇలా రెండు పరస్పర విరుద్ధ భావాలు ఉండే చూపుల్ని సామాన్యంగా తండ్రి తప్పుచేసిన కొడుకువేపు ఎక్కుపెడతాడు ఇలాంటి చూపుల్ని ఎక్కువసేపు ఉంచటం జరగదు. కోపంతో కూడుకున్న ఆశ్చర్యం కూడా ఇలాంటి చూపులు మనకు కనిపిస్తుంది.

కళ్ళు పెద్దవి చేసి చూడటం


స్వల్పంగా ఆశ్చర్యం కలిగినప్పుడు మనం కళ్ళు పెద్దవి చేసి చూస్తాము. ఇలా చూస్తున్నప్పుడు మన కంటి తెలుపు భాగంపై వైపున



లేక కింది వైపున, లేక రెండు వైపులా కూడా ఎక్కువ కనిపిస్తుంది దొంగ ఆశ్చర్యాన్ని ప్రదర్శించటానికి కూడా మనమిలా చూస్తాము. అంటే వెక్కిరింత సందర్భంలో నన్నమాట!

నిర్వికార చూపులు

అలసిపోయినప్పుడు లేక పగటి కలల్లో మునిగినప్పుడూ మనం నిర్వికారంగా చూస్తాము. కిటికీలోంచి బయటికీ, గదిలో గోడవైపూ మనమిలా చూస్తాము. కొత్తగా ప్రేమంలో పడ్డప్పుడూ ప్రియురాలు దూరంగా ఉన్నప్పుడూ ఈ చూపులు మన మొహంలోకి వస్తాయి



క్షణంలో వెయ్యోవంతులో ఏం జరుగుతుంది?

మీరొక వీధిలో నడుస్తుంటారు. సడన్‌గా మీ వెనక నుంచి ఒక కారు బొయ్‌మని శబ్దం చేస్తూ మీ పక్కనుంచి దూసుకుపోతుంది. అంత చప్పుడుతో కారు మీ పక్కకు వచ్చేసరికి ఒక్క గెంతున మీరు అవతలకి దూకుతారు.

సరిగ్గా మీరు అవతలకి దూకబోయే క్షణాన, ఆ త్రుటిలో, మీ శరీరంలో ఏఏ మార్పులు ఎలా జరుగుతాయో తెలుసా? రిలాక్స్‌డ్‌గా ఉన్న మీ శరీరం కాస్తా ఒక్క సెకనులోపల తీవ్ర ఉద్రిక్త స్థితికి వచ్చేస్తుంది. అంతేకాక మీ శరీరంలో వరసగా ఈ కింది స్పందనలు (Reactions) జరుగుతాయి.

కారు చప్పుడు విని పించిన దగ్గరి నుంచి	మీ శరీరపు స్పందన
12 మిల్లీ సెకండ్లకు	దవడ కండరాలు బిగుసుకుంటాయి
16 మిల్లీ సెకండ్లకు	కళ్ళు, కనుబొమలు కుంచించుకుంటాయి
20 మిల్లీ సెకండ్లకు	బుజాలు, మెడ కండరాలు కుంచించుకుంటాయి దీనితో బుజాలు పైకిలేచి తల ముందుకు జరుగుతుంది
50 మిల్లీ సెకండ్లకు	మోచేతులు ముడుచుకుంటాయి. అరిచేతులు నేలవేపు వంగటం మొదలెడతాయి
60 మిల్లీ సెకండ్లకు	పొత్తికడుపు కండరాలు కుంచించుకుంటాయి. ఛాతీ ఎముకలు కిందికి జరుగుతూ శ్వాస బిగుసుకుంటుంది.
70 మిల్లీ సెకండ్లకు .	మోకాళ్ళు వంగుతాయి
80 మిల్లీ సెకండ్లకు	వృషణాల కండరాలు బిగుసుకుంటాయి. పాదాల వేళ్ళు పైకి లేస్తాయి
90 మిల్లీ సెకండ్లకు .	గుండె వేగం పెరుగుతుంది
100 మిల్లీ సెకండ్లకు	గొంతు పొడారిపోతుంది. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది
150 మిల్లీ సెకండ్లకు	శ్వాసలో సక్రమత లోపిస్తుంది
200 మిల్లీ సెకండ్లకు	అరిచేతుల్లో చెమటలు పోస్తాయి
250 మిల్లీ సెకండ్లకు	మొహం పాలిపోతుంది

వెంటవెంటనే వరుసగా జరిగిపోయే ఈ చర్యలన్నీ కూడా మెదడు కణాలు జారీచేసే ఆజ్ఞలు - మొహం నుంచి, మెడ నుంచి, బుజాలు, వొళ్ళు (Trunk), చేతులు, కాళ్ళు, పాదాలు దాకా వెల్లువలా విరుచుకు పడుతూ ప్రవహించే నెర్వ్ మేసేజెస్ (Nerve Messages) మూలంగా జరుగుతాయి. పై చర్యలన్నీ అసంకల్పితంగా, మనకు తెలిసే లోపలే జరిగిపోతాయి.

''ముందు తప్పుకో, ఆ తర్వాత ఆలోచించు'' అంటూ మన శరీరం తనకు తాను అందించుకునే ఆజ్ఞ ద్వారా జరిగిపోతాయీ చర్యలు. పక్కకు తప్పుకోకుండా 'ఏమిటా ఇది' అని మీరు ఆలోచించబోయారంటే మీ పని గోవిందా అన్నట్లే కదా!!

ఆపత్కాలంలో జరిగే ఈ చర్యల తాలూకు ప్రతిస్పందనలను 'రెడ్ లైట్ రిఫ్లెక్స్' (Red Light Reflex) అంటారు.





5

ముక్కు

మనుషుల ముక్కులను పరిశీలించినప్పుడు మనకు రకరకాల రూపాలు కనిపిస్తాయి. సన్నగా పొడుగ్గా చివర కొద్దిగా కొసదేలి అందంగా కనిపించే ముక్కు, పైనంతా అణిగిపోయి కేవలం ముక్కు పుటాలు మాత్రమే కనిపించే చట్టి ముక్కు, ఇలా.....

మనిషి మొహాన్ని పక్కనుంచి సైడ్ ప్రొఫైల్‌లో చూడండి, మొహానికి అందం తెచ్చేది ముక్కు రూపురేఖలేనని అర్థమవుతుంది.

మనకు సమీప బంధువులైన కోతులు చింపాజీల ముక్కులు ఇలా ఉండవు. వాటికి ముక్కు మనలా పైభాగం ఎత్తుగా కాకుండా చదునుగా ఉండి ముక్కు పుటాల వద్ద మాత్రం పైకి లేచి లోపలకి సొరంగాలలా కనిపిస్తుంది. కొన్ని కోతులకు ముక్కు పొడుగ్గా ఉన్నట్లు అనిపించినా అది మొహంతో పాటు పొడుగ్గా ఉంటుంది తప్ప దానికది ప్రత్యేకమైన ముక్కు రూపాన్ని అంటూ ఏర్పరచుకుని ఉండదు.

ముక్కు షేపు విషయంలో రకరకాల థియరీలు

మనిషి ముక్కు పరిణామ క్రమంలో ఇప్పుడున్న ప్రత్యేకమైన రూపాన్ని సంతరించుకోవటానికి రకరకాల కారణాలు చెప్పబడున్నాయి.

మాటనేర్చిన మానవుని స్వరానికి ఒక ప్రత్యేకమైన స్పష్టతనీ, నిర్దుష్టతనీ తేవటం కోసం ముక్కు ఇప్పుడున్నట్లుగా రూపుదిద్దుకున్నదని కొందరంటే కళ్ళకు దెబ్బ తగలకుండా కాపాడటం కోసం ముక్కు ఏర్పడిందని ఇంకొందరంటారు.

మొహాన్ని చేతివేళ్ళతో నొక్కి గమనించండి, కంటి దిగువ చెంప భాగంలో ఒక ఎముక తగులుతుంది. ఈ ఎముక, కంటి పైభాగాన ఉండే నుదుటి ఎముక, రెండు కళ్ళకూ మధ్య ఉండే మరో ఎముక, ఈ మూడు ఎముకల మధ్యా కన్ను రక్షింపబడు తుంటుందనీ, ఈ

రక్షణ కోసమే ముక్కు ఏర్పడిందనీ అంటారు వీళ్ళు

పై రెండు థియరీలూ అంత సంబద్ధంగా అనిపించవు. నమ్మశక్యంగా, సంబద్ధంగా అనిపించే మరొక థియరీ ఉంది దాని ప్రకారం :

దుమ్ము, ధూళి, వేడిగాలులు లేక శీతల పవనాల నుంచి శ్వాసకోశాల్ని రక్షించటం కోసం మనకు ముక్కు ఇప్పుడన్న విధంగా ఏర్పడిందన్నది ఆ థియరీ సారాంశం।

పరిణామక్రమంలో మనిషి చెట్లూ చేమల ప్రాంతం నుంచి మైదాన ప్రాంతాలలోకి వచ్చేసరికి అతను తీవ్రమైన గాల్పులు లాంటి కఠిన వాతావరణాలకు తట్టుకోవాల్సి వచ్చింది. ఆ ప్రయత్నంలో భాగంగానే బయటికి తెరుచుకుని ఉన్న ముక్కు పుటాలు కాస్త కిందికి వంపు తిరిగి ఉంటాయి. మైదాన ప్రాంతాలలోంచి మరింత శీతల ప్రదేశాలు, ఉష్ణప్రాంతాలలోకి చొచ్చుకుపోయిన కొద్దీ అతనికి ముక్కు నేటి ఎయిర్ కండిషనింగ్ లక్షణానికి చేరుకుని ఉంటుంది.

మన ముక్కు ఒక ఎయిర్ కండిషనర్!

ముక్కులో ఉండే ఎయిర్ కండిషనింగ్ లక్షణం గురించి తెలుసుకోవాలంటే మన శరీర ధర్మాలు కొన్నిటి గురించి తెలుసుకోవాల్సి ఉంటుంది.

మనం ముక్కులోంచి పీల్చేగాలి నేరుగా మన శ్వాసకోశాలలోకి చేరుకుంటుంది. శ్వాసకోశాలు దెబ్బతినకుండా ఉండాలంటే వాటి లోపలికి చేరుకునే గాలి 95°F (35°C) ఉష్ణోగ్రతను మించి ఉండకూడదు. ఆ గాలిలో 95 శాతం తేమ ఉండాలి. దుమ్మూ ధూళీ అసలుండకూడదు. మరో మాటలో చెప్పాలంటే -

మన ఊపిరితిత్తులకు చెందిన లోపలి సున్నితమైన గోడలు దెబ్బతినకుండా ఉండాలంటే మనం పీల్చే గాలి అతి శుభ్రంగానూ, తేమతో కూడుకుని పొడిగానూ ఉండాలి. రోజుకు 500 ఘనపుటడుగుల గాలిని లోపలికి సరఫరాచేసే మన ముక్కు మనం లోపలికి పీల్చే గాలికి పైలక్షణాలన్నీ ఉండేట్లుగా చూస్తుంది.



పీల్చేగాలి ఎలా శుభ్రపడుతుంది

మన ముక్కు లోపలి భాగంలో ఉండే అతి పల్చటి చీమిడిపొర రోజుకు 24 ఔన్సుల నీటిని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఉత్పత్తి అయిన నీటి తాలూకు తడిపొర కదలకుండా అలా నిశ్చలంగా ఏమీ ఉండదు. ఈ పొర కిందిభాగాన 'సిలియా'

(Cilia)గా పిలవబడే లక్షలాది సూక్ష్మమైన వెంట్రుక కణాలుంటాయి. ఈ సూక్ష్మకణాలు నిముషానికి 250 సార్లు చొప్పున చలిస్తూ నిముషానికి అంగుళం చొప్పున పైన చెప్పిన తడిపొరను గొంతు లోపలికి నెడుతుంటాయి. గురుత్వాకర్షణ శక్తి కారణంగా గొంతుదాకా వచ్చిన ఆ పొరను మనం లోపలికి మింగేస్తాము. ముక్కు రంధ్రాల లోంచి ఈ పొరంతా లోపలికి చేరటానికి తడవకు 20 నిముషాల సమయం పడుతుంది.



మనం లోపలికి పీల్చే గాలి ఈ పొరమీంచి ప్రయాణిస్తూ తేమను సంతరించుకుంటుంది. అంతే కాదు గాలితోపాటు బయటి నుంచి వచ్చే దుమ్మూ ధూళీ ఆ పొరకు అంటుకుపోవటం వల్ల ఆ మలినాన్ని పొర ద్వారా మనం లోపలికి మింగేస్తాము. శుభ్రమైన గాలి మాత్రం మన శ్వాసకోశాలకు చేరుకుంటుంది.

వేడిమినీ తేమను గ్రహించే ముక్కు

ముక్కులో ఉండే అద్భుతమైన ప్రక్రియ వల్ల మనం మళ్ళీ శ్వాసకోశాల నుంచి బయటికి వదిలే గాలి ముక్కులోంచి ప్రయాణిస్తుండగా కొంత వేడిమినీ తేమనూ కోల్పోయి బయటి గాలిలో కలుస్తుంది. గాలి ముక్కు నుంచి లోపలికి ప్రయాణిస్తున్న సందర్భంలో సంతరించుకున్న వేడిమి, తేమలో దాదాపు నాలుగో వంతు భాగం తిరిగి బయటికి వస్తున్న సందర్భంలో ముక్కులో వదిలి వేయబడుతుందంటే లోపల ఎంతి అద్భుతమైన ప్రక్రియ జరుగుతుందో గ్రహించవచ్చు!

ఎవరికైనా గాని ముక్కు పైన చెప్పిన రీతిలో పనిచేయకపోతే 24 లేక 30 గంటల లోపల అతని ఊపిరితిత్తులు తీవ్రమైన దుస్థితికి చేరుకుంటాయి. అలాంటి పేషెంట్లకు కృత్రిమమైన ముక్కును అమర్చటానికి వైద్యరంగంలో ప్రయత్నాలు జరిగాయిగాని సహజమైన ముక్కులోలా పైన చెప్పిన ప్రక్రియ కృత్రిమ ముక్కులో సాధ్యంకాలేదు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఒక పైలట్ నడుపుతున్న యుద్ధ విమానపు కాక్‌పిట్ పైభాగం ఏకారణంవల్లో ఊడిపోయింది. టాపు లేకుండానే అతను మైనస్ 25°F వాతావరణంలో గంటకు 250 మైళ్ళ వేగంతో విమానాన్ని నడుపుకుంటూ తన

స్థావరానికి తిరిగి వచ్చాడు.

రెండుగంటలపాటు ప్రయాణం చేసిన ఈ సందర్భంలో తీవ్రమైన గాలి వత్తిడికీ, అంతకంటే తీవ్రమైన మంచుకోతకీ అతని మొహం చీరుకుపోయి ఎంతగా రూపురేఖలు మారిపోయినా అతని ముక్కు మాత్రం తన లోపలిభాగాన్ని చెడకుండా సురక్షితంగా కాపాడుకోగలిగింది. అతను కేవలం కొంత గొంతునొప్పికి గురయ్యాడు తప్ప అతని ముక్కు లోపల మాత్రం ఏ డామేజ్ కాలేదు. దీనినిబట్టి ముక్కు ఎంత ప్రత్యేకమైనదో అర్థం చేసుకోవచ్చు.

ముక్కు లోపల ఎయిర్ కండిషనింగ్ కార్యక్రమం సజావుగా సాగాలంటే ముక్కు ఎంత పెద్దగా ఉంటే అంత మంచిది. అలా అని ముక్కు మరీ పెద్దగా ఉంటే ముందువైపుకు చూసే దృష్టికి అడ్డం అవుతుంది. అందుకని రాజీ పద్ధతిలో ముక్కు ప్రస్తుతమున్న స్థితిలో (త్రికోణాకారంలో పైపెదవి దాకా వచ్చి ఆగిపోయింది.

పీల్చేగాలిని బట్టి ముక్కు షేపు

మనుషులు నివసించే ప్రాంతాల శీతోష్ణస్థితులను బట్టి వాళ్ళ వాళ్ళ ముక్కుల రూపురేఖలుంటాయి. చలి ప్రాంతాలలో నివసించే ప్రజల ముక్కులు ఉష్ణప్రాంతాల్లలో నివసించే ప్రజల ముక్కుల కంటే పొడుగ్గా పొడుచుకుని ఉంటాయి

'చలిగా పొడిగా' ఉండే వాతావరణంలో నివసించే వారికి, పీల్చేగాలిలో 1 శాతం మాత్రమే తేమ ఉంటే 99 శాతం తేమను వాళ్ళు తమ ముక్కులోపలి పొరల్లో తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

'చలిగా తేమగా' ఉండే వాతావరణంలో నివసించే వాళ్ళు పీల్చే గాలిలో 9 శాతం తేమ ఉంటే మిగతా 91 శాతాన్ని వాళ్ళ ముక్కు తయారు చేసుకోవాల్సి ఉంటుంది.



'పొడిగా ఉండే ఉష్ణ' ప్రాంతాలలో నివసించే వాళ్ళు పీల్చే గాలిలో 27 శాతం తేమ ఉంటుంది మిగతా 73 శాతం తేమనూ వాళ్ళు తమ ముక్కు ద్వారా తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

'ఉష్ణప్రాంతపు తేమ' వాతావరణంలో నివసించే వారు పీల్చేగాలిలో 76 శాతం తేమ ఉంటుంది. 24 శాతం తేమను మాత్రమే వాళ్ళ ముక్కు తన లోపల తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

మనవాళ్ళు ముక్కును బట్టి మొహం అందాన్ని వర్ణించుతుంటారు. అందంగా ఉండే ముక్కును సంపెంగపువ్వు లాంటి ముక్కు అంటారు. కోటేరు లాంటి ముక్కు అంటారు అందంగా లేని ముక్కుల్ని చట్టిముక్కు, బండముక్కు అంటూ వెక్కిరిస్తుంటారు.

వాస్తవానికి అందంగా ఉండటానికి ముక్కులో వంకరటింకరలు లాంటి అవలక్షణాలు, అసాధారణమైన కొలతలూ లేకుండా ఉంటేచాలు. మాగజైన్లలోని అడ్వర్‌టైజ్‌మెంట్లలో కనిపించే మోడల్ అమ్మాయిల మొహాల్ని గమనించండి, వాళ్ళ ముక్కులకు సంబంధించినంతలో ప్రత్యేకమైన



ముక్కు పైభాగాన ఒక షేపంటూ ఏమీ

ముక్కును బట్టి అందమూ వికారమూ

అందమంటూ ఏమీ కనిపించదు.

పసిపాపాయిలను గమనించండి,



ఉండదు, ముక్కు పుటాల చివర మాత్రం చిన్న చిన్న రెండు బటన్‌లలా కనిపిస్తుంటాయి. వాళ్ళు పెరిగి పెద్దవుతున్న కొద్దీ మొహం కొలతల కనుగుణంగా ముక్కు కూడా ఒక షేపంటూ ఏర్పరచుకుంటుంది.

పసిపాపాయిల మోహం మనకు ముద్దుగా అనిపిస్తుంది. వాళ్ళ చిన్ని ముక్కు కూడా మనకు ముచ్చటగా ఉంటుంది. అంటే చిన్ని ముక్కు మనకు పసిదనానికి చిహ్నంగా కనిపిస్తుంది. పెద్దవాళ్ళలో కూడా చిన్న ముక్కు పసిదనానికీ, తద్వారా ముచ్చట గొల్పటానికి చిహ్నంగా కనిపిస్తుంది.




దీనిని బట్టి మన పూర్వీకులు ఏ ప్రాంతంలో నివసించేవారో ఆయా ప్రాంతపు వాతావరణానికి అనుగుణంగా వాళ్ళ వాళ్ళ ముక్కుల షేపులు ఏర్పడ్డాయని అర్థం చేసుకోవచ్చు.

ముక్కు వాసనను పసిగట్టటానికి పనికి వస్తుందన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. ముక్కు లోపలి పైభాగాన చిన్న నాణెమంతటి సైజులో రెండు కణజాల సమూహపు భాగాలుంటాయి. ఈ రెండు భాగాలలో సుమారుగా 50 లక్షల పసుపు పచ్చటి కణాలు నిండుకుని ఉండి అవి వాసనను గ్రహించటానికి ఉపయోగపడతాయి. శునకాలలో ఈ కణాల సంఖ్య 22 కోట్ల దాకా ఉంటుంది.

వాసన పసిగట్టటంలో మనకూ జంతువులకూ తేడా

వాసన పసిగట్టటంలో మనకు కుక్క కున్నంత సామర్థ్యం లేదనుకుంటాము గాని అది సరికాదు. పరిశుభ్రమైన బ్లాటింగ్ పేపరుతో చేయబడ్డ తివాచీ మీద ముక్కూ మొహం తెలియని వ్యక్తి నడుచుకుంటూపోతే ఆ అడుగుజాడల్ని మనం ముక్కుతో వాసన చూసి పసికట్టగలమని ప్రయోగాలలో రుజువైంది. అయితే వాసనలను పసిగట్టటంలో మనం శునకాలతో పోటీ పడగలమా?

లేదు! ఆధునికతను సంతరించుకుంటున్న కొద్దీ మనవూ శక్తిని కోల్పోతున్నాము. ప్రకృతిలోని సహజసిద్ధమైన పరిమళాలు నగరాలు, పట్టణాల వాతావరణంతో కలుషితమైపోయాయి. అంతే కాదు, మనం కూడా మన శరీరం వెలువరించే సహజసిద్ధమైన పరిమళాల్ని (మీ బాహు మూలాల్ని వాసన చూడండి తెలుస్తుంది!) పౌడర్లు, సెంట్లు, బట్టల మాటున కప్పి పెడుతున్నాము. పొరపాటున





ఎవరన్నా తమ శరీరపు సహజసిద్ధమైన వాసనను వెలువరిస్తుంటే స్నానం చేయలేదనో, చెమట కంపు కొడుతున్నాడనో చీదరించుకుంటాము. ఈ రకంగా మనం ప్రకృతిపరమైన సహజసిద్ధమైన వాసనలకి దూరం అవుతుండటంతో మన ముక్కు కూడా స్వతస్సిద్ధమైన తన ఆఘ్రాణశక్తిని కోల్పోతోంది. అంతటి సునిశితమైన ఆఘ్రాణశక్తి నేటి మన జీవనశైలికి అవసరం లేదు కూడా.

ఆడవారి ముక్కు చిన్నగా, మగవారి ముక్కు పెద్దగా....

సహజంగా మగవాళ్ళ ముక్కు పెద్దగానూ ఆడవాళ్ళ ముక్కు చిన్నగానూ ఉంటుంది. చిన్న ముక్కు కలిగి ఉండటం మూలంగా ఆడవారిలో పసిదనం కనిపించి తద్వారా వాళ్ళు అందంగా ముద్దొస్తూ కనిపిస్తారు.

పశ్చిమ దేశాలలో స్త్రీలు తమ ముక్కు స్వతహాగా పెద్దగా ఉంటే కాస్మెటిక్ సర్జరీ ద్వారా దానిని చిన్నగా చేయించుకుని తమ అందానికి వన్నె తెచ్చుకుంటారు. ఈ మధ్య ఇది మరీ ఎక్కువవుతోంది. ఇక పురుషుల విషయానికి వస్తే చరిత్రలో మొదటి నుంచీ పొడుగాటి ముక్కు ఉండటాన్ని పురుషత్వానికి చిహ్నంగా భావిస్తూ వస్తున్నారు

పురుషుడి ముక్కుకీ పురుషాంగానికో పోలిక

ఒక విచిత్రమైన విషయం ఏమిటంటే ఒక పురుషుడి ముక్కు ఎంత బలంగా ఎంత పొడవుగా ఉంటే అతని పురుషాంగం కూడా అంత పొడవుగా బలంగా ఉంటుందని నమ్మకం! ఈ నమ్మకం అనేక సమాజాలలో ఉంది. ఇది కేవలం మూఢ విశ్వాసం మాత్రమే. వాస్తవానికి ఒక వ్యక్తి ముక్కు సైజుకీ అతని పురుషాంగం సైజుకీ ఏ మాత్రం సంబంధం లేదు.

అయితే ఒకటి - మనిషి శరీరపు ముందు భాగాన నిలువుగా మధ్య నుంచి ఒక గీతను గీస్తే ఆ భాగంలో ప్రత్యేకంగా పొడవుగా అర్ధభాగాలుగా కనిపించేవి రెండే రెండు అవయవాలుంటాయి. అవి ఒకటి - అతని ముక్కు, రెండు - అతని పురుషాంగం. బహుశా ఈ కారణంవల్ల ఈ రెంటికీ మధ్య పోలికల్ని ఊహించుకుంటున్నారేమో జనం....

ముక్కు పట్ల మూఢ నమ్మకాలు....

ఆటవికులు, గిరిజనులులాంటి అనాది సమాజాలలో ముక్కుకు సంబంధించి ఒక మూఢనమ్మకం కనిపిస్తుంది. అదేమిటంటే వీళ్ళకు ముక్కు రంధ్రాలు ఆ మనిషి ఆత్మ బయటికి పోవటానికి ఉపకరించే మార్గాలుగా కనిపిస్తాయి.

కొన్ని ఆటవిక తెగలలో మనిషి జబ్బుపడితే అతడి ముక్కు రంధ్రాలను మూసి వేయటం కూడా ఒక వైద్య పద్ధతిగా ఆచరించబడుతోంది. ఇలా చేయటం మూలంగా జబ్బు కాలంలో ఆ మనిషి ఆత్మ శరీరాన్నుంచి బయటికి పోదని నమ్ముతారు వాళ్ళు.

ఎస్కిమో తెగలో ఎవరన్నా మనిషి చనిపోయినప్పుడు అతడి అంత్య సంస్కారానికి హాజరవుతున్న వారు తమ ముక్కు రంధ్రాలకు అడ్డంగా లేడి చర్మం, వెంట్రుకలు, లేక గడ్డిని కట్టుకోవటం ఒక ఆచారం. చనిపోయిన మనిషి ఆత్మను వెంబడిస్తూ తమ ఆత్మలు కూడా ముక్కు రంధ్రాలలోంచి బయటికి పోతాయేమోనన్న భయంతో వాళ్ళిలా కట్టుకుంటారు.

సెలెబ్స్ తెగలో తీవ్ర అనారోగ్యానికి గురయిన మనిషి చేపల్ని పట్టటానికి ఉపయోగించే గాలాన్ని ముక్కుకు అడ్డంగా కట్టుకుంటాడు. ఒకవేళ ఆత్మ బయటికి పోయేటట్లుంటే గాలంతో దాన్ని వెక్కి లాగొచ్చునన్న ఉద్దేశ్యంతో.

అనేక సమాజాలలో చనిపోయిన మనిషి ముక్కుకు బిరడాల్ని గాని దూదిని గాని పెట్టటం జరుగుతుంటుంది. దీనికి కూడా పైన చెప్పిన మూఢనమ్మకం లాంటిదే



కొంత కారణం. అయితే ఈ నమ్మకం వాళ్ళకు కాన్షస్‌గా ఉంటుందనీ కాదు, తరతరాల్నుంచి నరాల్లో జీర్ణించిపోయి అన్‌కాన్షస్‌గా దాగిఉంటుంది.

ఇదంతా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రాణాలకు ఆధారం కాబట్టే వాటిద్వారా ఆత్మ అటూ ఇటూ ప్రయాణిస్తుందన్న నమ్మకం వల్ల! ఈ నమ్మకం ఆదిమ మానవుడి తాలూకు అజ్ఞాన దశలో ఏర్పడి ఉంటుంది. చనిపోతున్న మనిషి తాలూకు ఎగశ్వాస దిగశ్వాసలు ఈ నమ్మకానికి బలాన్ని చేకూర్చి ఉంటాయి. ఇప్పటికి కూడా ఈ నమ్మకం కనిపిస్తుంది. ఈ నమ్మకం వల్లే చదువుకున్న వాళ్ళలో ముఖ్యంగా క్రిస్టియన్లలో తుమ్మినప్పుడు 'బ్లెస్ యు' అంటుంటారు. హిందువుల్లో కూడా కొందరు తుమ్మగానే 'కృష్ణా' అని అనటాన్ని చూస్తుంటాము.





సాధారణ సమయంలో ఈ రెండు అవయవాలకీ మధ్య ఏ పోలికా లేకపోయినా సెక్సు కార్య సమయంలో ఉద్రిక్తత చెందినప్పుడు మాత్రం ఈ రెండు అవయవాలలోకీ రక్తం ప్రవహించి అవిరెండూ ఉబ్బుతాయని మాత్రం రుజువైంది. శ్రమ ఎరుగని ఒక పరిశోధకుడు ఈ విషయం మీద పరిశీలనలు జరిపి సెక్సు కార్యసమయంలో ముక్కులోని స్పాంజిలాంటి కణజాలంలోకి ఇలా రక్తం ప్రవహించటం మూలంగా అక్కడ టెంపరేచరు 3.5 నుంచి 6.5°F దాకా పెరుగుతుందని నిర్ధారించాడు.

ఆధునిక మానవుడిలో పైన చెప్పుకున్న మూఢనమ్మకం తొలిగిపోతోందేమో ననిపిస్తోంది. ఎందుకంటే అందంగా చెప్పుకోబడుతున్న ఆధునిక పురుషుడి ముక్కు చిన్నగానే ఉంటోంది. (ఒక్కసారి మీకు తెలిసిన నవతరం కథానాయకుల మొహాల్ని గుర్తుకు తెచ్చుకోండి, అర్థమవుతుంది.)



ముక్కు షేపును బట్టి వ్యక్తిత్వపు అంచనా


మరొక పురాతనమైన నమ్మకం ఉంది. అది మనిషి ముక్కు షేపును బట్టి అతని వ్యక్తిత్వాన్ని అంచనా వేయవచ్చు ననటం! ఈ నమ్మకం 19వ శతాబ్దపు ప్రారంభ దశలో పశ్చిమ దేశాలలో ప్రబలంగా ఉండేది. ఈ నమ్మకంతోనే 'నోసాలజీ' (Noseology) అనే కొత్త శాస్త్రానికి అంకురార్పణ జరిగింది. ఇది సూడో సైన్స్ తప్ప పక్కా సైన్సు కాదు.

అయితే ఒకటి, ముక్కు షేపు ఆ మనిషి ప్రవర్తన మీద కొంత ప్రభావాన్ని చూపే అవకాశం లేకపోలేదు. ఒక వ్యక్తి ముక్కు వికారంగా ఉంటే అతని మొహం కూడా వికారంగా కనిపిస్తుంది. ముక్కు అందంగా ఉంటే మొహం అందంగా కనిపిస్తుంది.



సమాజం అందంగా కనిపించే వాళ్ళ పట్ల సానుకూల సానుభూతి ధోరణితోనూ అందంగా లేని వాళ్ళ పట్ల తిరస్కార నిర్లక్ష్య ధోరణితోనూ ప్రవర్తిస్తుంది. ఇది సైకాలజీ రుజువు చేసిన వాస్తవం.

తనకు సానుకూలంగా ఉండే పరిసరాల మధ్య మనిషి ఆత్మవిశ్వాసంతో సంయమనంతో ప్రవర్తిస్తాడు. తిరస్కార పరిస్థితుల మధ్య మనిషి నైరాశ్యంతో విమర్శనాత్మక దృష్టితో ప్రవర్తిస్తాడు. ఈ రకంగా మాత్రం



మనిషి ముక్కు షేపు అతడి ప్రవర్తన మీద కొంత ప్రభావాన్ని చూపే అవకాశముంది.


భావ వ్యక్తీకరణలో ముక్కు పాత్ర


ఉద్వేగ సమయాలలో కళ్ళు, నోరు మార్పులు చెందుతూ ప్రధాన పాత్ర వహించినట్లుగా ముక్కుకు అంత ప్రాధాన్యత ఉండదు. కోపమూ, బాధ సమయంలో ముక్కుపుటాలు అదురుతాయి. అయిష్టం, అపనమ్మకం, అసహ్యం లాంటివి ఏర్పడ్డప్పుడు ముక్కు వెనక్కు కుంచించుకుంటుంది. లేకపోతే పుటాలు వెడల్పుగా అవుతాయి. అంతకుమించి 'ముక్కు భాష' అంటూ పెద్దగా ఏమీ ఉండదు.

అయితే చేతితో ముక్కును స్పృశించడాన్ని మనం రకరకాల సందర్భాలలో రకరకాల విధాలుగా చేస్తుంటాము.

అవతలి మనిషితో అబద్ధం చెబుతూ వంచిస్తున్నప్పుడు చేతితో ముక్కు నలుముకోవడమో, ముక్కును తడమటమో చేస్తాము.

బాగా అలిసిపోయినప్పుడూ, మనో సంఘర్షణలో ఉన్నప్పుడూ, తీవ్రమైన ఆలోచనల్లో ఉన్నప్పుడూ మనం ముక్కు పైభాగాన్ని రెండు వేళ్ళ మధ్యా అదిమి పట్టుకునే అవకాశం ఉంది. ఇలా చేతితో ముక్కును పట్టుకున్న మనిషి ఏదో ఇబ్బందిలో





ఉన్నాడనీ, సహాయం అవసరమైన స్థితిలో ఉన్నాడనీ, ఆ సహాయాన్ని తనకు తాను చేతితో ముక్కును పట్టుకోవటం ద్వారా అందించుకో ప్రయత్నిస్తున్నాడనీ అనుకోవచ్చు.

మనల్ని ఎవరైనా కష్టమైన ప్రశ్నవేసి దానికి మనం సమాధానం చెప్పలేక లోలోపల అవస్థ పడుతున్నప్పుడు వెంటనే మన చేయి ముక్కు వద్దకు వెళ్ళి ముక్కును రాకటమో నొక్కటమో చేస్తుంది.

నైరాశ్యంతో కొట్టుమిట్లాడుతున్నప్పుడూ వంటరితనంలో బోరు చెందుతున్నప్పుడూ మనిషి తన చేతివేలితో ముక్కులోపల కెలుకుతుంటాడు. ట్రాఫిక్ జామ్ అయిన సందర్భంలో డ్రైవర్లు అసహనంగా ఎదురుచూస్తూ ఇలా ముక్కును కెలుకుతుండటాన్ని గమనించవచ్చు.

వంటరితనంలో స్త్రీలు కూడా ముక్కు లోపలి భాగాల్ని కెలుకుతూ కూర్చుంటారు. లేక నలుగురిలో ఉన్నప్పుడు తరచుగా ముక్కు పుటాల చివర భాగాన్ని బొటనవేలితో గిల్లుతుంటారు. మనో విశ్లేషణకర్తలు దీనికి మరో కారణాన్ని చెబుతారు గాని అదిక్కడ అప్రస్తుతం.

ప్రేమించుకుంటున్నప్పుడు ప్రేయసీ ప్రియులు ఒకరి ముక్కును ఒకళ్ళు ముద్దు పెట్టుకుంటారు. చిన్నగా కొరుకుతారు. అదొక చిలిపి కార్యం.

పసిఫిక్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఒకరి నొకళ్ళు కలుసుకున్నప్పుడు పలకరింపు ధోరణిలో ఒకరి ముక్కుకు ఒకరి ముక్కును ఆనించుతారు. పశ్చిమ దేశాల షేక్ హాండ్ లాంటి పద్ధతిది.

ముక్కు పిండి వసూలు చేయుటం

యూరపులో ఒకప్పుడు టాక్సు కట్టని ప్రజల ముక్కును చీల్చేవాళ్లు. 'ముక్కు పిండి వసూలు చేస్తా'ననటం దాని నుంచే పుట్టుకు వచ్చి ఉంటుంది.

లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు కోయటం గురించి మనం విన్నాము. ముక్కును కోయటం పనిష్మెంట్‌గా కూడా కొన్ని కొన్ని సమాజాలలో అరుదుగా జరుగుతుంటుంది.





6 నోరు

నోటిని ఆంగ్లంలో **'ముఖం యొక్క యుద్ధభూమి'** అంటారు. నోటితో మనం కొరుకుతాము. నాకుతాము. చప్పరిస్తాము. రుచి చూస్తాము. మింగుతాము. ఆవలిస్తాము. అరుస్తాము. కాక, మాట్లాడతాము కదా. జంతువుల కంటే మనకు అదనంగా ఉన్న విశిష్ట లక్షణం ఈ మాట్లాడటం.

చాలా మందికి వార్ధక్యం వచ్చేసరికి రుచిని పసికట్టగలిగే గుణం తగ్గిపోతుంది. పళ్ళు కదలటమో రాలిపోవటమో జరుగుతాయి. ఇవికాక యవ్వనంలో బిగుతుగా అందంగా ఉండే పెదాలు కూడా తమలోని సాగే గుణాన్ని కోల్పోయి ముడతలతో జారిపోతాయి

ముసలితనంలో ఏర్పడ్డ పెదాల షేపును బట్టి అంతకు మునుపు జీవితంలో ఆ వ్యక్తి ఎంత ఉద్వేగంతో గడిపాడో చెప్పవచ్చు.


జీవితమంతా బాధ్యలతోనూ బాధలతోనూ విషాదం తోనూ గడిపిన వ్యక్తికి వార్ధక్యానికి వచ్చేసరికి పెదాల కొనలు శాశ్వతంగా కిందికి జారిపోయి మనకా గీతలు స్పష్టంగా తెలుస్తుంటాయి. సంతోషం వచ్చినప్పుడు అతని పెదాలు అంతకు పూర్వంలా నవ్వటానికి సహకరించవు.

మనోభావాలకనుగుణంగా నోరు

బాహ్యానికి కనిపించే మన అవయవాలన్నిటిలోకి ఎప్పుడూ పనిచేస్తూ కనిపించేది నోరే. అతేకాక నోరు మన భావాల్ని కూడా వ్యక్తం చేస్తుంటుంది. మన లోపల కదిలే భావాలనుగుణంగా మన పెదాలు తెరుచు కుంటాయి. కిందికి వాలతాయి. బిగుసుకుంటాయి వదులవుతాయి. ఈ రకంగా ...

మన నోటి చుట్టూ శక్తివంతమైన వృత్తాకార కండరం ఒకటి ఉంది. నోరు తెరుచుకోవటానికి గానీ మూసుకోవటానికి గానీ ఈ కండరం సహకరి


స్తుంటుంది. మనం పెదాలు బిగించినప్పుడు పని చేసేది ఈ కండరమే. మనం నోరు తెరిచినప్పుడు ఈ కండరం వ్యాకోచిస్తుంది. మూసినప్పుడు సంకోచిస్తుంది. నోటి చుట్టు పక్కల ఉండే మిగతా కండరాలు ఈ కండరాని కనుగుణంగా ఆయా ఉద్వేగాలానుసారం స్పందిస్తాయి.



కోపం

కోపతాపలలో నోటి ప్రదర్శనలు

మనకు కోపం వచ్చినప్పుడు ఆ కోపం తెప్పించిన వాళ్ళ మీదికి ఎగబడ బోతున్నట్లుగా మన నోటి కండరాలు ముందుకు తోసుకువస్తాయి. భయం కలిగినప్పుడు పారిపోతున్నట్లుగా వెనక్కు నెట్టుకుంటాయి. అంతేకాక ఆ సమయాన ఆయా ఉద్వేగాల కనుగుణంగా నోటిలోంచి శబ్దాలు రావటం కూడా జరుగుతుంది.




భయం

మనం నిశ్శబ్దంగా కోపాన్ని ప్రదర్శిస్తున్నప్పుడు పెదాలు గట్టిగా బిగుసుకుని నోటి కొనలు ముందుకు తోసుకువస్తాయి. కోపాన్ని బాహ్యానికి వ్యక్తం చేస్తున్నప్పుడు అరవటం కోసం నోరు తెరుచుకుని పైపళ్ళూ, ముందు పళ్ళూ బయటికి కనిపిస్తాయి. అయితే నిశ్శబ్ద కోపంలో పెదాల కొనలు ముందుకు జరిగి ఉండటంతో ఆ సమయాన నోరు దాదాపుగా చతురస్రాకారంలో కనిపిస్తుంది.

మనం భయం పడుతూ, ఆ భయాన్ని నిశ్శబ్దంగా భరిస్తున్నప్పుడు పెదాలు బిగుతుగా వెనక్కు జరిగి నోరు కొద్దిగా తెరుచుకుంటుంది. ఆ సమయాన పెదాల కొనలు వెనక్కి వెళ్ళగలిగినంతగా వెళ్తాయి.

అరుస్తూనో ఆర్తనాదనం చేస్తూనో భయాన్ని వ్యక్తం చేస్తున్నప్పుడు నోరు పెద్దగా తెరుచుకుని పెదాలు పైకి వెనక్కి బాగా వ్యాకోచిస్తాయి..



చీదర

పైన చెప్పిన ఆయా లక్షణాల్ని మీకు వీలయినప్పుడు ఎదుటి వ్యక్తుల్లో గమనించండి, తెలుస్తుంది. అంతేకాక ఇలా ఎదుటి వ్యక్తుల్ని సదా గమనిస్తూ దాన్నో హాబీగా చేసుకుంటే జీవితం సరదాగానే కాక

ఆసక్తికరంగా కూడా ఉంటుంది.

మనం సంతోషంగా సరదాగా ఉన్నప్పుడు ఒకోసారి చిరునవ్వును వెలువరిస్తాము. మరోసారి పళ్ళు బయటపెట్టి హృదయపూర్వకంగా నవ్వుతాము. ఇలా పెద్దగా నవ్వుతున్నప్పుడు ముందువేపు పైపళ్ళు పూర్తిగా కనిపిస్తాయి గాని కింది పళ్ళు మాత్రం స్వల్పంగా మాత్రమే బయటపడతాయి.



సంతోషం

సంతోషకరమైన సందర్భాలలోనేకాక విషాదకర సందర్భాలలో కూడా మనం నవ్వానికి ప్రయత్నిస్తాము. యాడవలేక నవ్వటం లాంటిదిది. దీనిని `Sad Smile' అంటారు. ఈ విషాదనవ్వు సందర్భంలో కళ్ళ చుట్టూ పొరలలో నవ్వు చిహ్నాలు కనిపించినా నోటి కొనలు మాత్రం నవ్వటానికి సహకరించవు. ఎలక్షనులో ఓడిపోయిన సందర్భంలో పొలిటీషియన్ల నవ్వును ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఆశ్చర్యం

మన నోటికి సంబంధించి మూడు ముఖ్య భాగాలున్నాయి. అవి :


పెదవులు,

దంతాలు,

నాలుక.

జంతువులకీ మనుషులకీ పెదాల్ని గమనించండి. జంతువుల పెదాలు పళ్ళ కంటుకున్నట్లుగా లోపలి వేపుకు వంపు తిరిగి ఉంటాయి. కాని మన పెదాలట్లా కాదు. చిగుళ్ళ నుంచి బయటివేపుకు వంపు తిరిగి ఉంటాయి. పరిణామ క్రమంలో వచ్చిన మార్పు ఇది!

జంతువులలో పెదవుల తడిభాగం లోపలి వేపుకు మూసుకుని ఉంటుంది. కాని మనకు బయటి వేపుకి వంపు తిరిగి ఉంటుంది. అందుకనే నోరు మూసుకుని ఉన్నప్పుడు కూడా మన పెదవుల తడిభాగం పైకి కనిపిస్తుంటుంది. సమస్త జంతుజాతిలోనూ ఒక్క మనిషికి మాత్రమే పెదవులు ఇలా ఉంటాయి.



విచారం

నల్లివాళ్ళ పెదాలు తెల్లివాళ్ళ పెదాలకంటే లావు

పెదవులు బయటికి సంపూర్తిరిగి ఉండటం మూలంగా మనకు నోటి ద్వారా రకరకాల సంకేతాల్ని వెలువరించటానికి వీలు కుదిరింది. తెల్లగా, ఎర్రగా ఉండే వాళ్ళలో మొహానికి సంబంధించిన వర్ణానికీ పెదవుల వర్ణానికీ తేడా ఉంటుంది. కాబట్టి వాళ్ళకు నోటితో సంకేతాల్ని వెలువరించటం తేలికగా ఉంటుంది.

కాని నల్లగా ఉండే వాళ్ళకి మొహం రంగూ పెదాల రంగూ ఒకటిగానే ఉంటాయి. అందుకే ప్రకృతి నల్లగా ఉండేవాళ్ళ సౌలభ్యంకోసం వాళ్ళ పెదాల్ని లావుగా ఉండేట్లు చేసింది. వర్ణరీత్యా వాళ్ళకు మొహమూ పెదాలూ ఒకేలా ఉన్నా పెదాలు లావుగా ఉండటంతో పెదాల్ని వెలువర్చే సంకేతాలు ఎదుటివాళ్ళకు తేలికగా అందుతాయి.

మీరు గమనించండి, తెల్లగా ఉండేవాళ్ళ పెదాలు పల్చగానూ, నల్లగా ఉండేవాళ్ళ పెదాలు లావుగానూ ఉంటాయి. దీనిని ప్రకృతి వైచిత్ర్యం కింద అనుకోవచ్చు, పరిణామక్రమంలో ఎవరికి వాళ్ళు సంతరించుకున్న సౌకర్యం కింద అనుకోవచ్చు.

దంతాలు నమలటం కోసమేనా?

ఇక పెదవుల లోపల ఉండే దంతాలను తీసుకుంటే మానవులకు సంబంధించినంతలో అవి ఆహారాన్ని నమలటానికే ఎక్కువ ఉపయోగపడుతుంటాయి. కానీ జంతువులకు అట్లా కాదు.

మీరు కోతికి ఏదన్నా పుల్లలాంటిది ఇవ్వండి, దాన్ని అది వెంటనే నోట్లో పెట్టుకుని పెదవులతో నాలికతో స్పర్శించీ, పళ్ళతో కొరికీ చూస్తుంది. ఆ తర్వాతనే చేతిలోకి తీసుకుని పరీక్షించటానికి ప్రయత్నిస్తుంది.

కోతులే కాదు మన పసి పసిపిల్లలకు కూడా ఏదన్నా వస్తువునిస్తే దానిని వెంటనే నోట్లో పెట్టుకుంటారు. అయితేమనం బాల్యాన్ని వీడి పెద్దవుతున్న కొద్దీ ఈ పరిశోధనా లక్షణాన్ని వదిలేస్తాము

జంతువులు పోట్లాట సమయంలో తన ప్రత్యర్థులతో కలబడి నోటితో పీకి పిప్పి చేయటానికి ప్రయత్నిస్తాయి కాని మనం మాత్రం అట్లా కాదు. పోట్లాట వస్తే ముందు నోటితో అరుస్తాము. మరీ కలబడాల్సి వస్తే చేతుల్తో కొడతాము, గుద్దుతాము, కుమ్ముతాము, ఇక ఆఖరుగా లాభం లేదనుకున్నప్పుడు మాత్రమే నోటితో కొరకానికి ప్రయత్నిస్తాము.

మనకు చేతితో ఆయుధాల్ని ఉపయోగించటం వచ్చు కాబట్టి కొరికే అవసరం రాదు. అందుకే ఆహారాన్ని చీల్చటానికి పనికివచ్చే మన కోరపళ్ళు రెండూ ఇలా ఉపయోగించక పోవటం వల్లే పరిణామ క్రమంలో నేడు చిన్నగా అయిపోయాయి. నోరు తెరుచుకుని మీ పళ్ళనొకసారి పరీక్షించుకోండి. నోటికి రెండు వేపులా మొనల్గా కనిపించే కోరపళ్ళు రెండూ ఇప్పటికీ మిగతా పళ్ళ కంటే కొద్ది పెద్దగా కనిపిస్తుంటాయి.

పాలపళ్ళూ, జ్ఞానదంతాలూ



మనుషులకు యవ్వనం చిగురించే నాటికి పాలపళ్ళు రాలిపోయి 28 దంతాలు ఏర్పడతాయి. యవ్వనం నిండుకునే సమయానికి జ్ఞానదంతాలుగా పిలవబడే మిగతా నాలుగు దంతాలూ నోటిలోపల వెనకభాగాన ఏర్పడి మొత్తం 32 పళ్ళు అవుతాయి. ఒకోసారి కొందరికీ ఈ నాలుగు దంతాలూ ఏర్పడకుండా కొద్దిమాత్రం ఏర్పడి మొత్తంమీద 28 నుంచి 32 మధ్య దంతాలుంటాయి.

పళ్ళు మనకుకొరకటానికీ, నమలటానికీ మాత్రమేకాక ఒకోసారి పళ్ళు బిగబట్టటానికీ, కోపం వచ్చినప్పుడు పళ్ళు పటపటా నూరటానికీ కూడా ఉపకరిస్తాయి. డాక్టరు ఇంజెక్షను చేయబోతున్నప్పుడు కొందరి మొహాల్ని గమనించండి, పళ్లు బిగబట్టి ఎంత బాధాకరంగా చూస్తుంటారో....

కొందరికి దంతక్షయమూ, కొందరికి పటిష్ట దంతాలూ

పళ్ళమీద ఎనామిల్ అనబడే గట్టి పదార్థం ఉంటుంది. ఈ ఎనామిల్ మః శరీరంలో ఉండే అన్ని పదార్థాలలోకీ గట్టిగా ఉంటుంది ఈ రోజుల్లో దంతక్షయః ప్రపంచవ్యాప్తంగా మనుషుల్ని వేధిస్తోంది.

దంత క్షయానికి మూలకారణం బ్యాక్టీరియా. మనం ఆహారాన్ని తినూ ష్క మధ్య మిగిలిపోయే పదార్థాల మీద ఆధారపడి ఈ బ్యాక్టీరియా అభివృద్ధి చెందుతుంది ముఖ్యంగా తీపి పదార్థాలు ఈ బ్యాక్టీరియాని వృద్ధి చేస్తాయి.



తాంబూల సేవనంతో పండిన పెదాలు ఏమర్థాన్ని చెబుతాయి?

స్త్రీ పెదాలనీ పురుషుల పెదాలనీ గమనించినప్పుడు స్త్రీల పెదాలు పురుషుల పెదాలకంటే పెద్దగా ఉన్నట్లు అనిపిస్తాయి.

లైంగికంగా ఉద్రిక్తత చెందినప్పుడు మన పెదాలు ఉబ్బుతాయి. అంతేకాక స్వల్పంగా వర్ణభేదం చెంది ఎర్రగానూ అవుతాయి. ఇవి ఆపోజిట్ సెక్స్‌లో - అంటే ఆ వ్యక్తి పురుషుడయితే స్త్రీలో లేక స్త్రీ అయితే పురుషుడిలో ఆకర్షణను పెంచుతాయి. మరో రకంగా చెప్పాలంటే లైంగిక ఉద్రిక్తతా సమయంలో పెద్దగా ఎర్రగా అయిన పెదాలు అవతలివాళ్ళకు 'సెక్స్ సిగ్నల్స్'ని పంపుతాయి.

ఇప్పుడంతగా లేదుగాని పూర్వం స్త్రీలు రాత్రి భోంచేసి పడక గదిలోకి చేరుకున్నాక తమలపాకులతో చిలకలు చుట్టి భర్తకందించి తాము వేసుకుంటారంటే ఇదే కారణం - తాంబూల సేవనంతో పండిన ఇరువురి పెదాలూ ఇక మనం సెక్సాటకు సిద్ధం కావచ్చునని ఒకరికొకళ్ళు సంకేతాల్ని పంపుకోవటం!

స్త్రీ పెదాలకూ ఆమె యోని పెదాలకూ సంకేత సారూప్యం ఉంది. లైంగికంగా ఉద్రిక్తత చెందినప్పుడు ఆమె నోటి పెదాలే కాకుండా యోని పెదాలు కూడా ఉబ్బి ఎర్రగా అవుతాయి. అంటే లైంగిక ఉద్రిక్తతా సమయంలో ఆమె తన రహస్యావయవపు సన్నద్ధతను బాహ్యానికి కనిపించే నోటి పెదాల ద్వారా వ్యక్తీకరిస్తోందన్నమాట!



ఆడవాళ్ళు - లిప్‌స్టిక్



ఆధునిక స్త్రీలు లిప్‌స్టిక్‌ని వేసుకోవటం లైంగిక సన్నద్ధతను సూచించటం కోసమే!

పాతతరం స్త్రీలు పడకగదిలో భర్తకు తన సన్నద్ధతను తెలియజేయటం కోసం తాంబూల సేవనం ద్వారా పెదాల్ని ఎర్రగా చేసుకుంటే ఆధునిక స్త్రీలు లిప్‌స్టిక్ వేసుకుంటూ భర్తకే కాక బజారులో ప్రతి పురుషుడికీ తన సన్నద్ధని తెలియజేస్తూ తిరుగుతుంటారు ఇది వాళ్ళు కోరుకుంటున్న లైంగిక స్వాతంత్రతను సూచిస్తుంది

కొందరు మనుషులు ఎన్నో తీపిపదార్థాలు తిన్నా కూడా వాళ్ల పళ్ళకేమీ కాదు. కొందరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాళ్ళ పళ్ళు తేలికగా పుచ్చిపోవటం లేక రాలిపోవటం జరుగుతుంది

సామాన్యంగా ఆహార పదార్థాలు లోపలివేపు కింది పళ్ళలో ఎక్కువగా ఇరుక్కుంటాయి. లెక్క ప్రకారం ఇవి త్వరగా నాశనం కావాలి. కాని విచిత్రమేమిటంటే చాలా మందికి లోపలి వేపు కిందిపళ్ళే బలంగా ఉంటాయి

పశ్చిమ దేశాలలో 90 శాతం మందికి లోపలి వైపు కింది పళ్ళు ఆరోగ్యంగా ఉంటున్నాయి. 60 శాతం మందికి పైగా పైవేపు - కుడిమధ్య పళ్ళు రాలిపోతున్నాయి

ఇది కొంత హేతువుకు అందని విషయమే

నాలుక

నోటికి సంబంధించిన భాగాలలో పెదవులు, దంతాలు అయిపోతే ఇక మిగిలింది నాలుక!

మానవుడి నాలుక అతను తినే పదార్థాల రుచిని పసికట్టటానికి మాత్రమే కాక తిన్న పదార్థాలను నెమరు వేయటానికీ, మింగటానికీ, నోటిని శుభ్రపరచుకోవటానికీ, మాట్లాడటానికీ, ఆఖరికి వెక్కిరించటానికీ కూడా ఉపయోగపడుతుంది నాలుక పైభాగాన తొమ్మిది నుంచి పదివేల దాకా రుచిని గ్రహించే సూక్ష్మాతి సూక్ష్మమైన మొలకలు ఉంటాయి. వీటిని 'టేస్ట్ బడ్స్' అంటారు

రుచుల్ని తెలియజెప్పే టేస్ట్ బడ్స్

ఇంతకు పూర్వం సైంటిస్టులు రుచిని తెలియజెప్పే టేస్ట్ బడ్స్ నాలుక మీద ఉండేవని భావించేవాళ్ళు కాని ఇప్పుడది సరికాదని తేలింది తీపిదనాన్నీ ఉప్పదనాన్నీ

తెలియజెప్పే టేస్ట్‌బడ్స్ నోట్లో మరో చోట, ముఖ్యంగా పైగొంతు భాగంలో ఉన్నాయి. పులుపు, చేదుల్ని తెలియజెప్పే టేస్ట్ బడ్స్ అంగిట పైభాగాన - గట్టి అంగిడి మెత్తటి అంగిడిని కలిసే ప్రదేశంలో ఉన్నాయి

మన పూర్వీకుడైన అనాది మానవుడికి రుచుల్ని తెలుసుకోవటం ఒక 'అవసరం'గా ఉండేది. దుంపల్ని తవ్వి, పళ్ళూ ఫలాల్ని ఏరుకుని వాటిని ఆహారంగా స్వీకరించే అప్పటి దశలో మనిషి తను సేకరించే ఫలాల్ని కొరికి, ఆ రుచిని బట్టి అవి ప్రమాదకరమైనవి అవునో కాదో తెలుసుకునేవాడు. పుల్లగా ఉన్నా లేక చేదుగా ఉన్నా అపాయకరమైనవిగా భావించి వాటిని అవతల పారవేసేవాడు. ఆ రకంగా అతను మొదట రుచి ద్వారా ఆహారం నుంచి అపాయం కలగకుండా చూసుకునే వాడు

మనం తీసుకునే ఆహారంలో అనేక రకాల రుచులు తెలుస్తుంటాయి. కాని వాస్తవానికి ప్రాథమికంగా ఉండే రుచులు నాలుగే నాలుగు. అవి - తీపి, ఉప్పు, పులుపు, చేదు. ఈ నాలుగు రుచులూ రకరకాల పాళ్ళలో సమ్మిళితమై మిగతా రుచులన్నీ ఏర్పడతాయి. అయితే ఆ మిగతా రుచుల్ని పసిగట్టటంలో నోటికి వాసన ద్వారా మన ముక్కు కూడా సహకారాన్ని అందిస్తుంటుంది.

మింగటంలోనూ ఉంది తతంగం!

నాలుక పైభాగం రుచిని స్వీకరించటానికి మాత్రమే కాక మనం తినే ఆహారం అందించే వేడిమి, నొప్పికి కూడా స్పందిస్తుంది. నములుతున్న సమయంలో నాలుక ఆహారాన్ని నోటి లోపల గుండ్రంగా తిప్పుతూ నమలటం సరిపోయిందో లేక ఇంకా ఏమన్నా గట్టి పదార్థం మిగిలి ఉందోనని వెతుకుతుంటుంది. గట్టి పదార్థం ఏమీ లేదనీ నమలటం సరిపోయిందనీ అనిపించాక నాలుక ఇంక ఆ ఆహారం గొంతులోపలికి పోవటానికి సహకరిస్తుంది.

మింగటం అనేది చాలా అప్రయత్నంగా జరిగిపోతుంది కాబట్టి మనం దాని గురించి పట్టించుకోకుండా తేలిగ్గా తీసుకుంటాము. కాని నిజానికి మింగటంలో చాలా సంక్లిష్టమైన కండరాల చర్య ఉంది. అదేమిటంటే -

నమలటం పూర్తయ్యేసరికి ఆహారం లాలాజలంతో తడిసి ముద్దవుతుంది. ఆ ముద్దను నాలుక కొనభాగం మొదట అంగిటి పైకి నొక్కిపడుతుంది. అదే సమయంలో లోపల గొంతువద్ద నాలుక భాగం కిందికి నొక్కుకుంటుంది. ఈ రెండు చర్యల కారణంగా ఏటవాలుగా ఏర్పడ్డ భాగం నుంచి ముద్ద గొంతు లోపలికీ అక్కడి నుంచి కడుపులోకీ జారుతుంది మింగటం అంటే ఇదే!

ఆహారం తినటం అయి మింగటం పూర్తి కాగానే నాలుక ఇక నోటిని శుభ్రం చేయటం ప్రారంభిస్తుంది. నాలుక కొనను దంతాల లోపలివేపున అటూ ఇటూ తిప్పుతూ ఏమన్నా ఆహార పదార్థం పళ్ళ పక్కల, పళ్ళ మధ్య, మిగిలి ఉందేమోనని చూస్తుంది. ఈ సమయంలో అది పళ్ళ మధ్య పదార్థాలను తీయటానికి ఉపయోగించే పుల్ల (టూత్ ప్రిక్)లా పని చేస్తుంది. నాలుక బహుశా కింది దంతాలకు దగ్గరగా

మాట్లాడటానికి, రుచి చూడటానికి మాత్రమేకాక నాలుక సంకేత పూర్వకంగా మన హావభావాల్ని ప్రదర్శించటానికి కూడా ఉపకరిస్తుంది.

బాల్యంలో తల్లివద్ద పాలు తాగటం అయిపోగానే పిల్లవాడు ఇక చాలునన్నట్లుగా నాలుకను బయటపెట్టి అవతలికి నెట్టేస్తాడు అలాగే ఆకలయినప్పుడు లొట్టలేస్తున్నట్లుగా నాలుకను కదుపుతూ తల్లిరొమ్ము కోసం వెతుకుతాడు. అలా బాల్యంలో నుంచే నాలుకను బయటపెట్టటం అవసరంలేదనే తిరాస్కారానికి సూచనగానూ లొట్టలేస్తున్నట్లుగా నాలుకను కదల్చటం ఆకలిని తీర్చుకోవటం కోసం - అంటే ఆనందాన్ని వెతుక్కోవటం కోసం చేసే ప్రయత్నంగానూ ఉంటూ వచ్చింది.



సెక్సు కోర్కెను తెలపటానికి కూడా నాలుకను బయటపెట్టి పెదవుల చుట్టూ కదపటం ద్వారా స్త్రీకి సంకేతాన్ని పంపుతారు. 'ఈ రకంగా నిన్ను నేను ప్రేరేపిస్తాను నువ్వు సిద్ధమేనా?' అని దాని అర్థం. గౌరవనీయమైన స్త్రీ దానిని చాలా

సెక్సు సంకేతాలకు నాలుక....

పెద్దయాక కూడా ఆయా భావాల్ని వ్యక్తీకరించటానికి ఈ చేష్టలు పునరావృత మవుతుంటాయి.

పిల్లలు చూడండి, అవతలివాళ్ళ పట్ల ఇష్టం లేనప్పుడు తిరస్కారసూచకంగా నాలుకను బయటపెట్టి రెండు పళ్ళ మధ్యా నొక్కిపడుతూ 'ల్లల్లల్ల-' అంటూ వెక్కిరిస్తారు అలాగే కొందరు మనస్సును కేంద్రీకరించి తీవ్రమైన ఆలోచనలలో ఉన్నప్పుడు (ఉదాహరణకు లెక్కలు చేసుకోవటం లాంటివి) తమకు తెలియకుండానేనాలుకను బయటపెట్టి ఒక విచిత్రమైన పోజులో ఉంటారు. ఈ భంగిమకు అర్థం 'నన్ను కదపవద్దు, నేను పనిలో ఉన్నాను అవతలికి వెళ్ళండి', అని.

రొమాన్సు ప్రియులు తమలోని ఇన్స్టింక్ట్ కింద తీసుకుంటుంది.

నాలుకను పురుషాంగానికి చిహ్నంగానూ, పెదవులలను స్త్రీ యోనికి చిహ్నంగానూ భావించటం ఈ అసభ్య భంగిమకు మూలకారణం ఈ సంకేతాన్నే వ్యభిచారిణులు విటుల్ని ఆహ్వానించటానికి సంకేతంగా ఉపయోగిస్తారు కాస్త చురుకుగా ఉండే వ్యభిచారిణులు విటుడు కనిపించగానే చిన్నగా ఈలవేసి నాలుకను పెదవుల మధ్య బయటికీ లోపలికీ ఆడించటం ద్వారా ఆహ్వానించటం ఒక లక్షణం!



ఉండటంవల్లనేమో మన కింది దంతాలు పైదంతాలకంటే శుభ్రంగా ఉం
చెడిపోకుండా నిలుస్తాయి.

లాలాజలం

వాడుకలో మనం ఉమ్మిగా చెప్పుకునే లాలాజలం మన పెదవుల్నీ దంతాల్నీ నాలుకనీ తడిగా ఉంచటానికి ఉపయోగపడుతుంది. మన నోటిలో ఉత్పత్తి అయ్యే మొత్తం లాలాజలంలోనూ నాలుగోవంతు భాగం బుగ్గలలో ఉండే 'పరోటిడ్ గ్రంథులు' ఉత్పత్తి చేస్తాయి. దవడ దంతాల కింద ఉండే గ్రంధులు 70 శాతాన్ని ఉత్పత్తి చేయగా మిగతా అయిదు శాతాన్నీ నాలుక కింద ఉండే గ్రంధులు ఉత్పత్తి చేస్తాయి.

మనిషి ఉత్పత్తిచేసే లాలాజలం రోజుకు 12 ఔన్సుల నుంచి 36 ఔన్సుల మధ్య ఉంటుంది. ఎక్కువ ఆహారాన్ని తీసుకుంటే ఎక్కువ లాలాజలం ఉత్పత్తి అవుతుంది. భయం లేక ఏదైనా ఉద్రిక్తతలో ఉంటే తక్కువ లాలాజలం ఉత్పత్తి అవుతుంది.

ఘన సెంటీమీటరు లాలాజలంలో కోట్లాది సూక్ష్మక్రిములు

ఆయా గ్రంథుల నుంచి ఉత్పత్తి అయిన సమయంలో లాలాజలంలో సూక్ష్మక్రిములు - బ్యాక్టీరియా అంటూ ఏమీ ఉండవు. కాని అదే లాలాజలం నోటిలో కొద్దిసార్లు అటూ ఇటూ కలదిరిగాక మాత్రం ఒక ఘనపు సెంటీమీటరు లాలాజలంలో కోటి నుంచి నూరు కోట్ల దాకా బ్యాక్టీరియా కలిసి ఉంటుంది.

మన నోటిలోపలి చర్మంలో నిరంతరంగా పాతపొరలు ఊడిపోతూ కొత్త



కణాల పొరలు పుడుతుంటాయి. వీటిని 'వెట్-డాండ్రఫ్' అంటారు. పైన చెప్పిన బ్యాక్టీరియా అంతా ఈ 'వెట్ డాండ్రఫ్' నుంచి జమ అవుతుంటుంది.

మింగటానికే కాదు రుచి చూడటానికి కూడా లాలాజలం అవసరం

లాలాజలం ఉపయోగాలు చాలా ఉన్నాయి. ఆహారాన్ని మనం నోట్లో పెట్టుకోగానే ముందుగా లాలాజలం దాన్ని తడుపుతుంది. అలా ఆహారం తడికాకుండా పొడిగా ఉంటే మనకు దాని రుచి తెలియదు. అలాగే నమిలిన ఆహారం లాలాజలం ద్వారా తడిసి ముద్దకాకపోతే దాన్ని మనం మింగలేము. లాలాజలంలో ఉండే 'టియాలిన్' (Ptyalin) అనబడే ఎంజైమ్ నోటిలోని వ్యాధికారక క్రిముల్ని నశింపచేస్తుంది.

మనం మింగే ఆహారాన్ని లాలాజలం తడిపి మృదువుగా గొంతులోకి జారేట్లు చేయుటం వల్ల స్వరపేటిక దెబ్బతినకుండా కూడా ఉంటుంది. నోరు పొడిగా ఉన్నప్పుడు మన స్వరం చూడండి చీలినట్లు బొంగురుగా వస్తుంది. ఇది లాలాజల లోపం వల్లే జరుగుతుంది.

భగవంతుడికి నైవేద్యం ఉమ్మి!

పూర్వం కొన్ని సమాజాలలో ఉమ్మికి చాలా విలువనిచ్చేవారు. ఉమ్మి నోటిలోపలి నుంచి వస్తుంది కాబట్టి మనిషి ఊసినప్పుడు ఉమ్మితోపాటు అతని ఆత్మ కూడా కొంత నేల మీద పడుతుందని భావించే వాళ్ళు. ఈ నమ్మకంతోనే తాము పూజించే దేవత లేక దేవుని ప్రీత్యర్థం ఉమ్మిని నైవేద్యంగా కూడా పెట్టేవాళ్ళు.

అంటే ఇప్పుడు మనం పళ్ళూఫలాలను పూజకు వినియోగించినట్లుగా వాళ్ళు తమ దేవత లేక దేవుడిని పూజించటానికి పవిత్రంగా భావించే ప్రదేశాన ఉమ్మి ఊసి దానిని నైవేద్యం కింద భావించేవాళ్లు అలా చేస్తే తమ ఆత్మతో కూడుకున్న ఆ ఉమ్మిని స్వీకరించి దేవుడు సంతుష్టుడై తాము కోరుకునే కార్యాల్ని సానుకూలం చేస్తాడని నమ్మేవాళ్ళు.

అయితే ఈ నమ్మకంవల్ల వాళ్ళకు ఒక ఇబ్బంది లేకపోలేదు. తమ శత్రువు ఎవరైనా ఆ ఉమ్మిని చూస్తే దానిని సేకరించి దానితో తమ మీద చేతబడిని ప్రయోగించే ప్రమాదం ఉంది. అందుకని అప్పట్లో ఉమిసిన చోటల్లా మట్టిని వేసి దానిని ఇతరులకు కనపడకుండా కప్పెట్టే వాళ్ళు. ఇందుకోసం ఆయా సమాజాల నాయకులు తమ వెంట ఎప్పుడూ ఒక నౌకరును ఉంచుకునేవాళ్ళు. ఆ నౌకరు ఉమ్మిని పట్టే పాత్ర (స్పిటూన్) ను పట్టుకుని నాయకుని వెంటే నడుస్తుంటే ఉమియ దల్చుకున్నప్పుడల్లా నాయకుడు అందులో ఊస్తుంటాడు రోజంతా అయ్యాక నౌకరు ఆ పాత్రను తీసుకు వెళ్ళి అందులోని ఉమ్మిని ఒక రహస్య ప్రదేశాన పాతిపెడుతుంటాడు.

'దిష్టి' ని నమ్మే కొన్ని దేశాలలో దిష్టి ప్రభావాన్ని తొలగించటానికి ఉమ్మిని ఒక సాధనంగా ఉపయోగిస్తుంటారు. దారేపోయే మనిషి ఎవరన్నా తమ వేపు దిష్టికళ్ళతో చూస్తున్నాడని అనిపిస్తే అతను నడిచిన ప్రదేశాన ఉమ్మిని ఊస్తారు. అలా ఊయటంవల్ల

దుష్ట ప్రభావం పోతుందని నమ్ముతారు. ఇలా ఒక మనిషి వేపు ఉమ్మివేయటం నేడు ఆ మనిషిని ఛీదరించుకోవటం లేక అవమానించటం కింద మిగిలిపోయింది. ఇది ఆ మనిషి పట్ల శత్రుత్వభావాన్ని కూడా సూచిస్తుంది.

పదిన్నర మైళ్ళదాకా వినిపిస్తుంది మన అరుపు

నోటితో మనం మాట్లాడటమేకాక అరవటం లాంటి శబ్దాల్ని కూడా చేస్తుంటాము. ఒక పురుషుడి సాధారణమైన అరుపు 200 గజాల దూరం దాకా వినిపిస్తుంది. కాని నిశ్శబ్దంగా ఉండే రాత్రివేళ నీటిమీదగా పెద్దగా అరిస్తే ఆ అరుపు పదిన్నర మైళ్ళ దాకా కూడా వినిపించగలదని రుజువయింది వినటానికి ఆశ్చర్యకరంగా ఉన్నా ఇది సత్యం.

కొండ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఈలవేయటం ద్వారా అవతలెక్కడో లోయలో పొలాల్లో పనిచేసుకుంటున్న తమ సాటివాళ్ళకు సంకేతాల్ని పంపుతుంటారు. కానరీ అనబడే ద్వీపాలలో నివసించే ప్రజలకు 'సిల్బో' అనబడే ఈలభాష ఒకటుంది. రకరకాల హెచ్చుతగ్గు ధ్వనుల్లో ఉండే ఈ ఈల భాషతో వాళ్ళు ఏ గొడవలూ లేని మామూలు రోజుల్లో దాదాపు అయిదు మైళ్ళదూరాన ఉండే తమ సహచరులతో సంభాషించుకోవటం కూడా కద్దు!

పెదాలకు బిరడాలు

పూర్వం ఆఫ్రికాలోనూ దక్షిణ అమెరికాలోనూ నివసించే కొన్ని అటవిక జాతులవాళ్ళు తమ స్త్రీల పెదాలకు బాల్యంలోనే బెజ్జాలు చేసి ఆ బెజ్జాలలో బిరడాలను ఉంచేవాళ్ళు. మనవాళ్ళకు చెవులకు రింగులు, ముక్కు పుడకలులా ఆ బిరడాలను వాళ్ళు ఆభరణాల కింద కూడా భావించుతారు.

ఇలా పెదాలకు బిరడాల్ని బిగించి స్త్రీలు మొహాల్ని వికారంగా చేసుకోవటానికి ఒక కారణం లేకపోలేదు. అరబ్బులతో బానిస వ్యాపారంచేసే వర్తకులు కొందరు కంటికి అందంగా కనిపించే ఈ జాతుల స్త్రీలను పట్టుకుపోయి బానిసల కింద అమ్ముకునేవాళ్ళు. ఈ బెడద నుంచి తప్పించుకోవటానికి తమ జాతి స్త్రీల మొహాలను ఈ విధంగా వికారంగా చేసేవాళ్ళు. అంతేకాక తమ జాతిలోనే యువకులు జెలసీతో ఒకరితో ఒకళ్ళు యుద్ధానికి తలపడకుండా కూడా....

ఉత్తర ఆఫ్రికాలోనూ మధ్య ఆసియా దేశాలలోనూ తమ స్త్రీలు ఇతరుల్ని ఆకర్షించకుండా ఉండటానికి మరో రకమైన పద్ధతిని అవలంభించేవాళ్ళు. అది ఆయా స్త్రీల అందాలు కనిపించకుండా మొహాలకు బురఖాలు ధరింపజేయటం! బురఖాలకు కళ్ళకెదురుగా మాత్రం చిన్న చిన్న రంధ్రాలుంటాయి. వివాహితులైన స్త్రీలు పరాయి పురుషులతో ఏ రకమైన సంజ్ఞాభాషనూ ఉపయోగించకుండా ఉండటానికి ఉద్దేశించబడిందీ పద్ధతి!

నోటితో సైగలు

ఇక నోటితో చేసే సైగల విషయానికివస్తే - 'నిశ్శబ్దం' అనటానికి సూచనగా



మనం పెదాలు మూసి చూపుడువేలును నిలువుగా పెదాలమీద ఉంచుతాము. మరికొన్ని చోట్ల ఇదే భావానికి సూచనగా మూసి ఉన్న రెండు పెదాలనూ చూపుడువేలు బొటనవేలుతో గట్టిగా పట్టుకుని చూపుతారు. సౌదీ అరేబియాలో మూసి ఉన్న పెదాల మీద చూపుడు వేలునుంచి ఆ వేలు మీద ఉఫ్‌మని ఊదుతారు.

ఆహారం కావాలనటానికి సూచనగా ప్రపంచవ్యాప్తంగా ఒకే పద్ధతి ఉంది. ముద్దలు నోట్లో పెట్టుకుంటున్నట్లుగా మూసి ఉన్న చేతివేళ్ళను నోటివద్దకు తీసుకు వచ్చి చూపించటం!

నీళ్ళు తాగటానికి సూచనగా ఒకో చోట ఒకో భంగిమ వాడుకలో ఉంది. ఒక చోట ఊహాజనితమైన గ్లాసును నోటి వద్ద పెట్టుకుంటున్నట్లుగా చూపించితే మరోచోట తలను వెనక్కు వంచి బిగించిన పిడికిలిని తలకిందులుగా నోటి పైభాగానికి తీసుకువెళ్ళి బొటనవేలిని నోటి లోపలికి చూపించటం, ఈ రకంగా

కోపం వచ్చినప్పుడు పళ్ళు బిగించి పటపటా నూరటం కూడా కోపాన్ని ప్రదర్శించే ఒక పద్ధతి.

ఎవరినన్నా మనం మెచ్చుకుంటున్నప్పుడు చేతి వేళ్ళ కొనలనన్నింటినీ ఒక చోటికి చేర్చి పెదాల మీద ఆనించి, ముద్దు పెట్టుకున్నట్లుగా చేసి, తర్వాత వేళ్ళ కొనల గుచ్ఛాన్ని ఆ మనిషివేపు చూపించటం.. .

తినే ఆహారం బాగునప్పుడు పెదాలతో మనం లొట్టలు వేస్తున్నట్లుగా చప్పుడు చేస్తాము. ఈ రోజుల్లో ఇలా పెదాలతో చప్పుడు చేయటాన్ని ఒక అందమైన అమ్మాయి పోతున్నప్పుడు ఆ అమ్మాయి లొట్టలు వేయదగ్గ రీతిలో ఉందనే సూచనగా ఉపయోగిస్తున్నారు. ఇలాంటప్పుడు వానిటీ గల అమ్మాయి ఉబ్బితబ్బిబ్బవచ్చు గాని ఆత్మాభిమానం కల స్త్రీమాత్రం అవమానాన్ని ఫీలవుతుంది





7 చెంపలు

అనాది నుంచీ మృదువుగా ఉండే చెంపలు అందానికి చిహ్నంగా ఉంటూ వస్తున్నాయి. పసిపిల్లల బుగ్గలు చూడండి, గుండ్రంగా మెత్తగా ఉండి చూసేవాళ్ళకు చిదమాలనిపించేట్లు ఉంటాయి. ఎత్తుకుని ముద్దాడాలనే ప్రేమభావనను రేకెత్తిస్తాయి.

మనకు బాగా ప్రేమ కలిగినప్పుడు లేక ముద్దొచ్చినప్పుడు మెత్తగా ఉండే పిల్లల బుగ్గలను పుణుకుతాము, చిదుముతాము, గిల్లుతాము, ముద్దు పెట్టుకుంటాము.

తల్లి పిల్లవాణ్ణి ఎత్తుకున్నప్పుడు తన బుగ్గలతో పిల్లవాడి బుగ్గలను అదుముతుంది అలాగే ప్రేయసీ ప్రియులు మోహాతిరేకతలో ఒకరి బుగ్గల్ని ఒకరు ముద్దు పెట్టుకుంటారు. కొరుకుతారు. చెంపకు చెంపనేసి రుద్దుతారు. ఈ రకంగా చెంప అనేది ప్రేమ ప్రదర్శనకు చిహ్నంగా, సంకేతంగా నిలుస్తోంది.

కన్నెపిల్లల బుగ్గలు సిగ్గుల మొగ్గలు

చెంప అనేది ఉద్వేగాన్ని వెలువరించటానికి ఉపయోగపడే ముఖ్యసాధనంగా కూడా ఉంటోంది. ఆడవారికీ కన్నెపిల్లలకూ ఉద్వేగ సమయంలో చెంప రంగు మారుతుంది. అవమానాన్ని పొందినప్పుడు ఆమె చెంపలు కందుతాయి. సెక్సుకు సంబంధించిన టాపిక్ వచ్చినప్పుడు - ముఖ్యంగా కన్నెపిల్లలకు - చెంపల మధ్యభాగం ఎరుపు తిరిగి తర్వాత ఆ ఎరుపు దొంతరలు దొంతరలుగా క్రమంగా మెడ, ముక్కు, చెవిభాగం, ఛాతీ పైభాగానికి వ్యాపిస్తుంది.

కన్నెపిల్ల సిగ్గుపడటమంటే ఇదే!

బిడియం ఏమీ తెలియని అమాయకత్వం, అనుభవ రాహిత్యం, కన్నెపిల్ల అందానికి వన్నె తెచ్చే ఆభరణాలు. ఆడపిల్లల చెంపలు సెక్సుకు సంబంధించిన టాపిక్ సందర్భంలోనే కెంపులవుతాయంటే దానికర్థం

చెంపలు కెంపులు కావటం కన్నెతనపు అమాయకత్వానికి సూచన కింద తీసుకోవచ్చు

పెళ్ళికూతురు బుగ్గలెందుకు ఎరుపెక్కుతాయి?

పెళ్ళికూతురు ఊరకే సిగ్గుపడుతుంటుంది. దానికర్థమేమిటి?

వివాహంలోకి అడుగిడబోతోందంటే ఆమె కన్యాత్వాన్ని కోల్పోబోతోందన్న మాటే కదా?! ఆ సంగతి ఆమెకు తెలుసు, చుట్టూ ఉన్నవాళ్ళకూ తెలుసు

చుట్టూ ఉన్నవాళ్ళకు ఆ సంగతి తెలుసునన్న గ్రహింపును ఆమె మర్చిపోలేక ఊరకే సిగ్గుపడి పోతుంటుంది!

బూతు వింటే కన్నె పిల్ల బుగ్గ ఎరుపు!


ప్రేమించుకునే సందర్భంలో కన్నెపిల్లల బుగ్గలు ఎరుపెక్కినట్లుగా మిగతా అనుభవస్థులైన స్త్రీల బుగ్గలు ఎరుపెక్కవు. మరో రకంగా చెప్పాలంటే కన్నెపిల్లకు చెంపలు కెంపులు కావటం సెక్స్ అప్పీలు!

అనుభవంతో రాటుతేలిన స్త్రీలకు ఎంతటి ఎంబారాసింగ్ పరిస్థితిలో కూడా చెంపలు ఎరుపెక్కవు.

పూర్వం బానిస వ్యాపారం జరిగే రోజులలో మార్కెట్లో అమ్మాయిని కొనదల్చుకున్నప్పుడు ఆ అమ్మాయి ముందు బూతు మాటలు మాట్లాడేవారు. ఆ మాటలకు అమ్మకానికి నిలబెట్టిన అమ్మాయి బుగ్గలు ఎరుపెక్కాయంటే ఆమె ఇంకా కన్నెతనానికి దరిదాపుల్లో ఉన్నట్లు భావించేవారు. అలాకాక బుగ్గలు ఎరుపెక్కకపోతే ఆమెను కన్యాత్వం కోల్పోయిన అనుభవజ్ఞురాలిగా భావించేవాళ్ళు.

కోపం వచ్చినప్పుడూ చెంపలు ఎరుపెక్కుతాయి!

కోపం వచ్చినప్పుడు కూడా చెంపలు ఎరుపెక్కటం జరుగుతుంది. అయితే సిగ్గుపడ్డప్పుడు ఎరుపెక్కటానికీ కోపం వచ్చినప్పుడు ఎరుపెక్కడానికి తేడా ఉంది సిగ్గు చెందినప్పుడు చెంపల మధ్యభాగంలో ప్రారంభమైన ఎరుపు క్రమంగా చుట్టూ పాకుతుంది. కాని కోపం వచ్చినప్పుడు అలాకాదు, చెంపల మొత్తమూ ఒకే సమయాన ఎరుపెక్కటం జరుగుతుంది. ఒకవేళ ఆ మనిషికి కనక బట్టతల ఉంటే ఆ ఎర్రదనం బట్టతల పైదాకా కూడా వ్యాపిస్తుంది.



కోపం వచ్చినప్పుడు లేక అవమానం చెందినప్పుడు చెంపల్లోకి

భగవంతుడు వేలితో బుగ్గమీద నొక్కితే డింపుల్ బేబీ!

కొంతమందికి నవ్వుతున్నప్పుడు చెంపల మధ్య సొట్టలు పడతాయి, వీటిని డింపుల్స్ అంటారు. కొందరు ఆడవారికి ప్రకృతి ప్రసాదించే సరికొత్త అందమిది!



డింపుల్స్ ఏర్పడటానికి కారణంగా పశ్చిమ దేశాలలో ఒక నమ్మకం ఉంది. ఆ ప్రత్యేకమైన స్త్రీని సృజిస్తున్నప్పుడు భగవంతుడు ప్రేమతో ఆ అమ్మాయి బుగ్గను వేలితో నొక్కుతాడట, ఇక అక్కడనుంచీ ఆ అమ్మాయి చెంపలకి డింపుల్స్ ఏర్పడతాయి! కళాత్మకమైన హృదయం కలవాళ్ళ కల్పనలు ఇవన్నీ....

రక్తం ప్రవహించుకు రావటంవల్ల చెంపలలా ఎరుపెక్కుతాయి అదే ఆ కోపము లేక అవమానము లేక భయం మరీ తీవ్రమైన స్థితిలో ఉన్నప్పుడు చెంపల్లో రక్తమంతా ఇంకిపోయి తెల్లగా అవటం జరుగుతుంది. దీనినే 'మొహం పాలిపోయింది' అంటాము. 'మొహం పాలిపోయింది', అంటే మొహంలోని రక్తం శరీరంలోని మిగతా కండరాలకు పాకిపోయి ఆ వ్యక్తి పోరాటానికో, పారిపోవటానికో సిద్ధమయ్యాడని అర్ధం చేసుకోవాలి.

మరీ చల్లగా ఉన్న సమయాలలో కూడా చెంపలలోకి రక్తం ప్రవహిస్తుంది చెంపలలో వేడి సమతూకంగా ఉండటం కోసం ఇలా జరుగుతుంది.

చెంపమీద రోగ్ చెరిగిపోతే బుగ్గ గిల్లుకోవటం....

అందం పట్ల మరీ స్పృహకల ఆడవాళ్ళు ఏదన్నా పార్టీలు లేక ఫంక్షన్లకు వెళ్ళినప్పుడు చెంపల మధ్యభాగంలో గులాబీ లేక ఎరుపు రంగులో ఉండే 'రోగ్' ని అద్దుకుంటారు చెంపలలోకి సహజంగా రాని సిగ్గును కృత్రిమంగా ప్రదర్శింప చేసుకోవటానికి చేసే ప్రయత్నమిది

అందం పట్ల స్పృహ మరీ మితిమీరి ఉన్న జాణలు తమ చెంపల మీద 'రోగ్' చెరిగిపోయినట్లు అనిపిస్తే ఎవరూ చూడకుండా అటూ ఇటూ చూసి తమ చెంపను తామే గిల్లుకోవటమూ కద్దు. అలా గిల్లుకోవటం మూలంగా అక్కడికి రక్తం ప్రవహించుకు వచ్చి ఆ భాగం ఎర్రగా అవుతుంది!

చెంపల షేపు

పూర్వం గ్రీకులు అందానికి చెంపల షేపును ముఖ్య విషయంగా భావించేవాళ్ళు. చేతివ్రేళ్ళను చెంపల మీద సుతారంగా అనించటం ద్వారా వాళ్ళు అందమైన భంగిమను ప్రదర్శించేవారు బొటనవ్రేలును, చూపుడునేలునూ అటూ ఇటూ చెంపటెకముకల మీద అనించి, ఆ రెండు వేళ్ళనూ సుతారంగా కిందికి జార్చి గడ్డంమీద ఒక చోటికి తేవటం ద్వారా ఈ అంద ప్రదర్శనను చేసేవాళ్ళు.

మొహం కోడిగుడ్డు షేపులో ఉండటాన్ని గ్రీకులు విశేషమైన అందం కింద భావించేవారు.

బుగ్గ మీద చుక్క

బుగ్గమీద పుట్టుమచ్చ ఉండటం చాలా చోట్లే కాదు, మనవాళ్ళు కూడా అందం కింద భావించుతారు. ఈ కారణంవల్లే తల్లులు తమ చిన్నారులకు తలదువ్వి బొట్టు పెడుతున్నప్పుడు బుగ్గ మీద ఒక చిన్న చుక్కను కూడా ఉంచుతారు.

ఈ చుక్క మరోరకంగా కూడా ఉపయోగిస్తుందని భావిస్తారు వాళ్ళు. అది దిష్టి తగలకుండా ఉండటంకోసం! ఈ రకంగా బుగ్గమీద చుక్క అందం కోసమూ, అదే సమయంలో అందానికి దిష్టి తగలకుండా ఉండటం కోసమూ కూడా ఉపయోగపడుతుంటుంది.

చెంపల భంగిమలు

ఇటలీలో చూపుడు వేలును బుగ్గకేసి నొక్కిపట్టి వేలును గుండ్రంగా తిప్పటం ద్వారా 'భలే, చాలా బాగుంది' అనే సూచనను వ్యక్తం చేస్తుంటారు. ఒక అందమైన అమ్మాయి పోతున్నప్పుడు ఆ అమ్మాయి 'అందంగా ఉంది' 'మజాగా ఉంది' అని చెప్పటానికి ఈ భంగిమను ప్రదరిస్తారు.



ఇదే భంగిమను స్పెయిన్‌లో పురుషుడి వేపు చూస్తూ ప్రదర్శించితే అతడిని అవమానించినట్లుగా భావించ బడుతుంది. ఏ పురుషుడి వేపు చూసి ఈ భంగిమను ప్రదర్శించటం జరుగుతోందో ఆ పురుషుడు ఆడదానిలా ఉన్నాడని చెప్పినట్లవుతుంది అక్కడ. బుగ్గమీద వేలుంచటమంటే అది ఆ స్త్రీ డింపుల్స్‌కి సూచనగా చెప్పటం! ఆ రకంగా ఆ పురుషుడిలో ఆడంగితనాన్ని



వేలెత్తి చూపటం జరుగుతుంది....


రెండు అరచేతుల్నీ ఒకదానికొకటి ఆనించి దాని మీద చెంపనుంచటం 'నాకు నిద్ర వస్తోంది' అన్నందుకు సూచనగా ఉపయోగించటం జరుగుతుంది. చాలా మంది నిద్ర కుపక్రమించబోయే ముందు ఇదే భంగిమను కదా ఉపయోగించేది!! ఉపన్యాస సందర్భంలోనో లేక క్లాసులోనో ఎవరన్నా ఈ భంగిమను ఉపయోగించారంటే ఆ వ్యక్తికి ఆ ఉపన్యాసం లేక క్లాసు బోరుకొడుతోందని అర్థం చేసుకోవచ్చు.

ఒక మనిషి ఏదన్నా విషయాన్ని వింటూ తన బుగ్గని తాను పట్టుకున్నాడంటే వినే విషయం అతడికి అర్థం కావటం లేదనీ లేక,బోరెత్తిస్తోందనీ, కాని అతడు ఏకాగ్రత కోసం ప్రయత్నిస్తున్నాడనీ అర్థం చేసుకోవాలి

చెంపమీద కొట్టటం

ఎవరన్నా పురుషుడు అతడంటే ఇష్టంలేని అమ్మాయి ముందు పిచ్చివేషాలు వేస్తే ఆ అమ్మాయి అతణ్ణి ఈడ్చి చెంపమీద కొడుతుంది. చెంపమీదే ఎందుకు కొడుతుంది, వేరే శరీర భాగాన ఎందుకు కొట్టదూ అంటే చెంప సున్నితమైన ప్రదేశం కాబట్టీ, చెంపమీద కొట్టటం అవమానించటం కిందికి వస్తుంది కాబట్టి!

తనను అవమానించే వ్యక్తుల్ని చెంపమీద కొట్టటం ద్వారా తిరిగి అవమానించటం ఇందులోని పరమార్థం!





8 చుబుకం

మానవజాతికి సంబంధించినంతలో స్త్రీ పురుష భేదాల్ని చాటిచెప్పేవి గడ్డం మీసాలు దుస్తులు ఏ రకంగా ధరించినా గడ్డం మీసాలున్న మనిషిని వెంటనే పురుషుడిగా చెప్పేస్తాము.

ప్రపంచం మొత్తంమీద అతి పొడుగైన గడ్డం 17½ అడుగులు, అతి పొడవైన మీసం 8½ అడుగులు గానూ నమోదై ఉంది. వీటిని మరీ అసాధారణమైన పొడవుల కింద చెప్పాల్సి ఉంటుంది.

ఏ మనిషైనా దశాబ్దంపాటు గడ్డం మీసాల్ని అసలు కత్తిరించటమంటూ చేయకుండా ఉంచేస్తే అతని మొహం మనకు కాస్త విచిత్రంగానే కనిపిస్తుంది. బహుశా మన పురాణాల్లోని మునులూ, ఋషులూ ఈ కోవలోనికి రావచ్చు

పురుష హార్మోన్ల ప్రభావం వల్ల గడ్డం వెంట్రుకలు

ఏ మనిషికైనా ప్యుబర్టీ అంటే యవ్వనాంకుర దశనుంచీ గడ్డం మీసాలు మొలవటం ప్రారంభిస్తాయి. అతనిలోని పురుష హార్మోనుల ప్రభావంవల్ల ఈ మొలక మొదలవుతుంది. స్త్రీలకెవరికీ గడ్డం మీసాలు ఉండవు. కాని పై పెదవి మీద స్వల్పంగా చిరువెంట్రుకలు ఉండే అవకాశం వుంది. ఇవి మరీ దగ్గర నుంచి పరిశీలనగా చూస్తే తప్ప దూరానికి లేనట్లే అనిపిస్తాయి. పురుష హార్మోన్ల ఉత్పత్తి అధికంగా ఉన్న ఎక్కడో ఒక స్త్రీకి మాత్రం తరచుగా మూతి మీద మీసాల్ని చూస్తుంటాము.

పురుషుడికి చెంపల పక్కనుంచి మూతిమీదా చుబుక భాగానా పెరిగే ఈ వెంట్రుకలు రోజుకి అంగుళంలో అరవైయవ వంతు చొప్పున ఎదుగు తుంటాయి. అంటే అతను కనక షేవ్ చేసుకోవటాన్ని ఆపేస్తే సుమారు రెండు సంవత్సరాలకు అడుగు చొప్పున పెరుగుతాయన్నమాట! ఇలా పెరిగిన వెంట్రుకలు అతడి ఛాతీ భాగాన్ని కప్పుతుంటాయి.

గడ్డం వల్ల ఉపయోగముందా?

దుస్తులను ఎరగని అనాది దశలో గడ్డం పురుషుడి మెడ ముందు భా రక్షణ కోసమూ, వెచ్చగా ఉండటం కోసమూ ఉపయోగపడేది! పురుషుడు బయట వేటకు వెళ్ళాల్సి వచ్చేది కాబట్టి అతడు నానా రకాల శీతోష్ణ పరిస్థితులకు తట్టుకోవా వచ్చేది. అందుకని ఆ సాహసవంతులైన పురుషుల మెడల రక్షణకోసం ప్రకృతి గడ్డా ప్రసాదించింది.

కాని స్త్రీలకూ పిల్లలకూ ఆ అవసరం ఉండేది కాదు. వాళ్ళు తమ త ఇళ్ళల్లో అంటే గుహల్లో ఉండి పురుషుడు తెచ్చే ఆహారంకోసం ఎదురుచూస్తూ కూర్చునే వాళ్ళు, అందుకని వాళ్ళకు ఆ అవసరం ఉండేది కాదు....

పైన చెప్పినది పురుషుడికి గడ్డం పెరగటానికి కారణంగా చెప్పే ఒక రకమై సిద్ధాంతం. అయితే దీనిని కొంత మంది కొట్టిపారేస్తున్నారు. గడ్డం అనేది కేవలం పురు చిహ్నంగా మాత్రమే ఏర్పడిందంటారు వీళ్లు. అసలు మూలకారణం ఏదైనాగానీ నేడ మాత్రం గడ్డం పురుష చిహ్నానికి తప్ప మరెందుకూ ఉపయోగపడటం లేదన్నది వాస్తవం!

షష్టినాటికి పురుషుడు 106 రోజుల కాలాన్ని షేవింగ్‌కి వెచ్చిస్తాడు

నేడు అనేక సమాజాల్లో పురుషుడు గడ్డాన్ని ఉంచుకోవటం లేదు. షేవ్ చేసుకుని ఆ భాగాన్ని నున్నగా ఉంచుకొంటున్నాడు. రోజూ షేవ్ చేసుకోవటమంటే మాటలు కాదు. బోలెడు కాలం వృధా అవుతుంది.

రోజుకు పది నిముషాల చొప్పున షేవింగ్‌కి కాలం వెచ్చించే మనిషి షేవింగ్ చేసుకోవటాన్ని తన 18వ యేట నుంచి ప్రారంభించాడనుకుంటే అరవైయవ యేడు వచ్చేసరికి అతను సుమారున 2,555 గంటలు అంటే 106 రోజుల కాలాన్ని వృధ చేస్తున్నాడని అనుకోవచ్చు.

ఈజిప్టులో గడ్డం పురుషత్వానికీ, అధికారదర్పానికీ చిహ్నం

పురాతన కాలంలో ముఖ్యంగా పశ్చిమ దేశాలలో గడ్డం పురుషుడి పురుషసామర్థ్యానికీ, శక్తికీ బలానికీ చిహ్నంగా ఉండేది. అప్పట్లో గడ్డం లేకపోవటాన్ని అవమానంగా భావించేవారు. ఓడిపోయిన శత్రువుకీ, ఖైదీకీ, బానిసకీ గడ్డం మీసాల్ని తీసివేయటాన్ని శిక్షగా విధించేవారు.





గడ్డం సాక్షిగా అంటూ ప్రతినలు చేసేవారు. గడ్డం పవిత్రంగా చూడబడేది.

పురాతన ఈజిప్టు చక్రవర్తులైన ఫారోలు ఉత్సవాల సందర్భాలలో కృత్రిమ గడ్డాల్ని తగిలించుకుని హాజరయేవారు. ఆ గడ్డం వాళ్ళ స్టేటస్‌కీ పురుష మేధోతనానికీ చిహ్నంగా ఉండేది. ఆఖరికి హాషేసుట్ (Hatshepsut) అనే ఫారో రాణి కూడా తన అధికారాన్ని సూచించుకోవటం కోసం కృత్రిమ గడ్డాన్ని ధరించేదట.

గడ్డాన్ని తొలగించటం భగవంతుడి ముందు తన అల్పత్వ ప్రదర్శన

పురుషుడు తనకు తానుగా గడ్డాన్ని తొలగించుకోవటం అనేది బహుశా భగవంతుడి ముందు తన అల్పత్వాన్ని చాటుకోవటం కోసంతో ప్రారంభమయి ఉంటుంది పూజారులు భగవంతుడి ముందు తాము అత్యంత అల్పులమని తెలియజేయుటం కోసం తమ గడ్డాల్ని తొలగించుకునేవారు. ఇదంతా పశ్చిమ సంస్కృతుల మాట

కాని మన హిందూ మహమ్మదీయ సంస్కృతులలో మాత్రం పూజారులు గడ్డాన్ని పెంచుకోవటమే ఆచారంగా ఉంటోంది. బహుశా ఇందుకు కారణం మనవాళ్లు గడ్డాన్ని జ్ఞాన సంపన్నతకూ వ్యక్తిత్వ పరిపూర్ణతకూ చిహ్నంగా భావించటం కావచ్చు. మన ఋషులు, బాబాలు, మునుల్ని చూడండి, ఎవరూ గడ్డాల్ని తొలగించరు సుదీర్ఘంగా పెంచుకుంటారు తప్ప!

అరువు వ్యక్తిత్వాలకూ ఫ్యాషను కోసమూ గడ్డం!

గడ్డాన్ని ఉంచుకోవటమూ, తీసివేయుటమనేది ఒకో కాలంలో ఒకో సమాజంలో ఒక ఫ్యాషను కింద కూడా ఉంటుంది. ఎక్కువగా మేధావులు, సమాజంచేత గొప్పగా చూడబడే వాళ్ళ గడ్డాల్ని చూసి సామాన్య జనం అనుకరిస్తుంటారు. ఒక విచిత్రమేమిటంటే ఈ మేధావులు, గొప్పగా చూడబడే వాళ్ళూ తమలోని ఏ లోపాన్నో కప్పి పెట్టుకోవటానికి గడ్డాన్ని పెంచుకోవటం ప్రారంభిస్తే మిగతా వాళ్ళు దానిని ఫ్యాషను కింద అనుకరించటం!

ఒక ఫ్రెంచి చక్రవర్తికి చెంపమీద వికారంగా ఒక గాటు ఉండేది దానిని కప్పి

గడ్డం మీసాలు



మఖారవిందాలు ఆడ వాళ్ళందరికీ ఒక రకంగా వుంటే మగవాళ్ళకు వివిధ రకాలుగా ఉంటాయి. అందుకు కారణం మగవాళ్ళకుండే గడ్డం, మీసాలు!

ఆడవారికి గడ్డం మీసాలు వుండవు. అందుకని వాళ్ళ మొహాలు మృదువుగా, నునుపుగా ఉంటాయి.

మగవాళ్ళకు గడ్డం, మీసాలు వుంటాయి. వాటిని వాళ్ళు పెంచుకుంటారు. తెంచుకుంటారు. ట్రిమ్ చేస్తారు. అవి బరుకు బరుకుగా వుంటాయి. మగమగగా వుంటాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే మగవాళ్ళ మొహాలే వేరు!

ముక్కు కింద పైపెదిమ పైపొడుగుతా మీసం, ఎడమ చెంపపై చుబుకం కింద నుంచి కుడి చెంపపై దాకా గడ్డం....

కొందరు మగాళ్ళు గడ్డం మీసాలు తీసేసి నున్న నున్నగా ఆడాడగా పేడి పేడిగా కనిపిస్తారు. వాళ్ళ మొహాల్ని చూసినప్పుడు వాళ్ళు కొర్దిపాటి మీసాల్ని పెంచితే ఎంత బాగుండునో అనిపిస్తుంది ఇంగ్లీష్‌వాళ్ళ ప్రధాని జాన్‌మేజర్‌ని చూసినప్పుడు అలా అనిపించడం సహజం.

గడ్డం, మీసాల్ని ట్రిమ్ చేయకుండా వాటికవిగా పెరగనిస్తే మనం గుహమానవుల్లా అంటే కేవ్‌మెన్‌లా కనిపిస్తాం. పిల్లలకయితే బూచాళ్లలా వుంటాము. అది అనాగరికతకు సూచన.

గడ్డం మీసాల్ని పూర్తిగా తీసేస్తే సివిలైజ్‌డ్ గ్రీకుల్లా, సివిలైజ్‌డ్ రోమన్లలా కనిపిస్తాము. నేడది నాగరికతకు చిహ్నం.

గడ్డాన్ని మాత్రం తీసేసి మీసాల్ని మాత్రమే వుంచుకోవడం మధ్యే మార్గం. అది ఇవాల్టి నాగరికత.! ''నా మనస్సులో అనాగరిక లక్షణాలున్నాయిగాని వాటిని కంట్రోల్‌లో వుంచుకుంటున్నా'' నని చెప్పడం అది -





పెట్టుకోవటం కోసం అతను గడ్డాన్ని పెంచితే అతని కాలంలో అతని ప్రజలు కూడా గడ్డాల్ని పెంచటం ఫ్యాషను కింద అలవాటు చేసుకున్నారట.

ఒక స్పెయిన్ చక్రవర్తికి గడ్డం వెంట్రుకలు ఎంతకీ పెరగకపోయేసరికి అతని కాలంలో అతని ప్రజలు నున్నగా షేవ్ చేసుకోవటాన్ని ఫ్యాషన్ కింద అలవాటు చేసుకున్నారట .

ఇలా ఉంటాయి ఫ్యాషన్ల చరిత్రలు!!

మన వద్ద కూడా న్యూవేవ్ దర్శకులు, ఆర్టిస్టులు, రచయితలు లాంటి వాళ్ళు చెంపలు వికారంగా ఉండటంవల్లో ఏ కారణంవల్లో గడ్డాల్ని ట్రిమ్ చేసుకుని ఉంచుకుంటే వాళ్ళ అనూయాయులమని చెప్పుకునే ఛోటామోటా వీర భక్తులు వాళ్ళ గడ్డాల్ని అనుకరిస్తూ ట్రిమ్ చేసుకుంటుంటారు. ఇదంతా గొర్రెల మంద మనస్తత్వం తప్ప మరొకటి కాదు. అరుపు వ్యక్తిత్వాలవాళ్ళు వీళ్ళు.

ఈ అరుపు వ్యక్తిత్వాలు, ప్రత్యేక వ్యక్తిత్వాల వాళ్ళను తీసి పక్కన పెట్టి సాధారణ పురుషుడు గడ్డం చేసుకుని నున్నగా ఎందుకు ఉంచుకుంటాడో చూద్దాము.

ఎదుటివారిలో స్నేహభావాన్ని పెంపొందించటానికి షేవింగ్

గడ్డం పురుషుడి శక్తికీ, కాఠిన్యానికీ, పోరాటపటిమకూ చిహ్నంగా ఉంటుంది. గడ్డం లేకుండా నున్నగా ఉండటం స్త్రీ తాలూకు మార్దవానికీ అణిగిఉండే తత్వానికీ చిహ్నంగా ఉంటుంది.

ఆధునిక మానవుడు నున్నగా గడ్డం చేసుకుని సమాజంలోకి వెళ్ళటం ద్వారా సమాజంలోని మిగతా పురుషులతో 'నాది పోరాటతత్వం కాదు, మృదు మనస్తత్వం, మనం కలిసి మెలిసి ఉందాం' అని సింబాలిక్‌గా వ్యక్తం చేస్తుంటాడను కోవచ్చు.



అలాగే మరో కారణం కూడా ఉంది నున్నగా గడ్డం చేసుకోవటం ద్వారా అతడు ఎదుటివాళ్ళలో తన పట్ల మార్దవ మృదుభావాన్ని రేకెత్తిస్తాడు. నున్నటి చెంపల ఆడవారినీ, పిల్లల్నీ చూసినప్పుడు మనలో ప్రేమ భావన

మీసాన్ని అందంగా వుంచాలనుకుంటే దానికి కొంత పోషణ, గ్రూమింగ్, కాలాన్ని వెచ్చించడం అవసరమవుతాయి. గడ్డం గీసుకునేటప్పుడు మీరు ఏ కొంచెం అజాగ్రత్తగా వున్నా అది కాస్తా తెగి మీ మొహం మాడి మసయిపోద్ది.

గుబురుగా మీసాలు పెంచే వాళ్ళకు పొగ తాగడం ఒక ఇబ్బంది. ఆఖరి పఫ్‌ని తన్మయంగా పీలుస్తున్నప్పుడు మీసం పొగచూర వచ్చు. ఆ తరువాత ప్రియురాలు ముద్దుకు మొహాన్ని ముందుకు జరిపినప్పుడు అక్కడ మిగిలిపోయిన నికోటిన్ వాసన ఆమె నోటి నుంచి బొళుక్‌ని తెప్పించవచ్చు.

మీసాన్ని పెంచడం అంటే 'ఒరేయ్ నా మీసాన్ని చూడండిరా' అంటూ జనపు అటెన్షన్‌ని లాక్కోవడానికి చేసే ప్రయత్నం. ఎంతోమంది ప్రముఖులు ఈ ప్రయత్నాన్ని ఎన్నో రకాలుగా చేసి చూపారు. 

మీసోపాఖ్యానం



స(ౖరియల్ లిస్ట్ ఆర్టిస్టు సాల్వడార్ డాలిని చూడండి [illegible]
పెరిగిపోయిందో అంతకంతగా ఆయన తన మీసాల్ని పెంచేవాడు.

'నా మీసాలు నా పర్సనాలిటీకి కొరలులాంటివి' అం[illegible]
గౌరవించుకునే సమాజంలో పొడుగాటి వెం(టుకలు, మీసాలు [illegible]
(పతీకలు' అని కూడా అంటాడు.

సినిమా ఆరంభమైన తొలి దశకంలో [illegible]
కొట్టొచ్చేట్లుండేవి. అయితే ఈ మీసాలు ఆయా పా(తధారుల [illegible]
క్లార్క్ గేబుల్ మీసాలు రౌడీతనాన్ని (పతిబింబిస్తూ వుండేవి [illegible]
రొమాంటిక్‌గాను, ఎరుల్ ప్లిన్ మీసాలు కోరగానూ వుండేవి.

మన సినిమాల్లో జమిందారులు, భూస్వాములు మీసాలు [illegible]
మెలి తిరిగి వుంటే విలన్ మీసాలు చురకత్తుల్లా, కో[illegible]
అసలు లేకుండానో లేక వుంటే నాజూకుగానో ఉండి ఆయా [illegible]
సింబాలిక్‌గా సూచిస్తుంటాయి

హిట్లర్ టూత్(బ్రష్ మీసం అందరికీ తెలిసిందే. [illegible]
టూత్(బ్రష్ మీసాల్నే తగిలించుకుని కనిపిస్తుంటాడు సినిమా[illegible]
అన్న చి(తంలో చాప్లిన్ హిట్లర్ పా(త్రను ధరించినప్పుడు [illegible]
ఇమిడిపోయి హిట్లర్‌బాబు దిగి రాలేదుకదా అనిపించాడు. [illegible]

రెండో (పపంచ యుద్ధకాలంలో రాయల్ ఎయిర్‌ఫోర్స్ [illegible]
మీసాల్ని (టిమ్ చేయకూడదని ఆర్డర్లుండేవట. అంటే మీసాలు [illegible]
అంత పెరగనివ్వాలన్నమాట. దానితో వాళ్ళ మీసాలు ఇంత [illegible] 'చేతి
కమ్మీలు' అనే నిక్‌నేమ్‌ని సంతరించుకున్నాయట. యుద్ధం [illegible]
వాళ్లకు మీసాలంటేనే మొహం మొత్తిపోయి సాంతం తీసేయ[illegible]

ఈ రోజుల్లో మీసం అనేది మగాడికి తన ఐడెంటిటీ [illegible]
మీద వుండే అసాధారణమైన కాన్ఫిడెన్స్‌కి చిహ్నంగా వుంటోంది. [illegible]
పెంచడమంటూ (పారంభించారంటే ఇక దానిని తీసివేయడానికి [illegible]
పోతారు.

ఆడవాళ్ళకు చెవి రింగులు, ముక్కుపుడకలు, [illegible]
కాటుకలు, ఎలాగో అలా మగవాడికి మీసాలు ఒక ఆభరణం. [illegible]
అవి. ఎదుటివాడి మగతనానికి సవాలు అవి. అవునా కాదా??

ఈ సందర్భంగా ఒక స్పెయిన్ సామెతని గుర్తుకు తెచ్చుకోవడం [illegible]
'మీసం లేని మగాడి ముద్దు ఉప్పు అద్దుకోని బాయిల్డ్ [illegible]
ఇంతకుమించి మీసానికి నిర్వచనం లేదనుకోవచ్చు!!

అయితే కొందరు ఆడవాళ్ళకు ఉప్పు అద్దుకోని [illegible]
ఉంటుందన్నది వేరే విషయం....





మొలకెత్తదూ, అలా.... అంతేకాక గడ్డం చేసుకోని వ్యక్తి కాస్త ఎక్కువ వయస్కుడూ కూడా కనిపిస్తాడు. అదే నున్నగా గడ్డం చేసుకున్న వ్యక్తి కాస్త తక్కువ వయస్సులో లేతగా కనిపిస్తాడు. పురుషుడు గడ్డాన్ని షేవ్ చేసుకోవటానికి ఇది కూడా ఒక కారణం!

అంటే గడ్డం చేసుకోవటం ద్వారా పురుషుడు లేతగా కనిపించుతాడు, నీటూ ఆకర్షణీయంగా ఉంటాడు. ఎదుటివాళ్ళలో స్నేహ భావాన్ని పెంపొందించ గలుగుతాడు....

గడ్డమనేది పురుషచిహ్నంగా ఉపయోగిస్తుందని చెప్పుకున్నాము. గడ్డం చేసుకోవటం ద్వారా అతడు తన పురుష చిహ్నాన్ని కోల్పోతున్నాడు కదా, అది అతనికి అంగీకరామేనా అంటే కాదని చెప్పుకోవాలి. గడ్డపు వెంట్రుకల్ని తొగలించుకుని మీసాల్ని ఉంచుకోవటం ద్వారా అతడు తన పురుష చిహ్నాల్ని నిలుపుకుంటున్నాడు.

ఇక ఉద్వేగ సమయాలలో అంటే కోపతాప సందర్భాలలో మనం గడ్డాన్ని లేక చుబుకాన్ని ఎలా ఉపయోగిస్తానేది చూస్తే భయం కలిగినపుడు మనం చుబుకాన్ని శరీరానికి దగ్గరగా లాక్కుంటాము. కోపం కలిగినప్పుడు చుబుకాన్ని ముందుకు జరిపి మొహాన్ని కొద్దిగా పైకెత్తి చూస్తాము.

మనం తీవ్రమైన ఆలోచనలలో ఉన్నప్పుడు గడ్డం వెంట్రుకలలో వేళ్ళు దూర్చి నిమురుకుంటాము. అదే వెంట్రుకలు లేకపోతే చూపుడు వేలు బొటనవ్రేళ్ళు మధ్య కింది పెదవిని పట్టుకుని దానిని కిందకు చుబుకం వేపుకు జారుస్తుంటాము. జర్మనీ, ఆస్ట్రియా దేశాలలో ఎవరన్నా పాత జోకు వేసినప్పుడు వింటున్న వ్యక్తి గడ్డం వెంట్రుకలు ఉన్నా లేకపోయినా ఆ పొడుగూతూ చేతితో నిమిరినట్లుగా చేస్తాడు 'నువ్వువేసిన జోకు నా గడ్డమంత పాతకాలం నాటిది' అని వ్యక్తం చేస్తూ....





నోరు పొడారటం

ఒకప్పుడు చైనాలో కోర్టు గదిలో ముద్దాయి లేక సాక్షి అబద్ధం చెబుతున్నాడో లేక నిజం చెబుతున్నాడో తెలుసుకోవటానికి చిన్న పరీక్ష పెట్టేవారు. జవాబు చెప్పటానికి ముందు అతడిని నోటిలో ఒక గులక రాయిని ఉంచుకొమ్మనే వాళ్ళు. చెప్పటం అయిపోయాక గులకరాయిని బయటికి తీసి చూసేవాళ్ళు.


గులక రాయి తడిగా ఉంటే అతడు నిజం చెప్పినట్లు లెక్క. పొడిగా ఉంటే అబద్ధం చెబుతున్నట్లు లెక్క.

సైంటిఫిక్‌గా పరీక్షించే నేటి Polygraph టెస్ట్‌లు కూడా ఇదే సిద్ధాంతం మీద పనిచేస్తున్నాయి. అబద్ధం చెబుతున్నప్పుడు, ఆ అబద్ధం బయటపడితే ఏమవుతుందో అన్న మానసిక (Stress) వొత్తిడి లో ఉన్నప్పుడు మన నోరు పొడారిపోతుంది.

నోరు పొడారటం మనం పొందుతున్న భయం లేక నెర్వ్‌స్‌కి సూచన. ఇది కూడా పోరాడటం లేక పారిపోవటం రెస్పాన్స్‌కి చెందినదే!

పోరాటంలో గెలవాలన్నా లేక ప్రాణాన్ని కాపాడుకోవటానికి పారిపోవాలన్నా మన శరీరంలోని శక్తులన్నీ అవసరమైన అవయవాలలోకి కేంద్రీకరించబడాలి. పోరాటానికి వినియోగించాల్సిన అవసరంలేని అవయవాల శక్తులన్నీ (అంటే ఆయా అవయవాలలో ప్రవహించే రక్తం) పోరాటానికి వినియోగించాల్సిన అవయవాలలోకి ప్రవహిస్తాయి.

అలాంటి సమయాన మీరు ఏమీ తింటూ ఉండరు కాబట్టి మీ నోరు తడిగా ఉండాల్సిన అవసరం లేదు కాబట్టి ఆ సమయాన లాలాజల గ్రంథులకు ప్రవహిస్తున్న రక్తం అక్కడి నుంచి మళ్ళీ వేరే అవయవాల కండరాల వేపు ప్రవహిస్తుంది. దానితో లాలాజల గ్రంధులను పొదుగుకుని ఉన్న మీ నోరు పొడారుతుంది!



9 చెవులు

చెవులు ధ్వనిని స్వీకరించటానికి ఉపయోగపడతాయన్న సంగతి అందరికీ తెలుసు. జంతువులు తమ చెవుల్ని అటూ ఇటూ కదల్చగలుగుతాయి. కాని మనం అలా కదల్చలేము. పరిణామక్రమంలో మన చెవులు చిన్నగా కావటం మాత్రమే కాక అటూ ఇటూ కదిల్చే శక్తిని కూడా కోల్పోయాయి.

జంతువులకు చెవులు పొడవుగా ఉండటమే కాకుండా కొనలు సన్నితంగా ఉంటాయి. మన చెవుల కొనల్లో సున్నితత్వం అంతరించి మొద్దుబారాయి. అంతేకాక మన చెవులు వంపుదనాన్నీ సంతరించుకున్నాయి.

బాహ్యానికి కనిపించే చెవి ముఖ్య లక్షణం బయటినుంచి వచ్చే చప్పుడును బాకా రూపంలో లోపలికి స్వీకరించడం. ఏదేనీ చప్పుడు వినిపించినప్పుడు జంతువుల చెవులు నిక్క బొడుచుకుంటాయి. ఆ ధ్వని వినిపించిన వేపు అవి చెవుల్ని అటూ ఇటూ కదుల్చుతాయి. ఈ రెండు పనుల్నీ మనం చేయలేము. ధ్వని వినిపించిన వేపు తలని మాత్రం తిప్పుతాము. చెవులకు సంబంధించి నంతలో జంతువులకూ మనకూ ఉండే తేడా ఇది

తల పక్కభాగంలో మన చెవులు కట్టిపడేసినట్లు కదలని రీతిలో ఉన్నట్లు కనిపించినా పూర్వపు చలించే లక్షణం వాటిలో ఇంకా కొంత లేకపోలేదు. కొద్దిపాటి ప్రాక్టీస్ మీద మీరు అద్దంలో చూసుకుంటున్నప్పుడు చెవి కండరాల్ని బిగబట్టి చూడండి, చెవి కొద్దిగా నిక్కబొడుచుకున్నట్లు అవుతుంది.

నా క్లాస్‌మేట్ ఒకతను కావాలనుకున్నప్పుడు ఒక చెవిని కొద్దిగా కదపటం తెలుసు నాకు.

జంతువులు పోరాటానికి సన్నద్ధమయినప్పుడు చెవుల్ని చదునుగా వెనక్కి వంచుతాయి. ఆ చెవులకి ఏ

అపకారమూ జరగకుండా ఉండటం కోసం. మనం కూడా తీవ్రమైన భయం
ఉన్నప్పుడు చెవి నరాల్ని బిగదీస్తాము.

ధ్వనులు చెదిరిపోకుండా చెవిషేపు


మన చెవి షేపు బాహ్యన్నుంచి వచ్చే ధ్వని అటూ ఇటూ చెదిరిపోకుం
చక్కగా చెవిలోకి చేరుకోవటానికి ఉపయోగిస్తుంది. ఏ కారణం వల్లనైనా బయట
కనిపించే మన చెవి తెగిపోతే ధ్వనుల్ని ఇప్పుడు విన్నంత సమర్థవంతంగా అప్పుడ
మనం వినలేము. ధ్వనులు అటూ ఇటూ చెదిరిపోవటంవల్ల ఏ కొంచెం చప్పుడ
మాత్రమే మన చెవిలోకి ప్రవేశిస్తుంది. ధ్వనులు ఇలా చెదిరిపోకుండా ఉండటం కోస
మన చెవి ఇప్పుడున్న ప్రత్యేకమైన డిజైన్‌ని సంతరించుకుంది.

టెంపరేచరును కంట్రోలు చేయటానికి చెవి

చెవి ధర్మాలలో టెంపరేచరును కంట్రోలు చేయటం ఒకటి. ఏనుగులలో
ఉష్ణోగ్రత బాగా పెరిగినప్పుడు అవి తమ వెడల్పాటి చెవుల్ని అటూ ఇటూ ఆడించట
ద్వారా తమను తాము చల్లబరచుకుంటాయి. జంతువులకు చెవి భాగం వద్ద చర్మంలో
ధారాళమైన రక్తనాళాలు ఉంటాయి వాటికి ఆ ప్రదేశాన్ని చల్లబరచటం చాలా
అవసరంగా ఉంటుంది. కానీ మనకా అవసరం లేదు. ఎవరన్నా మనకు బాగా కోపం
తెప్పించినప్పుడు మాత్రం మన చెవులు ఎర్రబడతాయి.

చెవి తమ్మెల్లో సెక్సు ధర్మం

మన చెవి తమ్మెలు మెత్తగా ఉండి ఒకానొక సెక్సు ధర్మాన్ని పాటిస్తాయి. చె



చెవిలోని ముఖ్యభాగాలు : 1 గూబ (Ear Drum) 2. హేమర్, మాల్లెట్, స్టిరప్ అనబడే మూడు ఎముకలు. 3. అర్ధచంద్రాకారంలో ఉండే మూడు కాలువలు 4 వినికిడి నరం 5. నత్త ఆకారంలోని Cochlea.

పాటించే సెక్సు ధర్మం కేవలం మనుషులకు మాత్రమే ఉంది తప్ప జంతువులలో లేదనే చెప్పాలి. లైంగికంగా బాగా ఉద్రిక్తత చెందినప్పుడు మన చెవి తమ్మెలలోకి రక్తం ప్రవహించి ఆ భాగం ఉబ్బుతుంది. ఆ సమయాన ఆ భాగం బాగా సున్నితత్వాన్ని సంతరించుకుంటుంది.

ప్రేమించుకునే సమయంలో చెవి తమ్మెల్ని ముద్దాడినా, సన్నగా కొరికినా, నాలికతో తడిమినా స్త్రీ పురుషులకు ప్రేమాటలో మరింత ఉత్తేజం, ఉద్రిక్తతా కలుగుతాయి. కిన్సే తన ప్రయోగశాలలో చేసిన సెక్సు రీసెర్చిని బట్టి అరుదైన సందర్భాలలో అలా చెవి తమ్మెల్ని ముద్దాడితే కొందరు స్త్రీ పురుషులకు లైంగిక పరాకాష్టత (ఆర్గాజం) కూడా సంభవిస్తుందని తెలుస్తోంది

ఇక చెవి లోపలి భాగాన్ని పరిశీలించితే బయట నుంచి ఒక అంగుళం దూరం దాకా కాలవలాంటి భాగం ఉంటుంది. అక్కడ ఆ కాలవ కొద్దిగా మెలిక తిరుగుతుంది. ఈ మెలికలాంటి డిజైను మూలంగా అక్కడ గాలి వెచ్చబడుతుంది. ఈ వెచ్చబడటం అక్కడ ఉండే ఇయర్ డ్రమ్ అనే భాగం సక్రమంగా పనిచేయటానికి చాలా అవసరం.



చెవి లోపల అంగుళం దూరంలో ఉండే ఇయర్ డ్రమ్ చాలా సున్నితంగా ఉంటుంది. ఆ అంగుళం మేర ఉండే కాలవా ఇయర్ డ్రమ్‌ని వెచ్చబర్చటానికి మాత్రమే కాక బయటి నుంచి వచ్చే ప్రమాదాల్నుంచి కాపాడటానికి కూడా ఉపయోగపడుతుంది.

గువిలి

మన ముక్కు లోపలికి ఏదన్నా పురుగు లేక పదార్థం లాంటిది ప్రవేశించితే చీదటం ద్వారా మనల్ని మనం కాపాడుకోగలం. కానీ చెవిలోకి ప్రవేశిస్తే మాత్రం మనం ఏమీ చేయలేము. పిన్నీసు లేక సన్నటి పుల్లలాంటి పదార్థాలతో బయటికి తీయటానికి ప్రయత్నిస్తే అక్కడి ఇయర్ డ్రమ్ (మనం దీన్ని గూబ అంటామా?!) దెబ్బ తినే ప్రమాదం ఉంది. అందుకని ప్రకృతే మనకొక సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఆ సౌకర్యం వెంట్రుకల రూపంలోనూ, 'గువిలి' రూపంలోనూ!

ఒక రకమైన ఎరుపు రంగులో ఉండే చెవిలోని గువిలి పురుగులకు ఎలర్జీని కలిగిస్తుంది. నాలుగు వేల వరకూ ఉండే సూక్ష్మాతి సూక్ష్మమైన గ్రంథులు దుర్వాసన పుట్టించే ఈ గువిలిని తయారుచేస్తాయి. ఈ గువిలికి సంబంధించి ఒక విచిత్రమైన విశేషం ఉంది. నీగ్రాయిడ్స్‌గా చెప్పుకోబడే నీగ్రోలు, కకాసియన్లలా చెవ

తెల్లవాళ్ళలో ఈ గువిలి మెత్తగా ముద్దలా తయారైతే మంగోలాయిడ్స్‌గా చెప్పుకో వాళ్ళలో ఇది పొడి పొడిగా తయారవుతుంది. బహుశా మొదటి రెండు జాతుల వా ప్రకృతిపరంగా పురుగుల నుంచి రక్షణ అధికంగా అవసరం ఉండబట్టేమో!!

మన చెవిలోకి ప్రవేశించే ధ్వని తరంగాలు ఇయర్ డ్రమ్ (గూబ)ను అక్కడ నరాల ప్రేరణ కింద మారి అక్కడి నుంచి మెదడును చేరుకుంటాయి. ఏ రకంగా జరుగుతుందో చూద్దాము మన గూబ అసాధారణమైన సున్నితత్వా కలిగి ఉంటుంది. ఎంత సున్నితమంటే ఒక అంగుళంలో నూరుకోట్ల వంతు ధ్వ తరంగాన్ని కూడా గుర్తించ గలిగేంత!

గూబ వద్ద మూడు విచిత్రమైన ఎముకలుంటాయి. హేమర్, యాన్విల్ స్టిరప్‌గా చెప్పుకోబడే ఈ మూడు ఎముకలూ మధ్య చెవిలో ఉంటాయి. మధ్య చె ఈ మూడు ఎముకల సహాయంతో లోపలికి ప్రవేశించిన ధ్వని తరంగాన్ని 22 రెట్లు పెంచుతుంది. అలా పెద్దదిగా చేయబడ్డ ధ్వని తరంగం లోపలి చెవి భాగానికి చేరుతుంది. ద్రవంతో నిండుకుని ఉండి నత్త ఆకారంలో ఉండే ఈ భాగానికి చేరుకున్న ధ్వని తరంగం అక్కడ వెంట్రుకలలా ఉండే వేలాది నరాల కణాల్ని తాకుతుంది. ఆ నరాల కణాలలో ఒకోటీ వైవిధ్యవంతు తరంగాన్ని కూడా పసిగట్టి గలిగి ఉండి ఆ మొత్తం తరంగాల్ని అక్కడి నుంచి వినికిడి నరం ద్వారా మెదడుకు సంకేతాల్ని పంపుతాయి. బాహ్యాన్నుంచి వచ్చే ధ్వనిని పసిగట్టి గలగటం ఈ రకంగా జరుగుతుంది....



పుడుతూనే కోల్పోవటం మొదలయ్యే వినికిడి శక్తి

మన వినికిడి శక్తి గురించిన ఒక విషాదకరమైన విషయమేమిటంటే పుట్టి నాటి నుంచే క్రమంగా మనమా శక్తిని కోల్పోతూ వస్తాము. ఒక పసిపిల్లవాడు ధ్వ తరంగాల్ని సెకనుకు 16 సైకిల్ నుంచి 30,000 సైకిల్ (ఫ్రీక్వెన్సీ) దాకా వినగల్గుతాడు యవ్వనాంకుర దశకు వచ్చేసరికి సెకనుకు 20,000 సైకిల్స్ చొప్పున మాత్రమే వినగలుగుతాడు. 60కి యేటికి వచ్చేసరికి అది 12,000 సైకిల్స్‌కి పడిపోతుంది. ఇం ఆ తర్వాత నుంచీ మరింతగా పడిపోతుంది. మరీ వృద్ధుడైన వ్యక్తి ప్రశాంతంగా ఉన్న సమయంలో గదిలో ఒక వ్యక్తి స్వరాన్ని విని పసిగట్ట గలుగుతాడు గాని కిక్కిరిసి ఉన్న గదిలో అనేక స్వరాలలో తేడాని గ్రహించలేడు. మొత్తం స్వరాలూ అతనికి ఒక ముద్దగా

వినిపిస్తాయి.

ధ్వనిని డెసిబుల్స్ అనే ధ్వని తరంగాల కొలతతో కొలుస్తారు. మనం గుసగుసగా మాట్లాడే చప్పుడు 20 డెసిబుల్స్‌లో ఉంటుంది. సాధారణ సంభాషణ 60 డెసిబుల్స్. ఫ్యాక్టరీ చప్పుడు 100 డెసిబుల్స్. మన చెవి పక్కన తుపాకీని పేలిస్తే దాని చప్పుడు 160 డెసిబుల్స్ .. ఈ రకంగా

మన పూర్వీకులకంటే మనం మరింత శబ్దాలతో కూడుకున్న గందరగోళ ప్రపంచంలో నివసిస్తున్నాము విపరీతమైన చప్పుడును విన్నప్పుడు (ఉదాహరణకు 150 డెసిబుల్స్ పైన) మనం తాత్కాలికమైన చెవిటి తనానికి గురవుతాము ఆ చప్పుడు విడవకుండా ఎక్కువసేపు వినిపిస్తే అది మనలో శాశ్వత చెవిటితనానికి కూడా దారితీస్తుంది. ఏదైనా ఒక డిస్కో ప్రోగ్రాములో పాల్గొని రండి మీరు, ఆ మర్నాడంతా ఏదో చెవిటి తనానికి లోనయినట్లుగా ఫీలవుతారు అంతేకాదు, ఏ పనిమీదా ధ్యాసను కేంద్రీకరించలేక పోతారు. అంత సున్నితమైనవి మన చెవులు!!



మనుష్యుల్ని వాళ్ళ చెవుల షేపుల్నిబట్టి గుర్తు పట్టవచ్చునని ఒకప్పుడు జనం నమ్మేవాళ్ళు. ముఖ్యంగా క్రితం శతాబ్దంలో పశ్చిమ దేశాలవాళ్ళు ఒక వ్యక్తి చెవినిబట్టి అతను నేరస్తుడవునో కాదో చెప్పవచ్చునని భావించేవారు. అయితే తర్వాత తర్వాత ఫింగర్ ప్రింట్ శాస్త్రం అభివృద్ధి చెందటంతో ఈ నమ్మకం మరుగున పడిపోయింది. అయితే ఒకటి మాత్రం నిజం, ఏ ఇద్దరు వ్యక్తుల చెవులూ ఒకటిగా ఉండవు. ఏ వంపులోనైనా గాని ఎంతో కొంత తేడా తప్పకుండా కనిపిస్తుంది!

పైకి కనిపించే చెవిలో 13 కేంద్రాలు (జోన్‌లు) ఉన్నట్లుగా చెప్పుకోబడు తున్నాయి. అందులో ముఖ్యంగా చెప్పుకోదగ్గది చెవి కిందిభాగాన వేలాడే చెవి తమ్మె. మనుషుల్లో ఈ చెవితమ్మెలు రెండు రకాలుగా ఉంటాయి. ఒక రకం చెవితో కలిసిపోయేదయితే మరో రకం చెవి కింది భాగాన వేలాడుతుంటుంది. ఒక డాక్టరు 4,171 మంది యూరోపియన్ల చెవుల్ని పరీక్షించినప్పుడు వాళ్ళలో 64 శాతం మందికి చెవితమ్మెలు వేలాడుతూ ఉంటే 36 శాతం మందికి చెవిలో కలిసిపోయి ఉన్నాయి

చెవి షేపుకీ మొహం షేపుకీ ఏమాత్రం సంబంధం ఉండదు. గుండ్రంగా, కోలగా ఉండే మొహాలలో ఏ మొహానికి ఏ షేపుగల చెవులుంటాయో చెప్పలేము గుండ్రటి మొహం కల మనిషికి పొడుగాటి చెవులుండవచ్చు. కోలగా పొడుగ్గా ఉండే

[illegible] మనిషికి గుండ్రటి చెవులూ ఉండవచ్చు.

కాళ్ళ మధ్య చెవి ఉంటుందా?

లోకంలో వివిధ ప్రాంతాలలో చెవుల్ని వివిధ ఉపమానాలతో పోల్చటం జరిగింది. లోపలికి రంధ్రం ఉండీ బయట చుట్టూ చర్మపు ఆకులా ఉండటంతో [illegible] చెవిని స్త్రీ మర్మావయంతో పోలుస్తుంటారు. ఉదాహరణకు [illegible] స్త్రీ యోనిని ''కాళ్ళ మధ్య చెవి'' అంటూ వెటకా[illegible] [illegible].

కొన్ని సమాజాలలో స్త్రీలకు సున్తీ కింద సింబాలిక్‌గా వాళ్ళ చెవి తమ్మెలను [illegible] జరుగుతుంటుంది. ఇదే రకంగా ఆసియా దేశాలలో యుక్తవయస్కులైన [illegible] చెవులకు చిల్లులు పొడిపిస్తుంటారు. ఇది మనదేశంలో కూడా ఉందన్న [illegible] అందరికీ తెలుసు.

ఈజిప్షులు వ్యభిచారం చేసిన స్త్రీని పదునైన చాకుతో ఆమె చెవుల్ని కోసేస్తారు. [illegible] స్త్రీ జననేంద్రియానికి ప్రతిగా భావిస్తుంటారనేందుకు ఇదొక ఉదాహరణ. [illegible] ఎందుకు మన మహాభారతంలో కర్ణుడు కుంతికి చెవి ద్వారా పుట్టాడు [illegible]! బుద్ధుడు కూడా ఇలాగే పుట్టినట్లు ఒక ఇతిహాసం లేకపోలేదు.

జ్ఞాన సంపన్నతకు చిహ్నం చెవి

పైన చెప్పిన పోలికకు పూర్తిగా భిన్నమైన మరొక పోలిక కూడా ఉంది. పెద్ద చెవులుండటం జ్ఞానసంపన్నతకు చిహ్నం కింద భావిస్తారు కొందరు. ఇందుకు కారణం [illegible] వాక్కులు చెవి ద్వారానే లోపలికి ప్రవేశిస్తాయి కదా అన్న నమ్మకం కావచ్చు. [illegible] విగ్రహాలను చూడండి, అతని చెవులు, ముఖ్యంగా చెవితమ్మెలు, పొడవుగా [illegible] కనిపిస్తాయి. అది బుద్ధుడి జ్ఞాన సంపన్నతకు చిహ్నమని భావిస్తారు [illegible].

పిల్లలు తప్పు చేసినప్పుడు మనం వాళ్ళ చెవిని పట్టుకుని పిండుతాము. అలా [illegible] చెవి ద్వారా పిల్లవాడిలో జ్ఞానం ప్రేరేపించబడి అతను [illegible] నమ్మకం అజ్ఞాతంగా మనస్సులో ఉండటం వల్ల కావచ్చు.

రాజాంతఃపురాల్లో చెవికీ శిశ్నానికీ పోలిక

ఈ [illegible] విచిత్రమైన నమ్మకం మరొకటి ఉంది. అదేమిటంటే [illegible] చెవి తమ్మెను ఎముకంటూ లేని పురుషుడి జననేంద్రియంతో పోల్చి [illegible] ఆసియా దేశాల చక్రవర్తులలో ఈ నమ్మకం బాగా ఉండేది. [illegible] గరపటానికి వినియోగించబడే గురువులు తమ శిష్యులు [illegible] ఏ భాగాన కానీ కొట్టటానికి వీలుండేది కాదు. అందుకు [illegible] తప్పు చేసిన రాజకుమారుడి చెవిని పట్టుకుని లాగేవాళ్ళు. అలా [illegible] చెవితో సంబంధం ఉందనుకుంటున్న రాజకుమారుడి [illegible], తద్వారా రాజకుమారుడిలో లైంగిక పటుత్వం

పెరుగుతుందనీ వాళ్ళ నమ్మకం!

ఇలాంటి వివిధ మూఢనమ్మకాల మూలంగానే ప్రపంచం నలుమూలలా రకరకాల కారణాలతో చెవులకు చిల్లులు పొడిపించుకోవటం ఆచారంగా ఏర్పడింది. వీటిలో ఒక ముఖ్యకారణం భూతప్రేత పిశాచాల్లాంటివి ఆ మనిషి దరికి చేరకుండా ఉండటం కోసం. ఏ భూతం లేక ఏ పిశాచంగానీ మనిషిశరీరానికుండే రంధ్రాల ద్వారా లోపలికి ప్రవేశిస్తుందనే నమ్మకంతో ఆయా రంధ్రాల వద్ద రక్షణకింద మంత్రించబడ్డ వివిధ ఆభరణాల్ని ధరించేవాళ్ళు. అలాంటి రంధ్రాలే చెవులకుండే రంధ్రాలు కూడా. చెవులకు చిల్లులు పొడిపించి ఆ చిల్లుల్లో మంత్రించబడ్డ లేక అదృష్టానికి చిహ్నమైన రాళ్ళతో పొదిగిన పోగులు, రింగులు, పిన్నీసులు, పూసలు లాంటి వాటిని ధరించేవారు. తెలిసో తెలియకో నేడీ అలవాటును అలంకరణ కింద ఉపయోగించుకోవటం జరుగుతుంది.



చెవి రింగులూ నావికుల నమ్మకాలూ

ఏ కారణం వల్లో తెలియదుగానీ సముద్రాలమీద ప్రయాణించే నావికులు చెవి రింగులు ధరిస్తే తాము దారి మధ్యలో సముద్రంలో మునిగిపోమని భావిస్తారు. అంతేకాక చెవి రింగులు కంటి జబ్బుల్ని నయం చేస్తాయనీ, కంటి చూపును పదును పరుస్తాయనీ కూడా నమ్ముతారు వాళ్ళు.

కొందరు పురుషులు ఒక చెవి రింగును మాత్రమే ధరించటాన్ని చూస్తుంటాము. ఇలా ఒంటి చెవి రింగును ధరించటం మరో మూఢ నమ్మకానికి చిహ్నం. షేక్స్పియర్ కూడా ఒంటి చెవిరింగును ధరించేవాడని వింటాము. పురుషుడు భార్యను కాని ప్రియురాలిని కానీ వదిలి దూరతీరాలకు ప్రయాణించాల్సి వస్తే అతడు ఒంటి చెవిరింగును ధరించటంవల్ల తిరిగి భార్యను లేక ప్రియురాలిని తప్పకుండా కలుసుకుంటాడన్న విశ్వాసం వల్ల ఇలా ధరించేవారు.

ఇప్పుడీ మూఢ నమ్మకాలన్నీ మరుగున పడిపోయి రింగుల్ని ధరించటం ఫాష

నుకిందా అలంక రణ కిందా మారి ంది చెవులకు బం గారు ఆభరణాలు ధరించటం స్టేట స్ కిందికి కూడా వచ్చింది. మన ఆడపిల్లలకు చాలా చిన్న వయ స్సులోనే చెవు లకు చిల్లులు పొడి పించటాన్ని చూస్తూనే ఉంటాము.


ఇంతకు పూర్వం పశ్చిమ దేశాలలో చెవులకు రింగులు ధరించటం కేవలం స్త్రీలకు మాత్రమే పరిమితంగా ఉండేది. కాని నేటి పరిస్థితి అలా లేదు. ఇప్పుడు పురుషులు కూడా చెవి రింగుల్ని ధరించడం మొదలెట్టారు. ప్రారంభదశలో అలా ధరించేవాళ్ళను హోమోసెక్సువల్ కింద గుర్తించటం జరిగేది. కాని ఇప్పుడు అన్ని రకాల పురుషులూ చెవి రింగుల్ని ధరిస్తున్నారు పెద్ద పెద్ద ఫుట్‌బాల్ ఆటగాళ్ళు లాంటి క్రీడాకారులు కూడా చెవి రింగుల్ని ధరించి పరిస్థితిని గజిబిజిగా తయారు చేస్తున్నారు.

చెవితో చేసే చేతలు

ఇక చెవిద్వారా చేసే సైగల్ని తీసుకుంటే చప్పుడు భరించరానిదిగా ఉన్నప్పుడు అందుకు సూచనగా, అందుకు రక్షణగా, మనం చెవుల్ని మూసుకుంటాము. అవతల మాట్లాడే మనిషి చెబుతున్న మాటలు వినిపించకపోతే అరిచేతితో చెవిని ముందుకు జరుపుతూ వినటానికి ప్రయత్నిస్తున్నట్లుగా, వినిపించటం లేదన్నట్లుగా సూచిస్తాము.

మనం ఒక నిర్ణయానికి రాలేక సంధిగ్ధావస్థలో ఉన్నప్పుడూ, చెప్పదల్చుకున్న విషయాన్ని చెప్పలేకపోతున్నప్పుడూ చెవిని నులుముకోవటమో రెండు వేళ్ళమధ్యా చెవిని పట్టుకుని గుంజుతుండటమో చేస్తాము.

వంటరిగా ఉండి ఏమీ తోచనప్పుడు చెవిలో చిటికెన వేలు నుంచుకుని అటూ ఇటూ తిప్పుతుంటారు కొందరు. బోరును అధిగమించటానికి చేసే చర్య ఇది.



చెవితో చిన్నపిల్లలు చేసే కొన్ని చిలిపి చేష్టలుంటాయి. రెండు చేతుల బొటనవ్రేళ్ళనూ చెవుల్లో దూర్చి మిగతా వేళ్ళను పైకి లేపి ముందుకూ వెనక్కూ ఆడించటం ద్వారా వాళ్ళు ఇతరుల్ని వెక్కిరిస్తుంటారు. ఇది గాడిద చెవులకు అనుకరణ. పశ్చిమ దేశాలలో ఎక్కువగా జరుగుతుంటుంది.

మధ్య ఆసియాకు చెందిన సిరియా, లెబనాన్, సౌదీ అరేబియా లాంటి అరబ్బు దేశాలలో చెవులతో చేసే మరో వెక్కిరింత ఒకటి ఉంది. పైన చెప్పినట్లుగా వాళ్ళు బొటనవేళ్ళను చెవుల్లో ఉంచకుండా చిటికెన వేళ్ళను చెవుల్లో ఉంచి, అరచేతి భాగాన్ని ముందుకువేపుకు కాకుండా వీపు వేపుకు చూపించుతూ మిగతా వేళ్ళనన్నింటినీ నిటారుగా పైకి లేపి వెనక్కు ముందుకూ ఆడించుతారు. ఇది భార్యచేత ంచించబడ్డ పురుషుడిని వెక్కిరించే చేత!!



రోమాలు నిక్కబొడుచుకోవటం

మీ వొంటి మీది రోమాలు లేక మీ తల మీది వెంట్రుకలు నిక్కబొడుచుకుంటున్నాయంటే మీరేదో థ్రిల్ (*Thrill*) ని పొందుతున్నారని అర్థం! ఆ థ్రిల్ *Pleasant* దీ కావచ్చు, *Unpleasant* ది కావచ్చు.

శరీర ధర్మంగా చెప్పాలంటే వొంటి మీద రోమాలు నిక్క బొడుచుకోవడం పొరాడటానికి లేక పారిపోవటానికి శరీరాన్ని సన్నద్ధపరిచే స్పందనలో ఒక భాగం. రోమాల చుట్టూ వుండే కండరాలు కుంచించుకోవటంవల్ల రోమాలు ఇలా నిక్కబొడుచుకుంటాయి.



రోమాలు నిక్కబొడుచుకోవటం మనకే కాదు, జంతువులు, పక్షులలో కూడా ఉంటుంది. గద్ద దగ్గరగా ఎగురుతున్నప్పుడు తల్లికోడి చూడండి, పిల్లలను హెచ్చరిస్తూ "హో...." అన్నట్లు చిన్న చప్పుడును చేయటమేకాక ఆ క్షణాన దాని మెడమీద వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి కూడా.

శత్రువును పసిగట్టినప్పుడు అడవిలో జంతువులు కూడా ఇలాగే ప్రవర్తిస్తాయి. వెంట్రుకలు నిక్కబొడుచుకోవటం మూలంగా శత్రువు కళ్ళకు జంతువు తన అసలు సైజు కంటే పెద్ద సైజులో కనిపిస్తుంది.

వాతావరణ పరిస్థితులను బట్టి కూడా వొంటి మీద రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఉదాహరణకు చలిలో - వాతావరణంలో టెంపరేచరు పడిపోయినప్పుడు వొంటిని వెచ్చబరుచటం కోసం రోమాలు నిక్కబొడుచుకుంటాయి.

వివిధ రకాల పరిస్థితులలో కూడా మన వొంటి మీద రోమాలు నిక్కబొడుచుకుంటాయి. చీకట్లో పాడుబడ్డ ఇం వద్ద నడుస్తున్నప్పుడు సడన్‌గా ఏదన్నా చప్పుడయితే బుజాలు, తలమీది వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి.

అలాగే ఏదన్నా ఆనందాయకమైన థ్రిల్‌ని పొందుతున్నప్పుడు, ఉదాహరణకు ఉత్కంఠగా సాగుతున్న క్రికెట్ ఫైనల్స్‌లో మనవాళ్ళు ఆఖరి గెలుపు బంతిని కొట్టినప్పుడు మన వొంటి మీద రోమాలు నిక్కబొడుచుకునే అవకాశం వుంది. దానికి అర్థం "ఓహ్, ఎంత అద్భుతం!" అంటూ మన శరీరం మాట్లాడటం (**Body Language**)!





10 మెడ

మానవ శరీరంలోని అతి సున్నితమైన భాగాలలో మెడ ఒకటి. నోటి నుంచి కడుపుకీ ముక్కు నుంచి ఊపిరితిత్తులకీ మెదడు నుంచి వెన్నెముకకీ వెళ్ళే అతి ముఖ్యమైన కనెక్షన్లు మెడలోపలి భాగంలో ఉండటమే కాక రక్తాన్ని హృదయాన్నుంచి మెదడులోకి చేరవేసే రక్తనాళాలు కూడా మెడలోపలి నుంచే ప్రయాణిస్తాయి.


మరో మాటలో చెప్పాలంటే తలను మిగతా శరీరంతో అనుసంధానం చేసే కీలక భాగాలన్నీ మెడ లోపల్లే ఉంటాయి. ఆయా కనెక్షన్ల చుట్టూ సంక్లిష్ట పూరితమైన కండర సముదాయాలు ఉండి అవి మన తలను అటూ ఇటూ పైకీ కిందికీ కదపటానికి తోడ్పడుతుంటాయి

పొట్టి మెడ పురుషులకూ పొడుగు మెడ స్త్రీలకూ


శరీరధర్మ రీత్యా పురుషుల మెడ పొట్టిగా బలిష్టంగా ఉంటే స్త్రీలమెడ సన్నగా సుతారంగా ఉంటుంది. పురుషత్వానికి చిహ్నమైన మెడను ఎద్దు మెడ అంటే స్త్రీత్వపు నాజూకుతనాన్ని ప్రతిబింబించే మెడను హంస మెడ కింద అభివర్ణిస్తుంటారు.

పురుషుల మెడకంటే స్త్రీల మెడ పొడవుగానూ కోలగానూ ఉంటుంది. అందుకే అందమైన స్త్రీ మెడను శంఖంలాంటి మెడ అంటూ వర్ణిస్తారు ప్రబంధకవులు. పురుషుని మెడచుట్టూ పటిష్టమైన కండరాలు ఉంటాయి. స్త్రీ మెడ కోలగా పొడవుగా కనిపించటానికి కారణం ఆమె రొమ్ముల పైభాగాన ఉండే కాలర్ బోన్ బాగా కిందికి ఉండటమే.

స్త్రీ మెడకంటే పురుషుని మెడ పొట్టిగా ఉండటానికి పరిణామ సంబంధమైన ఒక కారణం లేకపోలేదు. వేటాడి ఆహారాన్ని సంపాదించుకునే దశలో



పురుషుడి స్వరపేటిక
(Adam's apple)



స్త్రీ స్వరపేటిక

పురుషునికి పొట్టిగా ఉండే మెడ వేటకు అనువుగా ఉండేది. అందుకు అనుగుణంగా అతని మెడ రూపుదిద్దుకుంది.


'ఆడమ్స్ ఆపిల్' కథ, కమామిషూ

మెడకు సంబంధించి స్త్రీపురుష చిహ్నాల్ని సూచించే మరో అంగం మెడ ముందు భాగంలో లోపలి నుంచి పొడుచుకు వస్తూ కనిపించే 'ఆడమ్స్ ఆపిల్'! స్త్రీ మెడ ముందు భాగం ఏ ఒడుదుడుకులూ లేకుండా మృదువుగా సుతారంగా పైకి సాగితే పురుషుని మెడ ముందు భాగం అలా కాకుండా స్వరపేటికకు సంబంధించిన 'లరింక్స్' అనబడే భాగం బయటికి పొడుచుకు వచ్చి కనిపిస్తుంటుంది. దీనినే పాశ్చాత్యులు 'ఆడమ్స్ ఆపిల్'గా వ్యవహరిస్తుంటారు. 'ఆడమ్స్ ఆపిల్' అన్న పేరు రావటానికి బైబుల్‌కి సంబంధించి ఒక కథ ఉంది.

బైబుల్ కథ ప్రకారం ఆదిలో 'ఈవ్'గా పిలవబడే అవ్వ నిషిద్ధమైన ఆపిల్ పండును తను కొరికాక ఆదాముకిచ్చిందట. అతను తను కొరికిన మొదటి ముక్కనూ నమిలి మింగబోతుండగా అతడు చేసిన పాపానికి శాశ్వత చిహ్నంగా అది కడుపులోకి పోకుండా గొంతులోనే నిల్చిపోయిందట. అదే పురుషుని గొంతులో కనిపించే 'ఆడమ్స్ ఆపిల్'. వాస్తవానికి 'ఆపిల్' అన్న పదం ఈడెన్ గార్డెన్‌కి చెందిన కథలో లేదు, తర్వాత వచ్చి చేరింది. అయినా ఆ పేరు మాత్రం నేటికీ అలా నిల్చిపోయింది.

కోమలస్వరం కోమలాంగికీ కంచుకంఠం పురుష శ్రేష్ఠునికీ

స్త్రీ స్వరనాళం పురుషుడి స్వరనాళంకంటే తక్కువ పొడవు ఉంటుంది. 'ఆడమ్స్ ఆపిల్'గా చెప్పుకోబడే 'లరింక్స్'లో ఉండే స్వరనాళాలు పురుషుడికి 18 మిల్లీమీటర్ల పొడవు చొప్పున ఉంటే స్త్రీకి 13 మిల్లీమీటర్ల పొడవు చొప్పున ఉంటాయి.



స్త్రీకి చెందిన 'లరింక్స్' కంటే పురుషుడికి చెందిన 'లరింక్స్' సుమారు 30 శాతం పెద్దగా ఉంటుంది. అంతేకాదు పురుషుడి 'లరింక్స్' (ఆడమ్స్ ఆపిల్) స్త్రీ 'లరింక్స్' కంటే గొంతులో కొంచెం కిందిభాగాన ఉంటుంది.

స్త్రీ పురుషుల స్వరాలకు సంబంధించి బాల్యంలో ఇరువురి స్వరాలూ మృదువుగానే ఉంటాయి కాని యవ్వనాంకుర సమయానికి వచ్చేసరికి [illegible] పురుషుడి స్వరం చీలి బొంగురుగా మొదలై తర్వాత తర్వాత [illegible] బండతాన్ని సంతరించుకుంటుంది. స్త్రీకి మాత్రం బాల్యంనాటి [illegible] కోమలమూ అలాగే మిగిలిపోతాయి.

వూవూలు స్త్రీకంటే వ్యభిచరించే స్త్రీస్వరం బండగా బొంగురుగా ఉంటుంది!

యవ్వనంలోకి వచ్చాక స్త్రీ స్వరపు మంద్రత లేక పిచ్ సెకనుకు 230 నుంచి 255 సైకిల్స్ మధ్య ఉంటే పురుష స్వరపు 'పిచ్' సెకనుకు 130 నుంచి 145 సైకిల్స్‌కి మధ్య పడిపోతుంది. ఏ కారణంవల్లో తెలియదు కాని ఆధునిక పట్టణా[illegible] పురుషుల కంటే కొండప్రాంతాలు, పల్లెపట్టులలో నివసించే పురుషుల [illegible]

సెక్స్‌పరంగా మెడ

శరీరంలోని ఏ భాగంకంటే కూడా మెడ భాగం వద్ద నరాల కొనలు (Nerve Endings) అధికంగా ఉంటాయి అందుకని మెడ అత్యంత సునిశితంగా ఉంటుంది.



శరీరంలో నోటి భాగానికీ వక్షోజాలకూ మెడ అనుసంధానంగా ఉంటుంది స్త్రీల మెడ అత్యంత సుందరంగా Slenderగా ఉంటుంది. అంతటి సుందరమైన మెడలో రకరకాల ఆభరణాలను ధరించి పురుషులను ఆవైపు ఆకట్టుకోవటానికీ, తద్వారా తమకు దాసోహదం చేయించుకోవటానికీ స్త్రీలు నానా విధాల ప్రయత్నాలు చేస్తుంటారు

. సాధారణంగా పశ్చిమ దేశాలలో టీనేజ్‌లో ఉండే ఆడపిల్లల మెడల మీద బాయ్‌ఫ్రెండ్‌ల తాలూకు పెదవుల ముద్రలూ పంటిగాట్లూ కనిపిస్తుంటాయి. సెక్సువల్‌గా ఆ జంట యాక్టివ్‌గా ఉన్నారనేందుకు సూచనలుగా కనిపిస్తుంటాయి పంటి నొక్కుళ్ళు.

1940, 50 దశకాలలో పశ్చిమ దేశాలలో ఇప్పటిలా కాకుండా పెళ్ళికి ముందు సెక్సు నిషిద్ధంగా ఉండేది. అందుకని మోహపూరిత కౌగిలింతల సమయంలో యువకులు తమ ప్రియురాలి మెడ మీద ముద్దులతో సరిపెట్టుకునే వాళ్ళు. దీనినే 'Necking' అనేవారు.

కొన్ని జంతువులు కూడా మేటింగ్ సమయంలోనూ, ఆ ముందు సమయంలోనూ ఆడ జంతువు మెడను కొరుకుతుంటాయి. జిరాఫీలు ఒకదాని మెడకు మరొకదాని మెడను మెలికలు వేస్తాయి. మగ సింహం Coitus సమయంలో ఆడదాని మెడ మీద చర్మాన్ని తన పళ్ళ మధ్య నొక్కి పట్టి ఉంచుతుంది.

స్త్రీ మెడ మీద ముద్దులు ఆమె కెంతో థ్రిల్లింగ్‌గా ఉండటమే కాకుండా ఆమె శరీరంలో కోర్కెల్ని రేపుతాయి కూడా....





ఎక్కువగా ఉంటుంది.

అంతకంటే విచిత్రంగా కనిపించే మరో విషయం ఏమిటంటే మామూలు సంసార స్త్రీలకంటే వ్యభిచారాన్ని వృత్తిగా సాగించే స్త్రీల స్వరం పురుషులకులా బండగా బొంగురుగా ఉండటం! బహుశా ఇందుకు కారణం వాళ్ళ అసాధారణమైన సెక్స్ జీవనపు అలవాట్లు వాళ్ళలోని హార్మోన్ల ఉత్పత్తి బాలెన్సను దెబ్బతీయటం కావచ్చు.

స్త్రీ మెడ పురుషుని మెడకంటే పొడవుగా ఉంటుంది కాబట్టి కార్టూనిస్టులు దాన్ని మరికొంత అతిశయోక్తి చేసి తమ కార్టూన్లలో స్త్రీల తాలూకు మెడల్ని మరీ పొడవుగా కొంగమెడలా చూపించటం కద్దు. అలాగే ప్రకటనలలో బొమ్మల కోసం మోడల్ ఏజెన్సీల వాళ్ళు అమ్మాయిలను ఎన్నుకునేటప్పుడు వాళ్ళ మెడలు నాజూకుగా పొడవుగా ఉండేట్లు చూసి మరి ఎన్నుకుంటారు


ఇత్తడి రింగులతో మెడ పొడవును పెంచుకునే స్త్రీలు

స్త్రీలకు పొడవుగా మెడ ఉండే పిచ్చి కొన్ని [illegible]

అధికంగా కనిపిస్తుంది. ఎగువబర్మాకి చెందిన '[illegible]

గమనించవచ్చు. 'జిరాఫీ మెడ' అని పిలవటానికి సరిపోయే [illegible]

స్త్రీల మెడలు. వాళ్ళు తమ మెడలు పొడవుగా ఉండటానికి చిన్నప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభిస్తారు. బాల్యంలో ఈ జాతి స్త్రీలు మెడకు అయిదేసి ఇత్తడి రింగుల్ని తగిలించు కుంటారు.



పెద్దవుతున్న కొద్దీ పొడగవుతున్న మెడకనుగుణంగా వాళ్ళు రింగుల్ని పెంచుకుంటూ పోతారు. 22 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి ఒక్కో స్త్రీ మెడలో 24 రింగులు దాకా ఉంటాయంటే అతిశయోక్తి కాదు. ఈ జాతి స్త్రీలు ఒక్క చేతులకే కాక కాళ్ళకి కూడా ఇత్తడి రింగుల్ని ధరిస్తారు. అందుకే యుక్తవయస్సు వచ్చే సరికి ఒక్కో స్త్రీ వంటిమీద ఉండే ఇత్తడి బరువు 50 నుంచి 60 పౌన్ల దాకా ఉంటుంది. ఇంత బరువును శరీరం మీద ఉంచుకొని ఈ స్త్రీలు రోజూ పనులు చేసుకోవటానికి చాలా దూరంపాటు నడుస్తారంటే వాళ్ళెంత కష్టజీవులో, ఓపిక కలవాళ్ళో అర్థం చేసుకోవచ్చు.

రింగుల్ని ధరించే ఆచారం వల్ల ఈ జాతి స్త్రీల మెడలు మరీ పొడవుగా సాగుతాయి. రికార్డు స్థాయిలో సాగిన ఒక స్త్రీ మెడ $15^{5/8}$ అంగుళాలుగా నమోదయింది. మెడ ఇలా సాగటం మూలంగా మెడతోపాటు మెడ కండరాలు కూడా బాగా సాగి అవి తమ శక్తిని కోల్పోయే ప్రమాదం ఉంది. ఒకవేళ ఈ స్త్రీలు తమ మెడకుండే రింగుల్ని తొలగిస్తే తమకు తాము మెడను నిల్పలేని స్థితి కూడా ఏర్పడుతుంది. యూరప్‌లో ఒకప్పుడు ఇలాంటి స్త్రీలను సర్కస్‌లలో ప్రదర్శించుతూ ప్రేక్షకులను ఆకట్టుకోవటానికి ప్రయత్నించేవాళ్ళు.

మంత్రగాళ్ళు తంత్రగాళ్ళూ తమ వద్దకు వచ్చే అమాయకులను లొంగదీసు కోవటం కోసం మెడను ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటారు. వాళ్ళు తమ వద్దకు వచ్చిన వ్యక్తి మెడను నిమురుతున్నట్లుగా చేస్తూ మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నాళాన్ని నొక్కిపడతారు. ఇలా చేయటంవల్ల ఆ మనిషి మెదడుకు రక్తం అందక మత్తుగా అనిపించి గందరగోళంలో పడిపోతాడు. దీనిని మంత్రగాడు తనకు అనువుగా

ఉపయోగించుకుంటూ ఆ ప్రభావాన్ని దేవుడు, దయ్యం పేరు చెప్పి తన పబ్బం గడుపుకుంటాడు.

తలను ఎటువేపుకు తిప్పాలన్నా మెడ ద్వారానే జరుగుతుంది. కాబట్టి మెడతో జరిపే హావభావ ప్రకటనల్నీ మెడ మూలంగానే జరుగుతాయి. పరిస్థితులకనుగుణంగా

మెడలో ఆభరణాలు దేనికి సంకేతం?

మెడలో ఆభరణాలు ధరించని స్త్రీలంటూ అంతగా కనిపించరు మనదేశంలో! ఏమీ లేకపోతే ఒక చిన్న గొలుసన్నాగాని వేసుకుంటారు. ఇది ఒక్క మనదేశంలోనే కాదు, విదేశాలలో కూడా ఉంది. మెడలో ఆభరణాల ద్వారా స్త్రీలు తమ మెడ అందాల్ని పెంచుకోజూస్తారు. ఒక్క అందానికే కాదు స్టేటస్ సింబల్స్‌గా కూడా ఈ ఆభరణాలు ఉపకరిస్తుంటాయి. మెడలో ఎంత ఖరీదైన ఆభరణాన్ని ధరిస్తే ఆ స్త్రీ అంత దర్పాన్నీ స్టేటస్‌నీ ప్రదర్శించినట్లుగా అవుతుంది.



మెడలో ఆభరణాల్ని ధరించటం ఎలా ప్రారంభమైందన్న విషయాన్నుంచి చూస్తే అది అందానికీ స్టేటస్ కోసమూ కాక మరో కారణంవల్ల ప్రారంభమైందేమో ననిపిస్తుంది.

క్షుద్రదేవతోపాసకులు, తాంత్రిక జీవులులాంటి వాళ్ళు మనిషిశరీరంలో మెడ భాగానికి ప్రాముఖ్యతనిస్తారు. దేవతలకు నరబలి ఇస్తారు చూడండి, అలాంటి సందర్భంలో మెడ నరుకుతారు తప్ప మరొక రకంగా చంపరు. హైతీ దీవిలోని 'ఊడూ' తెగవాళ్లు మనిషి ఆత్మ అతని మెడ వెనుక భాగంలో ఉంటుందని నమ్ముతారు. అందుకని ఆ భాగాన్ని సంరక్షించటం కోసం వాళ్ళు నెక్లెసును ధరిస్తారు.

ఈ నెక్లెసుల రూపాలు వేరువేరు ప్రాంతాల్లో వేరువేరుగా ఉంటాయి. అయినా వాటిని ధరించటానికి కారణం ఒకటే - అతి కీలకమైన ఆ భాగాన్ని సంరక్షించటం కోసం, చెడుకళ్ళు లేక దృష్టికళ్ళు అక్కడ పడకుండా ఉండటం కోసం.... తర్వాత తర్వాత ఈ నెక్లెసును ధరించటం అందంకోసమూ స్టేటస్ ప్రదర్శన కోసమూ కిందికి మారి ఉంటుంది.





మనం తలను రకరకాలుగా కదుపుతాము. అటూ ఇటూ చూడటానికి తలను తిప్పుతాము. శబ్దాన్ని వినటానికి తలను రిక్కిస్తాము. గాలిలో వాసనను పసిగట్టటానికి తలను వెనక్కు వంచుతాము. ఆహారాన్ని తినటానికి కిందికి వంచుతాము ఇవన్నీ మన అవసరం కోసంచేసే చేతలు అలాకాకుండా ఇతరులకు మన భావవ్యక్తీకరణను తెలియజేయటానికి చేసే చేతలున్నాయి.

అవి .

పైకీ కిందికీ తలను ఆడించటం

ఒకసారికంటే ఎక్కువసార్లు తలను పైకీ కిందికీ ఆడించటం 'అవును' అన్న అర్థానికి సూచనగా ఉంటుంది. ఇలా ఆడించేటప్పుడు తలను పైకి స్వల్పంగా కిందికి కొంచెం బలంగానూ ఆడించటం జరుగుతుంది.

'అవును' అని మనం అంటున్నామంటే అవతలి మనిషితో ఏకీభవిస్తున్నామనీ మరో రకంగా చెప్పాలంటే లొంగుబాటును ప్రదర్శిస్తున్నామనీ అర్థం. అందుకే ఈ భంగిమలో తలను కిందికి వంచటం అభినాదానికి లేక లొంగుబాటుకు సూచనగా ఉంటుంది. ఈ భంగిమను పూర్వం యాత్రికులు భాష తెలియని దేశాలకు వెళ్ళినప్పుడు అవతలి వాళ్ళతో ఏకీభవిస్తున్నట్లూ లొంగుబాటును ప్రదర్శిస్తున్నట్లు తెలియజేయటానికి ఉపయోగించేవాళ్లు.

తలను వంచటం

మనకంటే పెద్దవాళ్ళకు నమస్కరించేటప్పుడు తలను కిందికి వంచుతుంటాము. గుడిలో పూజారి శఠగోపం పెట్టేటప్పుడూ తలను వంచుతాము. 'నేను మీకు లొంగుతున్నాను' అనేందుకు సూచన ఇది

అవతలి మనిషి కూడా తలవంచి నమస్కారం చేసాడంటే అతను నేను కూడా మీకు లొంగుతున్నాను అని చెబుతున్నట్లు లెక్క. ఆ రకంగా ఇరువురు వ్యక్తుల నమస్కారం చేసుకుంటున్నారంటే ఇద్దరూ ఒకరికొకళ్లు లొంగుబాటుతనాన్ని ప్రదర్శిస్తూ మనం స్నేహంగా ఉందాం అనే సూచనను జమిలిగా ఒకరికొకళ్ళు వ్యక్తి చేసుకుంటారు

తలను ఎగరేయటం

తలను ఎగరేయటం పెంకితనానికి సూచనగా ఉంటుంది. సామాన్యం

దూరాన్నుంచి పరిచితుడు లేక స్నేహితుడు కనిపించినప్పుడు ఒకసారి తలను పైకెగరేసి పలకరించి దగ్గరకు వచ్చాక మాట్లాడుకోవటం జరుగుతుంది. నిన్నిప్పుడు చూడటం నాకు ఆశ్చర్యంగా ఉంది అన్న సూచన ఉంటుంది ఈ పలకరింపులో. ఉలికిపడ్డప్పుడు గభాల్న మన తలను వెనక్కి జరపటానికి ఈ పలకరింపుకీ దగ్గర సంబంధం ఉంది.



అవతలివాళ్ల చెప్పేదాన్ని అంగీకరిస్తున్నప్పుడు కూడా మనం 'ఆ అవును' అన్నట్లుగా తలను వెనక్కి ఎగరేస్తాము అయితే గ్రీకు దేశస్థులు 'లేదు' అనటానికి కూడా తలను ఇలా వెనక్కు ఎగరేస్తారు. సాంస్కృతిక పరమైన భిన్నత్వం అది! గ్రీకు దేశస్థుల ఈ భంగిమకు అర్థం తెలియకపోతే అక్కడికి వెళ్లే [illegible] అవకాశం వుంది.





11

బుజాలు

చేతుల కదలికకు పునాది బుజాలు!

మన మెడ కిందిభాగాన రెండు వేపులా ఉండే బుజాల యొక్క ఉపయోగం చేతులకు పునాదిగా పనిచేయటం. అంతే కాదు చేతులు అటూ ఇటూ కదల్చటానికి వీలుగా కూడా ఉంటాయి బుజాలు!

మన పూర్వీకులు నాలుగు కాళ్ళ మీద నుంచి రెండు కాళ్ళ మీద నడవటం ఆరంభించాక అప్పటి ముందు కాళ్ళకు - అంటే ఇప్పటి చేతులకు - కదలిక ఎక్కువై ఆ కదలికలకు అనుగుణంగా బుజాలు రూపుదిద్దుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అందుకు అనుగుణంగానే మెడ ఎముకలూ బుజం ఎముకలూ 40 డిగ్రీల కోణంలో కదల్చగలిగే అమరికను ఏర్పరచుకున్నాయి. బుజాల వద్ద ఉండే బలమైన కండరాల సహాయంతో చేతులు ముందుకీ వెనక్కీ, పైకీ కిందికీ, గుండ్రంగానూ ఈ రకంగా రకరకాల విన్యాసాల్ని చేయగలిగే సౌకర్యాన్ని సంతరించుకున్నాయి.

పురుషుడి బుజాలు పటిష్ఠంగా, స్త్రీ బుజాలు సుతారంగా


ఆదిమ మానవ దశలో మానవుడు ఆయుధాన్ని ప్రయోగించేవాడు. ఆయుధాల్ని ఉపయోగించటమంటే ఎవరితోనో యుద్ధం కోసం కాదు కేవలం ఆహారాన్ని సంపాదించుకోవటానికి - వేటకోసం మాత్రమే. వేటాడటం పురుషుడి వంతు కావటంతో స్త్రీ కంటే అతని చేతులకు బలమైన జబ్బ అవసరం ఏర్పడింది. బలమైన జబ్బల్ని నిలపటానికీ, ఆ చేతుల్ని అటూ ఇటూ కదల్చటానికీ వీలుగా బుజాలలో శక్తి అవసరమయింది.

ఈ అవసరానికనుగుణంగా పురుషుడి బుజాలు పటిష్ఠంగా విశాలంగా రూపుదిద్దుకుంటే స్త్రీ బుజాలు మాత్రం సుతారంగా వెడల్పు తక్కువగా ఉండి పోయాయి. ఈ వైరుధ్యం కారణంగానే వెడల్పు తక్కువ

బుజాలు స్త్రీ లక్షణానికి సూచనగానూ విశాలమైన బుజాలు పురుష లక్షణంగాన నిల్చిపోయాయి.

వేట అవసరం తీరటం కోసం పురుషుడికి బుజాలు అవసరం కా ఇంటిపట్టున ఉండి ఎక్కువ సమయాన్ని పిల్లల సంరక్షణకోసం కూర్చుని ఉండటం స్త్రీకి పిరుదులు విశాలమయ్యాయి. ఈ కారణంవల్లే విశాలమైన బుజాలూ పల్చ పిరుదులూ ఉండే పురుషుడి చేతులు ఏటవాలుగానూ మోచేతుల నుంచి శరీ లోపలి వెపుకు వంగినట్లుగానూ ఉంటే, వెడల్పు తక్కువ బుజాలు, విశాలమై పిరుదులూ కలిగి ఉండటంవల్ల స్త్రీకి చేతులు మోచేతి భాగం నుంచి శరీరం వెలు వేపుకు వంగినట్లుగా కనిపిస్తాయి.

స్త్రీ పురుషుల బుజాలలో తేడా



స్త్రీ పురుషుల బుజాల్ని పోల్చి చెప్పాలంటే ఒక సాధారణ స్త్రీ బుజాలు సాధారణ పురుషుడి బుజాలలో ఎనిమిదింట ఏడువంతుల వైశాల్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. అంటే సాధారణ స్త్రీ పురుషుల బుజాలు ఏడు, ఎనిమిది నిష్పత్తి వైశాల్య భేదాన్ని కలిగిఉంటాయన్నమాట! బుజాలలో ఈ తేడా ఒక్క వెడల్పు విషయంలోనే కాక పొడవు విషయంలో కూడా ఉంటుంది. మొత్త మీద చెప్పాలంటే పురుషుడి బుజాలు పటిష్టంగా స్త్రీ బుజాలు సుతారంగా ఉంటాయి

బుజాల విశాలత్వం పురుష లక్షణం కావటంతో ఆ పురుష లక్షణాన్ని మరింతగా ప్రదర్శించటం కోసం కొన్ని సమాజాలలో బుజాలకు కృత్రిమ అలంకరణలు వేసుకోవటం కూడా ఏర్పడింది. పూర్వపు మన రాజులు, చక్రవర్తులు ధరించే భుజకీర్తులు ఈ కోవలోకే వస్తాయి. భుజకీర్తుల్ని ధరించటం ద్వారా వాళ్ళు ఇతర పురుషులకంటే మరింత భుజబలాన్ని కలిగివున్నామని చాటుకొ [illegible] కనే [illegible] మెడల్స్ ధరించటం ద్వారా మిలటరీ వాళ్ళలో కూడ [illegible].

పురుషుడి బుజాలను అనుకరించటంలో స్త్రీలు

పురుషాధిక్యతను నిరసించే స్త్రీలు, పురుషులతో సమానమని చాటి

చెప్పదల్చుకునే స్త్రీలూ బుజాల వద్ద వస్త్రధారణ [illegible]
తమ మానసిక దారుఢ్యాన్ని ప్రదర్శించజూస్తుంటారు. [illegible]
దఫాలుగా జరిగింది.

ఫ్యాషన్ చరిత్రకారుల కథనాన్నిబట్టి ఇది 1890లో [illegible]
వస్త్రధారణతో మొదలైతే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో [illegible]
మిలటరీ తరహాలో ఉండి రెండవసారి ప్రదర్శితమైంది.

మళ్ళీ మూడవ దఫాగా 1960 దశకంలో స్త్రీ [illegible]
టెర్రరిస్టు తరహాలో మొద్దుగా ఉండే జీన్సు దుస్తుల్ని ధరించటం [illegible]
ప్రదర్శితమైంది. ఈ మొద్దు దుస్తులు సహజంగానే బుజాల [illegible]
విశాలంగా కనిపించేవి. అవి ఆయా స్త్రీల శారీరక మానసిక [illegible]

ఇక మనదేశం విషయానికి వస్తే .

బుట్టచేతుల జాకెట్ల మర్మం

స్వాతంత్ర్య పూర్వం సంప్రదాయక స్త్రీలు బుట్టచేతుల జాకెట్లు [illegible]
వారు. బుట్టచేతులు సహజంనే బుజాల్ని పెద్దగా కనిపింపజేస్తాయి. ఈ [illegible]
ఆంగ్ల సంప్రదాయక స్త్రీల దుస్తులకు అనుకరణే అయినా [illegible]
మనస్తత్వాల్ని కూడా చాటి చెబుతుంటాయి.

మన పాత సంప్రదాయక స్త్రీలు భర్త నీడన ఉంటూ [illegible]
ముఖ్యంగా ఇతర పురుషుల్ని లెక్క చేయాల్సిన అవసరం [illegible]
అంతరంగికంలో ఆమె భర్తకు ఎంతగా లొంగి ప్రవర్తించినా బయటికి [illegible]
ఆమె తన బుట్టచేతులతో బుజాల వైశాల్యాన్ని ప్రదర్శిస్తూ బయటి పురుషుడికి '[illegible]
నాకు లెక్కకాదు' అనే భావాన్ని ప్రదర్శించేది

తర్వాత తర్వాత బుట్టచేతులు పోయి జాకెట్లు బుజం [illegible]
జారటం మొదలై పురుషుడిని అయా వంపుల వైపు ఆకర్షించే ప్రయత్నానికి మళ్ళాయి. ఇది తప్పనిసరిగా ఆమెకు తన శక్తి మీద తనకు నమ్మకం లేకపోవటానికి చిహ్నమే. తన అబలత్వాన్ని ప్రదర్శించే ప్రయత్నం కూడా ఇది!



ఈ మధ్య మళ్ళీ సినిమాలలోనూ, ఇతరత్రానూ బుజాలు ఎత్తుగా ఉండే జాకెట్లను ధరిస్తున్న స్త్రీలు దర్శనమి

స్తున్నారు. బహుశా ఇవి తన కాళ్ళ మీద తాను నిలబడగలుగుతున్న ఆత్మవిశ్వాసానికి సూచనగానూ తద్వారా పురుషశక్తికి సవాలు విసురుతున్న చిహ్నమూ కావచ్చు! స్త్రీలలో ఈ బాపతు ఆత్మవిశ్వాస పరిణామం హర్షించదగిందే. ..

మళ్ళీ బుజాల విషయానికి వస్తే స్త్రీ తన దుస్తుల ద్వారా ఎంతగా పురుషుడి బుజాల వైశాల్యాన్ని అనుకరించటానికి ప్రయత్నించినా కృత్రిమంగా అతడిని అనుకరించ లేని అంశం ఒకటి ఉంది. అది అతడి ఎత్తు!

సాధారణ పురుషుడు సాధారణ స్త్రీ కంటే అయిదు అంగుళాల ఎత్తు ఎక్కువ ఉంటాడు. ఈ కారణంవల్ల అతడి బుజాలు ఆమె బుజాల కంటే అయిదు అంగుళాల పైభాగంలో ఉంటాయి. ఆ ఎత్తుని చేరుకోవటానికి ఆమె హైహీల్స్ షూస్ వేసుకుంటోంది హైహీల్స్ షూస్ అయినా గాని మరీ అంత ఎత్తుకు రావు. ఒకవేళ అంత ఎత్తుకి వచ్చినా నడిచేప్పుడు బాలెన్సు కుదరక ఆమె పక్కనే ఉండే అతడి ఆసరాని అందుకోకతప్పదు. అతడి ఆసరాని అందుకోవటమంటే అతడితో పోటీ నుంచి విరమించుకున్నట్లే లెక్క కదా?! ఇదొక విచిత్రమైన స్థితి....

పురుషుడి బుజాలు ఎత్తుగా దాదాపు స్త్రీ తలభాగానికి వస్తాయి. కాబట్టి ఆమె విషాదంలో ఉన్నప్పుడూ, కన్నీరు కారుస్తూ దుఃఖాన్నుంచి సేదదీరాలనుకున్నప్పుడూ ఆ బుజాలమీద తలను వాల్చి ఉపశమనం పొందటానికి వీలుగా ఉంటాయి. **పురుషుడి బుజాలమీద తల వాల్చినప్పుడు స్త్రీ ఒక అనిర్వచనీయంమైన రక్షణ భావాన్ని పొందుతుంది.**



రానురానూ ఉద్యోగరీత్యా రాతలకు పరిమితమై డెస్కులకు అంటిపెట్టుకు పోతున్న పురుషుడు క్రమేపీ బుజాలలో స్థిరత్వాన్ని కోల్పోయి గూనికి అంకితమై పోతున్నాడు. ఆధునిక స్త్రీ కోరుకుంటున్న సమానత్వానికి అతనికతను దిగి వస్తున్నట్లుగా చెప్పుకోవచ్చు ఈ పరిణామాన్ని!

మూడ్‌కి అనుగుణంగా బుజాల కదలికలు

చేతుల కదలికలతో సంబంధం లేకుండా మనిషి మూడ్స్‌ని ప్రతిఫలించే బుజాల కదలికలు రెండున్నాయి. అవి :

1 బుజాల్ని కిందికి జార్చి వెనక్కి వంచటం. ఇది కొంత రొమ్ము విరిచే



భంగిమలోకి వస్తుంది. ఇది ఆ మనిషిలోని ప్రశాంతతనీ, చురుకుగా ఉండే సన్నద్ధత (అలర్ట్‌నెస్) నీ తెలియజేస్తుంది

2. బుజాల్ని పైకిలేపి ముందుకు జరపటం. ఇది ఆ మనిషిలో ఆందోళననీ కలవరం లేక శత్రుభావాల్నీ సూచిస్తుంది.

ఇతరుల మీద అధికారాన్ని చెలాయించే మనిషి, ఎవరినీ లెక్క చెయ్యని మనిషి మరీ ఉల్లాసంగా ఉన్న మనిషి బుజాల్ని కిందికి జార్చి వెనక్కి వంచుతూ రొమ్ము విరుచుకుని తిరుగుతాడు. అదే తన మీద ఎవరన్నా అధికారం చెలాయిస్తున్నప్పుడూ కోపం వచ్చినప్పుడూ లేక భయం కలిగినప్పుడూ ఆత్మరక్షణార్థంలా బుజాల్ని పైకి లేపి గూనిగా పెడతాడు.

మనల్నెవరన్నా రాయితోగాని ఏది దేనితోనైనా కొ[illegible] అప్రయత్నంగా మనం బుజాల్ని పైకి లేపి తలను అందుల[illegible] ఈ భంగిమను ప్రదర్శిస్తాము ప్రమాదాన్ని శంకించినప్పుడు [illegible] మొప్పలోకి లాక్కున్న చందం ఇది! ఇబ్బందికర పరిస్థితు లేర్పడినప్పుడు [illegible] భంగిమనే ప్రదర్శిస్తాము లేక ఆశ్రయిస్తాము

బుజాలు కుంచించుకునే భంగిమ మానసిక కృంగుబాటుకు లా[illegible]

ఎవరన్నా మనల్ని తిడుతున్నప్పుడు లేక [illegible] కొట్టుమిట్టాడుతున్నప్పుడు మన బుజాలు టెన్షన్‌తో [illegible] మనల్నెవరన్నా కొట్టబోతున్నప్పుడు బుజాలలో సహజంగా ఈ భం[illegible] ఎదుటివాళ్ళు మాటలతో మనల్ని కొడుతున్నప్పుడు కూడా [illegible] ఈ భంగిమను ఆశ్రయిస్తాము.

పగలల్లా స్ట్రగుల్‌కి సంబంధించిన అనుభవాలతో [illegible] కొట్టుమిట్టాడిన మనిషి సాయంత్రం ఇంటికి తిరిగివచ్చేసరికి ఉ[illegible] నప్పటి భంగిమలో కాకుండా బుజాల్ని గుండ్రంగా ముందుకు [illegible]

దాచుకుంటున్నట్లుగా వేలాడేసి నడుస్తూ కనిపిస్తాడు.

నెగటివ్ అనుభవాలు నిత్యం ఎదురవుతుంటేనూ లేక నానారకాల వ్యధలు కష్టాలతో మానసికంగా కుంగిపోయి ఉంటేనూ ఆ మనిషి యొక్క కృంగిన మనస్సుని ప్రతిఫలిస్తున్నట్లుగా అతని భంగిమలో శాశ్వతంగా కృంగుబాటుతనం కనిపిస్తుంది. మనస్సులోని కృంగుబాటుదనాన్ని ప్రతిఫలిస్తూ అతడి బుజాలు కుంచించుకుపోయి, తల వేలాడిపోయి కనిపిస్తుంది. మానసికంగా ప్రతిఘటించే శక్తిని కోల్పోవటానికి సూచన ఈ భంగిమ! ఇలాంటి వ్యక్తులు యవ్వనంలోనే వార్ధక్య లక్షణాలతో కనిపిస్తారు

బుజాల భంగిమలు



విజయవంతమైన జీవితాన్ని గడుపుతున్న వాళ్ళెప్పుడూ బుజాల్ని కుంచించి నడవరు. ఇలాంటి వాళ్ళ బుజాలు వార్ధక్యంలోకి వచ్చాక కూడా చదునుగా నిటారుగా ఉంటాయి. వాళ్ళను అదృష్టవంతులనే అనవచ్చు.

కొందరు బాగా సంతోషం కలిగినప్పుడు తలను వెనక్కు వంచి బుజాల్ని కుంచిస్తూ ఒకటే నవ్వుతారు. ఇలా నవ్వుతున్నప్పుడు బుజాలు కిందికీ పైకీ ఎగిరెగిరి పడుతుంటాయి. ఇలాంటి సందర్భంలో వాళ్ళు ఎదుటి వాళ్ళకు తమ సంతోషాన్ని తెలియజేయాలనీ తద్వారా ఎదుటి వాళ్ళు కూడా సంతోషించాలనీ తాపత్రయం పడుతున్నట్లుగా ఉంటుంది.

పశ్చిమ దేశాల వాళ్ళు, పశ్చిమ దేశాలను అనుకరించే వాళ్ళూ సంభాషణ మధ్యలో బుజాల్ని ఎగరేస్తుండటాన్ని సినిమాల్లోనూ నిజ జీవితంలోనూ కూడా చూస్తుంటాము. ఇలా బుజాల్ని ఎగరేయటం 'నాకు తెలియదు', 'నాకు సంబంధం లేదు', 'నేనేమీ చేయలేను', 'నేను చేయగల్గిందేమీ లేదు' లాంటి భావాలకు మౌన వ్యక్తీకరణ.

ప్రియుడి పక్కన నడిచే ప్రియురాలు ఒకోసారి ప్రియుడి బుజాల మీద తలను వాల్చటం జరుగుతుంది. 'నువ్వే నాకు దిక్కు', లేక 'నువ్వు నాకు ఆధారం' అనేందుకు సూచన అది.

మనకు తీవ్రమైన దుఃఖం కలిగినప్పుడు ఆత్మీయులనిపించిన వాళ్ళ బుజం మీద తలవాల్చి ఏడవటాన్ని చేస్తుంటాము. 'నా దుఃఖాన్ని మోయలేకున్నాను, ఈ భారాన్ని నీ మీద కూడా మోపుతున్నాను' అనేందుకు సూచన అది.

బుజం మీద చేతితో తట్టటం ఆ మనిషిని [illegible] పరచటానికీ చిహ్నంగా ఉంటుంది

ఈ రకంగా మనం బుజాల ద్వారా [illegible] చేస్తుంటాము. వాటి గురించి మరింత వివరంగా తెలుసుకో[illegible] రాసిన 'బాడీ లాంగ్వేజ్' అన్న పుస్తకాన్ని చదవండి.



ఆవలింత



ఎవరన్నా ఆవలిస్తే చాలామంది దానిని అలసట లేక బోరు చెందటానికి చిహ్నంగా భావిస్తారు. అది కరక్టేగాని నిశితంగా పరిశీలించినప్పుడు ఆవలింతలో అలసట, బోరు మాత్రమే కాక వేరే లక్షణాలు కూడా కనిపిస్తాయి.

సాధారణంగా మనకు నిద్ర రాబోయే ముందు ఆవలింతలు వస్తాయి. కొన్ని కొన్ని సందర్భాలలో నిస్సంతోషకరమైన సిట్యుయేషన్స్‌ని లేక మూడ్స్ నుంచి తప్పించుకోవటానికి కూడా మనకు ఆవలింత ఉపకరంగా ఉంటుంది. అలాగే మీకు ఇష్టంలేని పరిస్థితుల నుంచి తప్పించుకుకోవటానికీ కూడా ఆవలింత పనికి వస్తుంది.

ఆవలించినప్పుడు, నోరు విశాలంగా తెరుచుకుంటుంది. శ్వాసనం నిదానంగా, గాఢంగా పీల్చుకోవటం ఉంటుంది. ఆ క్షణాన గుండె కొద్దిగా వేగవంతమవుతుంది. కొన్ని కొన్ని సందర్భాలలో [illegible] నీరు కారటమూ జ[illegible] సమయాన జరిగే [illegible] కదలిక వల్ల కళ్ళ [illegible] పెరిగి....)

ఒక థియరీ [illegible] రక్తంలో కార్బన్‌డయాక్సైడ్ [illegible] పెరిగినప్పుడు మనకు [illegible] వస్తుంది. ఆవలింత [illegible] రక్తంలోని కార్బన్‌డైయాక్సైడ్ [illegible] తగ్గించుకుని ఆక్సిజన్ [illegible] పెంచుకుంటాము!!





12 బాహువులు

బుజం నుంచి మణికట్టువరకూ ఉండే భాగాన్ని ఆ మనిషి యొక్క బాహువుగా చెప్పవచ్చు. నాలుగు కాళ్ళ మీద నడిచే జంతువులకు చేతుల్ని ఊపుతూ రెండు కాళ్ళ మీద నడిచే మన మానవుల్ని చూసినప్పుడు 'పాపం ఈ జంతువులకు ముందు కాళ్ళు ఫనిచేయడటం లేదు గావును, వదులుగా అలా వేళ్ళాడుతున్నాయి' అని అనిపించే అవకాశం వుంది.

పరిణామక్రమంలో మన పూర్వీకులు రెండు కాళ్ళ నడకను ఆరంభించగానే ముందు కాళ్ళకు బరువును మోయాల్సిన బాధ తప్పటంతో రకరకాలుగా వేరే పనుల్ని చేయగలిగే నైపుణ్యాన్ని సంతరించుకున్నారు. ఆ ముందు కాళ్ళే నేటి మన బాహువులు!

రెండు ఉపయోగాలు

శక్తికీ చాకచక్యానికీ సంబంధించి మన బాహువులు రెండు రకాలుగా ఉపయోగపడతాయి. పైకి ఎగబాకటం, ఏదన్నా వస్తువును దూరానికి విసరటం, ఎవరన్నా వ్యక్తిని కొట్టటం లాంటి బలాన్ని ఉపయోగించాల్సిన సందర్భాలలో జబ్బ తాలూకు కండరాలు ఉబికి చేతులకు తమ సహకారాన్ని అందిస్తాయి.

రెండవది - ఏదన్నా వస్తువును చేతితో పట్టుకుని అటు నుంచి ఇటు కదుపుతున్నప్పుడు బాహువులు కదిలే క్రేన్‌లా పనిచేస్తూ చేతులకు తమ సహకారాన్ని అందిస్తాయి.

బాహుభాగంలో మూడు పొడుగాటి ఎముకలుంటాయి. బుజం నుంచి మోచేతిదాకా ఒకటి, మోచేతి నుంచి మణికట్టు వరకు పక్కపక్కనే ఉండేవి మరో రెండూ.

కింది వేపు రెండు ఎముకలలో చిటికెన వేలు లైనులో ఉండే ఎముక కొంచెం సన్నగా ఉంటే బొటనవేలు లైనులో ఉండే పైఎముక కొంచెం లావుగా ఉంటుంది.

ఇక కండరాలకు సంబంధించి చూస్తే :

జబ్బను బుజంతో కలిపే భాగం వద్ద 'డెల్టాయిడ్' నే లావాటి గుండ్రటి కండరం ఉంటుంది. ఇది చేతిని పైకి లేపటానికీ, శరీరం నుంచి పక్కకు చాచటానికీ ఉపకరిస్తుంది.

జబ్బ ముందు భాగంలో 'బైసెప్స్' అనే కండరాలు ఉంటాయి. ఇవి అవసరానుగుణంగా పొంగుతూ ఉబుకుతూ మోచేయి వద్ద చేతిని వంచటానికీ బలప్రదర్శనకీ పనికి వస్తాయి.

జబ్బకు వెనకవేపున 'ట్రైసెప్స్' అనే బలమైన కండరాలు ఉండి ఇవి చేతి మొత్తాన్నీ ముందుకు చాచటానికి ఉపకరిస్తాయి. ఇవి కాకుండా బాహువుల్లో మరికొన్ని చిన్న చిన్న కండరాలు ఉండి అవి చేతిని గుండ్రంగా తిప్పటానికీ చేతి వేళ్ళ ముడుచుకోవటానికీ, చాచటానికీ, ఇలా రకరకాలుగా ఉపకరిస్తాయి.

పహిల్వానులు - ఆడవాళ్ళు

నిత్యం వ్యాయామం చేసే బాడీ బిల్డర్‌లు, పహిల్వానుల్ని చూసినప్పుడు మనకు జబ్బ కండరాలు ఎలా ఉబుకుతాయో, ఎలా వంపులు తిరుగుతాయో తెలిసి వస్తుంది. మిస్టర్ యూనివర్స్' లాంటి పోటీలలో ఈ కండరాల ప్రదర్శనకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. అయితే 'మిస్టర్ యూనివర్స్' లాంటి వాళ్ళు తమ కండరాల్ని ఎంతగా పెంచి పోషించినా గాని అవి చాలా మంది ఆడవాళ్ళకు సెక్స్‌ప్పీలు కింద కనిపించవని తెలుస్తోంది.

బహుశా ఇందుకు కారణం ఆ శరీర సౌష్టవకారులు కండరాల్ని పెంచి పోషించే ప్రయత్నంలో తమ శరీరం పట్ల తాము ఆకర్షణను పెంచుకోవటం కావచ్చు. ఎంతసేపూ తన శరీరాన్ని చూసి మురుసుకునేవాడు అమ్మాయిలనేమి ప్రేమించ గలడు?!

స్త్రీ జబ్బకంటే పురుషుడి జబ్బ పొడుగెక్కువ

జబ్బల తాలూకు మెలితిరిగే కండరాల వంపులు అమ్మాయిలను ఆకర్షించటంలో విఫలమైనా బలమైన జబ్బలు మాత్రం పురుషత్వ చిహ్నాన్ని తెలియచేస్తూనే ఉంటాయి.

స్త్రీ చేతి పైభాగం అంటే ఆమె జబ్బలు పురుషుడి జబ్బలకంటే పొట్టిగానూ కోమలంగానూ సుకుమారంగానూ ఉంటాయి. పురుషుడి తాలూకు జబ్బల పొడుగుదనం ప్రాశస్త్యం అనాది దశలో అతను ఆయుధాల్ని విసురుతూ వేటాడి జీవనం సాగించే వాడన్న సంగతిని గుర్తుచేస్తూ ఉంటుంది.

అందుకే పురుషులు స్త్రీలకంటే ఎక్కువ దూరం 'జావలిన్ త్రో' చేయగలుగుతారు. ఈ రికార్డును పరిశీలించినప్పుడు పురుషుడు 317 అడుగుల దూరం జావలిన్‌ని త్రో చేయగలిగితే స్త్రీ 237 అడుగుల దూరం మాత్రమే జావలిన్

త్రో చేయగలగటం కనిపిస్తుంది (సుమారుగా మాట ఇది!) అంటే ఈ తేడా 33 శాతం కంటే ఎక్కువే నన్నమాట!

మోచేతి వద్ద స్త్రీ పురుష తేడాలు

బాహువులకు సంబంధించి స్త్రీ పురుషుల మధ్య ఉండే మరో ముఖ్యమైన తేడా ఏమిటంటే - మోచేతులు....

మోచేతుల నుంచి పైభాగం స్త్రీలకు శరీరానికి దగ్గరగా ఉంటే పురుషులకు మాత్రం కొంచెం ఎడంగా ఉంటాయి. ఇందుకు కారణం పురుషుల భుజాలు విశాలంగా ఉండటం! అదీగాక



మోచేతి కోణం స్త్రీకి పురుషుడి కంటే ఆరుడిగ్రీలు ఎక్కువ వంపులో ఉంటుంది.

స్త్రీకి మోచేతి నుంచి పైభాగం శరీరానికి దగ్గరగా ఉంటే మోచేతి నుంచి కింది భాగం మట్టుకు శరీరం బయటివేపుకు ఉంటుంది. ఇందుకు కారణం ఆమెకు నడుము కింద పిరుదుల వంపు గుండ్రంగా శరీరం బయటికి వచ్చి ఉండటం! ఈ చేతి వంపుల కారణంగానే చేతుల్ని తిప్పటంలో **'ఆడంగితనం'** అనే పేరు వచ్చింది

బాహుమూలాలు

బాహువులకు సంబంధించి స్త్రీ పురుష తేడాలను తెలియజెప్పే మరో ముఖ్యభాగం బాహుమూలం! స్త్రీ పురుషులిరువురికీ కూడా బాల్యంలో నున్నగా మృదువుగా ఉండే బాహు మూలాలు యుక్త వయస్సు వచ్చేసరికి వెంట్రుకల్ని సంతరించుకుంటాయి. బాహు మూలాలలో ఉండే సెక్సు స్వేదగ్రంధులు స్వేదాన్ని విడుదల చేస్తూ ఈ వెంట్రుకల్ని తడుపుతుంటాయి. **బాహుమూల వెంట్రుకలు వెలువరించే స్వేదపు వాసన స్త్రీ పురుష ఆకర్షణలో చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది.**

మన పూర్వీకులు నాలుగు కాళ్ళమీద నడిచే రోజుల్లో ముందు కాళ్ళ వద్ద ఈ బాహు మూలాలు, అక్కడి స్వేదగ్రంధులూ ఉండేవి కావు. ఆ రోజుల్లో వెనక నుంచి రతి పద్ధతి ఉండేది కాబట్టి వాటి అవసరం ఉండేది కాదు.

కాని మనిషి ఎప్పుడయితే రెండు కాళ్ళ నడకను ఆరంభించాడో, ముఖాముఖీ రతికి అలవాటు పడ్డాడో అప్పుడు - స్త్రీ పురుషులు ఒకరినొకళ్ళు కావలించుకుని సృష్టికార్యానికి సిద్ధపడ్డప్పుడు - ఒకరి మొహం ఒకరి బాహుమూలానికి దగ్గరగా చేర్తే అవకాశం ఏర్పడింది. అప్పుడు ఎదుటి భాగస్వామిని సెక్సుపరంగా ఉద్రిక్త పరచటానికి ఆ ప్రదేశంలో స్వేదగ్రంధులు ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఫలితంగానే బాహుమూలాలు స్వేదగ్రంధుల్ని సంతరించుకుని అక్కడ మొలచిన వెంట్రుకల ద్వారా స్వేద పరిమళాన్ని వెదజల్లనారంభించాయి.

ఆపోజిట్ సెక్స్‌ని ఆకర్షించటానికి చంకల్లో చెమట

బాహు మూలాలలోని స్వేదగ్రంధుల్ని 'అపోక్రైన్ గ్రంధులు' అంటారు. ఈ గ్రంధులు విడుదల చేసే స్వేదం మిగతా శరీరంలో విడుదలయ్యే స్వేదం కంటే భిన్నంగా జిడ్డుగా కొంచెం నూనెలా ఉంటుంది. యవ్వనాంకుర సమయం దాకా పిల్లలో ఈ గ్రంధులు అభివృద్ధి చెందవు.



యవ్వనాంకురంలో సెక్సు గ్రంథులు తమ పనిని ప్రారంభించగానే బాహుమూలాలలో కూడా వెంట్రుకలు మొలకలెత్తి అక్కడి స్వేద గ్రంథులు తమ పనిని ప్రారంభిస్తాయి.

ఈ గ్రంథులు విడుదల చేసే స్వేదం అక్కడి వెంట్రుకల్ని తడుపుతుంటుంది. స్వేదంతో తడిసిన వెంట్రుకలు ఆ తాలూకు వాసనను చుట్టు పక్కలకు వెదజల్లుతూ ఆపోజిట్ సెక్స్‌ను ఆకర్షించటానికి తోడ్పడతాయి.

బాహుమూలాలలో చెమటకు సంబంధించి పూర్వం ఆస్ట్రేయులలో ఒక ఆచారం ఉండేది. యువకుడెవరన్నా ఒక యువతిని ఆకర్షించాలనుకున్నప్పుడు వాన్ని పార్టీకి వెళ్తూ శుభ్రమైన చేతి గుడ్డను చంక కింద ఉంచుకునేవాడట. స్త్రీ పురుషులు కలిసి చేసే ఆ డాన్సు కార్యక్రమం సగభాగమయ్యేసరికి అతనికి చెమటలు పట్టి అతని చంకలోని చేతి గుడ్డ ఆ చెమటను పీల్చుకునేది. సమయం చూసి అతను చంకలో చేతి గుడ్డను బయటికి తీసి ఆయువతి మొహం ముందు విదిలించేవాడు. ఆ వాసనను పీల్చిన యువతి అతనికి వశ్యురాలయేది. ఈ పద్ధతిలో అన్ని సందర్భాలలో అందరు యువతులూ వశ్యులు కాకపోయినా ఇందులో ఎంతో కొంత వాస్తవం ఉండకపోదు.

ఈ రోజుల్లో చంకల్లో పట్టిన చెమట దుర్వాసనగా భావించబడుతోంది. అందుకు కారణమూ లేకపోలేదు. నాగరికత తాలూకు 'బిజీ' కారణంగా మనిషి తన శరీరాన్ని ఎప్పటికప్పుడు తాజాగా శుభ్రంగా ఉంచలేకపోతున్నాడు. చెమట పట్టిన దుస్తులనే ఇస్త్రీల పేరుతో రోజుల తరబడీ వేసుకుంటున్నాడు. దానివల్ల బ్యాక్టీరియాతో నిండుకుని బట్టతో కలిసి కుళ్ళిన ఆ చెమట దుర్వాసనగా బయటికి వెలువడుతోంది

దీని నుంచి తప్పించుకోవటానికి అతను సెంట్లు, పౌడర్లులాంటి పరిమళాల్ని అరువు తెచ్చుకుంటున్నాడు. కాని పూర్వం అలా కాదు, మనుషులు ఎప్పటికప్పుడు స్నానం చేస్తూ పరిశుభ్రంగా ఉండేవాళ్ళు. అంతేకాదు, దుస్తుల్ని కూడా క్రమం తప్పకుండా మార్చుకుంటుండేవారు. ఫలితంగా బాహుమూలాల నుంచి వచ్చే చెమట తాజాగా ఎప్పటికప్పుడు ఉండి సెక్స్‌ప్పీలు కింద ఉపయోగపడేది.

స్త్రీ చెమట వేరు, పురుషుని చెమట వేరు

ఈ మధ్య పరిశోధనల్లో రసాయనిక రీత్యా స్త్రీ బాహుమూలాల నుంచి వచ్చే చెమట పురుషుని బాహు మూలాల నుంచి వచ్చే చెమటకు భిన్నంగా ఉంటుందని తేలింది. వాసనలో కూడా ఈ రెండు చెమటలూ వేర్వేరుగా ఉంటాయట. ఈ రెండు చెమటలూ తమ తమ ఆపోజిట్ సెక్స్‌ను ఆకర్షించే విధంగా ఉంటాయని అంటున్నారు.

స్త్రీ పురుషుల చంకల నుంచి వచ్చే చెమట వాసనలోని తేడాను మామూలు స్థితిలో మనం తెలుసుకోలేము. కాని ఒక **అమ్మాయి తాజాగా స్నానం చేసి వచ్చి తాజా దుస్తులతో మన ఎదురుగా నిలబడ్డప్పుడు ఆమె బాహుమూలాల నుంచి వచ్చే వాసన సబ్‌కాన్షస్‌గా మన మనస్సు మీద పనిచేసి మనల్ని ఆమె పట్ల ఆకర్షించుకుంటుంది. అలాగే పురుషుడి చెమట స్త్రీకి కూడా! ఒకో**

సందర్భంలో తొలి చూపులో ప్రేమ ఏర్పడటానికి వాళ్ళ మనస్సుల మీద సబ్‌కాన్షస్‌గా పనిచేసే ఈ ఆకర్షణ కూడా కారణభూతమవుతుంటుంది.

కొందరికి చంకల్లో చెమటే ఉండదు!

కొన్ని దేశాలలో ప్రజలకు, ముఖ్యంగా ప్రాచ్య దేశాలకు చెందిన వాళ్ళక బాహుమూలాలలో స్వేదగ్రంధులు అసలుండవట. అంటే వాళ్ళకు చంకల్లో చెమట ఏమాత్రం ఉండదన్నమాట! కొరియాలో సగం మందికి ఈ లోపం ఉంది. అలా జపాను దేశస్థులకు కూడా.

జపానులో ఎవరికైనా చంకల నుంచి ఘాటైన చెమట వాసన వస్తోంటే దానిని ఒక జబ్బుగా కూడా భావిస్తారు. అసలు పూర్వం అక్కడ ఇలాంటి వాస ఉంటే పురుషులను మిలటరీలోకి తీసుకునే వాళ్ళు కాదు కూడా.

బాహు భంగిమలు

బాహు స్వేద విషయాన్ని వదిలేసి బాహు భంగిమల విషయానికివస్తే బాహువుల ద్వారా మనం నాలుగు భంగిమలను ప్రదర్శిస్తాము. అవి - బాహువుల్ని పైకెత్తటం, కిందికి దించటం, పక్కలకు చాచటం, ముందుకు చాచటం....

చేతుల్ని కిందికి వదిలేసి ఉంచటం ఏ పనీ చేయనప్పుడు మామూలుగా ఉం



భంగిమ. ఈ భంగిమలో చేతుల తాలూకు కండరాలన్నీ విశ్రాంతిగా ఉంటాయి. రెండు కాళ్ళ మీద నిలబడే మానవునికి ఈ భంగిమ బాలెన్సు కింద కూడా ఉపయోగపడుతుంది. నడుస్తున్నప్పుడు ఈ బాలెన్సును మనం చేతుల్ని ముందుకీ వెనక్కీ ఊపటం ద్వారా నిలబెట్టుకుంటాము ఇలా ఊపుతూ ఎంతో దూరం నడిచినప్పుడు కూడా కాళ్ళ కండరాలు పీకుతుంటాయిగాని చేతి కండరాలు ఏ ఇబ్బందినీ ఫీలవవు.

చేతుల్ని పైకి లేపటం

చేతుల్ని నిటారుగా పైకి లేపటం విజయసూచకానికి చిహ్నంగా ఉంటుంది. ఎలక్షన్లలో గెలిచిన రాజకీయ నాయకులూ, విజయాల్ని సాధించిన క్రీడారులూ చేతుల్ని పైకెత్తి తమ విజయ సంరంభాన్ని చాటుకోవటాన్ని చూడవచ్చు. ఇలా **చేతుల్ని పైకి లేపటం వల్ల వాళ్ళు అసలు ఎత్తు కంటే మరింత ఎత్తుగా కనిపించి తాము ఎత్తుకు ఎదిగిన భావాన్ని ప్రదర్శించటం జరుగుతుంది.** అయితే ఇలా చేతులెత్తి విజయ ప్రదర్శనను చేయటం కొద్ది సెకన్ల పాటు మాత్రమే జరుగుతుంది. ఎక్కువసేపు చేతుల్ని పైకిలేపి నిలబడటం సాధ్యమయ్యే పనికాదు. దీనివల్ల చేతి కండరాలు పీకటం మొదలెడతాయి.

చేతుల్ని పైకెత్తి నిలబడటం ఒకోసారి నిస్సహాయతను కూడా సూచిస్తుంది. ఎవరన్నా మనకెదురుగా నిలబడి 'హేండ్సప్' అన్నారనుకోండి, అప్పుడు మనం నిస్సహాయంగా చేతులెత్తక తప్పదు.

అయితే ఈ రెంటిలో ఒక చిన్న తేడా ఉంది. విజయసూచకంగా చేతుల్ని పైకి లేపినప్పుడు అవి నిటారుగా ఉంటాయి. నిస్సహాయంలో చేతులు పైకెత్తినప్పుడు అవి ఒక కోణంలో కొద్దిగా వంగి ఉంటాయి.

చేతుల్ని చాచటం


చేతుల్ని చాచే భంగిమ కావలించుకోవటానికి ఆహ్వాన సూచకంగా ఉంటుంది. నిత్య జీవితంలో మనం దీన్ని అనేక సందర్భాలలో చూస్తుంటాము.

ఆడుకునే పిల్లవాణ్ణి ప్రేమతో దగ్గరకు పిలిచే తల్లి చేతుల్ని ముందుకు చాచుతుంది. చానాళ్ళ తర్వాత పాత స్నేహితుడు అనుకోకుండా కనిపిస్తే ఆత్మీయంగా చేతుల్ని ముందుకు చాచి వాటిని అతని బుజాల చుట్టూ వేస్తాము. ప్రియుడు ప్రియురాల్ని దగ్గరకు తీసుకోవటానికి చేతుల్ని ముందుకు చాస్తాడు. ఇలా....

చేతుల్ని ముందుకు చాచి అరిచేతుల్ని అవతలి మనిషికి అడ్డంగా ఉంచామంటే వద్దనేందుకు - తిరస్కారానికి - సూచన.

ఒక చేతిని ముందుకు చాచి పిడికిలి బిగించామంటే 'ముక్కు బద్దలు కొడతాన'నే కోప సూచన.

చేతిని పైకి లేపి పిడికిలి బిగించటం కూడా కొట్టబోతున్నందుకు సూచన.



చేతిని పైకిలేపి అటూ ఇటూ ఊపటం వీడ్కోలుకు సూచన. చానాళ్ళపాటు దూరానికి వెళ్ళిపోతున్న స్నేహితులు, ఆత్మీయులపట్ల ఈ భంగిమను ప్రదర్శిస్తారు. ఇది కాకుండా మిలటరీ సాల్యూట్ సంగతి అందరికీ తెలిసిందే.

గాజుల్ని ధరించటం బందీతనానికి సూచన

ఇక ఆఖరుగా ఆడవారు చేతులకు గాజులు ధరించటం సంగతి -

గాజుల్ని ధరించటం అందం కోసం అనుకుంటాము. కాని అది సరికాదు. పురుషుడికి బందీ అయిన తనానికి సూచన అది. **తనకు బందీగా ఉండే స్త్రీని పురుషుడు ఎక్కువ ఇష్టపడతాడు, అభిమానిస్తాడు. అందుకే గాజులు వేసుకునే స్త్రీ అంటే పురుషుడికి ఇష్టం!**

పూర్వం భర్తను కోల్పోయిన స్త్రీకి గాజుల్ని తొలగించేవారు. ఆమె భర్త తాలూకు బందీ నుంచి బయటికి వచ్చిన సూచన అది. అయితే స్త్రీలు గాజుల్ని పగలగొట్టే సందర్భంలో ఘోరున ఏడ్చేవారు. అంటే హిందూ స్త్రీ భర్త బందీతనాన్నే పడుతుందా???



ముక్కు వెంట నీరు కారటం


మన శరీరంలో ముఖ్యంగా మాట్లాడే అవయవ చర్యలలో ముక్కు వెంట నీరు కారటం ముఖ్యమైనది నీరు అంటే చీమిడి కాదు, పల్చగా కారే పారదర్శకమైన నీరు. అది కూడా ఒక ముక్కుపుటం వెంట మాత్రమే కారుతుంది. కొద్దిగా ఉప్పగా ఉంటుంది. నిజం చెప్పాలంటే ఆ నీరు కన్నీరు తప్ప మరొకటి కాదు!

కన్నీరు కళ్ళ వెలుపల వుండే గ్రంధుల నుండి వెలువడుతుంది. కన్నీటి చుక్క మీ కంటిని తడిగా వుంచుతుంది. మన భావావేశాల (Emotions)కి శారీరక స్పందనగా కూడా కన్నీళ్ళు వస్తాయి.

ఒక వార్త లేక సంఘటన మిమ్మల్ని అప్‌సెట్ (Upset) పరిచినప్పుడు లేక మిమ్మల్ని విషాదపరిచినప్పుడు మీకు కళ్ళ వెంట నీళ్ళు వస్తాయి.

అయితే ప్రతి అల్పమైన విషాదాలూ మీలో కన్నీళ్ళను తెప్పించవు. అలాగని చెప్పి చిన్నచిన్న విచారాలకు (Sadnessకి) మీ శరీరం స్పందించటం లేదనీ కాదు, స్పందిస్తుంది.

కాకపోతే స్వల్పంగా కలిగిన ఆ విచారానుభూతికి మీ కళ్ళవెంట నీళ్ళు తెప్పించేంతగా కాకుండా ఒకటీ ఆరా చుక్క మాత్రమే కన్నీటి గ్రంధుల



నుండి ఉబికి కంటి వేపుకు కాకుండా ముక్కు చుట్టూ ఉండే సైనస్‌ల (Sinuses)లోకి జారి, ముక్కు వెంట నీరుగా కారుతుంది.

ఒకోసారి సడన్‌గా ముక్కు వెంట నీరు కారటం జలుబు లేక అలర్జీ మూలంగా జరగవచ్చు. అలలా కదలిన ఒక చిన్న నిరాశ లేక విచారానుభూతి మూలంగా కూడా ముక్కు వెంట నీరు కారే అవకాశం వుంది!





13 చేతులు

బుజాల నుంచి మణికట్టుదాకా ఉండే భాగాన్ని బాహువుల కింద తీసుకుంటే, మణికట్టు నుంచి కిందికి - అరిచేతులు, వేళ్ళతో కూడుకున్న భాగాన్ని చేతులకింద తీసుకోవచ్చు. వాస్తవానికి మనం బుజం నుంచి వేలాడే మొత్తం భాగాన్నీ చేతులకింద తీసుకుంటాముగాని సౌకర్యార్థం ఇక్కడ ఇలా విభజించి చెప్పటం జరుగుతోంది.

శరీరాన్ని రక్షించుకోవటం కోసమూ శరీరానికి అవసరమైన వివిధ చర్యల్ని నిర్వర్తించటం కోసమూ మనం చేతుల్ని ఉపయోగించుతాము. చేతుల బొటనవ్రేళ్ళు మిగతా వేళ్ళకు ఎదురుగా ఉండటం మూలంగా చేతులకు పట్టుకోగలిగే సౌకర్యం ఏర్పడింది.

పరిణామక్రమంలో, నాలుగు కాళ్ళ నుంచి రెండు కాళ్ళ మీద నడకకు అలవాటు పడే సమయంలో, చేతి బొటనవ్రేలు మిగతా వ్రేళ్ళకు ఎదురుగా ఉండే సౌకర్యాన్ని మనం సంతరించు కున్నాము.

బలానికి పురుషుడి చేతివేళ్ళు

శారీరకంగా చూస్తే పురుషుని చేతివేళ్ళు స్త్రీ చేతివేళ్ళ కంటే పట్టుకోగలగటంలో రెట్టింపు శక్తిని కలిగివుంటాయి. చేతివేళ్ళతో ఏదైనా వస్తువును బిగించి పట్టుకోవటంలో సాధారణ మానవుడు 90 పౌన్ల శక్తిని కలిగి ఉంటాడు. కాని అతను ప్రత్యేకమైన శిక్షణను పొందినవాడైతే 120 పౌన్లు, అంతకు మించిన శక్తిని కూడా ప్రదర్శించగలడు. ఈ శక్తి అంతా అతనికి పూర్వం ఆయుధాలు పట్టుకుని వేటాడే దశలో ఏర్పడింది.

చేతివేళ్ళను మనిషి బలంగా బిగించి పట్టుకోవటానికి మాత్రమే కాక సుతారంగా నేర్పరితనంతో పట్టుకోవటానికి కూడా ఉపయోగిస్తాడు. బలాన్ని ప్రయోగించటానికి మనిషి తన బొటనవ్రేళ్ళను మిగతా

వేళ్ళకు ఎదురుగా ఉంచి ఉపయోగించితే సుతారానికీ నేర్పరితనపు పనులకూ అతను వ్రేళ్ళ చివర్లను ఉపయోగిస్తాడు. మొదటి విషయంలో పురుషుడు ఆధిక్యాన్ని కలిగిఉంటే రెండో విషయంలో స్త్రీ ఆధిక్యత కనిపిస్తుంది.

సుతారానికి స్త్రీ చేతివేళ్ళు

పైవాటికి ఉదాహరణగా కమ్మరి, వండ్రంగం లాంటి పనుల్ని ఎప్పుడూ పురుషులే చేపట్టుతుండటాన్ని గమనించవచ్చు. అలాగే వ్రేళ్ళ నేర్పరితనానికి సంబంధించి అల్లికలు, కుట్లు మొదలైన సుతారపు సుందరమైన పనుల్ని స్త్రీలు మాత్రమే చేస్తుంటారు.

కుమ్మరి చక్రం కనిపెట్టబడక ముందు, చేతితో పాత్రల్ని తయారుచేసి వాటి మీద డిజైనుల్ని దిద్దే రోజుల్లో సుతారమైన ఆ పనుల్ని ఎక్కువగా స్త్రీలే నిర్వహించేవారు. సుతారపు పనులకు స్త్రీలు ముందుంటారనేందుకు ఇది మరో ఉదాహరణ!

స్త్రీల చేతి వేళ్ళు సన్నగా సుకుమారంగా ఉంటాయి. అంతేకాక స్త్రీ చేతివేళ్ళ కణుపులు పురుషుడి చేతి వేళ్ళ కణుపులకంటే ఎక్కువ వంగేట్లుగా ఉంటాయి. ఇందుకు కారణం స్త్రీ హార్మోనుల ప్రభావం అనుకుంటున్నారు. అయితే పరిణామ సంబంధమైన మరో కారణం కూడా లేకపోలేదు.

పూర్వం పురుషులు వేటాడి ఆహారాన్ని సంపాదించుకునే రోజుల్లో స్త్రీలు దుంపల్ని పెళ్ళగించీ పళ్ళూ, ఫలాల్ని ఏరుకునీ, కోసుకునీ ఆహారాన్ని పోగుచేసే వాళ్ళు. రేగుపళ్ళ లాంటి వాటిని కోయటానికిగానీ భూమి నుంచి దుంపల్ని పెళ్ళగించటానికిగానీ సన్నటి వ్రేళ్ళు - కణుపుల వద్ద తేలికగా వంగగలిగే వేళ్ళు అవసరమయ్యేవి. ఈ అవసరానికనుగుణంగా అప్పట్లో స్త్రీ చేతివేళ్ళు సన్నగానూ తేలికగా వంగేట్లుగానూ రూపుదిద్దుకుని నేటికిలా సుతారంగా నిల్చిపోయాయి.

ఈ రకంగా చేతివేళ్ళకు సంబంధించి స్త్రీ పురుషులలో ఎవరి ప్రత్యేకతలు వాళ్ళకున్నాయని చెప్పుకోవచ్చు. అయితే వీటిలో అసాధారణాలూ లేకపోలేదు. ఒక బలహీనమైన పురుషుడు చేతి వేళ్ళతో బలాన్ని ఉపయోగించి పట్టుకోలేకపోవచ్చు. అలాగే వ్యాయామంచేసే స్త్రీ చేతి వేళ్ళతో అతి బలాన్ని ప్రదర్శించవచ్చు. ఇలాంటివి అరుదుగా జరుగుతుంటాయి.

మన శరీరభాగాలన్నింటిలోకీ చేతివేళ్ళే ఎప్పుడూ చురుకుగా ఉంటాయి. కాళ్ళు పీకుతున్నాయి, బుజాలు గుంజుతున్నాయి, నడుం నెప్పెడుతోంది అంటూ ఎవరన్నా అనటాన్ని వింటుంటాముగాని, చేతివేళ్ళు అలిసిపోయాయి అని అనటాన్ని మాత్రం అంతగా వినము. ఎవరన్నా రచయిత రాసీరాసీ మెటికలు విరుచుకుంటూ అలా అనే అవకాశం మాత్రం లేకపోలేదు. అలాగే ఈ కంప్యూటర్ యుగంలో చేతివేళ్ళు నెప్పి పెట్టటానికి అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.



రెండున్నర కోట్ల సార్లు వేళ్ళు మూస్తాము, తెరుస్తాము

జీవితకాలంలో మనం చేతివేళ్ళను రెండున్నర కోట్ల సార్లు ముడవటం, తెరవటం చేస్తుంటామని-ఒక అంచనా! అప్పుడే పుట్టిన పిల్లల్లో కూడా చేతివేళ్ళు చెప్పుకోదగ్గ శక్తిని కలిగివుంటాయి. క్షణంసేపన్నాగాని అవి ఖాళీగా ఉన్నట్లు కనిపించవు. **ఆ చిన్ని మంచంలో పడుకుని రాబోయే కాలంలో తను చేతివేళ్ళతో చేయబోయే పనుల్ని తల్చుకుని మురుసుకుంటున్నారా అన్నట్లుగా పసిపిల్లలు ఎప్పుడూ వేళ్ళను మూస్తూ తెరుస్తుంటారు.**

ఒకో చేతి అయిదువేళ్ళలోనూ మొత్తం 27 ఎముకలు ఉంటాయి. అరచేతిలో 5 మణికట్టు వద్ద 8, కణుపుల్లో 14. చేతితలో ఒకో చదరపు అంగుళానికీ వేలాది నరాల కొనలుండి అవి వేడిమికీ నొప్పికీ చేయి త్వరగా స్పందించేట్లు చేస్తాయి.

ఏదన్నా వస్తువును పట్టుకునేటప్పుడు చేతికి బలం ఒక్క మణికట్టు కింద చేతి కండరాల నుంచే కాక ముంజేతి కండరాల నుంచి కూడా లభిస్తుంది.

ఆందోళన సమయంలో అరచేతికి చెమట

అరచేతికి చెమటలు పోస్తుంటాయన్న సంగతి అందరికీ తెలుసు. ఇది చాలా విచిత్రమైన విషయం. మనం నిద్రపోతున్నప్పుడు అరిచేతులకు చెమట పోయదు. ఇందుకు కారణం ఆ సమయంలో అరిచేతులలోని స్వేదగ్రంధులు తమ పనిని మానుకోవటంవల్ల. మనం పడుకున్న మంచం ఎంత వేడిగా ఉన్నా కూడా సరే! మిగతా శరీరభాగాలలోని స్వేద గ్రంధుల్లా అరిచేతిలోని స్వేదగ్రంధులు వేడికి అసలు

స్పందించవు. ఒక్క మానసిక వత్తిడికి మాత్రమే స్పందిస్తాయి


మీకు అరిచేతుల్లో చెమట లేదంటే మీరు ఎంతో కొంత రిలాక్స్‌డ్‌గా ఉన్నట్లు లెక్క. అలాకాక మీ అరిచేతులు చెమటల్ని కక్కుతున్నాయంటే మీరేదో తీవ్రమైన ఆందోళనలో లేక టెన్షన్‌లో ఉన్నట్లు లెక్క!

వేలిముద్రలు

మనుషుల్లో ఏ ఇద్దరి వేలిముద్రలూ ఒకటిగా ఉండవు. కవల పిల్లల వేలిముద్రలు ఒకటిగా ఉంటాయనుకుంటారు గాని అది వాస్తవం కాదు. ఎంత కవలలయినా కూడా, మిగతా రూపం ఎంత ఒకటిగా కనిపించినా కూడా, వాళ్ళ వేలిముద్రలు మాత్రం వేరువేరుగానే ఉంటాయి.

మనుషుల్ని గుర్తించటానికి వేలిముద్రల్ని పరిశీలించటం శతాబ్దాల క్రితం నుంచే ఉంది. 2,200 సంవత్సరాలకు పూర్వం చైనా వ్యాపారులు తమ అధికార ముద్రను వేలిముద్రల ద్వారానే చాటుకునే వారు. సంతకమైతే ఎవరన్నా ఫోర్జరీ చేయ కలిగే అవకాశం వుంది. కాని వేలిముద్రలను మట్టుకు ఎవరూ ఫోర్జరీ చేయలేరు. ఈ కట్టుదిట్టం కోసమే పూర్వపు చైనీయులు వేలిముద్రల్ని వాడేవారు.

ఈ రోజుల్లో పోలీసులు నేరస్తుల్ని గుర్తించటానికి వేలిముద్రల్ని పరీక్షించటం మనకు తెలిసిందే. ఎంత గొప్ప నేరస్తుడయినా గాని తన రూపురేఖల్ని మార్చగలడేమోగాని వేలి ముద్రల్ని మార్చటం మాత్రం అతని తరం కాదు. ఒకవేళ అతను తన వేలి ముద్రలు చెరిగిపోవటానికి అక్కడి చర్మాన్ని కోసేసుకున్నా కూడా మళ్ళీ అక్కడ చర్మం మొలవటమూ, మళ్ళీ అక్కడ అవే వేలిముద్రలు ఏర్పడటమూ ఖాయం!



వయస్సు పైబడేసరికి మన శరీరంలో అనేక అంశాల రూపురేఖలు మారిపోతాయి కాని వేలిముద్రలు మాత్రం మారవు!

అరికాళ్ళలాగే అరిచేతులు కూడా ఏ జాతివాళ్ళకైనా, వాళ్ళ శరీరం ఏ రంగులో ఉన్నా కూడా, తెల్లగానే ఉంటాయి.

చలిలో అరిచేతుల స్పందన

మనం ఎక్కువసేపు చలిలో ఉన్నప్పుడు రక్తం శరీరం నిండా పరుగులు తీసి శరీరం వేడిగా ఉండేట్లు చూస్తుంది. కాని ఆ సమయంలో అరిచేతుల స్పందన మాత్రం మరో రకంగా విచిత్రంగా ఉంటుంది.

బాగా చలిలో ఉన్నప్పుడు ప్రారంభంలో అరిచేయి తాలూకు రక్తనాళాలు కుంచించుకుని అక్కడికి రక్తం ప్రవహించకుండా ఉంటుంది. అలా ఒక అయిదు నిముషాలు ఉంటుంది. తర్వాత ఆ అయిదు నిమిషాలు పూర్తి కాగానే సడన్‌గా అరిచేతి రక్తనాళాలు విశాలమై అక్కడికి రక్తం జరజరా పరుగులు తీసుకుంటూ వస్తుంది. ఇది మరో అయిదు నిముషాలపాటు జరిగి మళ్ళీ రక్తం వెనక్కు వెళ్ళిపోతుంది.

ఈ రకంగా అతిగా చలిలో ఉన్నప్పుడు మన అరిచేతులూ వేళ్ళూ ఒక అయిదు నిముషాలపాటు రక్తం లేక తెల్లగా చల్లగా ఉంటే, మరో అయిదు నిముషాలపాటు రక్తంతో వేడిగా ఎర్రగా ఉంటూ అదొక భ్రమణంలా రిపీట్ అవుతూ సాగుతుంది

మాటిమాటికీ వేడిగా ఉండటం మూలంగా అరిచేతులు అతి చల్లదనం తాలూకు ప్రమాదాన్నుంచి తప్పించుకున్న వవుతాయి. మాటిమాటికీ చల్లగా ఉంటున్న సమయంలో మిగతా శరీరపు వేడి పడిపోకుండా రక్తం ఆయా భాగాలకు వెళ్ళి మళ్ళీ తిరిగి వస్తుంటుంది.

చేతివేళ్ళకు సంబంధించి ఒకో భాగాన్నీ విడివిడిగా పరిశీలించితే....

మొదట బొటనవ్రేలును తీసుకుందాము :

బొటనవేలు స్తంభించిన అంగానికి సూచన

చేయి తాలూకు అయిదు వేళ్ళలోనూ బొటన వ్రేలుకు మంచి ప్రాముఖ్యత ఉందనటంలో ఏ మాత్రం సందేహమూ లేదు. ఇది మిగతా నాలుగు వేళ్ళకూ ఎదురుదిశలో ఉండి ఏదన్నా వస్తువును పట్టుకోవటానికి సహకరిస్తుంటుంది.

బొటన వ్రేలు లేకపోతే మనం పట్టుకోగలిగే శక్తిని కోల్పోతాము. ఆ వ్యక్తి దాదాపు అంగవైకల్యుడైనట్లే లెక్క. బొటనవ్రేలుకు ఎంత ప్రాముఖ్యత ఉందో తెలుసుకునేందుకు ఏకలవ్యుడి కథ ఒక ఉదాహరణ.

భావవ్యక్తీకరణలో మనం బొటన వ్రేలును మూడు భంగిమలలో ఉపయోగిస్తాము.

ఒకటి - ఏదన్నా దిక్కుని లేక మార్గాన్ని సూచించటానికి.

రెండోది పురుషాంగపు చిహ్నంగా చూపించుతూ. ఎవరినన్నా ఇన్సల్ట్ చేయటానికి.

మూడోది అంతా సక్రమంగా ఉందనేందుకు సూచనగా

దిక్కులను సూచించటానికి సామాన్యంగా మనం చూపుడు వేలుని ఉపయోగిస్తుంటాము. కాని రోడ్డు మీద నిలబడి ఎవరన్నా వాహనదారుడిని లిఫ్ట్ అడగటానికి మాత్రం వెళ్ళాల్సిన వేపుకు బొటన వ్రేలును చూపించతూ 'ఆ వైపుకు లిఫ్ట్ ఇస్తారా'? అన్నట్లు సింబాలిక్‌గా అడుగుతాము.

బొటనవేలును నేల వేపుకు చూపించటం పూర్వం రోములో యుద్ధవీరుని మరణాన్ని నిర్ణయించేది. ఇప్పుడు మనం వయలెన్స్ కల సినిమాలు నాటకాలు చూసి ఆనందించినట్లుగా అప్పట్లో రోము ప్రజలు గోదాలో ఇద్దరు యుద్ధవీరులు ద్వంద్వ యుద్ధం చేస్తుంటే చూసి వినోదించేవారు. ఆ ఇద్దరిలో ఒకరు ఓడిపోయినప్పుడు అతణ్ణి చంపమనే తమ కోర్కెకు చిహ్నంగా ప్రేక్షకులు తమ బొటన వ్రేళ్ళను నేల వైపుకు చూపించేవారు. అలా కాకుండా ఓడిపోయిన యోధుడు వాళ్ళకు ఇష్టుడై బతికి ఉండాలని కోరుకుంటే మిగతా వేళ్ళను ముడిచి బొటనవేలును పైకి చూపించేవారు.

అంటే బొటన వేలును కిందికి చూపించటం చెడుకీ, పైకీ చూపించటం మంచికీ చిహ్నంగా ఉపయోగించబడేదన్నమాట! తర్వాత బొటనవేలును పైకి చూపించటం 'ఒ.కే' అన్న భావానికి చిహ్నంగా ఉపయోగించటం మొదలైంది. దీనినే 'థమ్సప్' అంటున్నారు.

బొటనవ్రేలును పైకి చూపించుతూ చేతిని పైకి కిందికీ ఆడించటం కొన్ని దేశాలలో అసభ్యకర చిహ్నంగా ఉంటోంది. గ్రీకు, సార్డీనియా, లెబనాన్, సౌదీ అరేబియా లాంటి దేశాలలో ఇలా చూపించటం అవతలి వాళ్ళను అవమానించటానికి ఉద్దేశించబడుతుంది. ఇలా చూపించినప్పుడు అవతలి వాళ్ళకు తీవ్రమైన కోపాన్ని తెప్పిస్తుంది.

బొటనవేలును పైకి చూపించటం స్తంభించిన అంగానికి సూచన. అలా చూపించిన చేతిని పైకీ కిందికీ ఆడించటం రతి కార్యప్రదర్శనకు సూచన. అవతలి వాడితో నిన్నిలా చేస్తాను అని చెప్పటం అది. కోపం రాదా మరి?!

చూపుడు వేలు దారిచూపించటానికే కాదు

చూపుడు వేలు మిగతా వేళ్లకంటే బొటనవేలుకు దగ్గరగానూ, సరిగ్గా ఎదుటి వైపునా ఉండి ఏదన్నా వస్తువును పట్టుకోవటంలో మంచి ప్రాముఖ్యత వహిస్తుంది.

తుపాకీ ట్రిగ్గర్‌ని లాగటానికీ, దారి చూపించటానికీ, ఫోనును డయల్ చేయటానికీ, అవతలగా ఉన్నవాళ్ళను దగ్గరకు రమ్మనటానికీ, ఆఖరికి ఎవరినన్నా వెంచక్కిలిగా డొక్కలో పొడవటానికీ, మనం చూపుడు వేలును ఉపయోగిస్తుంటాము.

'ఫలానా వేపుకు' అంటూ దారిని చూపించటానికి ఉద్దేశించబడుతుంది కాబట్టి దీనిని 'చూపుడు వేలు' అంటున్నాము.

ఎవరినన్నా బెదిరించటానికి కూడా మనం చూపుడు వేలును

ప్రదర్శిస్తుంటాము. చూపుడు వేలును పైకి లేపి వెనక్కూ ముందుకూ ఆడించటం 'కొడతాను జాగ్రత్త' అనేందుకు సూచన. ఇలా చూపించిన వేలు ఖడ్గానికీ, కర్రకూ చిహ్నంగా నిలుస్తుంది. ఈ కారణం వల్లనేమో పూర్వం కొన్ని దేశాలలో ఈ వేలును విషపూరితంగా భావించేవారు.

సామాన్యంగా చూపుడు వేలు మిగతా అన్ని వేళ్ళలోకీ పొడుగులో మూడో స్థానాన్ని ఆక్రమిస్తుందిగాని, 22 శాతం పురుషులలోనూ 45 శాతం స్త్రీలలోనూ మాత్రం రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ తేడా ఎందుకుంటుందనేది కొంచెం అర్థం కాని విషయమే.

కొన్ని కొన్ని సందర్భాలలో అసభ్య ప్రదర్శనకు కూడా చూపుడు వేలు ఉపయోగపడుతుంటుంది. ఒక చేతి చూపుడువేలు, బొటన వ్రేళ్ళను గుండ్రంగా మడిచి ఆ గుండ్రదనంలో రెండో చేతి చూపుడు వేలును ఉంచి వెనక్కూ ముందుకూ ఆడించినప్పుడు అది రతి కార్యాన్ని గుర్తు చేయటం అవుతుంది.



పల్లెటూళ్ళలో కింది తరగతి పురుషులు స్త్రీని ఏకాంతానికి ఆహ్వానించటానికి ఈ భంగిమను ప్రదర్శిస్తుంటారు ఆమెకు ఇష్టమైతే చిరునవ్వు నవ్వి వెంట వస్తుంది. ఇష్టం లేకపోతే మొహం తిప్పుకుని అవతలికి తొలగిపోతుంది. ఈ భంగిమ ప్రదర్శన చైనాలో ఒక వ్యక్తి మరణానికి కారణభూతమైన దాఖలా కూడా ఉంది. చాలా ఆసక్తికరమైన ఉదంతం అది :

రెండో ప్రపంచయుద్ధ సమయంలో జపనీయులు చైనాని ఆక్రమించినప్పుడు చైనాలో కొన్ని కొన్ని పట్టణాలలో చెలామణీ కోసం తమ నోట్లను ముద్రించేవారు. ఈ బ్యాంకు నోట్లను కంట్రోల్ చేసేది జపానీయులే అయినా డిజైను చేసే పనిని మాత్రం స్థానిక చైనీయుల చేతే చేయించేవారు. చైనీయులు ఆ పనిని తీవ్రమైన అయిష్టంతో తప్పని సరై చేసేవారు.



బాంకు నోట్ల మీద బొమ్మ - ఒక వృద్ధ సాధువు జపనీయుల తరహాలో నమస్కరిస్తున్నట్లుగా ఉంటుంది. జపాను వాళ్ళ మీద తన నిరసనను తెలియజేయటం కోసం నోట్లను డిజైనుచేసే చైనీయుడు ఆ బొమ్మలో సాధువు నమస్కరిస్తున్నట్లు కాకుండా ఒక చేతి బొటనవేలు చూపుడు వేళ్ళను గుండ్రంగా మడిచి ఆ మధ్యలో రెండోచేతి చూపుడు వేలును ఉంచినట్లుగా చెక్కాడు.

అంతకంటే అవమానం జపనీయులకు మరేమి ఉంటుంది?! దానినెవరూ గమనించకపోవటంవల్ల మొదట్లో ఆ డిజైను తాలూకు నోట్లు బాగా చెలామణీ అయ్యాయి. అయితే త్వరలోనే ఇది బయటపడి జపనీయులకు ఆగ్రహాన్ని కలిగించింది. ఆరాలు తీసి ఆ చెక్కిన చైనీయుడిని పట్టుకుని అతడికి మరణశిక్ష విధించారు.

అరబ్బుల్లో అసభ్య ప్రదర్శనగా చూపుడువేలు

అరబ్బుల్లో మరో రకమైన ప్రదర్శన ఉంది. అవతలి వాళ్ళనవ అవమానించటానికి వాళ్ళు ఒక చేతిని గుప్పిట మడిచి ఆ అయిదువేళ్ళ కణుపుల మీదా రెండో చేతి చూపుడు వేలుతో ఒకో వేలి కణుపు మీదా కొడతారు. గుప్పిట మడిచిన చేయి అవతలి వ్యక్తి తల్లికి చిహ్నంగానూ, చూపుడు వేలుతో ఒకో కణుపు మీదా కొట్టడం ఆమె అంత మంది వద్ద పడుకున్నదన్నట్లుగా చెప్పటంగానూ ఉంటుంది. ఈ చర్య ద్వారా వాళ్ళు అవతలి వ్యక్తిని 'నీ తల్లి అయిదుగురికి ముండ' అని చెప్పటం

జరుగుతుంది!

'నేను ప్రథమస్థానంలో ఉన్నాను', 'నాకొక్కటి చాలు', 'నేనొక్కడినే' అని చెప్పటానికి కూడా చూపుడు వేలును పైకి లేపి చూపించటం జరుగుతుంది.

మధ్యవేలు మిగతా వేళ్ళ కంటే పొడవు

మూడవది మధ్య వేలు! చేతిలోని అన్ని వేళ్ళలోకీ ఈ వేలు పొడవుగా ఉంటుంది.

మిగతా వేళ్ళ నన్నిటినీ ముడిచి మధ్య వేలును పైకెత్తి చూపటం కూడా ఒక రకమైన అసభ్యకర ప్రవర్తనే అవుతుంది. అలా చూపించిన మధ్యవేలు పురుషుని అంగానికి చిహ్నంగానూ దానికి అటూ ఇటూ ముడుచుకున్న వేళ్ళు వృషణాలకి చిహ్నంగానూ ఉంటాయి. పూర్వం రోము నగర వీధుల్లో ఈ భంగిమను ఎక్కువగా ప్రదర్శించేవాళ్ళు. తర్వాత తర్వాత ఈ భంగిమ పశ్చిమ దేశాలలోకి కూడా పాకింది.

ఉంగరం వేలు పవిత్రతకు చిహ్నం

మధ్యవేలు తర్వాత ఉండేది ఉంగరం వేలు!

రెండువేల సంవత్సరాలకు పూర్వం నుంచీ ఉంగరం వేలు పవిత్రతకు చిహ్నంగా నిలుస్తోంది. పూర్వం వైద్యులు మందుల మిశ్రమాన్ని కలపటానికి ఉంగరం వేలును ఉపయోగించేవాళ్ళు.

రోమన్లు ఉంగరం వేలు నుంచి ఒక నరం నేరుగా హృదయానికి కనెక్ట్ అయి ఉంటుందని భావించేవారు. అందుకే దానిని పవిత్రతకు చిహ్నంగానూ, మందుల మిశ్రమాన్ని కలపటానికీ వాడుతుండేవారు. బహుశా ఇందుకు మరొక కారణం కూడా ఉండవచ్చు.

మనం మిగతా వేళ్ళను ఉపయోగించినట్లుగా ఈ వేలును ఉపయోగించము. ఎందుకంటే ఈ వేలు మిగతా వేళ్ళలా తనకు తాను స్వతంత్రంగా వ్యవహరించలేదు. కావాలంటే మీరు వేళ్ళనన్నింటినీ ముడిచి ఈ ఒక్క వేలునూ నిటారుగా పైకి లేపగలరేమో చూడండి తెలుస్తుంది. కొంతవరకూ పైకి లేచాక ఇక నిటారుగా రానంటూ మొరాయిస్తుంది. దానికి అటూ ఇటూ ఉండే రెండు వేళ్ళతో కలిసి పైకిలేవటం మాత్రం సాధ్యమవుతుంది.



ఎవరన్నా ఒక్క ఉంగరం వేలును అటూ ఇటూ వేళ్ళతో సంబంధం లేకుండా స్వతంత్రంగా నిటారుగా ఉంచగలిగినా అది అతి ప్రయత్నం మీద మాత్రమే జరుగుతుంది. ఈ వేలు తనకు తాను స్వతంత్రంగా వ్యవహరించలేదు

కాబట్టి పరిశుభ్రంగా ఉంటుందనే భావంతో వైద్యులు మొదట్లో దీనిని వైద్య మిశ్రమాల్ని కలపటానికి ఉపయోగించి ఉండవచ్చు. తర్వాత తర్వాత అది మూఢ నమ్మకంగా మిగిలిపోయి ఉంటుంది

నాలుగో వేలికి ఉంగరం తొడుక్కోవటం అస్వతంత్రతకి సూచన

నాలుగో వేలికి స్వతంత్రతా ప్రవర్తన లేకపోవటం మూలంగా నేమో, పూర్వం నుంచీ వివాహ సందర్భంలో వధువు తాలూకు ఈ వేలికి ఉంగరం తొడగటం ఆచారంగా వస్తోంది. ఆమె తన స్వతంత్రాన్ని కోల్పోయిందనేందుకు ఇలా ఉంగరాన్ని తొడగటం సూచన కావచ్చు. అందుకే నాలుగో వేలికి ఉంగరం వేలు అన్న పేరు వచ్చింది! పురుషులతో సమాన హక్కుల్నీ స్వతంత్రాన్నీ కోరుకునే స్త్రీలు ఈ వేలికి ఉంగరాన్ని తొడుక్కోవటం ఒక రకంగా పరిహాసాస్పదమేనని చెప్పాల్సివుంటుంది.

ఒకటికి చిటికెన వేలు

ఇక చిటికెన వేలు విషయానికి వస్తే అది చెవిలో పెట్టి తిప్పుకుని 'గువిలీ' బయటికి లాగటానికి పనికి వస్తుంది. చిన్న తరగతుల్లో పిల్లలు ఒకటికి పోవటానికి ఇబ్బందిగా ఉంటే నిలబడి చిటికెన వేలు చూపించటాన్ని చూస్తూనే ఉంటాము



అమెరికాలో చిటికెన వేలును 'పింకీ' అంటారు.

యూరప్‌లో చిటికెన వేలును చూపించటాన్ని 'బలహీనంగా ఉన్నావు' లేక 'జబ్బు పట్టినట్లుగా ఉన్నావు' అన్న దానికి సూచనగా ఉపయోగిస్తారు. అలాగే కొన్ని చోట్ల ఆ పురుషాంగం చిన్నగా ఉంది అని వెక్కిరించటానికి కూడా చిటికెన వేలును చూపిస్తారు.

'బాలి' ద్వీపంలో చిటికెన వేలును నేలకేసి చూపించటాన్ని విజయ సూచకంగా అంటే 'ఓకే'కి సూచకంగా వాడతారు

గుప్పిట బిగించటం ఐకమత్యానికీ బలానికీ సూచన

ఇక వేళ్ళను విడివిడిగా వదిలేసి ఆ అన్నిటి సమిష్టి తనవు గుప్పిటను బిగబడితే

పైకి ఎవరివేపున్నా గుప్పిటను చూపించటం 'కొడతాను' లేక 'ముష్టి

ఘాతాన్నిస్తాను' అన్నదానికి సూచకంగా ఉంటుంది.



ముడిచి ఉన్న గుప్పిట ఐకమత్యాన్నీ బలాన్నీ ప్రతిబింబిస్తుంది.

మనకు ఎవరిమీదనన్నా కోపం వచ్చినప్పుడు ఆ కోపాన్ని ప్రదర్శించటానికి వీలు లేకపోతే మౌనంగా గుప్పిటను బిగించి, వదులు చేస్తూ, ఆ కోపాన్ని రిలీజ్ చేసుకోవటానికి ప్రయత్నిస్తాము.

పదిరోజులకు మిల్లీమీటరు వంతున పెరిగే గోళ్ళు

ఆఖరుగా గోళ్ళ విషయానికి వస్తే - చర్మపు మృతకణాలతో తయారయ్యే ఇవి వేళ్ల చివర్ల వెనకవేపున పది రోజులకు ఒక మిల్లీమీటరు వంతున పెరుగుతాయి. అంటే వీటిని కత్తిరించుకోకుండా అలా పెంచేస్తే నూరు రోజులకు సెంటీ మీటరు పెరుగు తాయన్నమాట.

గోళ్ళు పెంచటం సంపన్నతా ప్రదర్శన

అనేక సమాజాలలో స్త్రీలు గోళ్ళు పెంచటాన్ని ఫ్యాషనుగా చేసుకుంటారు. తాము చేతులతో పనిచేయాల్సిన పనిలేదని చెప్పటానికి - అంటే తాము సంపన్నులమని చాటుకోవటానికి - పూర్వం 'కలవాళ్ళు' గోళ్ళను పెంచేవాళ్ళు. తర్వాత అది ఫ్యాషను కింద తయారయింది

గోళ్ళను పెంచుకోవటం, వాటికి మెరిసే రంగులు వేసి అందంగా ఉంచుకోవటం స్టేటస్‌కి చిహ్నంగా మిగిలింది. ఈ కారణంగానే పూర్వం చైనాలో స్త్రీ పురుషులిద్దరూ గోళ్ళు పెంచుకుని వాటికి బంగారు పూత వేయించి తమ సంపన్నతను చాటుకునేవాళ్ళు.


అయితే గోళ్ళు పెంచటంవల్ల దైనందిక కార్యక్రమాల్లో ఇబ్బంది కలుగుతుంటుంది. అందుకని కొందరు గోళ్లను పూర్తిగా కత్తిరించుకుని పండుగలు, ఫంక్షన్ల సందర్భంలో మాత్రం కృత్రిమ గోళ్ళు (ఫాల్స్ నెయిల్స్) ధరించి తమ గొప్పతనాన్ని చాటుకోవటానికి చూసేవాళ్ళు.

కొన్ని చోట్ల యువకులు ఒక్క చిటికెన వేలుకు మాత్రం గోళ్ళను పెంచుతుంటారు సెక్సు కార్య సందర్భంలో ఇలాంటి యువకులు స్త్రీలను ప్రేరేపించటానికి ఈ గోటిని ఉపయోగిస్తారంటారు.

అయితే ఆ సందర్భంలో ఆ స్త్రీకి ఆనందం కంటే బాధే ఎక్కువ కలుగుతుందన్నది వేరే విషయం.

కొందరు గోళ్ళను కత్తిరించుకోకుండా విపరీతంగ పెంచేసుకుని రికార్డులకోసం తాపత్రయ పడుతుండటాన్ని మనం చూస్తూనే ఉన్నాము





14

ఛాతీ

బతుకు తెరువుకోసం మన పూర్వీకులు వేటను ఆశ్రయించేవారు. ఆ దశలో వాళ్ళ శరీరం కొత్త వొత్తిళ్ళను తట్టుకోవాల్సి వచ్చింది. వేటలో జంతువుల వెంటబడి తరివే పురుషుడు రొప్పుతూ రోజుటం జరిగేది కాబట్టే అతను తన శ్వాసక్రియను అభివృద్ధి పరుచుకోవాల్సి వచ్చింది.

ఎగశ్వాస దిగశ్వాస దిగశ్వాస కారణంగా వాళ్ళు వేగంగా పరుగెత్తలేక పోయినా లేక పరుగును ఆపేసినా నోటి దాకా వచ్చిన ఆహారం చేజారి పోతుంది ఫలితంగా శ్వాసను అభివృద్ధి పరచుకునే క్రియలో భాగంగా అతని లోపలి శ్వాసకోశాలు విశాలమై, వాటిని కాపాడేందుకు చుట్టూ ఉన్న పక్కటెముకలు, ఛాతీ ఎముకలు కూడా విశాలమయ్యాయి. ఫలితంగా పొడవులోనూ వెడల్పులోనూ పురుషుడి ఛాతీ వైశాల్యాన్ని సంతరించుకుంది ఆధునిక వ్యాయామకారుని ఛాతీని పోలి. అందుకే కోతులతో పోల్చి చూసినప్పుడు మన ఛాతీ వాటి ఛాతీ కంటే పెద్దగా కనిపిస్తుంది.

స్త్రీ రొమ్ములు అర్ధవృత్తాకారంలోకి ఎలా వచ్చాయి?


పురుషుడి ఛాతీ ఈ రకంగా వైశాల్యాన్ని సంతరించుకుంటే గర్భాలతో సతమతమయ్యే స్త్రీ ఛాతీ మరో రకమైన అభివృద్ధిని సాధించుకుంది. పురుషుడిలా ఆమె వేటాడుతూ పరుగులు తీసే అవసరం లేకుండా ఇంటి వద్దే ఉంటుంది కాబట్టి ఆమె ఛాతీ వైశాల్యానికి గురికాకుండా అలాగే ఉండి పోయింది. కాకపోతే అంతకు మునుపు మిగతా వానరాల్లా పల్చగా చిన్న చిన్న తిత్తుల్లా ఉండే రొమ్ములు కాస్తా ఇప్పుడు ఉబ్బి గుండ్రటి బంతుల జతలా తయారయ్యాయి. స్త్రీకి రొమ్ములిలా గుండ్రంగా ఉబ్బటం మూలంగా శరీర ధర్మరీత్యా

ఆమెకు మాతృపరంగానూ సెక్సు పరంగా రెండు ప్రయోజనాలు చేకూరాయి.

మాతృపరంగా చూస్తే నూతన పరిస్థితుల కనుగుణంగా ఆమె శరీరంలో రెండు భారీ స్వేద గ్రంధులు తయారయాయి. ఈ గ్రంధులు తయారుచేసే స్వేదాన్ని మనం 'స్తన్యం' లేక 'పాలు' అంటున్నాము. ఆమె గర్భాన్ని దాల్చినప్పుడు పాలను ఉత్పత్తిచేసే ఈ గ్రంధుల కణజాలం సైజులో పెద్దగా కావటం మూలంగా మామూలు సమయంలో కంటే బాలింత సమయంలో ఆమె రొమ్ములు పెద్దగా కనిపిస్తుంటాయి

మొనల చుట్టూ ఉండే గుండ్రటి మరక

స్త్రీ స్తనాల మొనల చుట్టూ ముదురు గోధుమరంగులో గుండ్రటి మరకలాంటి భాగం కనిపిస్తుంది. గర్భాన్ని ధరించక మునుపు కన్యగా ఉండే రోజుల్లో స్త్రీకి ఈ భాగం కొంచెం ఎరుపుగా పింక్ కలర్‌లో ఉంటే ఆమె గర్భాన్ని ధరించిన రెండు నెలలనుంచీ ఇది విశాలత్వాన్ని సంతరించుకుని ముదురు గోధుమ రంగుకు మారుతుంది.



స్తన్యం ఉత్పత్తి అయ్యే సమయానికి ఇది ముదురు గోధుమ రంగుకు వచ్చి ఇక ఆ తర్వాత ఆమె పిల్లవాడికి పాలివ్వటం మానేసినా కూడా ఆ రంగు మారదు. అంటే కన్యగా ఉన్నంత వరకూ స్త్రీ స్తనమొనల చుట్టూ ఉండే భాగం ఎర్రగా పింక్ కలర్‌తో ఉంటే ఆమె ఒకసారి బాలింత అయిన దగ్గరనుంచీ మాత్రం ముదురు గోధుమరంగులో ఉంటుందన్నమాట!

చిన్నచిన్న మొలకలు ఉన్నట్లుగా కనిపించే ఈ భాగంలో కొన్ని ప్రత్యేకమైన గ్రంధులు ఉండి ఒక రకమైన కొవ్వులాంటి పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయి. బాలింత సమయంలో ఈ గుండ్రటి భాగం పెద్దగా తయారై ఇక్కడ తయారయ్యే కొవ్వులాంటి పదార్థం స్తనమొనలకు రక్షక కవచంలా పనిచేస్తుంది

శిశువుకు ఇబ్బందిని కలిగించే రొమ్ముల గుండ్రదనం



పిల్లవాడు లేక పాపాయి పాలుతాగే సందర్భంలో చనుమొనతోపాటు ఈ గుండ్రటి భాగం మొత్తాన్ని కూడా నోట్లోకి లాక్కుని తన లేత చిగుళ్ళతో అదుముతూ చప్పరిస్తూ పాలను లోపలికి స్వీకరిస్తాడు. ఈ గుండ్రటి భాగాన్ని లోపలికి తీసుకోకుండా ఒక్క చనుమొనను మాత్రమే నోటి లోపలికి తీసుకుంటే పిల్లవాడికి రావాల్సినంత పాలు రావు.


నోట్లోకి సరిపడా పాలు రాకపోయేసరికి అతను నిస్పృహతో చనుమొనను కొరకటానికి ప్రయత్నిస్తూ తల్లిని ఇబ్బంది పరుస్తుంటాడు. అట్లాంటి సందర్భంలో అనుభవస్తురాలైన తల్లి తన వేళ్ళతో మరింత రొమ్మును అంటే మొన చుట్టూ ఉండే గుండ్రటి భాగం కూడా పిల్లవాడి నోటిలోకి వెళ్ళేట్లు నెట్టి పిల్లవాడు ఎక్కువ పాలు పీల్చుకోగలిగేట్లు చేస్తుంది.

తల్లిపాలు బలవర్ధకమైనవన్న సంగతి అందరికీ తెలుసు. ఈ పాలలో శిశువుకు అవసరమైన అన్ని పోషక పదార్థాలూ అంటే ప్రొటీన్లు, పిండి పదార్థాలు, కొవ్వు, కొలెస్ట్రరాల్, కాల్షియం, పొటాషియం, సోడియం, మెగ్నీషియం, ఇనుము, విటమిన్లు మొదలైనవన్నీ ఉంటాయి. అంతేకాక స్తన్యంలో శిశువుకు రోగనిరోధక శక్తినందించే రకరకాల యాంటీబాడీస్ కూడా ఉంటాయి.

ఆవు పాలు తల్లిపాలతో సమానమైనవే అయినా ఆవు పాలలో శిశువుకు అవసరమైన దానికంటే ఎక్కువ పాళ్ళలో ఫాస్ఫరస్ పదార్థం ఉంటుంది ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే తల్లిపాలలో పోషక పదార్థాలుండటమే కాక పాలివ్వటం ద్వారా తల్లికీ శిశువుకీ మధ్య అనుబంధం పెరుగుతుంది!

తల్లి వద్ద పాలు తాగటం మానవ శిశువులకంటే వానర శిశువులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. కోతిపిల్లలకు తల్లిని వాటేసుకోవటానికి తల్లి శరీరం మెత్తటి వెంట్రుకలతో అనువుగా ఉండటం మాత్రమే కాక చదునుగా ఉండే ఛాతీ మీద చనుమొనలు పొడవుగా ఉండి నోట్లో పెట్టుకోవటానికి వీలుగా ఉంటాయి.

కాని మానవ శిశువుల తల్లి శరీరం అట్లా కాదు. వాటేసుకోవటానికి వీలుగా ఉండకపోవటమే కాక రొమ్ములు గుండ్రంగా, మొనలు చిన్నగా ఉండటంవల్ల పాలు తాగటానికి అంత సౌకర్యంగా ఉండదు. అందుకే తల్లి బిడ్డను పొత్తిళ్ళలోకి



రొమ్ముల షేపూ, పిరుదుల షేపూ ఒక విధంగానే కనిపిస్తాయి. ఈ బొమ్మలో ఏవి రొమ్ములో ఏవి పిరుదులో పరిశీలించండి. . .

తీసుకోవటంగా, అనుభవంలేని బిడ్డకు రొమ్మును నోటికి అందించటంలో సహాయపడటమూ జరుగుతుంది.

రొమ్ముల గుండ్రదనంలో సెక్సు పరత్వమే ఎక్కువ

[illegible] స్తన్య జాతి జీవుల్లో ఏ ఆడజీవిని తీసుకున్నా దాని ఛాతీ చదునుగా ఉండటం కనిపిస్తుంది. శిశువుకు పాలిస్తున్న దశలో మాత్రం [illegible] భాగం [illegible] ఉబ్బి ఉంటుంది. అంతే [illegible] రొమ్ము[illegible] స్త్రీ [illegible] స్తన్య [illegible] జంతువుల రొమ్ములు కేవలం మాతృపరమైనవి తప్ప మానవ స్త్రీ రొమ్ములలా ఏ మాత్రం సెక్సు ఆకర్షణ కలిగి ఉండవు.

మానవ స్త్రీ రొమ్ములు పాలను ఉత్పత్తిచేసే దశలో కొద్దిగా ఉబ్బినా పాలివ్వటం మానేసాక మామూలు 'స్థితిలో తమ గుండ్రదనాన్ని మట్టుకు కోల్పోవు. ఇందుకు కారణం ఆమె రొమ్ముల నిర్మాణం!

స్త్రీ రొమ్ముల్లో ఎక్కువ భాగం కొవ్వు కణజాలంతో నిండుకుని ఉంటుంది. పాలు ఉత్పత్తి చేసే గ్రంథుల పరిమాణం చాలా తక్కువ. పాలను ఉత్పత్తి చేయటం

అయిపోయక కూడా ఆమె రొమ్ములు ఇంకా గుండ్రంగా ఉండటానికి కారణం ఇదే!

దీనినిబట్టి మానవ స్త్రీ రొమ్ములలో మాతృపరమైన లక్షణం కంటే సెక్సు పరమైన లక్షణమే అధికమని భావించవచ్చు. పురుషుడికి వాటి పట్ల ఉండే ఆకర్షణ ఈ అభిప్రాయానికి బలాన్ని చేకూరుస్తుంది

రొమ్ముల షేపూ పిరుదుల షేపూ ఒకటే!

స్త్రీ రొమ్ములు గుండ్రంగా పురుషుడికి ఆకర్షణగా ఉండటానికి పరిణామ సంబంధమైన ఒక కారణాన్ని చెప్పవచ్చు. దీని గురించి చెప్పాలంటే మొదట జంతువుల సృష్టికార్య క్రీడ గురించి చెప్పుకోవాల్సి ఉంటుంది.

జంతువులు నాలుగు కాళ్ళ మీద నడుస్తాయన్నది తెలిసిందే. ఆడ జంతువులు (కోతులు, వానరాలు వగైరాలు కూడా) నాలుగు కాళ్ళ మీద నడుస్తున్నప్పుడు వాటి పృష్టభాగాన ఉండే సెక్సు అవయవం మగ జంతువుల్ని ఆకర్షిస్తుంది. ఋతుకాల సమయంలో ఆడ జంతువుల తాలూకు ఈ సెక్సు అవయవం ఉబకటమేకాక కొన్ని జంతువులకు ఎర్రగా కూడా అయి మగజంతువులలో సెక్సు కోర్కెను ప్రేరేపిస్తుంది.

కాని మానవ స్త్రీకి అట్లా కాదు. జంతువుల్లా ఆమె నాలుగు కాళ్ళ మీద నడవదు. రెండు కాళ్ళ మీద నిటారుగా నడుస్తుంది. నిటారుగా నడుస్తుండే స్త్రీ తన ఎదురుగా ఉండే పురుషుడిని వెనకవేపున ఉండే తన పిరుదుల ద్వారాగానీ ఆ దగ్గరలో ఉండే జననేంద్రియం ద్వారా గానీ రెచ్చగొట్టే వీలులేదు. ముందు వేపున ఉండే అతనికి అవి కనిపించవు కాబట్టి -

వెనక ఉన్న పిరుదులకు బదులుగా ఆమెకు పురుషుడిని ఆకర్షించి ఆకట్టుకోవటానికి ముందు వేపున మరో అవయవం అవసరమైంది. ఆ అవసరాన్ని ఆమె ఉబికి గుండ్రదనాన్ని సంతరించుకున్న తన రొమ్ముల ద్వారా తీర్చుకుంది. స్త్రీ రొమ్ముల కలయిక షేపును ఆమె పిరుదుల కలయిక షేపుతో పోల్చి చూడండి, రెండు షేపులాలూ ఒకే రకంగా కనిపిస్తాయి.

మనమే కనక జంతువులలా నాలుగుకాళ్ళ మీద నడుస్తుంటే ఇవాళ మనకు స్త్రీ రొమ్ములు కాక ఆమె పిరుదులు ఆకర్షించి ఉండేవి. అలాంటి సందర్భాన ఆమె రొమ్ములు ఇవాళ ఉన్న షేపులో ఉండేవి కాదు కూడా.

పై వివరణను బట్టి మనమొక నిర్ణయానికి రావచ్చు. స్తన్య జీవులయిన ఆడ జంతువుల స్తనాలు కేవలం మాతృత్వ పరమైనవి అయితే వివిధ సంక్లిష్టతలు, సౌకర్యాలను అలవర్చుకున్న మానవ స్త్రీ స్తనాలు మాతృత్వపరంగా కంటే సెక్సుపరంగా ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. ఇందుకు మానవుల అలవాట్లు కూడా ఒక కారణం. మనుషులు జంతువుల్లా వెనక నుంచి ప్రేమించుకోరు. ముఖాముఖీ ప్రేమించుకుంటారు. ముఖాముఖీ సంభోగించుతారు. అవునా??

స్త్రీ స్తనాలలో వివిధ దశలు

దూరాన కనిపించే స్త్రీ పురుషులలో వాళ్ళ వాళ్ళ రొమ్ముల ఎత్తుదనాన్ని

[illegible] ఎవరు స్త్రీయో ఎవరు పురుషుడో గుర్తించవచ్చు (వాళ్ళిద్దరూ ఒకే పర్సనాలిటీతో ఒకే రకమైన దుస్తులు, అలంకరణలతో ఉన్నారనుకుంటే).

స్త్రీ రొమ్ముల షేపును బట్టి ఆమె వయస్సును అంచనా వేయవచ్చు. స్త్రీకి రొమ్ములు బాల్యంనుంచీ వయస్సు పెరుగుతున్న కొద్దీ షేపును మార్చుకుంటాయి. స్త్రీ రొమ్ముల షేపుకు సంబంధించి వయస్సు పరంగా ఏడు దశలను చెప్పవచ్చు అవి

1. బాల్యంలో ఉండీ లేనట్లుగా ఛాతీ మీద బడిపెల్లా కనిపిస్తాయి మొనలు.

2. పుష్పాంకుర దశలో రొమ్ములు మొగ్గలు తొడగటం. రుతుస్రావం ప్రారంభమై జననేంద్రియాల వద్ద రోమాలు మొలిచే ఈ దశలో ఆమెకు రొమ్ములు


వక్షోజాల వైవిధ్యం



స్త్రీలకు వక్షోజాలకు సంబంధించిన ఆందోళన అధికంగా ఉంటుంది. బాల్యం దాటుకుని వక్షోజాలు పెరగటం ప్రారంభించిన [illegible] నుంచీ ఆమె అవి ఉండాల్సిన [illegible], [illegible] ఉన్నాయనో, [illegible] ఉన్నాయనో, జారి పోయా[illegible], [illegible] పైకి ఉన్నాయనో, మరీ [illegible] ఉన్నాయనో, వివిధ రకాలుగా [illegible] చెందుతుంటుంది. ఆ [illegible] చాలా అసంబద్ధమైనవే [illegible]. నిజం చెప్పాలంటే

[illegible] స్త్రీ వక్షోజాలూ మరో స్త్రీ వక్షోజాలను పోలి ఉండవు. [illegible] తేడా కనిపిస్తుంది. [illegible] పుస్తకాలలో [illegible] స్త్రీ నగ్నదేహాలను [illegible] తెలుస్తుంది.

[illegible] ఒక స్త్రీ [illegible]కు [illegible] కూడా ఒకే విధంగా ఉండవు. ఒకటి కొంచెం చిన్నగానూ ఒకటి కొంచెం పెద్దగానూ కనిపిస్తుంది. ..



ఉబకటం ప్రారంభిస్తాయి.

3. టీనేజ్ అంతంలో రొమ్ములు పూర్తిగా వికసించుకుంటాయి. రొమ్ముల మొనలూ, ఆ చుట్టూ ఉండే గుండ్రటి మరకా, పైకి పొడుచుకు వచ్చి శంఖంలాంటి షేపులో నిటారుగా కనిపిస్తాయి.

4. ఇరవై అయిదు సంవత్సరాల ప్రాంతంలో స్త్రీ రొమ్ములు ఏమాత్రం వాలిపోవటం లేకుండా బిగుసుకుని ఉండి, మొనలూ ఆ చుట్టూ ఉండే భాగమూ పైకి పొడుచుకుని కనిపిస్తాయి. ఇప్పటికి ఆమె రొమ్ములు గరిష్టస్థాయికి ఉబికి ఇంక ఎదుగుదలను సంతరించుకోలేవు. చూడటానికి వృత్తాకారంలో కనిపిస్తుంటాయి.

5. పరిపూర్ణమైన మాతృత్వపు స్తనాలు. అప్పటికి మాతృత్వం మూలంగా క్షీరగ్రంధులు పెద్దగా అవటమూ, రొమ్ములు బెలూన్లలా ఉబకటమూతో క్రమంగా అవి కిందికి వాలటం ప్రారంభిస్తాయి. రొమ్ము కింది భాగపు చర్మం ఛాతీ నుంచి జారటంతో అక్కడ కనిపించీ కనిపించని మడత ఏర్పడుతుంది.

6. మధ్య వయస్సులో పూర్తిగా జారిపోయిన రొమ్ములు. మాతృత్వపు దశ పూర్తికావటంతో క్షీరగ్రంధుల్లో ఖాళీ ఏర్పడి పూర్వపు నిండుతనం ఉండక పొడవైనట్లు కనిపిస్తాయి.

7. వార్ధక్యంలో స్త్రీ రొమ్ములు మిగతా శరీరంలాగే వడలిపోయి, ముడతలు పడ్డ చర్మంతో, ఛాతీనుంచి పల్చగా తోలు తిత్తులలా వేలాడుతూ కనిపిస్తాయి

ఇవన్నీ స్త్రీ వయస్సుకు సంబంధించి స్త్రీ రొమ్ములలో జరిగే మార్పులు అయితే ఈ మార్పులు సన్నగా ఉండే స్త్రీలకు ఒక రకంగా ఉంటే లావుగా ఉండే స్త్రీలలో మరో రకంగా ఉంటాయి.

సన్నగా ఉండే స్త్రీ స్తనాలు జారటం కొంచెం నిదానంగా జరుగుతుంది. లావుపాటి స్తనాలు కల స్త్రీలకు వాటి బరువు మూలంగా స్తనాలు కొంచెం త్వరగా జారతాయి. అవి వాళ్ళ వాళ్ళ శరీర ధర్మాలను బట్టి ఉంటాయి.

ఒక వయస్సు వచ్చేసరికి స్త్రీకి రొమ్ములు జారతాయని చెప్పుకున్నాము. అలాగే పిల్లల తల్లికీ, బరువైన వక్షంకల స్త్రీకీ, పురుషుడికి చేత అతి మర్దనకు గురయిన స్త్రీకీ వక్షోజాలు త్వరగా కిందికి జారతాయి.

రొమ్ములు కిందికి జారటం వయస్సు మీద పడటానికి సూచన కాబట్టి స్త్రీలు తమ రొమ్ములు కిందికి జారినట్లు కనిపించకుండా ఉండటానికి నానాతంటాలు పడుతుంటారు. బ్రాసరీలలో బిగించటం వగైరాలతో.

వక్షోజాలు బిగుతుగా గుండ్రంగా ఉండటంవల్ల అవి పురుషుల్ని బాగా ఆకర్షించగలుగుతాయి. అంటే వాటివల్ల ఆ స్త్రీకి సెక్స్‌ప్పీలు వస్తుంది. తను వాంఛనీయమైన స్త్రీయేనని చాటుకోవటానికి ఆమె పడే తాపత్రయం అది!

రొమ్ముల వంపులు కనిపించకుండా రేకుల చట్రాలు


కొన్నికొన్ని దేశాలలో ఒకోసారి విచిత్రమైన సంప్రదాయాలు

దర్శనమిస్తుంటాయి. అలాంటి వాటిలో స్త్రీ రొమ్ములు గుండ్రంగానూ పైకి పొడుచుకునీ ఉన్నట్లు కనిపించటం అసభ్యంగానూ అనాగరికంగానూ భావించటం ఒకటి. ఇలాంటి దేశాలలో స్త్రీలు అందమైన తమ రొమ్ముల వంపుల్ని బిగుతైన బ్రాసరీలలో బిగించి ఆ వంపులు కనిపించకుండా చేసుకుంటారు. ఇందుకు ఉదాహరణ స్పెయిన్ దేశపు అమ్మాయిలు. వీళ్ళు రొమ్ములు మొలిచే వయస్సు వచ్చేసరికి ఛాతీకి మెత్తటి రేకుల్ని బిగించి కట్టుకుని వక్షోజాలు ఎదగకుండా చేసుకోవటానికి యత్నించుతారు.

అదృష్టవశాత్తూ ఇలాంటి సమాజాలు అరుదు మాత్రమే మిగతా అన్ని సమాజాలలోనూ స్త్రీకి వక్షోజాలు లేకుండా ఉండటం కాక వాటిని బట్టల మాటున దాచుకోవటం సంప్రదాయంగా ఉంటుంది. ఈలాంటి వస్త్రధారణ మూలంగా పురుషుడికి స్త్రీ ఛాతీ పట్ల ఆకర్షణ మరింత అధికమయింది. ఆమె తన వక్షం మీద ఆచ్ఛాదనను తొలగించినప్పుడు అతడు ఉద్రిక్తతకు లోనయ్యే అవకాశం లభించింది. ఈ ఆకర్షణను ఎక్స్‌ప్లాయిట్ చేయుటానికి ప్రపంచవ్యాప్తంగా చిత్రకారులూ, ఫోటోగ్రాఫర్లూ నానాతంటాలు పడుతుంటారు...

సూపర్ వక్షోజాలు

స్త్రీ రొమ్ముల్ని చిత్రించటంలో చిత్రకారుడికి ఒక సౌకర్యం ఉంది. ఆ బొమ్మకు సంబంధించి సృష్టికారుడు తానే కాబట్టి అతను వాటిని తన ఇష్టమొచ్చిన సైజులో ఇష్టమొచ్చిన షేపులో చిత్రించవచ్చు. సామాన్యంగా అతను వాటిని అసలు సైజుకంటే మరింత పెద్ద సైజులో వాలిపోకుండా చిత్రిస్తుంటాడు. అలాంటి అసాధారణమైన సూపర్ సైజు రొమ్ముల్ని మన మెదడులో ప్రవేశపెట్టి మన ఫాంటసీలకు ప్రేరణనిస్తుంటాడు. తనూ ఆనందాన్ని పొందుతుంటాడు.



ఇక ఫోటోగ్రాఫర్ల విషయానికివస్తే వాళ్ళ పరిస్థితి మరో రకంగా ఉంటుంది. వీళ్ళు ఉన్న సైజుకు మించిన సైజులో ఫోటో తీయలేరు. అయితే ప్రత్యేకమైన లైటింగ్ ద్వారా వెలుగునీడల సమ్మేళనంతో, ప్రత్యేకమైన కోణాన్నుంచి ఫోటోతీసి వక్షోజాలు అసలు సైజును మరుగుపరచి వాటిని కొత్త షేపులో మనకు కనిపించేట్లు చేస్తారు.

అయితే అతను తను ఎన్నుకునే మోడల్ స్త్రీకి మంచి యవ్వనమూ, చక్కటి రొమ్ముల షేపూ ఉండేట్లు ముందే చూసు కుంటాడన్నది వేరే విషయం!

మాన్యంగా ఇలాంటి వక్షోజాలు టీనేజ్

చివరిభాగంలో ఉండే అమ్మాయిలో కనిపిస్తాయి.

రెచ్చగొట్టే రొమ్ములుగల స్త్రీ పట్ల పురుషుడికి సహజంగానే వాంఛ కలుగుతుంది. వాంఛ కలిగాక సహజంగానే అతను ఆమెతో సంభోగాన్ని కోరుకుంటాడు ఆమె కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందంటే ఇద్దరి మధ్యా సృష్టికార్యం మొదలవుతుంది.

అయితే రసికుడైన పురుషుడెప్పుడూ పరిస్థితులు అనుకూలంగా ఉంటే సృష్టికార్యానికి ముందు కొంత శృంగారానికి పూనుకుంటాడు ఈ శృంగారంలో భాగంగా ఆమె వక్షోజాల మీద దాడిచేసి తన పెదిమల ద్వారా, నాలుక ద్వారా, చేతుల ద్వారా వాటిని ప్రేరేపించి ప్రకోపింపజేయటానికి ప్రయత్నిస్తాడు.

పురుషుడిని రెచ్చగొట్టే సెక్సు పరిమళాలు

స్త్రీ చనుమొనల చుట్టూ ఉండే గుండ్రటి మరకలాంటి భాగంలో ప్రత్యేకమైన గ్రంధులు ఉంటాయనీ, అవి ఒక రకమైన కొవ్వులాంటి పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయనీ, ఇది చనుమొనల భాగానికి రక్షణకవచంగా ఉపయోగపడుతుందనీ ఇంతకు ముందే చెప్పుకున్నాము. ఈ కొవ్వులాంటి పదార్థం వాస్తవానికి సెక్సు కార్యసందర్భంలో ఒక రకమైన వాసనను వెలువరిస్తుంది.

ఆ వాసన పురుషుడికి తెలిసీ తెలియకుండా అతని ముక్కు పుటాల ద్వారా మెదడులోకి ప్రవేశించి అతడిలో ఉద్రిక్తతకు దోహదం చేస్తుంది. ఈ పదార్థపు వాసనా, ఆమె బాహుమూలాలు, జననేంద్రియాల నుంచి వెలువడే సెక్సు పరిమళాలూ అన్నీ కలిసి పురుషుడిని అన్‌కాన్షస్‌గా ఉత్తేజితుడిని చేస్తుంటాయి. ఈ సెక్సు పరిమళాలన్నిటికీ అపోక్రైన్ అనబడే గ్రంధులు మూలకారణంగా ఉంటాయని చెప్పబడుతోంది.

సెక్సు కార్యానికి ముందు పురుషుడు శృంగారంలో పాల్గొనాలనే కోర్కె కలగటానికి ఒక ముఖ్యకారణంగా ఈ సెక్సు పరిమళాల్ని చెప్పుకోవచ్చు.

సెక్స్‌ఫ్లష్

స్త్రీకి లైంగిక ఉద్రిక్తత కలగగానే ఆమె రొమ్ములలో చెప్పుకోదగ్గ మార్పులు సంభవిస్తాయి. చనుమొనలు దాదాపు ఒక సెంటీమీటరు దాకా ముందుకు పొడుచుకు వస్తాయి. రొమ్మునిండా రక్తం ప్రవహించి ఆ మొత్తం సైజు 25 శాతం దాకా పెరుగుతుంది. ఇలా పెద్దగా ఉబికిన రొమ్ములు అతి సున్నితంగా తయారై పురుషుడి శరీరం తాలూకు స్పర్శకు సులువుగా స్పందిస్తుంటాయి.

స్త్రీ భావప్రాప్తిని పొందబోయే సమయానికి ఆమె రొమ్ములలో మరి రెండు ముఖ్యమైన మార్పులు కూడా జరుగుతాయి. చనుమొన చుట్టూ ఉండే గుండ్రటి మరకలాంటి భాగం పైకి ఉబుకుతుంది. ఈ ఉబకటం ఎంతదాకా జరుగుతుందంటే ఆ సమయాన చనుమొన దాదాపు అందులో కూరుకుపోయినట్లుగా కూడా ఉండవచ్చు.

రెండోది - రొమ్ములమీదా, ఆ చుట్టుపక్కల ఛాతీ మీదా 'దద్దురులు' లాంటివి ఏర్పడతాయి వీటిని 'సెక్స్‌ఫ్లష్' అంటారు. ఈ సెక్స్ ఫ్లష్ అందరిలోనూ కనిపించదు. ప్రయోగశాలలో పరీక్షించిన స్త్రీలలో 75 శాతం మందికీ పురుషుల

25 శాతం మందికీ ఇలాంటి సెక్స్‌ఫ్లష్ కనిపించింది

సెక్స్ ఫ్లష్ కనిపించిన స్త్రీ పురుషులందరిలోనూ సరిగ్గా భావప్రాప్తికి ముందు క్షణాన ఈ సెక్స్ ఫ్లష్ కనిపించింది స్త్రీలలో కొందరికి ఇంకొంచెం ముందు సమయానే కనిపించవచ్చు.

సెక్స్‌ఫ్లష్ స్త్రీ పురుషులందరిలోనూ కనిపించకుండా కొందరిలో మాత్రమే ఎందుకు కనిపించుతుందనే దానికి కారణం ఇంకా తెలియదు. కొందరికయితే తొడలమీద కూడా కనిపిస్తుందంటారు. ఇది ఒక్క ఛాతీ మీదే కాకుండా నుదురు మీదా తొడల మీద కూడా కనిపించవచ్చు.

రెండుకంటే ఎక్కువ వక్షోజాలు

స్త్రీకి రెండు వక్షోజాలు మాత్రమే ఉంటాయని అనుకుంటాము మనం. కాని ప్రముఖ ఆంత్రపాలజిస్ట్ డెస్మాండ్ మోరిస్ కధనం ప్రకారం ప్రతి రెండు వందల స్త్రీలలో ఒక స్త్రీకి రెండుకు మించిన వక్షోజాలు ఉంటాయట. అయితే ఈ అదనపు వక్షోజాలు పనిచేసేవి కావు. చిన్నచిన్న రొమ్ము మొలకల్లా చనుమొనలంటూ ఏమీ లేకుండా పక్కనెక్కడో పడి ఉంటాయట.

రెండుకు మించి ఎక్కువ వక్షోజాలు కల స్త్రీలు చరిత్ర ప్రసిద్ధులంలో కొందరు లేకపోలేదు. రోమన్ చక్రవర్తి అయిన అలెగ్జాండర్ సెవెరస్ తల్లి 'జూలియా' కి అనేక వక్షోజాలుండేవట. అన్ని వక్షోజాలుండటవల్లే ఆమెను 'జూలియా అమ్మ' అంటూ పిలిచే వాళ్ళట.

పూర్వం రెండుకు మించిన రొమ్ములు కల స్త్రీలను మంత్రగత్తెలుగా భావించేవారు. ఎవరన్నా స్త్రీ మీద మంత్రగత్తేమోనన్న అనుమానం కలిగినప్పుడు మొదట ఆమెకు ఎన్ని రొమ్ములున్నాయోనని పరీక్షించేవాళ్ళు. ఒకోసారి పాపం పెద్ద పుట్టుమచ్చ, పులిపిరికాయ, లేకపోతే పెద్ద యోనిశీర్షం ఉన్న స్త్రీని కూడా పట్టుకుని మంత్రగత్తెగా ముద్రవేసి బతికుండానే ఆమెను దహనం చేసేవారు. ఇదంతా శతాబ్దాల క్రితం క్రిస్టియన్లు రాజ్యమేలే పశ్చిమదేశాలలో మాట!

శౌర్యం కోసం కుడి రొమ్మును కాల్చుకున్న ఆడవాళ్ళు

వక్షోజాలకు సంబంధించి ఇందుకు భిన్నమైన మరో రకపు గాధలూ ఉన్నాయి. ఎంతవరకు నిజమో తెలియదుగాని ఒకప్పుడు 'అమెజాన్' ప్రాంతాన్ని ఆడవాళ్ళు రాజ్యమేలే వాళ్ళట. ఆ రాజ్యం నిండా ఆడవాళ్ళు తప్ప మరో మగ పురుగు ఉండేది కాదు.

ఆడరాజా - అంటే రాణి, ఆడ సైనికులతో కూడుకుని ఉండే వీళ్ళు తరచుగా పక్క రాజ్యాల మీదకు దండెత్తి తమ బాణాలు, ఈటెలతో వాళ్ళను ఓడించి దోచుకునేవాళ్ళు. అయితే బాణాలు వేసేటప్పుడు నారి సారించటానికి పైకి ఉబికి ఉన్న స్త్రీ తాలూకు కుడిరొమ్ము ఎంతో కొంత అడ్డంగా ఉంటుంది. ఈ అసౌకర్యాన్ని అధిగమించటం కోసం రాజ్యంలోని ప్రతి స్త్రీ యుక్తవయస్సు వచ్చేసరికి తన కుడిరొమ్మును కాల్చేసుకునేదట. ఈ కారణంవల్ల యుద్ధ సమయంలో శత్రువులకు పిచ్చి ఒక రొమ్ము మాత్రమే కనిపించేదట.

ఇందులో వాస్తవం ఎంతవరకన్నది మాత్రం నిర్ధారణ కాలేము. బహుశా యుద్ధ సమయంలో వాళ్ళు కుడి రొమ్మును బాగా అణిచి ఉంచి ఎడమ రొమ్మును స్వేచ్ఛగా ఉంచే తీరులో రవికెలను ధరించేవాళ్ళేమో. దానిని చూసి బయటి జనం వాళ్ళకు కుడి రొమ్ములేదని అనుకుని ఈ రకమైన కట్టుకథని కల్పించి ఉండవచ్చు. అసలు అలాంటి స్త్రీ రాజ్యం ఉన్నదనే విషయం కూడా సందేహాస్పదమేనని అంటారు కొందరు. కాని ఒకటి - అమెజాన్ (Amazon)కి సాహితీపరమైన అర్థం 'రొమ్ము లేని' (A-mazos) అని ఉంటుంది.

ఛాతీ భాగాన్ని స్త్రీలకు సంబంధించి సెక్సుప్రేరక భాగంగా భావించటం మాత్రమేకాక 'నేను' అని సూచించటానికి కూడాఉపయోగిస్తాము. ఎవరైనా 'నేను' అని తన గురించి చెప్పుకోబోయేటప్పుడు ఛాతీవేపు చేతిని చూపించటాన్నిగమనించవచ్చు. అనుకున్న ఒక పని జరుగుతుందో జరగదోనని సందేహించి ఆఖరికి ఆ కార్యం సానుకూలమైనప్పుడు మనం 'అమ్మా!' అంటూ, లేక .అను కుంటూ ఛాతీ మీద రెండు చేతులూ వేసుకుని సంతృప్తిగా శ్వాస విడుస్తాము.



పూర్వం గ్రీకు దేశంలో ఎడమచేతిని ఛాతీకి కట్టుకోవటం బానిస చిహ్నంగా ఉండేది.

ఎవరైనా వ్యక్తి చనిపోయి ఉంటె తీవ్రమైన దుఃఖంలో ఉన్నప్పుడు కొందరు గుండెలు బాదుకుంటూ ఏడుస్తారు. కొన్ని దేశాల పురాతన సాహిత్యంలో కొడుకు దూరదేశాలకు వెళ్తునప్పుడు తల్లి తన వక్షోజాల్ని నగ్నపరచి చూపించేదట 'నువ్వు పసివాడుగా ఉన్నప్పుడు ఈ వక్షోజంతోనే నిన్ను పెంచి పోషించాను' అని చెప్పటానికి సూచన అది.

పురుషుల్ని రెచ్చగొట్టే ఆధునిక క్లబ్బు డాన్సుల్లో స్త్రీలు రెండు అరచేతుల్తో రొమ్ముల్ని పైకి లేపి చూపించటమూ, రొమ్ములు గిరగిరా తిరిగేట్టుగా శరీరాన్ని తిప్పటమూ చేస్తుంటారు. ఇవన్నీ నాగరికత వెర్రితలు వేసిన నగరాలలోని మాట!

దుఃఖంలో రొమ్ములు పిసుక్కునే స్త్రీలు

ఒకప్పుడు కొన్ని దేశాలలో స్త్రీలు భర్తగాని, బిడ్డలుగానీ చనిపోయినప్పుడు ఆ దుఃఖంలో రొమ్ములు బాదుకుంటూ కసిదీరా వాటిని పిసుక్కుంటూ ఏడ్చేవాళ్ళట. రొమ్ముల్ని అలా పిసుక్కుంటున్నప్పుడు ఆమె కనక బాలింత అయితే చనుబాలు అంత దూరానికి ధారగా చిమ్మేదట కూడా.





15

వీపు

మన శరీరంలోని అవయువాలలో కష్టాన్ని భరించే అవయువంగా వీపుకు ప్రథమ స్థానం లభిస్తుంది. మన పూర్వీకులు వెనక కాళ్ళ మీద నిటారుగా నిలబడటం నేర్చిన దగ్గరనుంచీ మన వీపు కండరాలు రేయింబవళ్ళూ నిరంతరం శ్రమను ఓర్చుకోవటానికి అలవాటు పడ్డాయి. జీవితంలో వెన్నునొప్పి ఒక్కసారన్నా కలగని మానవుడు ఎవరూ ఉండరంటే అతిశయోక్తి కాదు.

నిజం చెప్పాలంటే మనం శరీరంలో వీపును ఒక భాగంగా గుర్తించటానికి కూడా ఇష్టపడము. వీపు మనకు వెనకవేపున ఉండటంవల్ల. మనకు కనిపించదు కాబట్టి బహుశా మన ఆలోచనలు అటు మళ్ళవేమో!

వీపు భాగంలో మనకు కండరాలూ ఎముకలూ అద్భుతమైన అమరికను కలిగివున్నాయి. మన శరీరానికి ఇవి సపోర్టు కిందా వెన్నెముకకు రక్షణ కవచంగానూ ఉపయోగపడతాయి వెన్నెముకకు రక్షణ కవచం అవసరం కూడా. ఎందుకంటే దీనికి ఏ కొంచెం హాని జరిగినా మనం చక్రాల కుర్చీని ఆశ్రయించక తప్పదు.

వీపును మూడు భాగాలుగా విభజించవచ్చు. ట్రెపీజియం ఆకారంలో ఉండే వీపు పైభాగము, మధ్యవీపు, కింది వీపు.

వెన్ను నొప్పి అనేది ఎక్కువ సందర్భాలలో వీపు కండరాలకు శ్రమ కలగటం మూలంగా జరుగుతుంది. వైద్య సంబంధమైన సమస్యలను వదిలివేస్తే - సామాన్యంగా మనకు వెన్ను నొప్పి కలగటానికి ముఖ్య కారణం సరయిన వ్యాయామం చేయకపోవటం వల్లనే!

వెన్ను కండరాలకు సరయిన వ్యాయామం లభించకపోతే అవి బలహీన పడతాయి. బలహీనపడటం వల్ల అవి మాటిమాటికి నొప్పిని చెందుతూ మనిషిని వేధిస్తాయి. సరయిన పద్ధతిలో కూర్చోకపోవటం వలన

ఎక్కువగా ఇలా జరుగుతుంది.

మెత్తటి సోఫాలు, కుర్చీలు తల్లి వొడిని గుర్తుకు తెస్తాయి

సరయిన పద్ధతిలో కూర్చోకపోవటమనేది ఆధునిక కాలంలో గంటల తరబడీ టేబుల్ ముందు కూర్చొని పనిచేసే ఉద్యోగులకు అన్వయిస్తుంది. ఈ రోజుల్లో మెత్తటి కుషన్లతో కూడుకున్న కుర్చీలు, సోఫాలు సంపన్నుల ఇళ్ళలో వాడుకలో ఉంటున్నాయి.

గంటల తరబడీ పీటి మీద అడ్డదిడ్డంగా పడిపోయి కబుర్లు చెప్పుకోవటం, పుస్తకం చదువుకోవటం లేకపోతే టీవీని చూడటం లాంటి కాలక్షేపపు అలవాట్ల మూలంగా కూడా వీపుకు సరయిన భంగిమ లేక, వ్యాయామం దొరకక, వీళ్ళు వీపు నొప్పికి గురవుతుంటారు. **ఇలా మెత్తటి సోఫాలు, కుర్చీలలోకి వొదిగి పోవాలనుకోవటం బాల్యంలో తల్లి వొడిలోని స్థితిని మళ్ళీ పొందాలని కోరుకోవటానికి చిహ్నంగా భావించవచ్చు.**

మెత్తటి సోఫాలూ కుర్చీలూ మనిషికి మానసికంగా భద్రతా భావాన్నీ, ప్రశాంతతనీ అందించినా శారీరకంగా మాత్రం వీపు కండరాలకి ఇబ్బందినీ, వెన్నెముకకు అపకారాన్నీ కలగజేస్తాయనటంలో సందేహంలేదు.

ముఖ్యంగా అడ్డదిడ్డంగా కూర్చోవటం, గుండ్రంగా ముడుచుకోవటం, ఏటవాలుగా వెనక్కి వాలటం లాంటి భంగిమలలో వీపుకీ వెన్నెముకకీ అధిక బరువును కలిగించటం అవుతుంది.

వెన్నునొప్పి

గర్భిణీ స్త్రీలకు వెన్నునొప్పి కలిగినప్పుడు అందుకు కారణం తాము మోస్తున్న శిశువు తాలూకు బరువుగా భావిస్తారు. కాని గర్భిణీ స్త్రీల కంటే అధిక మొత్తంలో భారీ బొజ్జకలిగి ఉంటున్న పురుషులు మాత్రం తమ వెన్ను నొప్పులకు కారణం తమ భారీ బొజ్జ అని భావించకపోవటం విచిత్రం!

ముందుకు వంగి పెద్ద పెద్ద బరువుల్ని పైకి ఎత్తటం కూడా వీపును బలహీనపరచటం కిందికే వస్తుంది. ఇది అనాది మానవ దశ నుంచీ కొనసాగుతూనే ఉంది. వేటాడి ఆహారాన్ని సంపాదించుకునే దశలో అనాది మానవుడు తను చంపిన జంతువులను బుజంమీద వేసుకుని తీసుకువెళ్ళటానికి దానిని కిందనుంచి పైకి లేపాల్సి వచ్చేది. అయితే అతనికది నిత్య దినచర్యగా (లేక ప్రాక్టీసుగా) ఉండేది కాబట్టి అపకారమూ జరిగేది కాదు. కాని సదా డెస్కు ముందు కూర్చుని పని చేసుకునే నేటి ఆధునిక మానవుడు మాత్రం అలా బరువునెత్తాలనుకోవటం కోరి వీపుకు వెన్నునొప్పి కొని తెచ్చుకోవటమే అవుతుంది.

వెన్నునొప్పికి మనోవ్యధ కూడా ఒక కారణం

మానసికంగా టెన్షన్‌లో ఉండటం కూడా వీపుకు అపకారాన్ని కలగజేస్తుంది. మనిషి ఏ రకమైన ఆందోళన, వ్యధలలో ఉన్నప్పుడు అది అతని శరీరాన్ని టెన్షన్‌కి



గురిచేస్తుంది. తద్వారా అతని వీపు కండరాలు చానాళ్ళపాటు నొప్పికి గురవుతాయి. మూలకారణమయిన మానసిక వ్యధితోపాటు ఈ వెన్నునొప్పి కూడా తోడయి త్వరలోనే అతను డాక్టర్ని సంప్రదించాల్సిన అవసరం కలుగుతుంది.

సెక్సు నైరాశ్యవుూ వీపు నొప్పిని కలిగిస్తుంది!

సెక్సు కార్యానికి సంబంధించిన నైరాశ్యంలో ఉన్నప్పుడు కూడా వెన్ను నొప్పి కలుగుతుంటుందని భావించబడుతోంది. ఈ కారణానికి చెందిన వీపు నొప్పులకు సెక్సు కార్యంలో తృప్తిదీరా పాల్గొనటమే మందు!

వీపుకు సంబంధించి నొప్పి బాధలను వదిలేసి ఇక ఆనందం విషయానికి వస్తే -

జపానులో సెక్స్ అప్పీలుగా వీపు

వీపు భాగపు నగ్న ప్రదర్శన సెక్సు ఉద్రేకాన్ని కలిగిస్తుందని కొన్ని కొన్ని చోట్ల కొందరు భావిస్తుంటారు. ముఖ్యంగా జపాను దేశంలో ఇది ఎక్కువ. అక్కడ వీపును సెక్స్ అప్పీలు కింద భావిస్తారు. అక్కడ ఆడవాళ్ళు ధరించే 'కిమినో' వెనక మెడ నుంచి కింది వైపుకు ఒక కోణంలో వీపు కనిపించేట్లు కుట్టబడి ఉంటుంది. వీపు ఏమేర కనిపించేట్లు కిమినో ఉంటుందనేది ఆయా స్త్రీల స్టేటస్‌ని బట్టి ఉంటుంది.

ఆ స్త్రీ కనక వివాహితురాలైతే ఆమె వెన్ను కాలవ కనిపించీ కనిపించనట్లు కిమినో ఉంటుంది. అలాకాక ఆమె పురుషుల్ని అలరింపజేయటానికి ఉద్దేశించబడే ఏగెయిషా స్త్రీనో అయితే ఆమె వంగినప్పుడు ఎదుటి పురుషుడికి ఆమె మెడ నుంచి వీపు కింది భాగం దాకా కనిపించేట్లు ఉంటుంది.

ఇక పశ్చిమ దేశాలలో స్త్రీల దుస్తుల డిజైన్లను పరిశీలించినప్పుడు మెడ ముందు భాగం పైదాకా అచ్ఛాదన ఉండి వెనక వీపు ఎక్కువ కనిపించేట్లుగా కటింగ్ ఉంటుంది. కొన్ని కొన్ని సందర్భాలలో ఈ కటింగ్ దాదాపు కింద పిరుదులు రెండూ కలుకునే వంపు దాకా కూడా ఉంటుంది. పూర్వపు 'విక్టిమ్ -10' లాంటి సినిమాలలో దీన్ని మనం గమనించవచ్చు.

వీపు భాగం కనిపించే జాకెట్లు

[illegible] ఆడవాళ్ళ ఫ్యాషన్లలో కూడా ఇంతకు పూర్వం జాకెట్లకు లోనెక్తో [illegible] వీపు కనిపించేట్లు బాగా కిందికి కటింగ్ ఉండేది. అయితే తర్వాత లో[illegible] [illegible] వెనక వీపు వద్ద కూడా దాదాపు మెడను అంటిపెట్టుకునేట్లు పైకి పూ[illegible] [illegible].

ఈ జాకెట్ల మూలంగా వీపు ఏ మాత్రం కనిపించకపోయినా జాకెట్ బా[illegible] [illegible] ఉండటంవల్ల వీపు పైభాగం తాలూకు షేపు స్పష్టతను సంతరించుకుని వెన[illegible] [illegible] పిచ్చెత్తేట్లు చేస్తుంది. యవ్వనంతో జవజవ లాడుతున్న కండరాలు [illegible] ఈ తరహా జాకెట్లు మంచి సెక్సప్పీలును కలిగిస్తాయి.



అయితే యవ్వనం జారుతున్న ప్రౌఢ స్త్రీలకు ఈ తరహా జాకెట్లు కొంత అసౌకర్యంగానే కనిపించాయి. ఈ స్త్రీలకు మెడ వద్ద కండరాలు జారిపోయి అంతకు మునుపుండే చదును, చావ పోయి గుండ్రదనానికి రూపుదిద్దుకుంటాయి. మెడ వెనక పైదాకా ఉండే జాకెట్లు ఇలాంటి స్త్రీలకు గూళ్ళు జారిపోయినట్లుగా గూని వచ్చినట్లుగా కనిపింపజేస్తాయి.

అందుకని ప్రౌఢ స్త్రీలు తమ జాకెట్లను వదులుగా ఉంచి వెనక వీపు పైభాగం అర్థచంద్రాకారంలో కనిపించేట్లు కుట్టించుకుని తమ జారిపోయే అందాలు కాపాడుకోవటానికి తాప్రతయ పడుతుంటారు. అయితే ఈ రోజుల్లో మళ్ళీ వీపు భాగం కనిపింపజేసే జాకెట్లు వాడకంలోకి వస్తున్నాయి. ఇదంతా ఫ్యాషన్ల పరిభ్రమణాన్ని సూచిస్తుంటుంది.

వీపుకు సంబంధించిన విశ్వాసాలు

వీపుకు సంబంధించిన నమ్మకాలు ఒకో సమాజంలో ఒకో కాలంలో ఒకో రకంగా ఉంటూ వస్తున్నాయి

పశ్చిమ దేశాలలో పూర్వం మెదడును స్వర్గంగానూ, వెన్నెముకను ఆ స్వర్గం దాకా పాకిన కాస్మిక్ వృక్షంగానూ భావించేవాళ్ళు

మెసడోనియా ప్రజలు మనిషి చచ్చిపోయాక దేహం కుళ్ళి వెన్నెముక మాత్రం పాముకింద మారుతుందని నమ్ముతారు. మానవ వెన్నెముకను కొందరు రోడ్డు కిందా, నిచ్చెన కిందా అభివర్ణిస్తారు.

మధ్యయుగాలలో పశ్చిమ దేశీయులు మనిషికి ఎంత పెద్ద వెన్నెముక ఉంటే అంత అదృష్టమని నమ్మేవాళ్ళు. ఎవరికన్నా గూని ఉంటే కొందరు ఆ గూనిని అంటుకునేవాళ్ళు. అలా అంటుకున్నందువల్ల తమకు అదృష్టం వరిస్తుందని భావించేవారు. గూని కలిగి ఉండటం వాళ్ళ దృష్టిలో అదృష్టం!

మూడ్స్‌కి అనుగుణంగా మనం వీపును నిటారుగా ఉంచుతాము, ముందుకు వంచుతాము, గూనిగా పెడతాము, వెనక్కు మెలితిప్పి విరుస్తాము. బాగా వ్యాయామం చేసి కండరాల మీద అదుపు సాధించే బాడీ బిల్డర్స్ తమ వీపు కండరాల్ని అలల్లా కదిపి మనల్ని జలదరింపజేస్తారు కూడా. ..

వెన్ను వంచటం

ఒక వయస్సు వచ్చేసరికి కొందరు మనుష్యులకు నడుము శాశ్వతంగా ముందుకు వంగిపోతుంది. అలా కాకుండా ఒక వ్యక్తిముందు కావాలని నడుం వంచి నిలబడటం లొంగుబాటుతనాన్నీ తక్కువదనాన్నీ ప్రదర్శించినట్లవుతుంది. పూర్వం రాజులు, చక్రవర్తుల కాలంలో ఈ ఆచారం మెండుగా ఉండేది.

రాజుల ముందు అభివాదం చేయటానికి ముందుకు వంగుతారు. మోకాళ్ళ మీద కూర్చొని తలతోపాటు నడుమును కూడా వంచుతారు. ఇది ఎక్కువగా జపాను

ఆచారం. ఇలా శరీరాన్ని ముందుకు వంచటం ఆ చేసే వ్యక్తి తాలూకు తక్కువ స్టేటస్‌ని సూచిస్తుంది.

వెన్ను చూపటం

యుద్ధ రంగంలో శత్రువులకు వెన్ను చూపటమనేది ఓటమిని అంగీకరించి పారిపోవటాన్ని సూచిస్తుంది. అయితే రాజసభలలోనూ రాజాంతఃపురాలలోనూ ఈ వెన్ను చూపటానికి మరో అర్థం కనిపిస్తుంది. అది ఆ రాజును లేకపోతే ఆ గొప్ప వ్యక్తిని అవమానించినట్లవుతుంది. అందుకే సినిమాలలో రాజుల ముందు పరిచారకులూ భటులూ వార్తను చెప్పేసినాక వెనక్కు నడుచుకుంటూ వెళ్ళినట్లు చూపిస్తారు. అతి లొంగుబాటు తనానికి సూచన ఇది. ఇదంతా పూర్వపు రోజులమాట! ఈ రోజుల్లో ఇది అంతగా పాటించబడటంలేదు.

ఈ రోజుల్లో అయినా గాని ఒక వ్యక్తికి పరిచయం గావించబడ్డప్పుడు మనం ఆ వెంటనే అతని వేపుకు వీపు తిప్పి మరో వేపుకు తిరిగి నిలబడ్డామంటే అతణ్ణి అవమానించటం కిందికి వస్తుంది.

వీపును నిటారుగా ఉంచటం

వీపును నిటారుగా ఉంచటమనేది మనం ఏదో తీవ్రమైన పోట్లాట తాలూకు యాక్షన్‌లోకి సిద్ధం కాబోవటాన్ని సూచిస్తుంది. అందుకే మిలటరీ వాళ్ళకు పెరేడ్‌లో వెన్నును నిటారుగా ఉంచి అటెన్షన్‌లో నిలబడటాన్ని ప్రాక్టీస్ చేయిస్తారు. ఈ కారణంవల్ల రిలాక్సింగ్‌గా ఉన్నప్పుడు కూడా వాళ్ళ వెన్ను మామూలు వాళ్ళకంటే భిన్నంగా ఎంతో కొంత నిటారుగా ఉండటం కనిపిస్తుంది. **వెన్నును నిటారుగా ఉంచటం అప్రమత్తతకి సూచన.**


వెన్నును నిటారుగా ఉంచటం మూలంగా మామూలు సమయంలో కంటే ఆ సమయాన అతను ఇంకాస్త ఎత్తుగా కనిపించి అవతలివాళ్ళ మీద చూపబోయే డామినేషన్‌కి గుర్తుగా కనిపిస్తాడు.

నిరాశలో ఉన్నప్పుడు మనం గూళ్ళు జార్చి వెన్ను వంచి నిలబడతాము. కోల్పోయిన డామినేషన్‌కి సూచన ఇది.

స్త్రీల వీపు పురుషుల వీపు కంటే భిన్నం

పురుషుల వీపుకంటే స్త్రీల వీపు భిన్నంగా కనిపిస్తుంది. స్త్రీ వీపు కింది భాగాన విశాలంగా ఉంటే పురుషుని వీపు పై భాగాన విశాలంగా ఉంటుంది. స్త్రీలకు పిరుదుల వంపులు విశాలంగా ఉంటాయి కాబట్టి కిందికి వచ్చేసరికి నడుము తర్వాత వీపు కూడా అందుకనుగుణంగా విశాలతను సంతరించుకుంటుంది





నడుం వెనక చేతులు పెట్టుకోవటం

కొందరు నడుం వెనక చేతులు కట్టుకుని నిదానంగా నడుస్తారు. ఇలా నడుస్తున్నప్పుడు నడుము వెనక ఒక అరచేయి రెండో చేతి మణికట్టును పట్టుకొని ఉంటుంది. ఇది ఆ వ్యక్తి తాలూకు దర్పాన్ని సూచిస్తుంది. ముఖ్యంగా రాచరికపు కుటుంబాల వాళ్ళూ, అతి పైస్థానంలో ఉండే రాజకీయ నాయకులూ ఈ భంగిమను ఎక్కువగా పాటిస్తుంటారు.

ఛాతీకి చేతులు కట్టుకోవటానికి ఇది పూర్తి వ్యతిరేక భంగిమ. **వీపు వెనక చేతులు కట్టుకోవటంలో ఆ వ్యక్తి తాలూకు ఆత్మ విశ్వాసమూ తనకు ఏమాత్రం రక్షణా అవసరం లేదనే అతిశయమూ ప్రస్ఫుటమవుతాయి.**

హెడ్‌మాస్టర్లు తమ స్కూలు ఆవరణలో పచార్లు చేసేటప్పుడు సామాన్యంగా ఈ భంగిమను పాటిస్తుంటారు. ఆ ఆవరణ తన అధికారానికి సంబంధించినది అనే భావన ఆ భంగిమ ద్వారా వ్యక్తమవుతుంటుంది.

మిలటరీ సైనికులు 'స్టాండ్ ఎట్ ఈజ్' అనే భంగిమలో కూడా ఇలా చేతులు వెనక కట్టుకోవటం ఉంటుంది. కాని ఇందులో అధికారత ఉండదు (ప్రాక్టీసుకోసం అలవాటు చేయబడ్డ భంగిమ తప్ప).

పిల్లలు అబద్ధం చెప్పేటప్పుడు దానిని దాచుకోవటానికా అన్నట్లు ఒకోసారి వీపు వెనక చేతులు పెట్టుకుంటారు. వీపు దురద పుట్టినప్పుడు కూడా మనం గోక్కోవటానికి వెనక్కు చేతిని పోనిస్తాము.

వెన్ను తట్టటం

స్నేహితుని వీపు మీద చేయి వేయటం లేక అక్కడ చిన్నగా చరవటం స్నేహపూర్వకతనీ, అభినందించటాన్నీ సూచిస్తుంది. కొందరు నవ్వు వచ్చినప్పుడు కూడా గభాల్న అవతలివాళ్ళ వీపును చరుస్తుంటారు


వీపు వెనక చేయి వేయటమనేది కావలించుకోవటానికి చిహ్నాపు చర్యగా చెప్పుకోవచ్చు. చిన్నప్పుడు మనకు బాగా సంతోషం వేసినప్పుడు, లేక ప్రేమ పొర్లినప్పుడు తల్లిని వాటేసుకుని ఆమె వీపు వెనక చేతుల్ని వేస్తాము. అలాగే ఆమె మన చుట్టూ చేతులు వేసినప్పుడు ప్రేమనీ భద్రతా భావాన్నీ ఫీలవుతాము.

ఇదే విధంగా పెద్దయ్యాక కూడా మనం ఏదన్నా మెచ్చుకోదగ్గ ఆనందంలో ఉన్నప్పుడు, చానాళ్ళ తర్వాత కలుసుకున్నప్పుడు స్నేహితుణ్ణి కావలించుకుని అతడివీపు వెనక ఆప్యాయంగా చేతుల్ని బిగిస్తాము.

మనకంటే చిన్నవాళ్ళు, తక్కువ వాళ్ళ వీపు మీద చిన్నగా తట్టటం వాళ్ళను ప్రోత్సాహపరచటాన్నీ, వాళ్ళకు స్ఫూర్తినివ్వటాన్నీ సూచిస్తుంది.

ఒకోసారి స్నేహితుడి వీపు వెనకగా నడుం మీద చేయివేసి అతనితోపాటు నడవటం కనిపిస్తుంటుంది. అది ఆ స్నేహితుడి పట్ల ఉండే అతి చనువునీ అప్యాయతనీ సూచిస్తుంది. ఈ భంగిమలో ఎక్కువగా ప్రేయసీ ప్రియులు నడుస్తుంటారు.





16

పొట్ట

ఛాతీ కింద నుంచి తొడల పైభాగం దాకా ఉండే శరీర భాగాన్ని పొట్ట లేక కడుపు కింద తీసుకోవచ్చు. ఇందులోకి పొత్తి కడుపు కూడా వస్తుంది. లైంగికావయం వాలు మాత్రం మినహాయింపు.

పొట్టలో చిన్నపేగులు, పెద్దపేగులు వగైరాలు ఉండటమేకాక స్త్రీలకు గర్భాశయం కూడా ఉంటుంది.

స్త్రీ బొడ్డు పురుషుని బొడ్డు కంటే లోతు

పొట్టకు సంబంధించి స్త్రీ పురుషుల మధ్య ఒక తేడా వుంది. అదేమిటంటే శరీరపు నిష్పత్తితో తీసుకుంటే ఆడవాళ్ళ పొట్ట మగవాళ్ళ పొట్టకంటే పొడవుగా ఉంటుంది. అంతేకాదు, పొట్ట యొక్క దిగువ భాగం అంటే పొత్తి కడుపు భాగం మగవాళ్ళ కంటే ఆడవాళ్ళకు గుండ్రంగా ఉంటుంది.

జననేంద్రియాల నుంచి పైకి కొల్చినప్పుడు ఆడవాళ్ళ బొడ్డు మగవాళ్ల బొడ్డుకంటే పైకి ఉంటుంది. అంటే జననేంద్రియాల నుంచి బొడ్డు వరకూ ఉన్న భాగం పురుషులకంటే నిష్పత్తిలో స్త్రీలకు పొడవుగా ఉంటుందన్నమాట. మరొక తేడా ఏమిటంటే స్త్రీ బొడ్డు పురుషుని బొడ్డుకంటే లోతుగా కూడా ఉండటం....

ఒకప్పుడు పెద్ద పొట్ట ధనికత్వానికి చిహ్నం

పూర్వపు రోజుల్లో మగవారికి పెద్ద పొట్ట ఉండటం ధనికత్వానికీ హుందాతనానికీ చిహ్నంగా ఉండేది. విశాలమైన పొట్టల్ని ధనికులు అప్పట్లో సగర్వంగా ప్రదర్శించుకునేవారు. పూర్తిగా పురుషుడి మీద ఆధారపడటం, సాంఘికపరమైన రకరకాల కట్టుబాట్లు కారణంగా అప్పట్లో స్త్రీలు ధనిక పురుషుల పట్ల - ధనికత్వానికి చిహ్నమైన పెద్ద పొట్టగల పురుషుల పట్ల


- వ్యామోహాన్ని పెంచుకునే వాళ్ళు. ఈ కారణంవల్ల అప్పట్లో పురుషులకు పెద్ద పొట్ట గర్వకారణంగా ఉండేది.

కాని నేడలా కాదు. చాలా సందర్భాలలో స్త్రీ తన కాళ్ళమీద తాను నిలబడగలగుతోంది కాబట్టి ఆమెకు పురుషుడి మీద ఆధారపడాల్సిన అవసరంలేదు. ఇప్పుడామె ధనిక పురుషునికంటే యవ్వనంతో చురుకుదనాన్ని ప్రదర్శించగల పురుషుని పట్ల వ్యామోహాన్ని పెంచుకుంటోంది. యవ్వనమూ, చురుకుదనమూ పొట్ట ఎత్తుగా ఉండటంలో కంటే చదునుగా ఉండటంలో ప్రతిఫలిస్తాయి. కాబట్టి ఇప్పుడామె చదునైన పొట్టగల పురుషుల పట్ల మక్కువ చూపుతోంది.

జపాను కుస్తీవీరుల అతి భారీ పొట్ట

జపానుకు చెందిన సుమో కుస్తీ వీరులు నేటికి కూడా పొట్టను విశాలంగా పెంచటం పట్ల ఆసక్తిని చూపుతున్నారు. ఇందుకు కారణం కుస్తీ రింగులో వాళ్ళు ప్రత్యర్థుల్ని అవతలికి నెట్టేయటానికీ ప్రత్యర్థికి తమ శరీరపు చుట్టుకొలత అందకుండా ఉండటం కోసమూ పెద్ద పొట్ట అవసరం కావటం! ఆ కుస్తీలు లాంటివి!!

పొట్టను గరిష్ఠస్థాయిలో పెంచటం కోసం సుమో వీరులు రోజూ 'చాంక్-నబే' అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకుంటారు. చేప, మాంసము, కోడికూర, గుడ్లు, పంచదార, సోయా చిక్కుడు లాంటి కూరగాయల కలగలుపుతో కూడుకున్న 'చాంకో-నబె'తోపాటు వాళ్ళు పన్నెండు పెద్ద పళ్ళాలనిండా వరి అన్నము, ఆరు పింట్ల బీరూ కూడా తాగుతారు.



పొట్ట పెరగటాన్ని ఆధునిక స్త్రీ పురుషులు ఎంతగా.అయిష్టపడ్డా మధ్య వయస్సు వచ్చేసరికి ప్రతి మనిషికీ అది పెరగటం తప్పనిసరి అవుతుంది. అతిగా తినటం ప్రారంబించి వ్యాయామంచేసే అలవాటు లేకపోతే ఆ మనిషికి పొట్ట ఇంకాస్త ముందే - అంటే యవ్వనంలోనే వచ్చే అవకాశమూ వుంది.


మగవాళ్ళకు పొట్టవస్తే కుండలా ఎత్తుగా ఉంటుంది. కాని ఆడవాళ్ళకు అట్లా కాదు. వాళ్ళకు పొట్ట మీద కొవ్వు పెరిగినా కూడా

పక్కలకు నడుంవేపుకు వ్యాపించి ఎత్తుగా కాకుండా విశాలంగా పరుచుకుని ఉంటుంది.

నేటికాలపు అమ్మాయిలకు నిలువు బొడ్డు

పొట్ట పల్చగా ఉండటం ఆధునికపు ఫ్యాషన్ అయ్యేసరికి పొట్టతోపాటు పొట్ట మధ్యలో ఉండే బొడ్డు కూడా తన షేపును మార్చుకుంది. పూర్వం పొట్ట లావుగా ఉన్న రోజుల్లో బొడ్డు గుండ్రగా ఉంటే, శరీరం సన్నదనాన్ని సంతరించుకున్న ప్రస్తుతపు కాలంలో అది నిలువుగా తయారైంది.

దీనిని నిర్ధారించుకోవటానికి ఒక సర్వేని నిర్వహించగా కాస్త పుష్టికరమైన సుందరాంగులు కల పూర్వకాలపు పెయింటింగుల్లో 92 శాతం బొమ్మలకు గుండ్రటి బొడ్డు ఉంటే ఆధునిక కాలపు మోడల్ ఫోటోగ్రాఫుల్లో 54 శాతం అమ్మాయిలకు మాత్రమే గుండ్రటి బొడ్డు ఉన్నట్లు విదితమైంది. మిగతా 46 శాతం మోడల్ అమ్మాయిలకూ బొడ్డు గుండ్రంగా కాక నిలువుగా పొడుగ్గా కనిపించింది.


navel rings.

అంటే పూర్వపు సుందరాంగులకంటే నేటి సుందరాంగులకు నిలువు పాటి బొడ్డు దాదాపు ఆరు రెట్ల మందికి ఉందన్నమాట!

ఆధునిక సుందరాంగనలు బరువును తగ్గించుకోవటం కంటే నిలువుపాటి బొడ్డు కలిగి ఉండటానికి ఆసక్తిని ప్రదర్శిస్తున్నారన్న ఒక అభిప్రాయం కూడా ఉంది. సన్నటి వనిత తన పొట్టను ముందుకు ఉబికించటం ద్వారా నిలువుపాటి బొడ్డును గుండ్రంగా కూడా కనిపింపజేయవచ్చు. కాని ఆమె అలా చేయటం లేదు. కాన్షస్‌గా గానీ అన్‌కాన్షస్‌గానీ ఆమె తన బొడ్డు నిలువుగా ఉన్నట్లు చూపటానికే ఎక్కువ మక్కువ పడుతోంది.

నిలువుపాటి బొడ్డు పట్ల మక్కువకు కారణం

ఆధునిక వనిత తన బొడ్డును నిలువుగా కనిపించజేయాలనే తాపత్రయం కలిగి ఉండానికి ఒక కారణం లేకపోలేదు. బొడ్డు గుండ్రంగా ఉంటే అది శరీరంలోని ఒక రంధ్రం లాంటి భాగంగానే కనిపిస్తుంటుంది. కాని నిలువుగా ఉంటే.....

నిలువుగా ఉంటే అది ఆ కింద భాగాన ఉండే ఆమె జననేంద్రియ ద్వారపు షేపు పోలికను కలిగి ఉంటుంది. అసభ్యత కారణంగా ఆమె తన జననేంద్రియాన్ని ఎటూ ప్రదర్శించలేదు కాబట్టి జననేంద్రియాన్ని పోలి ఉండే నిలువుపాటి బొడ్డును ప్రదర్శించటం ద్వారా ఆమె పురుషుడి చూపుల్నీ మనస్సునీ తనవేపుకు కట్టేసుకోగలదు.

ముఖ్యంగా పురుషుల్ని ఆకర్షించటంకోసం ప్రకటనలలోని తన ఫోటోల

ద్వారా ప్రయత్నించే మోడల్ లలనలు ఇలా నిలువు బొడ్డును ప్రదర్శించటానికి ఎక్కువ చాలా శ్రమ పడుతుంటారు. వాళ్ళు ఎంత ఎక్కువగా పురుషుల్ని ఆకర్షించగలిగితే వాళ్ళకంత డిమాండు కదా....

పూర్వపు ఫోటోగ్రాఫర్లు బొడ్డు చుట్టూ ఉండే పొట్ట ప్రదేశాన్ని వీలైనంత పొడుగ్గా కనిపింపజేయటానికి నానారకాల టచప్‌లు చేసేవారు. అలా చేయటం ద్వారా వాళ్ళు బొడ్డును శరీరంలోని మరేదో భాగానికి సూచనగా తెలియజేసేవారు. ఆ మరో భాగమేమిటున్నది వాళ్ళు మనకు సూటిగా చెప్పరు, మన అంతశ్చేతనకు అందేట్లు చేస్తారు తప్ప....

బొడ్డును ప్రదర్శించటంపట్ల ఆంక్షలూ, అక్షేపణలూ

పూర్వం హాలీవుడ్ సెన్సార్‌షిప్‌లలో స్త్రీల బొడ్డు ప్రదర్శన పట్ల నానా రకాల ఆంక్షలుండేవి. డాన్సుచేసే యువతి బొడ్డును ప్రదర్శిస్తే వాళ్ళు షాక్ తిన్నంత పనయ్యేవారు. పాత 'అరేబియన్ నైట్స్' సినిమాకు 'డాన్సు సన్నివేశాలలో డాన్సుచేసే అమ్మాయిలు బొడ్డును ప్రదర్శించే భాగాల్ని కట్‌చేస్తే ఈ సినిమాను పెద్దలకు మాత్రం చూపవచ్చు' అని సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది.

ఆ తర్వాత తర్వాత హాలీవుడ్ సినిమాలలో బొడ్డును చూపించాల్సిన అవసరం కనుక ఉంటే బొడ్డు భాగాన వజ్రంలాంటి ఆభరణమో లేక పల్చటి గుడ్డపీలిక లాంటి దాన్ని ఉంచినా చూపవచ్చునని మార్చారు. సెన్సార్ వాళ్ళకు అంత అభ్యంతరం కలిగించిన విషయం ఏమిటంటే డాన్సు సమయంలో ఆ నర్తకీమణులు తమ బొడ్డును కదిలించటం, తెరుచుకున్నట్లు చేయటం ద్వారా రకరకాల జననేంద్రియపు భంగిమల్ని ప్రదర్శించి ప్రేక్షకుల్ని వెర్రెత్తింపజేసేవాళ్ళు. దీనిని పసిగట్టే సెన్సారువాళ్ళు పైఆంక్షల్ని విధించారు.

కాల క్రమంలో పశ్చిమ దేశాల వాళ్ళు బొడ్డుపట్ల ఆంక్షల్ని తొలగించారు గాని ఆశ్చర్యానికి అసలు బెల్లీ డాన్సు పుట్టుకకు మూలప్రాంతమయిన మధ్య ఆసియాలో మాత్రం కొత్తగా ఆంక్షలు మొదలయ్యాయి. ఇందుకు కారణం మధ్య ఆసియాలో వేలం వెర్రిగా తలెత్తిన మత తత్వం!

అంతకు పూర్వం అరబ్బు రాజ్యాలలో బెల్లీ డాన్సులు వాళ్ళ 'సంప్రదాయిక జానపద నృత్యాలు'గా చెలామణీ అయ్యేవి. కాని తర్వాత తర్వాత అరబ్బులలో మతపిచ్చి పెరిగాక క్లబ్బులలో బెల్లీ డాన్సుచేసే ఆడవాళ్ళు తమ బొడ్డు మీద విధిగా ఏదైనా వస్త్రంలాంటి ఆచ్ఛాదనాన్ని కలిగి ఉండాలని నిర్దేశించారు. సంప్రదాయాన్ని కోరుకుంటున్న సనాతనులు తమ సంప్రదాయిక నృత్యానికి ఆ రకంగా కొంత మినహాయింపే చెప్పాల్సి వుంటుంది.

ఈ ఆంక్షలను బట్టి స్త్రీ బొడ్డు బలమైన సెక్సు సిగ్నల్స్‌ని అందిస్తోందనే కదా! ఒక్కటి 'ది జాయ్ ఆఫ్ సెక్స్' అన్న శృంగార శాస్త్ర గ్రంధంలో గ్రంధకర్త మహానుభావుడు స్త్రీ శరీరంలో మధుర స్వరాల్ని పలికించటం కోసం ఆమె బొడ్డు

వద్ద చేయాల్సిన రకరకాల శృంగార క్రియల గురించి వర్ణించాడు. ఆసక్తి కలవాళ్ళు చదవవచ్చు....


ఆదాముకి బొడ్డు ఉన్నట్లా లేనట్లా?

శృంగార గ్రంథాల నుంచి ఇవతలికి వచ్చి మత గ్రంథాల జోలికి వెళ్తే అక్కడ మనకు బొడ్డుకు సంబంధించి కొన్ని విచిత్రమైన చర్చలు కనిపిస్తాయి.

అసలు ఆదిలో పురుషునికి బొడ్డు ఉందా లేదా?

ఆదాము స్త్రీ ద్వారా జన్మించలేదు. అతడిని భగవంతుడే నేరుగా సృజించాడు కాబట్టి తల్లి దేహంతో అనుబంధాన్ని ఏర్పరచే బొడ్డు తాడు అవసరం అతనికి ఉండదు అంటే అతనికి (ఆదాముకి) బొడ్డు లేనట్లేనా?

ఒకవేళ అతనికి నేటి పురుషుడిలా ప్రారంభంలోనే బొడ్డు ఉన్నదనుకుంటే అతడు భగవంతుడి ప్రతిరూపంగా జన్మించాడు కాబట్టి భగవంతుడికి కూడా బొడ్డు ఉండే ఉండాలి. ఇది చాలా విచిత్రమైన సమస్య



ఆదాముకి బొడ్డు ఉన్నదనుకుంటే భగవంతుడికీ బొడ్డు ఉండే ఉంటుంది. ఆదాముకి బొడ్డు లేదనుకుంటే భగవంతుడికీ ఉండదు.

ఇంతకీ భగవంతుడికి బొడ్డు ఉన్నట్లా లేనట్లా??

సైతాను ఊస్తే ఆది పురుషుడికి బొడ్డు!

అయితే టర్కీయుల మత గ్రంథాలలో ఈ సమస్యకు పరిష్కారం

చూపించబడింది. భగవంతుడు ప్రధమ పురుషుడిని సృష్టించినప్పుడు సైతానుకు చాలా కోపం వచ్చిందట. ఆ కోపంలో సైతాను ఆది పురుషుడి మీద ఉమిస్తే ఆ ఉమ్మి వెళ్ళి ఆది పురుషుడి పొట్ట మీద పడింది.

భగవంతుడు ఆదుర్దాతో తన చేతి వేలుతో ఆది పురుషుడి పొట్ట మీది ఆ మరకను తొలగించే సందర్భంలో అక్కడొక చిన్న బెజ్జం లాంటిది పడిందట. ఆ బెజ్జమే పురుషుడి బొడ్డు!

బెల్లీ డాన్సు ఎలా పుట్టింది?

బెల్లీ డాన్సులో నర్తకి తన కటి భాగాల్ని ఊపుతూ మెలితిప్పుతూ పొట్ట భాగాన్ని వివిధ విన్యాసాలకు గురిచేస్తుంది. ఈ డాన్సు సందర్భంలో నర్తకి మూడు రకాలుగా తన బొడ్డు భాగాన్ని కదిలిస్తుంది.

ఒకటి ముందు భాగానికి నడుమును జర్క్ ఇవ్వటం.


రెండోది నడుం భాగాన్ని గుండ్రంగా మెలి తిప్పటం.

మూడోది పొట్ట వద్ద కండరాల్ని అద్భుతమైన రీతిలో అలలు అలలుగా కదిలించటం.

ఈ మూడో విన్యాసం చాలా కష్టమైనది. పొట్ట కండరాల మీద ఎంతో అదుపు ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. నేర్పరులైన అతి కొద్ది మంది స్త్రీలు మాత్రమే ఈ విన్యాసాల్ని చేయగలుగుతారు. ఈ మూడు విన్యాసాలూ కూడా సెక్సు పరమైన కదలికలకు సంబంధించినవే!

బెల్లీ డాన్సులు మొదట అరబ్బు దేశాలలోని వేశ్యావాటికలలో





ప్రారంభమయ్యాయి అరబ్బు సంపన్నులు బాగా కొవ్వు పెరిగిన పెద్ద పొట్టతో కదలలేని స్థితిలో ఉండి సెక్సు పట్ల ఆసక్తి చచ్చిపోయి ఉండేవాళ్ళు తమ సెక్సు ఉద్దీపన కోసం ఈ సంపన్నులు వేశ్యలను పోషించేవారు

ఈ వేశ్యల పని భారీకాయులైన ఆ అరబ్బు సంపన్నులలో సెక్సు వాంఛల్ని రెచ్చగొట్టటం. అలా రెచ్చగొట్టటంకోసం మాంచి యవ్వనంలో ఉండే ఆ వేశ్యలు జడంగా పడి ఉండే సంపన్నుని మర్మాంగం మీద కూర్చొని అతని పొట్ట మీద బరువు ఆనకుండా తమకు తాము గుండ్రంగా కదులుతూ అతడిని సెక్సు క్లైమాక్సుకు తీసుకువెళ్ళేవారు.

నిజం చెప్పాలంటే ఇది ఏక పక్షపు రతి! ఈ రతి సందర్భంలోనే ఆ వేశ్యలు తమ కడుపు కండరాల మీద అద్భుతమైన అదుపును సంపాదించి తర్వాత తర్వాత రతితో పనిలేకుండా తన బొడ్డును అడించి ఆ భాగపు కండరాల కదలికలతోనే అతని మర్మాంగానికి మసాజ్ చేస్తూ అతడిని క్లైమాక్స్‌కు తీసుకుపోయే వాళ్ళు. అతని పట్ల వాళ్ళు చేసే ఇదొక రకమైన మాస్టర్బేషన్ అనుకోవచ్చు!

రానూరానూ ఈ వేశ్యలు తమ యజమానిని ముట్టుకోకుండానే ఎదురుగా నిలబడి కడుపును కదిలిస్తూ రెచ్చగొట్టే స్థాయికి చేరుకున్నారు. క్రమంగా అదే బెల్లీ డాన్సు కింద స్థిరపడింది.

బెల్లీ డాన్సుకి సంబంధించి మరో సిద్ధాంతం

బెల్లీ డాన్సు ఆవిర్భావం విషయంలో మరో సిద్ధాంతం కూడా ఉంది. ఈ సిద్ధాంతవేత్తలు బెల్లీ డాన్సు సందర్భంలో కుడపు కండరాలు చేసే విన్యాసం సెక్సు సంబంధమైనది కాక ప్రసవ సంబంధమైనదిగా చెబుతారు.

వీళ్ళు చెప్పేది ఏమిటంటే పూర్వం కొన్ని సమాజాలలో స్త్రీలు ప్రసవ సందర్భంలో పడుకుని ఉండి కాకుండా కూర్చుని ఉండి బిడ్డను కనేవాళ్ళట. ఆ సందర్భంలో బిడ్డను బయటికి నెట్టటం కోసం ఆ స్త్రీలు కడుపు కండరాల్ని గుండ్రంగా కదిలిస్తూ కిందికి నొక్కటానికి ప్రయత్నించేవాళ్ళు. కొన్ని శతాబ్దాల తర్వాత వాళ్ళ ఈ విన్యాసాలే బెల్లీ డాన్సు కింద రూపుదిద్దుకున్నాయట!

దాని బెల్లీ డాన్సు పురుషుల్ని రెచ్చగొట్టే తీరును బట్టి ఇస్లాం ప్రాంతం మొదటి ప్రాంతమే కరెక్టు కావచ్చునని పిస్తుంది.

ఆధునిక యుగంలో ఈ బెల్లీ డాన్సు కదలికలకు పాశ్చాత్య విన్యాసాల్ని కలపటం ద్వారా ఫిట్‌నెస్ ప్రోగ్రాముల్లో ఎక్సర్‌సైజుల్ని తయారుచేసి వాటిని మనిషిలోని టెన్షన్‌ని, నిరాశని పారద్రోలే అద్భుతమైన సాధనం కింద ఉపయోగించు తున్నారు. అయితే ఈ ఎక్సర్ సైజులు బెల్లీ డాన్సుల్లా చూపటం కోసం కాక అవి చేసే వ్యక్తుల కోసం ఉద్దేశించబడుతున్నాయి.



జపానులో ఆత్మహత్యకు పొట్ట ప్రాధాన్యం

పొట్ట శరీరం మధ్య ఉంటుంది కాబట్టి జపానులో పొట్టకు చాలా ప్రాధాన్యతనిస్తారు. తరతరాల నుంచీ సంప్రదాయికంగా వస్తున్న 'హరాకిరీ' అనే ఆత్మహత్య చేసుకోవటానికి వాళ్ళు కత్తిని పొట్టలో దించుకుంటారు. ఎన్నో రకాల సులువైన మార్గాలుండగా వాళ్ళు అంత బాధాకరమైన ఆత్మహత్యకు పాల్పడటానికి కారణం శరీరం మధ్య ఉండే పొట్ట ప్రాణానికి అతి ప్రాధాన్యమైనదని భావించటం వల్లే.

ఇలవంటికి వంద





భావాల్ని వ్యక్తం చేయటానికి మనం పొట్టతో చేసే భంగిమలంటూ ఏమీ లేవనే చెప్పుకోవాలి. కాకపోతే మన సహచరుల నుంచి స్వల్పపాటి అపకారాన్ని శంకించినప్పుడు మనం ఒకోసారి అప్రయత్నంగా పొట్టమీద చేతుల్ని కట్టుకుంటాము. ఆత్మరక్షణార్థం ఛాతీకి చేతులు కట్టుకోవటం లాంటిదే ఇదీను. కడుపులో నొప్పిగా ఉన్నప్పుడు కూడా మనం కడుపును నిమురుకోవటం చేస్తాము.

పొట్ట మీద చేయి వేయటం ఆత్మీయతకు చిహ్నం

పొట్ట జననేంద్రియాలకు దగ్గరగా ఉండటంవల్ల సామాన్యంగా ఎవరూ ఎదుటి వ్యక్తి పొట్టమీద చేయి వేయటానికి సాహసించరు. ఒకవేళ ఎవరైనా అలా చేసారు అంటే ఆ వ్యక్తి ఎదుటివ్యక్తికి అతి సన్నిహితుడైన కుటుంబ సభ్యుడో లేక పురాతన స్నేహితుడో అయి ఉండాడు.

పిల్లలు సంతృప్తికరంగా తిన్నప్పుడు తల్లిదండ్రులు వాళ్ళ పొట్ట మీద ఆప్యాయంగా నిమిరే అవకాశం వుంది.

భార్య గర్భంతో ఉన్నప్పుడు పుట్టబోయే తన ప్రతిబింబాన్ని మననం చేస్తూ భర్త ప్రేమగా, అపురూపంగా ఆమె పొట్టను నిమిరే అవకాశం వుంది.

ఎదుటి మనిషికి తీవ్రమైన క్రోధం కలిగినప్పుడు గభాల్న మన పొట్టలో గుద్దే అవకాశమూ ఉంది.

ఇక ఆఖరుగా ప్రేయసీ ప్రియులు లేక భార్యాభర్తలు ఎదురు బొదురు సంభోగ సమయంలో నగ్నంగా ఉండే తమ పొట్టతో ఎదుటివారి పొట్టను ఢీకొట్టడం అనేది మరో రసవద్ఘట్టం.....





17 పిరుదులు

శరీరంలో పిరుదుల ప్రస్తావన వచ్చినప్పుడు జనం నవ్వుతూ మాట్లాడతారు. లేకపోతే వాటి మీద జోకులు పేల్చి వినోదిస్తారు. దేహంలోని భాగాలన్నింటిలోకీ మనం పిరుదులకు అధమస్థానాన్ని ఇస్తామంటే అతిశయోక్తి కాదు.

మన శరీరంలోని కామప్రేరక కేంద్రాలలో పిరుదులు ఒక భాగం. దురదృష్టవశాత్తూ శృంగార సమయంలో వాటి జోలికిపోయే వాళ్ళు తక్కువ. ఆ సమయంలో వాటిపట్ల మరీ మోహం పెచ్చరిల్లితే గిల్లుతారు. లేకపోతే చిన్నగా చరిచి ఆనందిస్తారు. అంతే తప్ప వాటిని కావలించుకునే ప్రయత్నాలు చేసేవాళ్ళు తక్కువ.

శరీరం వెనుకవేపున, వీపు కిందిభాగంలో గుండ్రంగా అర్ధచంద్రాకారంలో ఉండే పిరుదులు అసభ్యతకూ అశ్లీలానికీ ప్రతీకలుగా ఉంటున్నాయి. బహుశా అందుకు కారణం పిరుదులకు అతి సమీపంగా ఉండే మలవిసర్జన ద్వారము, జననేంద్రియాలూ కావచ్చు.

పూర్వం నాలుగుకాళ్ళ నుంచి రెండు కాళ్ళ మీద నిటారుగా నడవటం ప్రారంభించాక మనకు పిరుదులలో ఇప్పుడున్న ఎత్తూ గుండ్రదనమూ సంక్రమించాయి. మన పూర్వీకులైన వానరాలకు పిరుదులు మనలా గుండ్రంగా ఎత్తుగా ఉండవు. కండరాలు, కొవ్వు అంతగా లేకుండా చదునుగా కనిపిస్తాయి. మిగతా జంతువులతో పోల్చి చూసినప్పుడు చింపాంజీలకు ఎంతో కొంత పిరుదులు ఉన్నట్లు కనిపించినా మానవులతో పోల్చినప్పుడు మాత్రం వాటికి పిరుదులు లేనట్లుగానే అనిపిస్తాయి.

పిరుదుల్ని చూపించటం అసభ్యచర్యా లేక అవమానించటమా?

మనిషి బాగా ముందుకు వంగినప్పుడు పిరుదుల

మధ్య నుంచి మలద్వారమూ జననేంద్రియాలూ బయటికి కనిపిస్తాయి. ఇలా వంగి మనం ఇతరులకు ఎవరికన్నా ఈ భాగాన్ని చూపించినప్పుడు అది అశ్లీలచర్య కిందకు వస్తుందా లేక వాళ్ళను ఇన్సల్ట్ చేసే చర్య కిందకు వస్తుందా? ఇది ఆయా సమాజాలు ఆ చర్యను విశ్లేషించటాన్ని బట్టి ఉంటుంది. దీనికి సంబంధించి స్విజర్లాండు కోర్టులో ఆ మధ్య ఒక ఆసక్తికరమైన కేసు పరిశీలనకు వచ్చింది.

అక్కడ ఒకసారి ఏదో సమస్య విషయమై ఇద్దరు ఇరుగమ్మ పొరుగమ్మల మధ్య పోట్లాట వచ్చింది. పోట్లాట తీవ్రరూపాన్ని దాల్చిన సమయంలో ఒకామె కోపాన్ని పట్టలేక సడన్‌గా తన స్కర్టును పైకిలాగి వెనక్కు తిరిగి అవతలామెకు తన పిరుదుల్ని నగ్నంగా చూపించిందట.

ఆ సందర్భంలో చుట్టుపక్కల పిల్లలు కూడా అక్కడ ఉండి ఆ దృశ్యాన్ని కళ్ళారా చూసారు. ఈ విషయం విన్న పోలీసులు ఆమె 'అసభ్య చర్య'కు పాల్పడిదంటూ అరెస్టు చేసి ఆమె మీద కోర్టులో కేసు పెట్టారు.

అట్లా అట్లా ఆఖరికి ఆ కేసు సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. విచిత్రమేమిటంటే అనేక వాదోపవాదాలూ తీవ్రమైన చర్చలూ జరిగాక కోర్టు ఆమె కేసును కొట్టివేయటమే కాక నష్టపరిహారంగా ఆమెకు కోర్టుకోసమయిన ఖర్చుల్ని కూడా ఇచ్చుకోవాలని తీర్పు చెప్పింది. ఆమె చేసిన ఆ చర్య పొరుగింటమ్మను అవమానపర్చింది తప్ప సమాజ పరంగా అశ్లీలమైనది కాదని కోర్టు వారి సారాంశం.

ఆమె అలా వంగినప్పుడు జననేంద్రియం కనిపించలేదని పిల్లల సాక్ష్యం! బహుశా ఆమె మరింత ముందుకు వంగినట్లయితే జననేంద్రియం తప్పకుండా కనిపించి ఉండేదేమో, అప్పుడామె చర్య అశ్లీలమైనదిగా ముద్రపడి ఉండేదేమో....

పిరుదుల భాగంతో ఎదుటివాళ్ళను అవమానించటానికీ అశ్లీల ప్రదర్శనకీ సరిహద్దు గీత ఇంత పల్చగా ఉంటుంది!

అందమైన పిరుదులు గల దేవత

పిరుదుల భాగాన్ని మనం ఎంతగా నిర్లక్ష్యపరిచి జోక్ చేయటానికి మాత్రమే పనికివచ్చేవిగా భావించినా పూర్వం గ్రీకులు మాత్రం వాటిలో ఒక అద్భుతమైన అందాన్ని గాంచారు. ఇందుకు ఉదాహరణ వాళ్ళ శిల్పాలు!

మనం శృంగారానికి దేవుడుగా మన్మదుణ్ణి ఎలా భావిస్తామో అలా వాళ్ళు ప్రేమకు దేవతగా **'ఆఫ్రోడైట్'**ని వర్ణిస్తారు. ఈ **'ఆప్రొడైట్'** దేవతని వాళ్ళు **'అందమైన పిరుదులు గల దేవత'**గా చెప్పుకుంటారు. ఆమె శరీరంలోని అన్ని భాగాలకంటే ఆమె పిరుదులు అందంగా ఉంటాయట! నేపుల్స్‌లోని నేషనల్ మ్యూజియంలో ఆమె విగ్రహం ఒకటి ఉంది. అందులో ఆమె వెనక్కు తిరిగి పరులకు తన అందమైన పిరుదుల్ని ప్రదర్శించటం కనిపిస్తుంటుంది.

పూర్వకాలం నుంచీ కూడా ఆర్టిస్టులకు అందమైన పిరుదుల పట్ల ఎంతో ఒక 'అబ్సెషన్' ఉన్నట్లుగా కనిపిస్తుంది. తమ పెయింటింగ్స్‌లో వాళ్ళు అందమైన

అమ్మాయిలకు అందమైన పిరుదుల్ని చూపించుతూ వస్తున్నారు ముఖ్యంగా పిరుదుల్ని నగ్నంగా చిత్రిస్తున్నప్పుడు వాళ్ళు మలద్వారమూ జననేంద్రియ భాగమూ కనిపించకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా చేయటం వల్ల అశ్లీలత కనుమరుగై అందం వెల్లుబుకుతుంది. కేవలం పిరుదుల వంపుల అందాలు కారణంగానే కొన్ని చిత్రాలూ శిల్పాలూ అద్భుత కళాఖండాలుగా రూపు దిద్దుకున్న సందర్భాలున్నాయి.

అయితే ఇక్కడొక విషయాన్ని మర్చిపోకూడదు ఎంతగా జననేంద్రియ భాగాన్ని చూపించకపోయినా పిరుదులు సెక్సుపరమైన ఆకర్షణను విరజిమ్ముతూనే ఉంటాయి. ఇందుకు కారణం పరిణామ సంబంధమైనదిగా చెప్పుకోవచ్చు.

మానవ పరిణామానికి పూర్వదశలోనూ ప్రారంభ దశలోనూ రతి సందర్భంగా పురుషుడు స్త్రీని వెనుక నుంచి అధిరోహించటం ఇందుకు కారణం కావచ్చు. స్త్రీ పిరుదుల పట్ల పురుషుడికి అప్పుడున్న మోజు, ఆ తాలూకు జ్ఞాపకమూ ఇంకా అతడి మనస్సు అంతశ్చేతనలో ఎక్కడో దాగి ఉండాలి.. .

దెయ్యాలకు పిరుదులుంటాయా?

యూరపు దేశాల ప్రజలు దెయ్యాలు, భూతాలు మానవ రూపాన్ని ధరించగలవని నమ్ముతుంటారు. అయితే అవి ఎంతగా మానవరూపాన్ని ధరించి పిరుదుల్ని మాత్రం ఏర్పరచుకోలేవట. ఈ కారణంవల్ల అవి మానవరూపాల్ని ధరించి ఎదుటపడ్డప్పుడు మనిషి వాటి లోపాన్ని ఎత్తి చూపించటం కోసం, వాటిని వెక్కిరించటం కోసం, తన నగ్న పిరుదుల్ని చూపించితే అవి వెనక్కు తగ్గుతాయట.

తనకు లేని మనిషికున్న ఆ పిరుదుల్ని చూసినప్పుడు దెయ్యం ఈర్ష్యను భరించలేక మొహాన్ని పక్కకు తిప్పుకుంటుందట. ఈ కారణంవల్లే యూరోపియన్లు తమ వేపెవరన్నా చెడు చూపులు లేక దిష్టిచూపులు చూస్తున్నప్పుడు తమ పిరుదుల్ని వాళ్ళవేపు చూపించితే ఆ దిష్టి తగలదని భావించుతుంటారు.

'కిస్ మై ఆస్' ఎలా పుట్టింది?

యూరపు దేశాలలోని కొన్ని చర్చిల ముఖద్వారాల వద్ద పిరుదుల్ని నగ్నంగా చూపే మానవరూపాల్ని చూస్తుంటాము. ఆ పిరుదుల్ని చూసి దుష్టశక్తులేవీ చర్చిలోకి ప్రవేశించవని వాళ్ళ నమ్మకం.

పూర్వం జర్మనీ ప్రజలు తీవ్రమైన గాలివాన లేక తుఫాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నప్పుడు రాత్రి వేళల్లో తమ ఇంటి ముఖద్వారం లేక కిటికీల లోంచి వెనక్కు తిరిగి, వంగి తమ నగ్న పిరుదుల్ని బయటి ప్రకృతికి చూపించేవాళ్ళట. అలా చేస్తే తమ నగ్నపిరుదుల్ని చూసిన దుష్టశక్తులు సిగ్గుతో వెనక్కు వెళ్ళిపోతాయని వాళ్ళ నమ్మకం.

'కిస మై ఆస్' (Kiss my arse) అనే నానుడి ఎలా పుట్టిందో తెలుసా? ఒకప్పుడు దెయ్యాలకు పిరుదులు లేకపోతే ఆ భాగంలో ఏముంటుంది? ఒకప్పుడు క్రిష్టియన్లు ఆ భాగంలో దెయ్యానికి మరో మోహం ఉండేదని నమ్మేవాళ్ళు.

దుష్టశక్తులకు పూజలు చేసే మంత్రగత్తెలు, మంత్రగాళ్ళు తమ పూజలో భాగంగా దుష్టశక్తి పృష్టభాగాన్ని ముద్దు పెట్టుకునేవారు

చీదర పుట్టించే ఆ చర్యను సమర్ధించుకోవటం కోసం వాళ్ళు దుష్టశక్తులకు పిరుదుల స్థానంలో మరో మొహం ఉంటుందనీ తాము ఆ మొహాన్ని ముద్దుపెట్టుకుంటున్నామనీ సమర్ధించుకునేవారట. ఇవన్నీ మధ్య యుగాలనాటి యూరోపియన్ల తాలూకు అంధవిశ్వాసాలు . .

ఆడవానరానికీ మానవ స్త్రీకీ తేడా

పరిణామపరంగా చూస్తే మానవ స్త్రీల పిరుదులకీ మన పూర్వీకులైన వానరాలలో ఆడవాటి పృష్టభాగానికీ ఒక పెద్ద తేడా కనిపిస్తుంది. రుతుసమయంలో - అంటే అండం విడుదల కాలంలో - కొన్ని జాతుల ఆడవానరాలకి జననేంద్రియ భాగం ఉబుకుతుంది. అవి నాలుగు కాళ్ళ మీద నడుస్తాయి కాబట్టి అలా నడుస్తున్న సమయంలో పృష్టభాగంలో పిరుదుల మధ్య నుంచి ఉబికిన యోని స్పష్టంగా కనిపిస్తూ మగవానరాలను ఆకర్షిస్తుంది. అలా ఉబికిన యోనిని చూసి ఆడకోతి మేటింగ్‌కి సిద్ధంగా ఉన్నట్లు అర్థం చేసుకుని మగకోతి ఆ కార్యానికి పూనుకుంటుంది.

కాని మన మానవ స్త్రీల సంగతి అట్లా కాదు. ఆమె నిటారుగా నడుస్తుంది. అందువల్ల దుస్తులు ధరించని సమయంలో కూడా ఆమె వెనుకవేపు నుంచి అంటే పిరుదుల భాగం నుంచి యోని కనిపించే అవకాశం లేదు. అదీకాక ఆడ వానరాలు కేవలం రుతుకాలంలోనే సెక్సు కార్యానికి సిద్ధంగా ఉంటాయి. మానవ స్త్రీ మాత్రం అండం విడుదలతో సంబంధం లేకుండా సర్వవేళలా సెక్సు కార్యానికి సిద్ధమయే స్థితిలో ఉంటుంది. పైగా మోతాదులో కూడా ఆవాంఛ వానరాలను మించి ఉంటుంది. ఎప్పుడు పడితే అప్పుడు మానవ స్త్రీ రతికి సిద్ధంగా ఉంటుంది కాబట్టి తాను సిద్ధంగా ఉన్నట్లు వానరాలలా కొన్ని సమయాలలో మాత్రమే ఆమె యోనిని ప్రత్యేకంగా ప్రదర్శించి చూపాల్సిన అవసరం లేదు.

బహుశా మానవ స్త్రీ ఎప్పుడయితే కుటుంబ వ్యవస్థకు అంకితమై అధిక సమయాన్ని ఇంటివద్ద విశ్రాంతంగా కూర్చుని గడపటానికి ఉపక్రమించిందో అప్పటినుంచీ ఆమెకు అలా కూర్చునేందుకు వీలుగా పిరుదులు పాడ్‌ల కింద ఉపయోగపడేట్లు ఎత్తుగా గుండ్రంగా తయారయి ఉంటాయి.

ఆడవాళ్ళ పిరుదులు మగవాళ్ళ పిరుదుల కంటే కూడా గుండ్రంగా ఎత్తుగా ఉంటాయి. ఇందుకు కారణం ఆడవారి పిరుదుల్లో మగవారి పిరుదుల్లో కంటే ఎక్కువ కొవ్వు కణజాలం ఉండటం! అంతే తప్ప ఆమె బలమైన కండరాలు కలిగి ఉండి కాదు.

స్త్రీకి పిరుదులు లావుగా ఉండటం ఆమె తన స్త్రీత్వాన్ని ప్రదర్శించు వటానికి వీలుగా ఉపకరిస్తోందేమోననిపిస్తుంది. అంటే సెక్స్ సింబల్‌గా! ఒక్క రుదుల వంపులే కాదు, నడుస్తున్నప్పుడు ఆమె నడుం తిప్పటమ్మూ స్వల్పంగా రుదుల్ని పైకి ఎగరేయటమూ కూడా ఆమె స్త్రీత్వానికి చిహ్నంగా ఉపకరిస్తాయి.

పైగా స్త్రీ వెన్ను పురుషుడి వెన్నుకంటే కొద్దిగా వెనక్కి వంగి ఉంటుంది. స్త్రీ పొట్టిగా ఉన్నా పొడుగ్గా ఉన్నా, మామూలుగా కూర్చుని ఉన్న సమయంలో ఆమె వెన్ను వెనక్కి వంగి ఉండటాన్ని మనం స్పష్టంగా గమనించవచ్చు. అస్థిపంజర నిర్మాణంలో ఉన్న ప్రత్యేకత వల్లనే మామూలుగా పిరుదుల వద్ద నడుస్తున్నప్పుడు ఆమె పిరుదుల వద్ద శరీర భాగం జవజవలాడు తుంటుంది. మరో మాటలో చెప్పాలంటే నడుస్తున్నప్పుడు ఆమె నడుం వయ్యారాలు పోతుంది!!



ఆఫ్రొడైట్ విగ్రహం

స్త్రీకి సంబంధించిన మూడు లక్షణాలు - పిరుదుల వంపులు, నడుం వయ్యారము, జవజవ - ఈ మూడూ కలిసినప్పుడు ఆమె శరీరం ఒక అద్భుతమైన ఆకర్షణను సంతరించుకుని పురుషుడిలో కామవాంఛల్ని రేపుతుంది. ఆమె కావాలనే కోర్కెతో అతడికి గంగవెర్రులెత్తేట్టు చేస్తుంది.

స్త్రీ శరీర నిర్మాణం అలాంటిది! సాధారణంగా ఆమె ఏ పురుషుడిని ఆకర్షించటానికీ ప్రయత్నాలు చేయనప్పటి మాట అది! అలాకాక ఆమె ఏ పురుషుడినైనా ఆకర్షించటానికి తన వంపుసొంపుల ప్రదర్శనకు పూనుకుందంటే మాత్రం అతడు ఎంత విశ్వామిత్రుడు కానీండి, ఋష్యశృంగుడు కానీండీ చిత్తయినట్లే లెక్క! అది ఆమె శరీరపు వంపు సొంపుల (పిరుదులతో కలుపుకుని) ప్రత్యేకత !!

తవ్వకాలలో లభించిన శిల్పాలు, కొన్ని గుహలలో కనిపించే రాతియుగకాలం నాటి పెయింటింగులు, చిత్రాల్ని పరిశీలించినప్పుడు ఆదిమ దశలో స్త్రీలు ఇప్పటి స్త్రీలకంటే భారీ పిరుదులు కలిగి ఉండేవాళ్ళని అర్థమవుతుంది.. తర్వాత ఆ పిరుదుల్లోని భారీతనం తగ్గిపోయి ఉండాలి. అయితే ఎంత తగ్గినాగానీ ఆది నుంచి నేటి దాకా స్త్రీపిరుదులు పురుషుల పిరుదుల కంటే పెద్దగానే ఉంటున్నాయన్నది మాత్రం సుస్పష్టం !

ముఖాముఖీ రతికి మనం ఎలా అలవాటు పడ్డాము ?

అనాది దశలో స్త్రీ పిరుదులు ఇంత సూపర్ సైజులో ఉండటానికి కారణాలుగా రకరకాల ఊహాగానాలు చెప్పబడుతున్నాయి. వాటిలో ఈ కింది కారణం కొంత హేతుబద్ధంగా కనిపిస్తుంది :

మన పూర్వీకులు మొదట్లో మిగతా జంతువులలాగే వెనకనుంచి రతిని సల్పేవాళ్ళు - అంటే అప్పట్లో స్త్రీ తాలూకు సెక్స్ సిగ్నల్స్ అతనికి మిగతా జంతువులలాగే ఆమె వెనకవేపు నుంచి అంటే పిరుదుల వద్ద నుంచి అందేదన్నమాట। తర్వాత మనిషి రెండు కాళ్ళ మీద నిటారుగా నడవటం అలవాటు చేసుకున్నాడు.

ఈ నిటారు భంగిమ మూలంగా కాళ్ళ వెనక పైభాగపు కండరాలు ఇంకాస్త పైకి ఉబికి పిరుదుల కింద రూపుదిద్దుకున్నాయి. ఈ పిరుదుల మూలంగా స్త్రీ యోని వెనక వేపుకి కనిపించటం మానేసింది. అయితే ఇందుకు బదులుగా యోని తాలూకు సెక్స్ సిగ్నల్స్‌ని పంపే బాధ్యతను ఆమె పిరుదులు స్వీకరించాయి. ఫలితంగా పురుషుడు స్త్రీ పిరుదుల్ని చూసి, ఆ పిరుదుల సైజుల్ని బట్టి ఆకర్షణకు లోనవ్వసాగాడు.

అయితే ఇక్కడొక చిక్కు వచ్చి పడింది. స్త్రీయొక్క భారీ పిరుదులు పురుషుడిని సెక్సు కార్యం వేపుకు పురిగొల్పటమయితే పురిగొల్పుతున్నాయి గాని అతను రతికి పూనుకోబోయేసరికి (సహజంగానే వెనకవేపు నుంచి) ఆ పిరుదుల భారీతనమే అతనికి అడ్డు తగులసాగింది. దీనికి పరిష్కారంగా అతనేదో ఒక మార్గాన్ని చూసుకోవాల్సి వచ్చింది. ఫలితమే ముందు నుంచి రతి సల్పటం! ఈ పద్ధతి రతిలో అతనికి ఆమె పిరుదులు అడ్డమయ్యే పరిస్థితి తొలగిపోయింది.

ఇకపోతే ఆమె మళ్ళీ సెక్సు సిగ్నల్స్‌ని పంపే విషయం! పురుషుడు ఎప్పుడయితే ముందు నుంచి రతి సల్పటం ప్రారంభించాడో అప్పుడిక స్త్రీకి అతడిని ఆకర్షించటానికి వెనకనుంచి కాక తన ముందువేపు నుంచి సెక్సు సిగ్నల్స్‌ని పంపాల్సిన అవసరం ఏర్పడింది. వెనకనున్న పిరుదులలాగే ఇప్పుడామె తన ముందువేపున ఏదేని ఒక భాగం నుంచి అతడిని వెర్రెత్తించాలి. సహజంగానే అందుకామె తన స్తనాలను ఎన్నుకుంది.

అంతకు మునుపు మిగతా స్తన్యజీవులలాగే తిత్తుల్లా స్వల్పంగా ఉండే ఆమె రొమ్ములు ఇప్పుడు కొత్త అవసరానికి అనుగుణంగా గుండ్రదనాల్ని సంతరించుకుని అర్థచంద్రాకారానికి రూపుదిద్దుకున్నాయి. ఇక అప్పటినుంచీ ఈ అర్ధచంద్రాకారపు బంతులు పురుషులకు సెక్సు సిగ్నల్స్‌ని పంపే బాధ్యతను స్వీకరించాయి.

ఈరకంగా పరిణామ క్రమంలో స్త్రీ తన పిరుదుల బాలెన్సును సమతూకం చేస్తూ ముందువేపున రొమ్ములతో శరీరానికి అద్భుతమైన వంపుసొంపులను సమకూర్చుకుని ఒక అపురూపమైన రూప సంపదతో పురుషుడిని తనకు కట్టుబానిసగా చేసుకుంది....

బుష్‌మెన్ జాతి స్త్రీల పిరుదులు నేటికీ సూపర్‌సైజులో

ఆదిమకాలం నాటి సూపర్ సైజు పిరుదుల స్త్రీలకు ఉదాహరణగా నేటికి ఇంకా ఆఫ్రికా ఎడారులలో ఉన్న 'బుష్‌మెన్' జాతి స్త్రీలను తీసుకోవచ్చు.

భూమండలం మొత్తం మీద నాగరికత అభివృద్ధి చెందినా ఈ ప్రజలు [illegible]
మాత్రం ఏ నాగరికతా అంటకుండా జాతి అంతరించిపోయే [illegible]
ఏయూలకు వెళ్ళాలో తెలియని స్థితిలో ఆఖరు [illegible]
అంటిపెట్టుకుని నామావశిష్టంగా బతుకుతున్నారు

వేలాది సంవత్సరాల నాటి రాతియుగపు [illegible]
వారసులుగా వీళ్ళను చెప్పుకోవచ్చు. వ్యవసాయం నేర్చుకున్న [illegible]
మనుష్యులకంటే ముందు వేటాడుతూ పళ్ళూ ఫలాల్నీ [illegible]
యుగానికి చెందిన వారసులు వీళ్ళు. ఈ బుష్‌మెన్ జాతి స్త్రీల [illegible]
ఇంకా ఇంతకు మునుపు చెప్పుకున్న సూపర్‌సైజులో [illegible]
సూపర్ సైజు పిరుదులు మనకు అసాధారణంగా కనిపించవచ్చు [illegible]
చూడటానికి చాలా సాధారణంగానే అనిపించి ఉంటాయి. [illegible]
చిత్రకారులు గుహలలో వీటిని యథాతథంగా చిత్రించి ఉంచారు [illegible]
అప్పట్లో వాళ్ళకు ఇంకా ఫాంటసీకి అనుగుణంగా కల్పనచేసి చిత్రించడం [illegible]
కాలేదు.

స్త్రీల పిరుదులు నేడు సెక్స్ సిగ్నల్స్‌ని పంపాల్సిన అవసరం లేకపోయినా [illegible]
ఒక రకంగా పురుషులలో ఇంకా అప్పటి వ్యామోహాన్ని నిల్పి ఉంచుతూ [illegible]
ఉన్నాయి. స్త్రీ ఫ్రాకు వేసుకున్నా పంజాబీ డ్రస్సు ధరించినా, [illegible]
కట్టుకున్నా ఏదో రకంగా ఆమె పిరుదుల వంపులు బహిర్గతమవుతూ [illegible]
ఇంకా ఆకర్షించుకుంటున్నాయి.

ప్రేమకు సింబల్‌గా 'ఆటీన్' గుర్తు....

మనవాళ్ళు ప్రేమకు గుర్తుగా ఆటీన్ మార్కు, [illegible]
దూసుకుపోతున్న గుర్తూ వేసి ఒక చిహ్నాన్ని చిత్రిస్తుంటారు. [illegible]
ప్రపంచవ్యాప్తంగా ప్రేమకు గుర్తుగా అంతటా చిహ్నాన్ని వాడుతుంటారు [illegible]
మార్కును మనం హృదయానికి చిహ్నంగా అనుకుంటాము [illegible]
సరికాదు. మనిషి గుండెకాయ ఆటీన్ మార్కు షేపులో ఏమీ ఉండదు

'ద' ను తిరగేసినట్లుగా ఉండే లవ్ సింబల్ తాలూకు ఆటీన్ [illegible]
పైభాగాన లోపలికి వంపు తిరిగినట్లుగా ఉంటుంది. ఆ కోణం [illegible]
ప్రేమ చిహ్నంగా మనం వాడే లవ్ మార్క్ స్త్రీ పిరుదుల వంపుల్ని [illegible]
వెనకనుంచి స్త్రీ పిరుదుల్ని గమనించండి, ఈ చిహ్నం కనిపిస్తుంది.

అంటే ప్రేమకు సంబంధించి మనం ఇంకా రాతియుగకాలం [illegible]
వ్యామోహాన్ని వదులుకోలేదన్న మాట!

స్త్రీలకు ఎలాంటి పిరుదులు ఇష్టం!

పురుషుడు స్త్రీలలో కొంచెం పెద్దగా ఉండే పిరుదుల పట్ల [illegible]
పడుతున్నాడు. మరి స్త్రీల మాట?

స్త్రీలు పురుషులకు ఎలాంటి పిరుదులుంటే ఇష్టపడతారు?

ఈ విషయం మీద ఇంటర్వ్యూలు జరిపినప్పుడు స్త్రీలు తాము కూడా పురుషుల పిరుదుల్ని కామప్రేరక కేంద్రాలుగా భావిస్తామని చెప్పారు. పురుషుల పిరుదులు భారీగా ఉండటాన్ని స్త్రీలు ఇష్టపడరు. అలా భారీగా ఉంటే అతనిలో ఆమెకు స్త్రీ లక్షణం గోచరిస్తుంది.

పురుషుల పిరుదులు చిన్నగా ఉండాలిగాని మెత్తగా ఉండకూడదు. బలమైన కండరాల్ని కలిగి ఉండి గట్టిగా ఉండాలి. స్త్రీలు ఇలాంటి పిరుదులు కల పురుషుల పట్ల ఇష్టాన్ని కలిగి ఉండటానికి మూడు కారణాలు కనిపిస్తాయి.

మొదటిది - చిన్న పిరుదులు కలిగి ఉండటం మూలంగా పురుషుడు స్త్రీకి భిన్నంగా కనిస్తాడు.

రెండవది - పిరుదులలో బలమైన కండరాల్ని కలిగి ఉండటం అతడి శక్తినీ, పురుషత్వాన్నీ సూచిస్తుంది.

ఇక ఆఖరుగా మూడవది - బలమైన కండరాల్ని కలిగి ఉండటం వల్ల రతి సమయంలో అతడు చురుకుగా, ఓ వ్యాయామకారుడిలా వ్యవహరించగలుగుతాడని ఆమె నమ్ముతుంది.

ఈ మూడు కారణాలవల్లా స్త్రీ బలమైన చిన్న పిరుదులుకల పురుషుడిని ఇష్టపడుతుంది.

లొంగుబాటు తనానికి పిరుదుల ప్రదర్శన

ఇప్పటి దాకా మనం పిరుదుల్ని అవమాన పరచే చర్యగానూ సెక్సుపరంగానూ ఎలా ఉపయోగిస్తావో తెలుసుకున్నావు. ఇప్పుడు పిరుదులు లొంగుబాటు ప్రదర్శనకు ఎలా ఉపయోగించబడతాయో చూద్దాము.

పల్లెటూళ్ళలో కుక్కలు లాంటి పెంపుడు జంతువులను చూస్తుంటాము. రెండు కుక్కలు పోట్లాడుకున్నప్పుడు ఓడిపోయిన కుక్క బలహీనమైనదీ గెలిచినది బలమైన కుక్కా అవుతాయి. బలహీనమైన కుక్కకు బలమైన కుక్క తటస్థపడ్డప్పుడు బలహీనమైన కుక్క తోకను ఒకటే ఆడిస్తూ పృష్ఠభాగాన్ని అటూ ఇటూ ఊపుతూ తీసుకువచ్చి బలమైన కుక్క మొహం ముందు ఉంచుతుంది. బలమైన కుక్క బలహీనమైన కుక్క పృష్ఠభాగాన్ని ఒకసారి వాసన చూసి దాని జోలికి పోకుండా దానినేమీ చేయకుండా వదిలేస్తుంది. ఇదే రకమైన ప్రవర్తన కోతులలో కూడా కనిపిస్తుంది. ఇది బలహీనమైన జంతువు బలమైన జంతువు ముందు తన లొంగుబాటు తనాన్ని ప్రదర్శిస్తూ దానితో పోట్లాట లేకుండా ఆత్మరక్షణార్ధం చేసే చర్య!

మానవులకు సంబంధించి కూడా ఇలాంటి ప్రవర్తన కొన్ని కొండజాతి ప్రజలలో కనిపిస్తుంది. ఈ తెగలు కొన్నిటిలో అభివాదం చేసుకునేటప్పుడు అవతలి వ్యక్తివేపు వీపు పెట్టి వంగి పృష్ఠభాగాన్ని ప్రదర్శించటం జరుగుతుందట. అలాగే ఇప్పుడు లేదుగాని పూర్వం పిల్లల్ని వంగదీసి పిరుదుల మీద చరవటమూ లేక బెత్తంతో కొట్టటమూ చేసేవాళ్ళు. అనాది దశలో స్త్రీ శత్రుజాతికి చెందిన పురుషుడు తనవాళ్ళను వధించినప్పుడు వంగి తన పిరుదుల్ని చూపించటం ద్వారా తాను లొంగిపోతున్నట్లుగా సూచించేది. ఈ భంగిమ ద్వారా ఆమె 'నేను నీతో శత్రుత్వాన్ని

వహించటం లేదు . నీకు లొంగిపోతున్నాను, నువ్వు నన్ను ...
భావాన్ని సూచిస్తుంటుంది.

పిరుదుల్ని చరవటం

తోటి వ్యక్తి పిరుదుల్ని చరవటం వాళ్ళ మధ్య ఉన్న ...
సూచిస్తుంది. ఇలాంటి ప్రవర్తనని మనం క్రికెట్ ఆటలో ...
కూల్చినప్పుడు బౌలర్‌నీ లేక చక్కటి 'కాచ్' ని పట్టినప్పుడు ఆ ...
టీమ్‌లోని తోటి సభ్యులు ఇలా ఆప్యాయంగా పిరుదుల మీద ...
మధ్య అంత సాన్నిహిత్యం లేనప్పుడు పిరుదుల మీద కాకుండా ...
కనిపిస్తుంది.

కొంత మంది వృద్ధులు తమకు సన్నిహిత కుటుంబాల ...
పిరుదుల మీద చరవటం కనిపిస్తుంది. ఒక రకంగా ఇది ...
తమకుండే చనువును దుర్వినియోగ పర్చటమే అవుతుంది. ...
ఆ వృద్ధుడు టీనేజ్ అమ్మాయి పిరుదుల్ని స్పృశించటం ...
లైంగికపరమైన ఆనందాన్ని పొందుతుంటాడు ఇక్కడ ...
బుద్ధి ప్రదర్శితమవుతోంది.

ప్రేమించుకునే సందర్భంలో పిరుదుల పాత్ర

ప్రేమించుకునే సందర్భంలో ప్రేయసీ ప్రియులు ...
పెనవేసుకుంటారు. తమకం బాగా తలకెక్కినప్పుడు చేతులు ...
మీదికి వస్తాయి. పిరుదుల్ని నొక్కటం గిల్లటం చేస్తారు. ...
పిరుదుల్ని కసిగా నొక్కటం జరుగుతుంది.

అందమైన అమ్మాయి పిరుదుల్ని గిల్లటం

ఇటలీలో అందమైన అమ్మాయి వీధిలో నడుస్తున్నప్పుడు ...
మెచ్చుకుంటూ కొత్త వ్యక్తి కూడా ఆమె పిరుదుల్ని గిల్లటం ...
కొందరు అమ్మాయిలు గర్వంగా బడాయిగా ఫీలయితే ...
కోపగించుకునే అవకాశమూ ఉందట. అది ఆయా అమ్మాయి ...
బట్టి ఉంటుంది.


'హౌ టు బి యాన్ ఇటాలియన్' అన్న వ్యంగ్య ...
రచయిత పిరుదులకు సంబంధించి మూడు రకాల ...
వర్ణించుతాడు. అవి :

1. పిజికాటో : బొటనవ్రేలు, మధ్య వ్రేలితో ప్రియురాలి ...
గిల్లి వదలటం. ఇది ప్రేమ తొలి దశలో ఉన్నప్పుడు పాటించే పద్ధతి.

2. వికాసే : అన్ని వేళ్ళతోనూ కలిపి ప్రియురాలి ...
మాటిమాటికీ గిల్లి వదలటం.

3. సొస్టేనుటో : గుప్పెటనిండా ప్రియురాలి పిరుదును ...
పెడుతున్నట్లుగా గుండ్రంగా తిప్పి వదలటం.





18 జననేంద్రియాలు

మన పూర్వీకులు నాలుగు కాళ్ళ నుంచి రెండు కాళ్ళ నడకను ప్రారంభించాక వాళ్ళకు అనుకోకుండా ఒక కొత్త చిక్కు వచ్చిపడింది. అదేమిటంటే తోటి మానవుడు ఎదురుకాగానే ఒకరి మర్మాంగాలు మరొకరికి కనిపిస్తున్నాయి

ఆమె తప్పనిసరిగా వాళ్ళు అవతలి మనిషి మర్మాంగం వేపు చూడాల్సి రావటమో లేక దానికి సంబంధించిన ప్రస్తావన తేవాల్సి రావటమో జరుగుతోంది. ఎంత అనాది దశ అయినా గానీ ఇదొక ఇబ్బందికర పరిస్థితిగానే పరిణమించింది.

గోచీగుడ్డ ఎలా మొదలయ్యింది?

అంతకు ముందు నాలుగుకాళ్ళ మీద నడుస్తున్నప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదు. మరీ వెనక్కి వెళ్ళి వంగి చూస్తే తప్ప ఒకరి అంగాలు మరొకళ్ళకు కనిపించేవి కావు. కాని రెండు కాళ్ళ నడక మొదలయ్యేసరికి అప్పటి నగ్నదశలో ముఖాముఖీ తారసపాటులో తప్పనిసరిగా ఎదురయ్యే ఈ జననేంద్రియ దర్శనం వాళ్ళకు కొంత ఇబ్బందికరంగానే కనిపించింది. ఈ పరిస్థితి అధిగమించటం కోసం స్త్రీపురుషులు మొలకు ఏదో ఒక ఆచ్ఛాదనను ధరించటం అలవాటు చేసుకున్నారు. అదే నేటి గోచీ, లంగోటీ, డ్రాయరు వగైరా వగైరాలు....

మొలకు ఆచ్ఛాదనను ధరించటం మూలంగా మనిషికి మూడు ఉపయోగాలు జరిగాయి

ఒకటి - సాటివాళ్ళు ఎదురయినప్పుడు ఆమెకు గానీ అతనికి గానీ అంతకు పూర్వంలా అనవసర సెక్సు ప్రదర్శన తప్పి పోయింది. మొట్టమొదటి డీసెన్సీ ప్రవర్తనగా దీనిని చెప్పుకోవచ్చు.

రెండోది - మొలకున్న ఆచ్ఛాదనను తొలగించినప్పుడు అంతకు ముందుకంటే ఎక్కువ సెక్సు ఆకర్షణ చోటు చేసుకుంది.

మూడోది - సున్నితమైన జననేంద్రియ భాగాలకు చెట్లూ చేమలు లాంటి ప్రకృతిపరమైన రాపిడి, గీసుకోవటం లాంటి ప్రమాదాలు దూరమయ్యాయి.

మనం దుస్తుల్ని తొలగించేటప్పుడు ఆఖరుగా తొలగించేది మొలకు ధరించిన డ్రాయరే అవుతుంది అలాగే దుసుల్ని వేసుకునేటప్పుడు మొదటగా వేసుకునేదీ డ్రాయరే అవుతుంది.

జననేంద్రియాల్ని మనం కేవలం సెక్సు పార్ట్నర్స్‌కి మాత్రమే చూపుతాము. అయితే పసిప్రాయం దీనికి మినహాయింపు. జననేంద్రియాల్ని ప్రదర్శించటమనేది ఒక్క ఆచార సంప్రదాయాలలో మాత్రమేకాక చట్టరీత్యా కూడా నిషిద్ధం!

మనం ఇంతగా ఇతరులకు కనిపించకుండా దాచుకుంటున్న జననేంద్రియాలనేవి ఏమిటి??

యుక్తవయస్కుడైన పురుషుని విషయానికి వస్తే మందంగా ఉండే శిశ్నము, ఆ చుట్టూ వొత్తుగా వుంగరాలు తిరిగి ఉండే వెంట్రుకలు, కింద వేలాడుతూ కనిపించే వృషణాలు....

యుక్త వయస్కురాలైన స్త్రీ విషయానికి వస్తే ఆమె నిలబడి ఉన్నప్పుడు కేవలం జననేంద్రియం వద్ద ఉండే రోమాలు మాత్రమే కనిపిస్తాయి. కూర్చుని ఉన్నప్పుడు మాత్రం చిన్న మొనలా ఉండే యోని శీర్షము, యోని చుట్టూ ఉండే అధరాలూ కనిపిస్తాయి.

రోమాలు

స్త్రీకిగానీ పురుషుడికి గానీ యవ్వనాంకుర దశలో సెక్సు హార్మోనులు తమ ఉత్పత్తి ప్రారంభించగానే జననేంద్రియ రోమాలు మొలవటం మొదలవుతాయి. సెక్సు పరమైన వికాసానికి ఈ వెంట్రుకల్ని తక్షణ కొలబద్దగా తీసుకోవచ్చు.

అనాది దశలో ఈ వెంట్రుకల్ని బట్టే స్త్రీగానీ పురుషుడుగానీ సెక్సు పరంగా పక్వానికి వచ్చినట్లుగా తెలుసుకునే వాళ్ళని అంటారు. ఈ రోమాల మూలంగా మరి రెండు ఉపయోగాల్ని కూడా చెబుతారు.

మొదటిది - స్త్రీపురుషులు ముఖాముఖీ రతికార్యాన్ని సల్పుతున్నప్పుడు జరిగే రాపిడి, (థ్రస్ట్) మూలంగా జననేంద్రియాల చుట్టూ ఉండే భాగం నలగకుండా, గీసుకోకుండా ఈ రోమాల 'మెత్త' కాపాడుతుందని అంటారు.

కాని ఇది సరికాకపోవచ్చు. ఎందుకంటే ఈ రోజుల్లో అనేక మంది ఈ రోమాల్ని తొలగించేస్తున్నారు. తొలగించకపోయిన వాళ్ళలో ఎవరికీ ఇలా గీసుకోవటమో నలగటమో జరిగినట్లుగా ఏ డాక్టరు వద్దా దాఖలాలు లేవు కూడా.

రెండోది - బాహుమూలాలలో లాగే జననేంద్రియ రోమాల వద్ద కూడా అంటే మొల భాగంలో శక్తివంతమైన సెంటు గ్రంధులు ఉన్నాయి. ఈ గ్రంధులు విడుదలచేసే సెక్సు పరిమళాన్ని ఈ రోమాలు నిలవ ఉంచి తద్వారా సెక్సుపార్ట్నర్‌ని ఆకర్షించుతూ సృష్టికార్యం సజావుగా సాగేట్లు దోహదం చేస్తాయని అంటారు.

ఇది కొంత సహేతుకంగా కనిపిస్తుంది. కాని నేటి ఆధునిక [illegible] మొలభాగాన్ని బిగుతైన బట్టలలో బంధించటం ద్వారా మనుష్యులు అక్కడ [illegible] పరిమళం కాకచెడు వాసన వెలువడేట్లు చేస్తున్నారు. ప్రకృతిపరంగా ఇది శోచనీయమైన విషయం....

యవ్వనాంకుర సమయానికి మగపిల్లలు తమకు మొలుస్తున్న జననేంద్రియ రోమాల్ని చూసి గర్విస్తుంటారు. తాము మగతనంలోకి ప్రవేశిస్తున్నామన్న సంతోషంతో. కాని ఆడపిల్లలట్లా కాదు. తమ పెద్దవాళ్ళలో పురుషుల శరీరాలకు వెంట్రుకలుండటం, స్త్రీల శరీరాలకు వెంట్రుకలు లేకుండా నున్నగా ఉండటం చూసి వాళ్ళు వెంట్రుకలు పురుషలక్షణంగానని అనుకుంటారు. అందుకే తమ జననేంద్రియాల వద్ద వెంట్రుకలు మొలవటం ప్రారంభించగానే తమలో మగలక్షణాలు ప్రవేశిస్తున్నాయని మొదట్లో భయపడతారు. ఇది మరీ సంప్రదాయంగా పెరిగినవాళ్ళమాట!

వెంట్రుకలు పురుషలక్షణం అన్న అభిప్రాయం కారణంగానే స్త్రీలు ఎక్కువగా తమ జననేంద్రియ రోమాల్ని తొలగించుకుని ఆ భాగాన్ని నున్నగా ఉంచుకోవటానికి ఎక్కువ ఇష్టపడతారు. ఇందువల్లే నాగరికత ప్రారంభానికి పూర్వం ఆడవాళ్ళు ఈ వెంట్రుకల్ని ఒకటి ఒకటిగా పెరకి వేయటంగానీ తగలబెట్టటంగానీ చేసేవాళ్ళు. ఆ చర్యలు ఎంత బాధాకరంగా ఉంటాయో ఊహించుకోవచ్చు. ముస్లిమ్ దేశాలలో ఇది ఇంకా ఉందని అంటారు. కాని మిగతా ప్రపంచంలో మట్టుకు ఈ రోజుల్లో స్త్రీలు వీటిని చిన్న రేజర్‌తోగానీ రకరకాల క్రీములతోగానీ తొలగించుకుంటున్నారు.

భార్య వెంట్రుకలను చూసి బెదిరిపోయిన మహాశయుడు

మరీ బూతు బొమ్మలలో తప్ప ఆర్టిస్టులు సామాన్యంగా తాము చిత్రించే నగ్నస్త్రీల బొమ్మలకు జననేంద్రియ రోమాలు లేకుండా సాఫీగా ఉన్నట్లు చూపించుతారు. ఒక్క ఆ భాగానే కాదు, స్త్రీ శరీరం మీద ఏ భాగానా (తలమీద కూడానా అనకండి!) రోమమనేది లేకుండా చూపిస్తారు. ఈ కారణంవల్లే చాలామంది సంప్రదాయకులు స్త్రీ శరీరం మీద వెంట్రుకలు మొలవనే మొలవకూడదనే ఒక నమ్మకంతో పెరుగుతారు. దీనివల్ల కొన్ని ప్రమాదాలు కూడా జరిగినట్లు చరిత్ర చెబుతోంది. ఉదాహరణకు :

జాన్ రస్కిన్ అనే ప్రసిద్ధ ఆర్టు విమర్శకుడు తన శోభనం నాడు భార్య యోని చుట్టూ వెంట్రుకలుండటం చూసి అదిరిపోయాడు. ఆడవాళ్ళకు కూడా మగవాళ్ళలా అలా వెంట్రుకలుంటాయని అతనికి తెలియదు. ఆ బెదురుపాటులో ఆ రాత్రి అతనికి ఆమెతో సమాగమం సల్పటానికి కూడా కుదరలేదు. పాపం ఆమె చాలా అందంగా ఉంటుంది. అప్పటినుంచీ అతను ఆమెతో కలవకుండా ఏళ్ళకు ఏళ్ళు దాటవేస్తూ వచ్చాడు. ఆఖరికి ఆమె విసిగిపోయి డాక్టరుచేత పరీక్ష చేయించుకుని తన భర్త తన కన్యాత్వాన్ని అంతవరకూ అంటలేదనే సర్టిఫికెట్ తీసుకుని అతనికి

విడాకులిచ్చి మిలేస్ అనే ఆర్టిస్టును పెళ్ళి చేసుకుంది. ఇలా ఉంటాయి కొన్ని అజ్ఞానాల మూలంగా జరిగే ఫలితాలు!

తర్వాత తర్వాత పికాసో, మోడిగ్లేని లాంటి ఆర్టిస్టులు తమ చిత్రాలలో స్త్రీ నగ్నదేహాలకు జననేంద్రియ రోమాల్ని ఉంచటం ద్వారా అంతవరకూ ఉన్న సంప్రదాయాన్ని విచ్ఛిన్నం చేసారు.

ఫోటోగ్రాఫర్లు కూడా అంతకు మునుపు తమ ఫోటోలలో మోడల్స్‌కి ఈ వెంట్రుకల్ని టచప్ ద్వారా కనిపించకుండా చేసేవాళ్ళు. ఇప్పుడు మాత్రం అలాంటి టచప్‌లేమీ చేయకుండా కనిపించేట్లే ఉంచుతున్నారు. ఆఖరికి నేడు కొన్ని దేశాలు సినిమాలు టీవీ కార్యక్రమాలలో కూడా ఈ వెంట్రుకలు కనిపించటానికి అభ్యంతరం చెప్పని స్థితికి చేరుకున్నాయి.

కొందరు మోడల్స్ ఫ్యాషన్ కింద తమ జననేంద్రియ రోమాల్ని 'ఆటీన్' షేపులో ట్రిమ్ చేసుకుని మరీ ఫోటోలు తీయించుకోవటానికి సిద్ధపడుతున్నారు. ఇది ఈ వెంట్రుకల పట్ల సమాజంలో మారుతున్న విలువలు, అభిప్రాయాలకి చిహ్నం!

వృషణాలు

జననేంద్రియ రోమాల్ని పెంచుకునే స్త్రీకి నగ్నంగా ఉన్నప్పుడు కూడా ఆ రోమాల మూలంగా ఆమె జననేంద్రియం కనిపించకుండా మరుగుపడుతుంది. భగవంతుడు స్త్రీకి కల్పించిన సౌకర్యాలలో ఇదొకటి అంటారు కొందరు పెద్దమనుషులు.

కాని పురుషుడి విషయానికి వచ్చేసరికి మాత్రం ఎందుకో ఇది అన్వయించటం లేదు. పాపం అతను ఎంత దట్టంగా రోమాల్ని పెంచుకున్నాగాని అతని జననేంద్రియాలైన శిశ్నమూ వృషణాలూ మేమున్నామంటూ బయటికి తొంగి చూస్తుంటాయి. అంతేకాదు ఈ రెండు భాగాలూ తేలికగా గాయాలకు గురయ్యే స్థానంలో ఉన్నాయి. ఇంత సున్నితమైన అతి ప్రాముఖ్యతగల అవయవాలు సరైన రక్షణ లేకుండా బలమైన, చురుకైన రెండు కాళ్ళ మధ్య వేలాడుతూ ఎందుకు ఉంచబడ్డాయో నన్నది కొంత ఆశ్చర్యకరంగానే కనిపిస్తుంది....

తల్లిగర్భంలో ఉండగా పిల్లవాడి వృషణాలు పొత్తికడుపు లోపల ఉంటాయి. జననానికి రెండు నెలల ముందు కిందికి జారి కాళ్ళ మధ్య భాగానికి (మనం చూసే విధంగా) చేరుకుంటాయి. తర్వాత ఇక జీవితం పొడుగూతా ఇక అక్కడే ఉండిపోతాయి. అయితే కొన్ని కొన్ని పరిస్థితులలో ఇవి శరీరానికి దగ్గరగా పైకి జరగటమూ, శరీరానికి దూరంగా కిందికి జారటమూ కూడా జరుగుతుంది. ఆ పరిస్థితులు ఏమిటంటే

వృషణాలు శరీరానికి దగ్గరగా, దూరంగా జరిగే ఏర్పాట్లు

మన శరీరం 98.4°F ఉష్ణోగ్రతలో ఉంటుంది. ఈ ఉష్ణోగ్రతలో వృషణాలు

తమ యధాస్థానంలో ఉండి వీర్యాన్ని సమర్ధవంతంగా ఉత్పత్తి చేయగలుగుతుంటాయి. దీనికి పై ఉష్ణోగ్రతలో వృషణాలలోని వీర్యాన్ని ఉత్పత్తిచేసే కణాలు తమ పనిని సజావుగా నిర్వహించలేవు. అందుకని వృషణాలు ఈ ఉష్ణోగ్రతను కాపాడుతూ ఎయిర్ కండిషనింగ్ సిస్టంలా పనిచేస్తాయి. ఆ సిస్టం ఎలా ఉంటుందో చూసినప్పుడు -

మనం బాగా వేడినీళ్ళలో స్నానం చేస్తున్నప్పుడు శరీరపు ఆ వేడికి దూరంగా ఉండటం కోసం వృషణాలు కిందికి జారి శరీరానికి దూరంగా జరుగుతాయి. అదే మనం చల్లటి నీళ్ళలో స్నానం చేస్తున్నప్పుడు లేక అతి శీతల వాతావరణంలో ఉన్నప్పుడు వృషణాలు శరీరానికి దగ్గరగా ఉండేట్లు పైకి జరుగుతాయి. ఇలా శరీరానికి దగ్గరగా జరగటంవల్ల అవి శరీరపు వేడిని ఆస్వాదించుకుని బయటి శీతలాన్నుంచి కాపాడుకుని సమతుల్య ఉష్ణోగ్రతను సాధించగలుగుతాయి.

ఏ మనిషైనాగాని తీవ్రమైన జ్వరంతో కొన్నాళ్ళపాటు బాధపడితే అతని వృషణాలు తాత్కాలికంగా సంతానోత్పత్తి శక్తిని కోల్పోతాయి. కొన్ని ఆదిమజాతి తెగలలో దీనిని సంతాన నిరోధం కోసం ఒక ప్రక్రియగా కూడా ఉపయోగిస్తారు. సంతానం వద్దనుకున్నప్పుడు వాళ్ళు రతికి ముందు కొన్నాళ్ళపాటు వృషణాల్ని బాగా వేడినీళ్ళలో ఉంచుతుంటారు.

ఈ పద్ధతి సమర్ధవంతంగా పనిచేస్తుందో తెలుసుకోవటం కోసం కొంత మంది వైద్య విద్యార్థులు కొన్ని వారాలపాటు తీవ్రమైన వేడి ఆవిరిలో స్నానాలుచేసి (సౌనా బాత్) ఆ తర్వాత తమ వీర్యాన్ని పరీక్షించుకోగా వీర్యకణాల ఉత్పత్తిలో అతి స్వల్పస్థాయిలో తప్ప పెద్దగా మార్పు లేదని తేలింది.

కాబట్టి వృషణాల్ని తాత్కాలికంగా వేడిమికి గురిచేసినంత మాత్రాన లాభం లేదు, చానాళ్ళపాటు విడవకుండా తీవ్రవేడిమికి గురిచేస్తేనే (అనేక రోజులపాటు జ్వరం రావటం లాంటిది) వీర్యకణాల ఉత్పత్తి దెబ్బతింటుంది.

నలిగిపోకుండా....

వృషణాలు శరీరానికి దగ్గరగా జరగటమన్నది ఒక్క చలిమూలంగా మాత్రమే జరగదు. మనం బాగా కోపంగా ఉన్నప్పుడూ, భయంగా ఉన్నప్పుడూ లేక లైంగికంగా ఉద్రిక్తత చెందినప్పుడూ కూడా అవి పైకి జరుగుతాయి. వృషణాల రక్షణకోసం ప్రకృతి చేసిన ఏర్పాటు ఇది.

కోపంగా ఉన్నప్పుడు మన శరీరం పోరాటానికి సన్నద్ధమవుతుంది. భయంతో ఉన్నప్పుడు పారిపోవటానికి సన్నద్ధమవుతుంది. ఈ రెండు సందర్భాలలోనూ వేలాడుతుండే వృషణాలకు రాపిడి మూలంగా అపకారం జరిగే అవకాశం ఉంది. అందుకని అవి శరీరానికి చేరువగా చేరుకుంటాయి.

అలాగే లైంగికంగా ఉద్రిక్తత చెందినప్పుడు ఆ మనిషి రతికి సిద్ధంగా ఉంటాడు. రతి కార్య సమయంలో స్త్రీపురుషుల జననేంద్రియాల వద్ద జరిగే యుద్ధంలో వృషణాలు వేలాడుతూ ఉంటే అవి నలిగిపోయే ప్రమాదం ఉంది. అందుకని మనిషి

ఉద్రిక్తతకు చేరుకోగానే ముందు జాగ్రత్త చర్యగా అవి పైకి జరుగుతాయి.

85 శాతం మంది పురుషులకు వృషణాల సంచిలోని ఎడమవేపు వృషణం కుడివేపు వృషణం కంటే కొద్దిగా కిందికి జారి ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందన్న దానికి సరైన కారణం తెలియదు. నడుస్తున్న సమయంలో రెండూ ఒకదానితో ఒకటి రొరాసుకోకుండా ఉండటానికి ఈ ఏర్పాటు జరిగి ఉంటుందంటారు కొందరు.

'పోపుగారి వృషణాలు సరిగానే వేలాడుతున్నాయి!'

పూర్వం రోములో చర్చిలలో ప్రార్థనలు పాడే బాలురకు గొంతు చెడిపోకుండా ఉండటం కోసం వృషణాలను తొలగించే వాళ్ళు. ఇలా చేయటాన్ని 'కాస్ట్రాటీ' అంటారు. ఇలా చేయటం వాటికన్ సిటీలో అనేక శతాబ్దాలపాటు జరిగింది కాని ఆఖరికి 1878లో ఒక పోప్‌గారు దీనికి స్వస్తి పలికారు.

అసలు వాటికన్ సిటీలోనే ఈ వృషణాలపట్ల ఏదో అబ్సెషన్ ఉందేమో ననిపిస్తుంది. ఎందుకంటే ఒకప్పుడు ఇక్కడ 'ప్రాఫెసీ ఛెయిర్' (భవిష్యత్తును చెప్పే కుర్చీ) అనబడే ఒక కుర్చీ ఉండేది. ఈ కుర్చీ అడుగుభాగం గుర్రపునాడా ఆకారంలో ఉండేది. ఒక పోపు కొత్తగా నియమితుడైనప్పుడు అతడిని ఆచ్ఛాదన లేకుండా ఈ కుర్చీలో కూర్చోబెట్టి అక్కడి అధికారులు గుర్రపునాడా కింది భాగం నుంచి తొంగి చూసి ఆయన స్త్రీకాదు కదా లేక వృషణాలు తొలగించబడ్డవాడు కాదు కదా అనే విషయాన్ని నిర్ధారించుకునే వాళ్ళు. అవి సక్రమంగా ఉంటే ''కొత్త పోపుగారికి వృషణాలు ఉన్నాయి, అవి సవ్యంగానే వేలాడుతున్నాయి'' అంటూ ప్రకటించేవారట!

చదువుతున్న పాఠకుడు కనక పురుషుడైతే అతనికొక చిన్న మనవి - మీరు ఒక వంద, రెండువందలు, మూడు వందలు, నాలుగు వందలు, అయిదు వందలు - అని అనండి, వీటిని పూర్తి చేసేలోపు మీ వృషణాలు 15,000 వీర్యకణాల్ని ఉత్పత్తి చేస్తాయి. ఆశ్చర్యంగా ఉంది కదూ? ఈ ఉత్పత్తి రేటు మీలో రోజంతా ప్రతి దినమూ జరుగుతూనే ఉంటుంది.

సెకనుకు మూడువేల వీర్యకణాల ఉత్పత్తి

జంతువులలా మనకు ఒక సీజనంటూ లేదు. సెకనుకు 3,000 వీర్యకణాల చొప్పున ఉత్పత్తిచేస్తూ అనుక్షణం మనం సెక్సుపరంగా చురుకుగా ఉంటాము. యవ్వనారంభంలో కుర్రవాళ్ళు సెక్సు అనుభవం లేక అతి నిగ్రహంగా ఉంటుంటే నిద్రలో స్ఖలనం జరుగుతూ ఈ వీర్యకణాలు బయటికి పోతుంటాయి. అలా జరగకపోయినాగానీ ఉపయోగించబడని వీర్యకణాల్ని శరీరం తనకు తాను స్వీకరించుతూ ఇంకింపచేసుకుంటుంది.

ఒక మనిషి స్ఖలించినప్పుడు స్తంభించిన అంగం ద్వారా అతను 20 కోట్ల నుంచి 40 కోట్ల దాకా వీర్య కణాలను బయటికి వదులుతాడు ఇంత పెద్ద వీర్యకణాల సంఖ్య మొత్తమూ కేవలం గుండుసూది తలంత పరిమాణం మాత్రమే ఉంటుంది.

ఈ వీర్యకణాలు ప్రోస్టేట్ గ్రంధి విడుదలచేసే ఒక ద్రవంతో కలిసి బయటికి స్ఖలించబడతాయి. ప్రోస్టేట్ గ్రంధి విడుదల చేసే ఈ ద్రవంలో ప్రత్యేకమైన ప్రొటీన్లు, ఎంజైములు, కొవ్వుకణాలు, మొదలైనవి ఉండి అవి వీర్యకణాల రక్షణ కోసమూ, వీర్యకణాలకు పోషకాలుగానూ ఉపయోగపడుతుంటాయి. అంతేకాదు స్త్రీయోనిలోకి ప్రవేశించాక వీర్యకణాలు ఈదుతూ చురుకుగా ముందుకు సాగటానికీ పనికి వస్తాయి.

మూడు అడుగుల దూరందాకా స్ఖలనం

ఒకో స్ఖలనంలోనూ సాధారణంగా మూడున్నర మిల్లీలీటర్లు - అంటే సుమారున ఒక టీ స్పూనుడంత - వీర్యద్రవం విడుదలవుతుంది. కాని చాన్నాళ్లపాటు సెక్సు కార్యానికి దూరంగా ఉన్న ఆరోగ్యవంతుడైన పురుషుడి స్ఖలనంలో ఈ వీర్యద్రవ పరిమాణం ఇంతకు మూడు నాలుగు రెట్లు కూడా ఉండవచ్చు. స్ఖలనంలో ఒక నిర్ణీత వ్యవధిలో వీర్యం జెట్‌లా ఆగి ఆగి విడుదలవుతుంది. సామాన్యంగా ఇది 0.8 సెకను విరామం చొప్పున మూడు లేక నాలుగు సార్లు ఉంటుంది

స్ఖలన సమయంలో వీర్యం మనం ఆశ్చర్యపోయేంత దూరానికి చిమ్మబడటమూ జరుగుతుంది సామాన్యంగా ఇది 7 లేక 8 అంగుళాల దూరం ఉంటుంది. గిన్నీస్‌బుక్‌లోకి ఎక్కిన రికార్డు ప్రకారం స్ఖలన సమయంలో ఒక వ్యక్తి వీర్యం 3 అడుగుల దూరం దాకా చిమ్మబడింది.

విస్ఫోటనంలాంటి సుఖప్రాప్తి

స్ఖలన సమయంలో జరిగే అనుభూతి మనిషికి అద్భుతమైన సుఖానందాన్ని కలిగిస్తుంది. దీనినే 'భావప్రాప్తి', 'సుఖప్రాప్తి' అంటున్నారు. ఈ సుఖప్రాప్తి కోసమే మనుషులు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్ని ఆటంకాలు ఎదురైనా మళ్ళీ మళ్ళీ రొమాన్సు కోసమూ, రతికోసమూ వెంపర్లాడుతుంటారు.

సుఖప్రాప్తి సమయంలో సహజసిద్ధంగా ఉత్పత్తి అయ్యే మార్ఫిన్‌లాంటి రసాయనాలు వెల్లువలా కొట్టుకువస్తాయి. ఈ రసాయనాలు నొప్పిని మరిపింపజేస్తూ మెదడులో సుఖాన్ని అందించే కేంద్రాలను ప్రేరేపింపజేస్తాయి. అదే సమయంలో మెదడులోని ఒక భాగం నరాల కణాల్ని ఫైర్ చేస్తూ ఉంటుంది. మెదడులోని మిగతా కేంద్రాలన్నీ కొద్దిక్షణాలపాటు తాత్కాలికంగా తమ పనుల్ని మానుకుంటాయి. దీనికి కొద్దిగా ముందు దృష్టికేంద్రాలు అకస్మాత్తుగా ఒక పెద్ద విస్ఫోటనంలాంటి తీవ్ర ప్రేరణకు గురి కావటంతో కళ్ళముందు వెలుగులు విరజిమ్మినట్లుగా అనిపిస్తుంది.

పురుషుడి సుఖప్రాప్తికి సంబంధించిన అనుభూతిని మొత్తంగా చెప్పాలంటే ఆ సమయాన అతను మాదకద్రవ్యాన్ని స్వీకరించినట్లుగా నొప్పికీ బాధకూ అతీతంగా ఉండి ఉక్కిరిబిక్కిరి చేసే ఒక ఆనందానుభూతికి లోనవుతాడు. ఆ క్షణాన అతనికి మిగతా ప్రపంచమంతా మరపులోకి జారిపోతుంది. ప్రపంచంనిండా ఇంత మంది జనాభా కిక్కిరిసి ఉన్నారంటే ఆశ్చర్యమేముంది మరి, ఈ సుఖప్రాప్తి కోసం వెంపర్లాట పడటం ద్వారా ఏర్పడే గర్భధారణ మూలంగానే కదా?!

మానవ పురుషాంగంలో రెండు విశిష్టతలు

పిర్యాన్ని వదిలే మానవ శిశ్నం రెండు రకాలుగా విశిష్టతల్ని సంతరించుకుంది. ఒకటి - దాని పరిమాణం! పరిణామ క్రమంలో మన పూర్వీకులైన ఏ జీవికి కూడా ఇంత సైజు పురుషాంగం లేదు. మనకు మూడింతల బరువుండే భారీ గొరిల్లాకు మనకంటే చిన్న శిశ్నం ఉంటుంది. మానవ శిశ్నానికి సంబంధించిన రెండో విశిష్టత - అందులో ఎక్కడా ఎముక లేకపోవటం!

మామూలుగా ముడుచుకుని ఉన్న స్థితిలో మానవుని పురుషాంగం అంగుళం వ్యాసంతో 3 నుంచి $4^{1/2}$ అంగుళాల పొడవు మధ్య ఉంటుంది. అదే పూర్తి స్తంభనను సాధించినప్పుడు $1^{1/4}$ నుంచి $1^{1/2}$ అంగుళం వ్యాసం మధ్యా 5 నుంచి 7 అంగుళాల మధ్య పొడవుతోనూ ఉంటుంది. మనిషికీ మనిషికీ మధ్య ఈ సైజుల్లో తేడా తప్పకుండా ఉంటుంది. రికార్డుకెక్కిన లెక్కల ప్రకారం ఒక వ్యక్తికి స్తంభించినప్పుడు అతి దీర్ఘమైన అంగంగా నమోదుకాబడ్డ సైజు 13.75 అంగుళాలు. అంటే సాధారణ వ్యక్తుల సైజుకి ఇది రెట్టింపు అన్నమాట!

ఒక విచిత్రం ఏమిటంటే మనిషి శరీరం సైజుకీ అతని అంగం సైజుకీ ఏమాత్రం సంబంధం లేదు. పల్చగా పొట్టిగా ఉండే మనిషికి మందపాటి పొడుగైన అంగం ఉండవచ్చు. పొడుగ్గా బలిష్టంగా ఉండే వ్యక్తికి పల్చటి చిన్న అంగమూ ఉండవచ్చు. అలాగే స్తంభన సమయంలో అంగం పైకి లేచే కోణంలో కూడా మనిషికీ మనిషికీ మధ్య తేడా ఉంటుంది. సాధారణంగా ఈ కోణం భూమికి సమాంతరం నుంచి 26 డిగ్రీల పైకి ఉంటుంది. ఈ కోణంలో అది స్త్రీతాలూకు యోని మార్గానికి అనువుగా ఉంటుంది.

పురుషాంగం చివర గొడుగు రూపంలో దాదాపు అర్ధచంద్రాకారంలో 'శిశ్న శీర్షం' అని పిలవబడే భాగం ఉంటుంది. ఈ శిశ్న శీర్షం మిగతా అంగం కంటే కొంచెం లావుగా ఉంటుంది. అంగం ముడుచుకుని ఉన్న దశలో ఈ శిశ్న శీర్షాన్ని శిశ్నం తాలూకు అంగపూర్వచర్మం కప్పి ఉంచుతుంది. ఈ చర్మం శిశ్న శీర్షానికి కవచంగా ఉండి స్తంభన సమయంలో రాపిడికి వొరుసుకోకుండా కూడా కాపాడుతుంది.

స్తంభన సమయంలో తన్నుకొచ్చే రక్తం

వానరం యొక్క పురుషాంగం సన్నగా ఉండి లోపల ఒక చిన్న ఎముకను కలిగి ఉంటుంది. ముందే చెప్పుకున్నట్లుగా మానవుని పురుషాంగంలో ఎముకనేది ఏమీ లేకుండా అతను లైంగికంగా ఉద్రిక్తత చెందినప్పుడు ఆభాగంలోకి రక్తం తన్నుకు వచ్చి ?కి పొడవుగా అవుతుంది. మానవ శిశ్నంలో స్పాంజి లాంటి కణజాలం ఉంటుంది. కణజాలంలో రక్తం నిండుకోవటంవల్ల అలా ఉబికి సాగటం జరుగుతుంది. ఈ ?స్తంభన అతి తక్కువలో తక్కువ 3 సెకన్ల కాలంలో కూడా జరుగుతుంది.

అంగస్తంభన సమయంలో రక్తం అంగంలోకి ప్రవేశించి మళ్ళీ ఉద్రిక్తత తగ్గిపోయేదాకా ఇక అక్కడ నుంచి వెనక్కు వెళ్ళిపోకుండా 'బ్లాక్' అయిపోతుంది.

అంగంలో జరిగే రక్తం తాలూకు 'ట్రాఫిక్ జామ్' లాంటి పరిస్థితి ఇది! రక్తం అంగంలో ఇలా నిల్చిపోవటంవల్ల అంగం గట్టిగా కర్రలా బిగుసుకుని ఉండి స్త్రీ యోనిలో వెనక్కూ ముందుకూ కదలటానికి వీలుగానూ ఆమెకు హఠాత్తుగా జరిగే భావప్రాప్తి సమయంలో నలిగిపోకుండా ఉండటానికీ ఉపకరిస్తుంది.

స్త్రీ ఆనందానికి అనుకూలంగా మానవపురుషాంగం

మానవ పురుషాంగ నిర్మాణంలో ఎముక లేకపోవటం, లావుగా ఉబకటం లాంటి లక్షణాలు రతికార్య సమయంలో స్త్రీ ఆనందం కోసం ప్రకృతి అందించిన వరమేమోననిపిస్తుంది. మగ వానరాల పురుషాంగం చిన్నగా సన్నగా ఉండటం మాత్రమే కాక అవిమూడు నాలుగు 'థ్రస్ట్'లతో రతిని పూర్తి చేసేస్తాయి. కాబట్టి ఆ సమయంలో ఆడవానరం పెద్దగా ఆనందాన్ని పొందే అవకాశం అంతగా ఉండదు. సరికదా మానవస్త్రీ పొందే భావప్రాప్తి అంటూ దానికి అసలుండదు. కాని మానవులకు సంబంధించి రతి అలా త్వరగా అయిపోవటం కాకుండా ముందు కొంత ప్రేరణా, ఆ తర్వాత యోనిలో ప్రవేశించాక పురుషాంగం ముందుకూ వెనక్కూ థ్రస్ట్‌ల్ని జరుపుతూ స్త్రీకి అమితమైన ఆనందాన్నీ ఉద్రిక్తతనూ కలిగిస్తుంది.

స్త్రీ యోని తాలూకు అధరాలు అతి సున్నితంగా ఉండి పురుషాంగపు రాపిడి జరిగినప్పుడల్లా ఆమెలో ఆనందకెరటాల్ని రేపుతాయి. ఆమె ఉద్రిక్తత పరాకాష్టకు చేరుకుంటున్న కొద్దీ యోని అంతరాధరాలూ బాహ్యాధరాలూ రక్తంతో ఉబికి అంతకు ముందుకంటే రెండింతల సైజుకు పెరిగి అతి సున్నితత్వాన్ని సంతరించుకుంటాయి. ఈ అతి సున్నితత్వంలో రతి కొనసాగిన కొద్దీ ఆమె క్లైమాక్సుకు దగ్గరవుతూ ఆఖరున పురుషునికంటే అత్యంత ఎక్కువగా ఆనందానుభూతికి లోనవుతుంది. ఈ క్లైమాక్సుకు సంబంధించిన ఆనందమే స్త్రీపురుషులనిద్దరినీ ఒక బంధంగా కట్టిపడేస్తుంది. జంతవువులకూ మనకూ తేడా ఉన్నది ఇక్కడే -

పురుషాంగానికి సరిపడా యోని

యోని ద్వారానికి కొద్దిగా పైన స్త్రీకి చిన్న బుడిపెలాంటి భాగం ఉంటుంది. దీనిని 'యోనిశీర్షం'గా పేర్కొంటారు. స్త్రీకి ఉండే ఈ యోని శీర్షం పురుషాంగానికి ప్రత్యామ్నాయం లాంటిదంటారు కొందరు.

స్త్రీ ఉద్రిక్తత చెందిన సమయంలో యోని శీర్షంలోకి కూడా రక్తం ప్రవహించి మిగతా యోనిభాగం లాగే ఇది కూడా సున్నితత్వాన్ని సంతరించుకుంటుంది. కొందరు రతికి ముందు యోని శీర్షానికి ప్రేరణ కలిగిస్తారు. లేకపోతే రతి సమయంలో పురుషాంగపు థ్రస్ట్‌మూలంగా దానికి రాపిడి కలిగి స్త్రీ ఆనందాన్ని పొందుతుంది.

స్త్రీ యోని సుమారుగా 3 అంగుళాల పొడవు (లోతు) ఉంటుంది. లైంగిక ఉద్రిక్తతా సమయంలో ఇది దరిదాపుగా 4 అంగుళాల సైజుకు వ్యాకోచాన్ని పొందుతుంది. అంటే ఎంత చిన్న పురుషాంగమైనాగాని స్త్రీ యోని లోపల చివరికంటా వస్తుందన్నమాట. పురుషుడు స్త్రీయోనిలో స్ఖలనం జరిపినప్పుడు అతడి

వీర్యకణాలు ఆమె తాలూకు ఫాలోపియన్ గొట్టాలలోకి ఈదుకుంటూ పోయి అక్కడ అండం విడుదలై సిద్ధంగా ఉంటే దానితో సంయోగం చెంది ఒక కొత్త జీవితానికి అంకురార్పణ చేస్తాయి. ఫాలోపియన్ గొట్టాల పొడవు నాలుగు అంగుళాలే ఉన్నా వీర్యకణాలు ఆ మార్గాన్ని అధిగమించటానికి కొన్ని రోజుల సమయం పడుతుంది.

సున్తీ

ఇంత సున్నితమైన జననేంద్రియాన్నీ మనుషులు వాటి మానాన వాటిని వదిలేయక రకరకాల కారణాలతో రకరకాలుగా వేధిస్తున్నారని చెప్పవచ్చు. అలా వేధించే వాటిలో 'సున్తీ' అనే ప్రక్రియ ఒకటి -

శిశ్నశీర్షాన్ని కప్పి ఉంచే అంగపూర్వ చర్మాన్ని శస్త్ర చికిత్స ద్వారా తొలగించటాన్ని 'సున్తీ' అంటారు. అనేక దేశాలలో అనేక మంది పురుషులు మతపరమైన కారణాలవల్ల కానీండి, ఆరోగ్య కారణాలవల్ల కానీండి, సున్తీని చేయించుకుంటున్నారు. కొన్ని సమాజాలలో పిల్లవాడికి యవ్వనం చిగురించే సమయాన సున్తీ చేస్తే మరికొన్ని సమాజాలలో పిల్లవాడు పుట్టిన కొద్దిసేపటిలోనే చేసేస్తున్నారు.

సున్తీని చేయించుకోవటంవల్ల ఆ వ్యక్తికి లైంగిక ప్రవర్తనలో కలిగే మార్పు అంటూ ఏమీ ఉండదు. లైంగిక ఉద్రిక్తతలోగానీ. అంగస్తంభలోగానీ, స్ఖలనంలోగానీ, స్త్రీని రంజింపజేయటంలోగానీ ఏ మార్పూ ఉండదు.

యూదులు, ముస్లిమ్‌లు మతపరమైన నమ్మకాల మూలంగా సున్తీ చేయించుకుంటారు. తరతరాల నుంచీ వారిలో ఈ ఆచారం నాటుకుపోయి ఉంది. అమెరికా, కెనడాలాంటి దేశాలలో సున్తీ చాలా సాధారణం. కాని యూరపులో మాత్రం ఎవరూ సున్తీ చేయించుకోరు.

సున్తీకి సంబంధించి ఆరోగ్య కారణాల నుంచి చూస్తే -

అంగ పూర్వ చర్మం కింద తెల్లగా జిగటగా ఉండే సిగ్మా అనే పదార్థం ఏర్పడుతుంది. ఎప్పటికప్పుడు దానిని శుభ్రం చేసుకోకపోతే దుర్వాసనను వెలువరించటమేకాక దురదను కూడా కలిగిస్తుంది. సున్తీని చేయించుకోవటం మూలంగా ఈ ఇబ్బంది తొలగిపోతుంది.

సిగ్మాను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకుండా అలా ఉంచేసే అలవాటు చేసుకుంటే అనేక సంవత్సరాల తర్వాత (ఏ యాభయి సంవత్సరాలకో) కాన్సరు వచ్చే ప్రమాదమూ ఉంది. కాబట్టి సున్తీ చేయించుకోని వాళ్ళు బాల్యం నుంచీ స్నాన సమయంలో సిగ్మా కడిగేసుకొనే అలవాటు చేసుకోవటం అవసరం.

మరికొందరికి అంగపూర్వ చర్మం శిశ్న శీర్షాన్ని పట్టుకుని ఉండి వెనక్కు ...గితే రాకుండా మూత్ర విసర్జన సమయంలోనూ, రతి సమయంలోనూ, ...స్తప్రయోగ సమయంలోనూ నొప్పిని కలగజేస్తుంటుంది. ఇలాంటి వాళ్ళకోసం ...క్టర్లు సున్తీని సజెస్ట్ చేస్తుంటారు.

ఆడపిల్లలకూ సున్తీ

కొన్ని సమాజాలలో ఆడపిల్లలకు సున్తీ చేయటం కూడా రివాజు. పశ్చిమ దేశాలలో ఇది చాలా అరుదు. కాని 1937లో టెక్సాస్‌లోని డాక్టరు ఒకాయన స్త్రీలలో జడత్వాన్ని వదిలించాలంటే యోని శీర్షాన్ని తొలగిస్తూ సున్తీ చేయటం మంచిదనే ఒక వింత వాదనను వినిపించాడు.

ఆఫ్రికాలోనూ మధ్య ఆసియాలోని కొన్ని ప్రాంతాలలోనూ మలేషియా, ఇండోనేషియాలోనూ ఆడపిల్లలకు సున్తీ చేసే ఆచారం ఉంది. స్త్రీ యోని తాలూకు బాహ్యానికి కనిపించే అధరాలు, యోని శీర్షాన్ని తొలగించే ఈ సున్తీ సంప్రదాయం అమానుషమైనదేనని చెప్పాలి.


ఈనాడు ప్రపంచంలో సున్తీకి గురికాబడ్డ స్త్రీలు సుమారుగా 7 కోట్ల 40 లక్షల మంది ఉన్నట్లు అంచనా. ఈ సున్తీకి సంబంధించిన కొన్ని మరీ భయంకరమైన సంప్రదాయలలో స్త్రీ యోని అధరాలు, యోని శీర్షాన్ని తొలగించటం మాత్రమే కాక మూత్రానికి మూత్రద్వారాన్ని వదిలి మిగతా యోని రంధ్రాన్ని సిల్కు దారంతో కుట్టేయటంలాంటి అమానుష చర్యలు కూడా చోటు చేసుకుంటున్నాయి.



ఈ ఆపరేషను అయిపోయాక కొన్నాళ్ళపాటు ఆ పిల్ల కాళ్ళను రెంటినీ దగ్గరగా కట్టేసి ఉంచుతారు. అలా చేయటంవల్ల ఆ భాగం సహజంగా మూసుకుపోతుంది తర్వాత వాళ్ళకు పెళ్ళిళ్ళయాక భర్తలు మూసుకుపోయిన ఆ చిన్ని యోని రంధ్రాన్ని బలవంతాన పగలగొట్టి తమ పురుషత్వాన్ని చాటుకోవటం జరుగుతుంది. ఆ సమయాన రతి ఎంత బాధాకరంగా ఉంటుందో ఆలోచించుకోవచ్చు.

భయంకరమైన ఈ ఆచారం ఓమన్, దక్షిణ యెమెన్, తూర్పు కెన్యా, మాలి, సోమాలియా, సూడాన్, దక్షిణ ఈజిప్టు, ఇథియోపియా లాంటి దేశాలలో ఉంది. ఈ ఆచారం మూలంగా అక్కడి స్త్రీలకు ఏమాత్రం సెక్సు సుఖం ఉంటుందో ఊహించుకోవచ్చు.





19 కాళ్ళు

మన శరీరంలో ఏ ఇతర భాగంతో పోల్చి చూసినా కాళ్ళు పొడవుగా ఉంటాయి. ఇవి మన శరీరపు ఎత్తులో దాదాపు సగ భాగం ఉంటాయి. మనిషి బొమ్మను వేయదల్చుకున్నప్పుడు ఆర్టిస్టులు తమ స్కెచ్‌లో శరీరం మొత్తాన్నీ నాలుగు సమ భాగాలుగా విభజించుకుంటారు :

పాదం అడుగు నుంచి మోకాలి చిప్ప దాకా.

మోకాలి చిప్ప నుంచి మొల దాకా.

మొల భాగం నుంచి ఛాతీ చనుమొన దాకా.

అక్కడి నుంచి తలపైభాగం దాకా.

ఇవీ యుక్త వయస్సు తర్వాత మనిషి శరీరంలో ఉండే నాలుగు సమభాగాలూ.

అయితే యుక్త వయస్సుకు ముందు పిల్లల శరీరపు కొలతలు ఇందుకు కొంచెం భిన్నంగా ఉంటాయి. పిల్లలలో పాదం నుంచి మొలదాకా ఉండే కాళ్ళ భాగం కంటే మొలనుంచి పైకి ఉండే శరీర భాగం కొంచెం పొడవుగా ఉంటుంది.

మన కాళ్ళలో నాలుగు ఎముకలుంటాయి:

బలంగా ఉండే తొడ ఎముక - మన శరీరంలో కెల్లా పొడవుగా ఉండే ఎముక ఇదే.

మోకాలు చిప్ప - మోకాలు వద్ద ఎముకల జాయింట్‌కి ఇది రక్షణ కవచంగా ఉపయోగిస్తుంది.

ఆ కింద పక్క పక్కనే ఉండే టిబియా, ఫిబులా అనబడే మరో రెండు ఎముకలూ....

357 మైళ్ళు ఏకబిగిన నడక

బాగా అభివృద్ధి చెందిన తొడకండరాలు, కాలి పిక్కలతో మనం నడపగలం. పరుగెత్తగలం. గెంతగలం. తన్నగలటం. డాన్స్ చేయగలం. ఈదగలం. ఆయా క్రీడలలో నమోదయిన రికార్డులను బట్టి (తరచుగా ఇవి మారుతుంటాయి): ఒక మనిషి ఆరు రోజులపాటు ఆగకుండా ఏకబిగిన 357 మైళ్ళు నడిచాడు.

మరో వ్యక్తి అయిదు రోజులపాటు ఆగకుండా 353 మైళ్ళు పరుగెత్తాడు.

మరో వ్యక్తి మూడున్నర రోజులపాటు ఏకబిగిన ఈది 299 మైళ్ళు అధిగమించాడు.

ఇంకొకరు ఏడడుగల ఎనిమిది ముప్పావు అంగుళాల (2 35 మీటర్ల) ఎత్తుకు ఎగిరితే మరొకళ్ళు లాంగ్‌జంప్‌లో 29 అడుగుల 2$^{1/2}$ అంగుళాల (8.90 మీటర్లు) దూరం దూకటం జరిగింది.

లక్షలాది సంవత్సరాలపాటు వేటలో జంతువుల్ని తరమటంలో మనిషి ప్రదర్శించిన శిక్షణకు చిహ్నంగా పైరికార్డుల్ని చెప్పుకోవచ్చు. సహనానికీ సత్తువకూ చిహ్నంగా కాళ్ళను ఉదహరిస్తారంటే పెద్దగా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.

పొడుగు కాళ్ళు సమ్మోహకాలు

సెక్సుకు సంబంధించి సమ్మోహక భాగాలుగా కూడా కాళ్ళను వర్ణించుతారు. పిల్లల కాళ్ళ కంటే పెద్దవాళ్ళ కాళ్ళు పొడవుగా ఉంటాయి. కాబట్టి లైంగిక పరిపక్వతకు కాళ్ళను చిహ్నంగా చెబుతారు. 'ఆమె కాళ్ళు చంకలదాకా ఉన్నాయిరా' అని ఎవరన్నా అన్నారంటే ఆ స్త్రీ దాన్ని తన పట్ల మెచ్చుకోలు మాటలు కింద స్వీకరించవచ్చు. శరీరం తాలూకు అందపు పొగడ్తల్లో కాలి పొడవుకు అంతటి ప్రాముఖ్యత ఉంది!

పశ్చిమ దేశాలలో స్త్రీలు పురుషుల్ని రెచ్చగొట్టటానికి తమ కాళ్ళ అందాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తారు. అక్కడ దుస్తుల డిజైన్లలో వివిధ కాలాలలో వివిధ రకాలుగా కాళ్ళ ప్రదర్శనకు స్థానం కల్పించబడింది. క్రితం శతాబ్దంలో స్త్రీ కాలిచీల మండలం కనిపిస్తేనే దాన్నొక భయంకర అసభ్య ప్రదర్శన కింద భావించేవారు. కాళ్ళ ప్రవర్తన తేవటమే అప్పటి సభ్య ప్రపంచంలో నిషిద్ధంగా ఉండేది.

మొదటి ప్రపంచయుద్ధం తర్వాత పశ్చిమ దేశాలలో స్త్రీలు కాళ్ళను దాచుకోవటం బాగా తగ్గిపోయింది. 1920 ప్రాంతాలలో యువతులు కాలిపిక్కల దాకానూ మోకాళ్ళ దాకానూ బయటికి కనపడేటట్లు వస్త్రధారణ చేసుకోనారంభించారు. కొందరు పురుషులు దీనిని భరించలేక నైతిక విలువలు పడిపోతున్నాయని ఆధునిక అమ్మాయి మరీ బజారు స్త్రీలా తయారవుతోందనీ గగ్గోలు పెట్టారు. కొన్ని కంపెనీలు తమ ఉద్యోగినులు మోకాళ్ళ దాకా కనిపించే స్కర్టులు ధరించి పనిలోకి రావటాన్ని నిషేధించటమేకాక అలా వచ్చిన స్త్రీలను ఉద్యోగం నుంచి పీకేసారు కూడా.


కాళ్ళు కనిపించే వస్త్రధారణ పట్ల సంప్రదాయకులు ఆందోళన చెందటానికి కారణం లేకపోలేదు. మోకాళ్ళ దాకా కాళ్ళు రెండూ కనిపించాయంటే ఆ కాళ్ళు రెండూ కలుసుకునే పై భాగం వేపు మన ఊహలు వెళ్ళటం సహజం. అందుకే వాళ్ళంతగా గగ్గోలు పెట్టటం....

స్కర్టుల ఫ్యాషన్లకూ ఆర్థిక వ్యవస్థకూ సంబంధం

యువతులు ధరించే స్కర్టులు ఈ శతాబ్దంలో ఒకో కాలంలో ఒకో ఫ్యాషన్‌ను

సంతరించుకున్నాయనిపిస్తుంది స్కర్టుల ఫ్యాషన్లను దశాబ్దాల వారీగా పరిశీలించి నప్పుడు:

ఆర్థిక వ్యవస్థ సజావుగా ఉన్న 1920 దశకంలో పొట్టి స్కర్టులు ఫ్యాషను కింద ఉండేవి. అదే ప్రపంచం నిండా తీవ్రమైన ఆర్థిక మాంద్యం అలముకున్న 1930 దశకమూ, 1940 దశకపు చివరి దాకానూ పొడుగాటి స్కర్టులు ఫ్యాషను కింద చెలామణీ అయ్యాయి. మళ్ళీ ఆర్థిక వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉన్న 1960 దశకంలో (ఈ దశకాన్ని స్వింగింగ్ సిక్స్‌టీస్ అన్నారు) అతి పొట్టి స్కర్ట్లు చోటు చేసుకున్నాయి.



పైన చెప్పిన ఆయా ఫ్యాషన్లను గమనించితే ఆయా కాలాలలోని యువతులు సమాజపు మూడ్‌ని బట్టి తమలోని ఆశా భావాన్నీ ఆత్మవిశ్వాసాన్నీ తమ వస్త్రధారణ ద్వారా - అంటే పొడుగాటి స్కర్టులు, పొట్టి స్కర్టుల ద్వారా - ప్రదర్శించుకున్నారా అనిపిస్తుంది. ఎందుకంటే ఆశావాదమూ, ఆత్మవిశ్వాసమూ మనలోని లైంగికత్వాన్ని ప్రదర్శించుకోవటంలో కనిపిస్తాయి. ఆర్థిక మాంద్యపు దినాలలో యువతులు తమలోని ఈ పాజిటివ్ మూడ్స్‌ని తమ లైంగికత్వాన్ని (అంటే శరీర భాగాల్ని) పొట్టి స్కర్టులు ధరించటం ద్వారా బయట పెట్టుకునే వాళ్ళని అంటాడు డెస్మండ్ మోరిస్ అనే ప్రముఖ ఆంత్రపాలజిస్టు.


స్టేటస్ ప్రదర్శనలోనూ స్కర్టుల ఫ్యాషను

అలాగే మరో కారణం కూడా ఉండవచ్చును. ఆర్థికమాంద్యపు కాలంలో

మనిషి నడిచే విధానం

మనం నడుస్తున్నప్పుడు శరీరంలోని వివిధ కండరాలు అందులో పాలు పంచుకుంటాయి. మెదడులోని చలన కేంద్రం (Motor Cortex)నుంచి ఆజ్ఞలను అందుకున్న ఆయా కండరాలు ఒక క్రమంలో సంకోచిస్తూ, వ్యాకోచిస్తూ





సిగ్నల్స్ అందే విధానం


నడవాలనే సిగ్నల్స్ మెదడులోని చలనకేంద్రం (Motor Cortex) నుంచి వెన్నెముక, నెర్వ్ ఫైబర్స్ ద్వారా ఆయా కండరాలకు అందుతాయి. ఆ తర్వాత -

1. ఎడమ పాదం నేలమీద ఆనగానే కుడి చేయి ముందుకు కదలి కుడి పాదం నేలకంటా ఆనుతుంది.



మనిషి నడిచే విధానం

తమ పనిని నిర్వహించుకుంటూ [illegible] కండరాల నుంచి కీళ్ల [illegible] (Feed back)గా [illegible] సమాచారంతో నడక [illegible] సక్రమంగా జరిగిపోతుంది.





2. ఎడమ పాదం శరీరపు బరువు మొత్తాన్నీ మోయగానే వెనక నుంచి కుడిపాదం పైకి లేస్తుంది.

3. [illegible]



మామూలు మనుష్యులు అంటే మధ్యతరగతి నుంచి కింది జనాభా దుస్తులకు పెద్దగా డబ్బు ఖర్చు పెట్టలేని స్థితిలో ఉంటారు. పై తరగతుల వాళ్ళు మాత్రం దుస్తులకు ఎక్కువ ఖర్చు పెట్టటం ద్వారా (అంటే పొడుగాటి స్కర్టులు కుట్టించుకోవటం ద్వారా) మిగతావాళ్ళ మీద తమ ఆధిక్యతను రుజువు పర్చుకునే ప్రయత్నంలో ఉంటారు. అంటే ఈ కాలంలో ఎవరు పొడుగాటి స్కర్టును కుట్టించుకుంటే వాళ్ళు ఉన్నత వర్గీయుల కింద చెలామణీ అవ్వగలుగుతారు.

సామాన్యంగా కింది తరగతుల వాళ్ళు పైతరగతుల వాళ్ళ ఫ్యాషన్లను అనుకరించుతూ తామూ పైతరగతికి చెందినవాళ్ళుగా అనిపించుకోవాలని చూస్తారు కాబట్టి సహజంగానే ఈ తరగతుల వాళ్లు కూడా తమకు స్థోమత ఉన్నా లేకున్నా వానిటీ కోసం పొడుగాటి స్కర్టుల్ని కొనుక్కోవటానికి వెంపర్లాడుతారు. ఈ రకంగా ఆర్థిక మాంద్యపు దినాలలో పొడుగాటి స్కర్టు ఫ్యాషను అవుతుంది.

ఇక ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండే కాలానికి వస్తే, ఈ కాలంలో డబ్బులు చేతిలో పుష్కలంగా ఆడుతుంటాయి. కాబట్టి ప్రతి వాళ్ళూ బట్టలకు బాగానే ఖర్చు చేయగలుగుతారు. అంటే పొడుగాటి స్కర్టుల్ని వేసుకోగలుగుతారు. సహజంగా పైతరగతుల వాళ్ళు ఎప్పుడూ కింది తరగుతల వాళ్ళకు భిన్నంగా ఉండి తమ ప్రత్యేకతను చాటుకోజూస్తుంటారు. ఎప్పుడైతే కింది తరగుతల వాళ్ళు పొడుగాటి స్కర్టులను అనాయాసంగా కొనుక్కోగలిగే స్థితికి వచ్చారో అప్పుడు పైతరగతుల యువతులు తమ ప్రత్యేకతను చాటుకోవటం కోసం పొట్టి స్కర్టులలోకి దుముకుతారు. వేలంవెర్రిగా మళ్ళీ కింది తరగతుల వాళ్ళు వీళ్ళను అనుకరించుతూ పొట్టి స్కర్టుల ఫ్యాషనులోకి వస్తారు. పైతరగతుల వాళ్ళకీ కింది తరగుతల వాళ్ళకీ మధ్య ఇదొక విచిత్రమైన ఎలుకా పిల్లీ ఆటలా నడుస్తుంటుంది.

స్కర్టుకంటే చీర కట్టు ఎక్కువ వెర్రెత్తిస్తుంది

పొట్టి స్కర్టుల్ని ధరించటం మూలంగా కాళ్ళలో ఎక్కువ భాగం బయటికి కనిపిస్తూ పురుషులను రెచ్చగొడుతుంటుంది. అయితే ఇందులో ఒక అసౌకర్యం లేకపోలేదు. కాళ్ళు మాటిమాటికీ కనిపిస్తుండటం మూలంగా క్రమంగా పురుషుడికి ఆ కనిపించే భాగాల పట్ల ఆకర్షణ తగ్గిపోయే అవకాశం వుంది.

క్లబ్బుల్లో స్ట్రిప్ టీజ్ ప్రదర్శనల్ని గమనించండి, ప్రారంభంలో ఆ స్త్రీలు వొంటినిండా దుస్తుల్ని ధరించి ఉండి నిదానంగా క్రమక్రమంగా ఒకో వలువనూ వొలుస్తూ చూపరుల గుండెల్లో రైళ్ళను పరిగెత్తిస్తారు. అలా కాకుండా వాళ్ళు స్కర్టులాంటి ఏ చిన్న దుస్తులనో ధరించి ఒకటి రెండు దఫాలుగా వాటిని వొలిచేసి శరీరాన్ని చూపించారనుకోండి, ప్రేక్షకులలో కలగాల్సినంత థ్రిల్ కలగదు....

ఎప్పుడూ స్కర్టుల్ని ధరించే అమ్మాయిలు కూడా అంతే. వీళ్ళు తమ ప్రియుల్నిగానీ భర్తల్నిగానీ దుస్తుల్ని తొలగించేప్పుడు రెచ్చగొట్టాల్సినంత మోతాదులో రెచ్చగొట్టలేరు. కాళ్ళను పూర్తిగా మరుగుపరిచి ఉంచే మన భారతీయ మహిళల

వస్త్రధారణ (అంటే చీరకట్టు) ఈ విషయంలో అమ్మాయిలు...
నిండా చీర కట్టుకున్న స్త్రీ నీళ్ళలోకి అడుగుపెడుతూ...
లాక్కున్నాగాని చూపురుల గుండెలు గుభేలుమంటాయి ...
తొలగిస్తున్నప్పుడు ఆమె కాళ్ళు ఇంకెంత తమకాన్ని రేకెత్తిస్తాయో ...

పాంటు ధరించే అమ్మాయి

ఈ స్కర్టుల గురించి చెప్పుకొచ్చినదంతా పశ్చిమ దేశాలకు ...
నగర ప్రాంతాలకూ వర్తిస్తుంది. యనభయ్యవ దశకం వచ్చేసరికి ...
పట్ల మోజు తగ్గిపోయి ఫాంటులు, జీన్స్, షర్టులు ఫ్యాషన్లు ...
ఒక రకంగా ఇవి మగ దుస్తులు ఈ దుస్తుల్ని ధరించటం ద్వారా స్త్రీలు ...
మేమూ సమానులమే' నంటూ తమలోని ఫెమినిజపు భావాల్ని ...
చేస్తుంటారు.

కాళ్ళకు అంటి పెట్టుకుని ఉండే జీన్స్‌ని ధరించటం ...
లాభము, నష్టమూ రెండూ కలిగాయి.



లాభమేమిటంటే ...
మరీ అంటి పెట్టుకుని ఉండటం ...
కాళ్ళు రెండూ కలుసుకునే ...
బహిర్గతమై పురుషుడి దృష్టిని ...
ప్రత్యేకంగా ఆకర్షించుకో ...

నష్టం ఏమిటంటే ...
తాలూకు కోమలత్వం జీన్స్ ...
మొరటుతనం కింద ...
పురుషుడి మెదడుకు అందించ...
మోహ భావాల్ని అందించలేక ...
అంతేకాక అతిడి ఊహాశక్తికి ...
కుదేలు పరిచింది. ...
అయినాగానీ పురుషుడు ...
స్కర్టును పైకి లేపినంత ...
జీన్‌ఫాంటును పైకి లేపలేడు ...
తొలగించటానికి అతను ...
పడాల్సి వుంటుంది

పురుషుడి కాళ్ళు ఆస్తి బలమైన కండరాలు!

పురుషులకు ...
నంతలో బలమైన కండరాలు కలిగి ...

కాళ్ళు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఏది ఏమైనా స్త్రీల కాళ్ళు సెక్సుపరంగా రేకెత్తించినంత కుతూహలాన్ని పురుషుల కాళ్ళు రేకెత్తించలేవు. అయితే ఈ పాత్రను అతని ఛాతీ, పొత్తికడుపు సమర్థవంతంగా నిర్వహించగలవు!

మనుషుల కాళ్ళు రకరకాల భంగిమల ద్వారా ఆయా సిగ్నల్స్‌ని వెలువరిస్తుంటాయి. కాళ్ళకు సంబంధించి మూడు ప్రధానమైన ప్రాథమిక భంగిమలున్నాయి అవి -

కాళ్ళను ఎడంగా ఉంచటం, కాళ్ళనుదగ్గరగా ఉంచటం, కాళ్ళను మెలివేయటం....


నిలబడి ఉన్నప్పుడుగానీ, కూర్చుని ఉన్నప్పుడుగానీ, పడుకుని ఉన్నప్పుడుగానీ కాళ్ళను ఎడంగా ఉంచటం ఆ వ్యక్తి నిలకడతనాన్నీ, కాన్ఫిడెన్సునీ, లైంగికత్వాన్నీ తెలియజేస్తుంది.


మనిషికి నడక ఎలా అలవడింది?

మానవ పరిణామ క్రమంలో మనకు నడక ఎలా అలవడిందో తెలుసుకోవాలంటే ఇక్కడున్న బొమ్మల్ని బట్టి గ్రహించవచ్చు. ప్రారంభంలో మనం నాలుగు కాళ్ళమీద నడిచే వాళ్ళం. క్రమేపీ ముందు రెండు కాళ్ళూ రెండు చేతుల కింద రూపుదిద్దుకుని ఇదుగో, ఇప్పుడున్న రెండు కాళ్ళమీద నడిచే మానవస్థితికి చేరుకున్నాము. ఈ రెండు పేజీలలో బొమ్మల్ని గమనించండి.......












12
1
2
3
4
5
7
8
9
10
11







కాళ్ళు ఎడంగా ఉంచి నిలబడే భంగిమ

పాదాలను స్థిరంగా నేల మీద ఆనించి కాళ్ళను ఎడంగా ఉంచి నిలబడటం రిలాక్సింగ్‌గానూ బాలెన్సుతోనూ ఉండటాన్ని సూచిస్తుంది సాధారణంగా ఈ భంగిమను ఇతరుల మీద అధికారాన్ని చెలాయించే మనుషులు దర్పసూచకంగా పాటిస్తుంటారు.

మనిషికి అతిముఖ్యమైన సెక్సు భాగాల్ని రక్షించుకోవటానికి ఏ ప్రయత్నమూ చేయని ఈ భంగిమలో ఆ మనిషి స్టేటస్ ప్రతిఫలిస్తుంది 'నా స్టేటస్ మూలంగా నా ఈ శరీర భాగానికి అపకారం చేసే దమ్ములు ఎవరికీ ఉండవు' అనే నిర్లక్ష్యభావం కనిపిస్తుంది ఈ భంగిమలో. అతను పొందే ఈ స్టేటస్ దర్పం ఆర్థిక పరమైనదీ కావచ్చు. శరీరబలానికి చెందినదీ కావచ్చు.

కూర్చొని కాళ్ళు ఎడంగా ఉంచే భంగిమ

కూర్చొని కాళ్ళు రెండూ ఎడంగా ఉంచే భంగిమ మరో రకమైనది. ఈ భంగిమలో దర్పము, ఆత్మవిశ్వాసమూ రెండూ ఉంటాయి.

కాకపోతే నిలబడ్డ భంగిమలో సెక్సు భాగాలు నేలవేపుకు గురి అయి వుంటే ఈ కూర్చొని ఉన్న భంగిమలో సూటిగా ఎదుటివేపుకు గురి అయి ఉంటాయి. ఈ కారణంవల్ల ఇందులో సెక్సు పరమైన ప్రదర్శన అధికంగా ఉంటుంది.

కూర్చుని కాళ్ళు రెండూ ఎడంగా ఉంచే భంగిమలో అతను లేక ఆమె బట్టలు లేకుండా ఉంటే ఈ సెక్సు ప్రదర్శన ఏ పాటిదో స్పష్టంగా అర్థమవుతుంది. బట్టలు ఉన్నప్పుడయినా గాని ఈ భంగిమ చూపరుల గుండెల్లో వేసే ముద్ర తక్కువదేమీ కాదు.

పడుకుని కాళ్ళు ఎడంగా ఉంచే భంగిమ పైభంగిమ ప్రభావాన్నే కలిగి ఉంటుంది కాని ఆ ప్రభావం స్థాయి కొంచెం తక్కువగా ఉంటుంది.

కాళ్ళు దగ్గరగా ఉంచుకోవటం వొళ్ళు దగ్గర పెట్టుకునే భంగిమ

నిలబడిగానీ కూర్చునిగానీ కాళ్ళు దగ్గరగా ఉంచే భంగిమ మర్యాదనీ, వొళ్ళు దగ్గర పెట్టుకోవటాన్నీ, ఎదుటివ్యక్తి ముందు తలవొగ్గి ఉండటాన్నీ సూచిస్తుంది.

క్రీడాకారుడూ మిలిటరీ మనిషీ పెరేడ్ సందర్భంలో కాళ్ళు దగ్గరగా ఉంచి అటెన్షన్ పొజిషన్‌లో నిలబడతారు. వొళ్ళు దగ్గర పెట్టుకుని ఉండటానికి సూచనలివి. స్కూలు గ్రూపు ఫొటో కోసం పిల్లలు ఇలాగే నిలబడతారు.


కాళ్ళు దగ్గరగా ఉంచుకుని కూర్చునే స్త్రీ

వెధవ వేషాలేయని గౌరవనీయమైన సలక్షణ స్త్రీ నలుగురులో ఉన్నప్పుడు కుర్చీలో కాళ్ళు రెండూ దగ్గరకు ఉంచుకుని కూర్చుంటుంది.

ఎదురుగా ఉన్న వాళ్ళు స్త్రీలయితే ఈ భంగిమలో ఆమె ' నా సెక్సు భాగాల్ని చూపిస్తూ మీకు కోపాన్ని కల్గించదల్చుకోలేదు' అని పరోక్షంగా చెబుతుంటుంది.

అలాగే ఆ నలుగురిలో పురుషులు కూడా ఉంటే ఆమె 'నా సెక్సు భాగాల్ని చూపించేంతట తేలికపాటి మనిషిని కాదు' అని చెబుతుంటుంది వాళ్ళకు.

ఇక మూడోది కాళ్ళు మెలివేసే భంగిమ!



కాలు మీద కాలు వేసుకుని కూర్చునే స్త్రీ

పూర్వం నలుగురిలో ఉన్నప్పుడు స్త్రీ కాలు మీద కాలు వేసుకుని కూర్చోవటం అసభ్యతా లక్షణంగా భావించబడేది. అలా కూర్చునే స్త్రీకి సంప్రదాయిక లక్షణాలు లేవన్నట్లుగా భావించేవాళ్ళు.

కాళ్ళు రెండూ దగ్గరగా ఉంచుకున్నప్పుడు గభాల్న లేవటానికి వీలుగా ఉంటుంది కాని కాలిమీద కాలు వేసుకున్నప్పుడు అలా లేవటానికి వీలుండదు సరికదా ఆమెకు ఇప్పుడప్పుడే లేచి వెళ్ళే ఉద్దేశ్యం లేదన్నట్లుగానూ కనిపిస్తుంది. ఈ భావాన్ని కలిగించటం ఒక రకంగా నిర్లజ్జాకర లక్షణమే!

స్త్రీలు కాలిమీద కాలు వేసుకోటంలో స్వల్పపాటి తేడాలతో రకరకాల భంగిమలున్నాయి. అవి

1. చీలమండలానికి చీల మండలాన్ని మెలివేయటం :

కాలు మీద కాలు వేసుకుని కూర్చునే భంగిమలలో ఇది అత్యంత సభ్యతాయుతమైనది. దాదాపుగా కాళ్ళు రెండూ దగ్గరగా ఉంచుకునే భంగిమే ఇది!

2. ఇంకొంచెం పైభాగాన కాలి పిక్క వద్ద మెలివేయటం :

పైభంగిమకు కొంచెం దగ్గరగా ఉంటుందిది. హైక్లాసుకు చెందిన ఆడవాళ్ళు కొందరు సామాన్యంగా నలుగురిలో ఉన్నప్పుడు ఈ రెండు భంగిమలనూ పాటిస్తుంటారు. ఉదాహరణకు ఇంగ్లాండు రాణి ఈ రెండు భంగిమలనూ మించి ఇంకా పైభాగాన కాళ్ళు పెనవేసినట్లు ఏ ఫోటోలోనూ కనిపించదు.

3. మోకాటి చిప్ప మీద కాలు వేయటం

పబ్లిక్ ఫంక్షన్లలో బడాయి ఆడవాళ్ళు ఎక్కువగా ఈ భంగిమను ప్రదర్శిస్తుంటారు. ఆ స్త్రీ స్కర్టును వేసుకుంటే ఈ భంగిమలో ఆమె తొడలు కనిపించే అవకాశం వుంది. కాన్షస్‌గా గానీ అన్‌కాన్షస్‌గా గానీ తమ స్త్రీత్వాన్ని ప్రదర్శించే తాపత్రయం ఇందులో కనిపిస్తుంది.

4. తొడ మీద తొడ వేసి కూర్చోవటం

పై మూడో భంగిమ పరాకాష్టకు చేరుకున్న భంగిమ ఇది. ఈ భంగిమలో కాలు మీద కాలును దగ్గరగా వేసి నొక్కి ఉంచుతారు. శరీర నిర్మాణంలో ఉన్న సౌకర్యం రీత్యా పురుషులకంటే స్త్రీలు ఎక్కువగా ఈ భంగిమను పాటిస్తుంటారు.

5. నాలుగు అంకె (4) భంగిమ

ఒక మోకాలి మీద రెండో కాలి పిక్కను లేక చీలమండలాన్ని వేసి కూర్చోవటం. ఒక తొడ మీద రెండో కాలి చీలమండలాన్ని వేసి కూర్చోవటం ఈ నాలుగు అంకె (4) భంగిమలోకి వస్తాయి.

స్కర్టును ధరించిన స్త్రీ ఈ భంగిమలో కనక కూర్చుంటే ఆమె తొడలు రెండూ కనిపించటమే కాకుండా తొడలు రెండూ కలిసే సెక్సుభాగపు ప్రదేశం కూడా కనిపిస్తుంది

లుంగీని పైకి అడ్డకట్టుకట్టుకునే పురుషులు కూడా తరుచుగా ఈ ప్రదర్శనను చేస్తుండటాన్ని చూస్తుంటాము. ఏమైనా ఈ భంగిమ స్త్రీలకంటే పురుషులకే బాగా నప్పుతుంది. యూరపు దేశాలలో కంటే అమెరికాలో ఈ భంగిమను పురుషులు ఎక్కువగా పాటిస్తుంటారు.

6. కాలికి కాలు మెలికవేసి కూర్చునే భంగిమ

రెండు పాములు పెనవేసుకున్నట్లుగా కాళ్ళను రెంటినీ ఒక దానికొకకటి పెనవేసి కూర్చోవటం. శరీర నిర్మాణం రీత్యా పురుషులకు ఇది అంతగా సాధ్యమయ్యే పనికాదు. కేవలం స్త్రీలకు సంబంధించిన భంగిమ ఇది.

అభిప్రాయాలు కలిసినప్పుడు కాలి భంగిమలు ఒకే రకంగా ఉంటాయి

నలుగురు వ్యక్తులు కలిసి కూర్చునే ప్రతిచోటా ఈ కాలి భంగిమలు కనిపిస్తూనే ఉంటాయి. ఆయా సమయాలలో ఇవి ఆయా వ్యక్తుల మూడ్స్‌నీ, మనోభావల్నీ, ఎక్కువ తక్కువ స్టేటస్‌లనీ సూచిస్తుండటం సహజం. అయితే ఈ భంగిమలు ఇద్దరు స్నేహితుల మధ్య అభిప్రాయ సారూప్యతని సూచించటానికి కూడా ఉపయోగి స్తుంటాయి.

ఇద్దరు స్నేహితులు ఒకచోట కూర్చుని మాట్లాడుకుంటున్నప్పుడు ఇద్దరి ఆలోచనలూ ఒకే రకంగా ఉండి, ఒకరి అభిప్రాయంతో ఒకరు ఏకీభవిస్తున్నప్పుడు ఒకళ్ళు కూర్చున్న కాలి భంగిమను మరొకళ్ళు అనుకరించే అవకాశం వుంది.

అయితే అభిప్రాయాలు కలిసినా గానీ కూర్చున్న ఇద్దరు వ్యక్తుల్లోనూ ఒకరు అధికార స్థానంలోనూ మరొకళ్ళు కింది స్థానంలోనూ ఉన్నప్పుడు వాళ్ళ కాలి భంగిమలు మారుతుంటాయి. 'మనమిద్దరం ఒకటి కాదు, నేను నీకంటే ఎక్కువ' అనే భావాల్ని అధికార స్థానంలో ఉన్న వ్యక్తి సదా వ్యక్తం చేయటానికి ప్రయత్నిస్తుంటాడు.

పక్కపక్కనే కూర్చున్నప్పుడు

ఇద్దరు వ్యక్తులు పక్కపక్కనే కూర్చున్నప్పుడు కాలు మీద కాలు వేసుకున్న వాళ్ళ భంగిమలో పైకాలి పాదం సూచించే దిక్కుకు ఒక ప్రాధాన్యత ఉంది. అవతలి మనిషితో స్నేహపూర్వకంగా ఉన్న వ్యక్తి తన పైకాలి పాదాన్ని అతని దిక్కుకు చూపిస్తూ ఉంచుతాడు.

ఉదాహరణకు అవతలి వ్యక్తి అతనికి ఎడమవేపును కూర్చుని ఉంటే ఇతను తన కుడికాలిని ఎడమ కాలిమీద వేసి ఉంచి ఆ కుడికాలి పాదాన్ని అవతలి వ్యక్తి వేపుకు

చేసి ఉంచుతాడు

అలాగే ఎడమవేపున కూర్చున్న వ్యక్తి పట్ల ఇతనికి వైముఖ్యం కనుక ఉంటే ఇతను తన కుడి కాలి మీద ఎడమ కాలు వేసుకుని ఆ ఎడమకాలి పాదాన్ని పక్క వ్యక్తికి వ్యతిరేక దిశలో చూపిస్తూ కూర్చుని ఉంటాడు

నోటితో చెప్పుకోలేని అనుకూల వ్యతిరేక భావాల్ని మనుషులు ఇలా కాలు కూర్చునే భంగిమల ద్వారా వ్యక్తం చేసుకుంటారు.

కాళ్ళు దగ్గరగా నొక్కుకోవటం

ఇక ఆఖరుగా కాలి మీద కాలు వేసుకునే భంగిమలకు సంబంధించి ఒక ముఖ్య విషయం ఉంది. అది కాళ్ళు రెంటినీ దగ్గరగా గట్టిగా నొక్కుకోవటం లేక ఎడంగా ఉంచుకోవటం -

కాలిమీద కాలు వేసుకుని ఆ కాళ్ళు రెంటినీ దగ్గరగా నొక్కుకుని ఉంచుకోవటం ఆ వ్యక్తి తాలూకు నెర్వస్‌నెస్‌నీ ఆత్మరక్షణ (డిఫెన్సివ్) భావాన్నీ సూచిస్తుంది.

కాళ్ళు రెండూ ఎడంగా ఉంచుకోవటం ఆ వ్యక్తి యొక్క ఆత్మవిశ్వాసపు పునాదిని సూచిస్తుంది.

మరో మాటలో చెప్పాలంటే కాళ్ళు రెండూ దగ్గరికి నొక్కుకోవటం, ఎడంగా ఉంచుకోవటం అనేవి రెండూ రెండు వ్యతిరేక మూడ్స్‌కి దర్పణాలు.

అవతలి వ్యక్తి వద్ద ఇబ్బందిని ఫీలవుతున్నప్పుడు మనం కాళ్ళు రెంటినీ దగ్గరగా నొక్కుకుంటూ కూర్చుంటాము అది కాలి మీద కాలు వేసుకుని కానీండి, పక్క పక్కనే కాళ్ళు ఉంచుకుని కానీండి.

మనం కాళ్ళను ఎంత బలంగా నొక్కుకుంటున్నామనేది మనం ఎంత అనీజీని ఫీలవుతున్నామన్న దాని మీద ఆధారపడి ఉంటుంది.



ప్రతి మనిషికీ తనదంటూ ఒక నడక

కాలి భంగిమలను వదిలేసి ఇక నడక విషయంలోకి వస్తే లోకంలో ఒకో మనిషి నడక ఒకోరకంగా ఉంటుంది. అడ్డదిడ్డంగా నడిచే ఛార్లీ చాప్లిన్ నడక ఒక రకమయితే చప్పుడుకాకుండా పిల్లిలా చురుకుగా నడిచే జేమ్స్‌బాండ్ నడక ఒక రకం.

చలాకీగా గెంతుతూ త్రుళ్ళుతూ నడిచే టీనేజ్ అమ్మాయి నడక ఒక రకమయితే నిదానంగా హుందాగా నడిచే ప్రౌఢ నారి నడక ఒక రకం.

జీవితంలో అపజయాలతో నీరసంగా ఉసూరోమంటూ వొంగిపోయి నడిచే వ్యక్తి నడక ఒక రకమయితే విజయపరంపరలలో మునిగి తేలుతూ

ఆత్మవిశ్వాసంతో నిటారుగా నడిచే మనిషి నడక ఒక రకం.

మనలో చెలరేగే మూడ్స్‌కి అనుగుణంగా మన నడక మారుతుంటుంది. అలాగే మనం ధరించే చెప్పులు, షూస్ బరువు, అమరికను బట్టి కూడా మన నడక మారుతుంటుంది. ఏమైనా ప్రతి మనిషికీ అతనికి సంబంధించిన 'నడక తరహా' ఉంటూ ఒకటి ఉంటుందనేది మాత్రం వాస్తవం.

తొడ చరవటం

కాళ్ళకు సంబంధించి కొన్ని చేష్టలు ఒకో ప్రాంతంలో ఒకో రకమైన అర్థాన్ని కలిగిస్తుంటాయి.

దక్షిణ అమెరికాలో తొడ చరవటం అసహనాన్నీ కోపాన్నీ ప్రతిఫలిస్తుంది.

యూరప్ దేశాలలో తొడ చరవటం ఆశ్చర్యాన్నీ, అవమానాన్నీ, విషాదాన్నీ సూచిస్తుంది. అంటే ఆయా సందర్భాలలో వాళ్ళు తొడ మీద కొట్టుకుంటారన్న మాట.

పూర్వపు గ్రీకు దేశంలోనూ, రోములోనూ బాగా భయపడిపోయినప్పుడూ, ఎవరన్నా చనిపోయి ఏడుస్తున్నప్పుడూ, తీవ్రమైన సంతోషానికి లోనయినప్పుడూ తొడ మీద కొట్టుకునే వారు.

ఎక్కడైనా గానీ తొడ చరచుకోవటమన్నది ఆకస్మాత్తుగా ఏర్పడే ఉద్వేగ సమయంలో జరుగుతుంది.

మనదేశంలో కుస్తీవీరులు గోదాలోకి దిగినప్పుడు అవతలి వీరుణ్ణి సవాలు చేస్తూ తొడ చరవటాన్ని చూస్తుంటాము.

మోకాళ్ళ మీద కూలబడటం

మోకాళ్ళ మీద కూలబడటం లొంగుబాటు తనానికి సూచనగా ఉంటుంది. పూర్వం రాజుల వద్ద ఇలా మోకరిల్లటం జరిగేది. అలాగే ముస్లిమ్‌లు ప్రార్థన చేసేటప్పుడు మోకరిల్లి కూర్చుంటారు.

ఈ రోజుల్లో మోకరిల్లటం బాగా తగ్గిపోయింది గాని స్వల్పంగా వంగి లేవటం ద్వారా మాత్రం కొందరు కొన్ని సందర్భాలలో తమ లొంగుబాటు తనాన్ని ప్రదర్శిస్తుంటారు.

శరీర భాషకు సంబంధించిన మరిన్ని వివరాలు విశేషాలు తెలుసుకోవాలంటే ఈ రచయితే రాసిన మరో పుస్తకం '**బాడీ లాంగ్వేజ్**' చదవండి....



సాధారణంగా ఎవరైనా వ్యక్తి సిగ్గుపడ్డాడూ అంటే అది అతను (Embarassment)ని పొందటాన్ని సూచిస్తుంది అయితే ఆడపిల్లలకు సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కటంలో మాత్రం అర్థాలు వేరేగా ఉంటాయి.

మన చర్మం అడుగున సూక్ష్మాతి సూక్ష్మమైన రక్తనాళాలు ఉంటాయి వీటిని Capillaries అంటారు ఈ Capillaries మన శరీరం లోపలి నుంచి, వెలుపలి నుంచి వచ్చే వివిధ ప్రేరణలకు స్పందనగా కుంచించుకోవటం వ్యాకోచించటం జరుగుతాయి.

Capillaries వ్యాకోచించినప్పుడు అవి చర్మానికి దగ్గరగా జరిగి వాటి తాలూకు రక్తం చర్మం ద్వారా ప్రతిఫలిస్తూ చర్మం ఎర్రగానో పింక్ కలర్‌గానో మారుతుంది అంతేకాక



సూక్ష్మరక్తనాళాలు వ్యాకోచం చెందటంతో రక్తం చర్మం ఉపరితలానికి చేరుకుని అక్కడి చర్మం ఎర్రబడుతుంది ఇది ఎక్కువగా చెంపల్లో జరుగుతుంది. అదే Blushing! ఆ సమయాన ఆమె ఒక వెచ్చటి అనుభూతికి

చెంపల్లో కెంపులు

చర్మం ఆ క్షణాన వేడెక్కుతుంది కూడా.

వయసులో ఉన్న అమ్మాయి బుగ్గలు ఎరుపెక్కటం గురించే తీసుకునప్పుడు -


యవ్వనపు నవనవోత్సాహంతో ఉంటుంది కన్నెపిల్ల. ఒక కుర్రాడు లేక మగాడు సరసమాడటం లేక చిలిపి జోకును (నర్మగర్భంతో కూడుకున్న బూతుజోకే అయి ఉంటుందది) వేసినప్పుడు ఆమె కలవరం (Embarassment) చెందటమో లేక తన శరీరంలో ఎక్కడో ఏర్పడ్డ (Heat) తాలూకు కల్లోలానికి గిల్టీని చెందటమో జరుగుతుంది ఆ క్షణాన వేడెక్కిన శరీరాన్ని Cool పరచుకొమ్మంటూ ఆమె మెదడు శరీరానికి ఆజ్ఞలను పంపుతుంది.

దానితో ఆమె చర్మం అడుగున వుండే కూడా లోనవుతుంది

కన్నెపిల్ల సిగ్గుపడ్డప్పుడు ఒక్క చెంపల్లోనే కాకుండా మెడ, మూడు మీద భాగాలకు కూడా రక్తం తన్నుకుంటూ వస్తుంది నలుగురిలో మాట్లాడాల్సి వచ్చినప్పుడు కూడా కొందరు ఆడపిల్లల చెంపలు కెంపులవుతూ సిగ్గుపడటాన్ని గమనించవచ్చు ఆమె ఎంత Embarassmentకి గురయిందోననేందుకు సూచన అది!

ముఖ్యంగా మృదువైన తెల్లటి చర్మం కల ఆడపిల్లలలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది.





Eye
Ear
Back of Head
Stomach
Shoulder
Lung
Heart
Liver
Spinal Vertebrae
Colon
Hip
Knee
Sciatic Nerve

20
పాదాలు

మానవుడు అభివృద్ధి దిశలో సాధించిన మొట్ట మొదటి విజయం నాలుగు కాళ్ళ మీద నుంచి నడకను రెండు కాళ్ళ మీదకు అలవర్చుకోవటం! రెండు కాళ్ళ నడకను ప్రారంభించగానే ముందు కాళ్ళకు స్వేచ్ఛ లభించి అవి పట్టుకోవటానికి అలవాటుపడి, క్రమంగా చేతుల కింద రూపుదిద్దుకున్నాయి.

తర్వాత తర్వాత ఆ చేతులే పనిముట్లను చేయటం నేర్చుకుని ప్రపంచాన్ని జయించాయి.

చేతులకు స్వేచ్ఛనందించి సహకరించిన మన పాదాలకు మనం ఎంతో రుణపడి ఉన్నామని చెప్పుకోవచ్చు. కాని దురదృష్టవశాత్తు మనం పాదాలకు ఏ ప్రాముఖ్యతనూ ఇవ్వటంలేదు.

మన బరువునంతా వాటి మీద మోపుతూ, మైళ్ళ తరబడి వాటి మీద నడుస్తూ, పైకి ఎక్కుతూ, కిందికి దిగుతూ, వాటి ఆరోగ్యాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా తిరుగుతున్నాము. ఎప్పుడో అవి నొప్పినిగానీ బాధనుగానీ ప్రకటించి అవి మనల్ని ఇబ్బంది పెట్టినప్పుడు తప్ప....

మన పాదాలకు తాపీ నడక ఇష్టం

పాదాలు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం లాంటి అతి ప్రాముఖ్యత కల అవయవాలు కాకపోయినా మన ఆయుర్దాయాన్ని కాపాడటంలో వాటికి ఎంతో ప్రాముఖ్యత ఉందని మాత్రం చెప్పవచ్చు.

తొంభైయేళ్ళు పైబడ్డ వృద్ధుల్ని వాళ్ళ ఆయుర్దాయ రహస్యానికి సంబంధించి ఇంటర్వ్యూ చేసినప్పుడు వాళ్ళలో చాలామంది జీవితకాలంలో తాము ప్రతిరోజూ మైళ్ళ కొద్దీ నడకను విధిగా పాటించామని చెప్పుకున్నారు. అంటే వాళ్ళు పాదాలకు సరిపడా పని చెప్పటం ద్వారా తమ ఆయుర్దాయాన్ని పెంచుకున్నారన్నమాట!

రిలాక్సింగ్‌గా నడవటమనేది శరీరం మొత్తానికీ వ్యాయామాన్ని అందించే అంశం. అందుకే ఆరోగ్యం పట్ల ఆసక్తి ఉన్న ప్రతివాళ్ళూ ఈ రోజుల్లో నడకను హాబీ కింద చేసుకుంటున్నారు.

మన పాదాలు తాపీగా ఉండే నడకను ఇష్టపడతాయి. అడ్డదిడ్డంగా ఉండే నడకను అసహ్యించుకుంటాయి.

జీవితకాలంలో కోటిసార్లు మించి పాదాల్ని నేలకానిస్తాము

మన పాదాల్ని నేలకు ఆనించిన ప్రతిసారీ ఎంత నెమ్మదిగా ఆనించినా కూడా ఒక చిన్న కుదుపుకు లోనై మనం ముందుకు కదులుతాము. ప్రతి సాధారణ మనిషీ తన జీవితకాలంలో సుమారున కోటిసార్లు మించి పాదాల్ని నేలకనాంచి లేపుతాడని అంచనా వేయబడుతోంది. వృత్తిరీత్యా లేక స్వభావరీత్యా ఎక్కువగా నడిచే మనిషి మరిన్ని ఎక్కువసార్లు పాదాన్ని నేలకానిస్తాడు.

అడుగు అడుగుకీ పాదం నిర్వహించే చర్యలు మూడు

అడుగు వేస్తున్న ప్రతిసారీ పాదం మన శరీరానికి మూడు రకాలుగా ఉపయోగపడుతుంది.

1. పాదం నేలను ఆనిన మొదటి క్షణాన ఆ కుదుపుకు శరీరం ఎగిరిపడకుండా వెనకవైపున ఉన్న మడమ తన మెత్తదనంతో అడ్డుకుని షాక్ అబ్జార్బర్‌లా పనిచేస్తుంది.

2. ఆ వెంటనే శరీరపు బరువు అటూ ఇటూ వూగిపోకుండా పాదం మొత్తమూ శరీరాన్ని మోస్తూ పునాదిగా వ్యవహరిస్తుంది.

3. ఆఖరుగా కాలివేళ్ళు నేలను వెనక్కు నెడుతూ శరీరాన్ని ముందుకు తోస్తాయి.

ఈ మూడు చర్యల సమిష్టిదనమే మన నడకలో భాగం!

ఈ మూడు చర్యల్ని నిర్వహించటానికి వీలుగా మన పాదం సంక్లిష్ట నిర్మాణాన్ని కలిగి వుంది. మన పాదంలో 26 ఎముకలు, 144 కీళ్ళు, 20 కండరాలూ ఉన్నాయంటే ఆ సంక్లిష్టత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.

ఒక మనిషి సైజు బొమ్మను - అతని ఎత్తు, అతని కొలతలు, అతని బరువు కలిగిన బొమ్మను - నేలమీద నిలబెట్టి ఒక చిన్న తోపు తోసామనుకోండి, అప్పుడా బొమ్మ బిళ్ళబీటుగా నేలమీదకు పడిపోతుంది. అదే ఆ మాత్రం తోపును ఒక మనిషి మీద ప్రయోగించినప్పుడు అతను పడకుండా నిలదొక్కుకుంటాడు.

ఇందుకు కారణమేమిటంటే పాదాలు మనం కదిలే ప్రతి క్షణానా ప్రతి సెకనులోనూ వేలాది మెసేజిల్ని మన మెదడుకు పంపుతూ, మళ్ళీ అన్ని మేసేజిల్ని అందిపుచ్చుకుంటూ, ఆ ప్రకారం మసలుకుంటూ, మనం పడిపోకుండా బాలెన్సుగా ఉండేట్లు చూస్తుంటాయి.

నడుస్తున్నప్పుడే కాదు, నిలబడి ఉన్నప్పుడు కూడా మన పాదాలు మెదడుకు మెసేజిల్ని పంపుతూ తిరిగి వాటిని అంది పుచ్చుకుంటూ సదా అప్రమత్తంగా

ఉంటాయి. అయితే ఇవేవీ మన స్పృహకు ఆకళింపులో ఉండవు.


పాదాలకు వాసనను వెలువరించే శక్తి

మన పాదాలకు ఒక రకమైన వాసనను వెలువరించగలిగే శక్తి ఉంది. పరిణామ క్రమంలో మనం ఈ సామార్థ్యాన్ని ఇంకా కోల్పోకుండా ఉన్నాము. పోలీసు జాగిలాలు మనుషుల అడుగుజాడలను పసిగడతాయంటారు చూసారూ, అది పాదాలు వెలువరించే వాసనను పసిగట్టటమే!

మనిషి పాదాలు వెలువరించే వాసనను పసిగట్టగలిగే శక్తిని ఆధునిక మానవులమైన మనమైతే కోల్పోయాముగాని ఆస్ట్రేలియాలో నివసించే ఒక ఆదిమజాతి వాళ్ళు ఇంకా ఆ శక్తిని కలిగివున్నారు. వాళ్ళు ఇప్పటికీ ఒక మనిషి నడుచుకుంటూ పోయిన అడుగుజాడల్ని వాసన చూసి చెప్పగలరట. అయితే ఇది ఆ మనిషి చెప్పుల్నిగానీ షూస్‌గానీ వేసుకోకుండా ఉంటే మాట! కాని శునకాలు మాత్రం షూస్, సాక్స్ వేసుకున్న వ్యక్తి అడుగుజాడలను కూడా గుర్తించగలవు.

మనిషి పాదం అడుగున శరీరంలో ఏ భాగానా లేనంతగా (ఒక్క అరిచేతుల్లో తప్ప - ఒకప్పుడు అవీ పాదాలే కాబట్టి) అనేకానేక స్వేద గ్రంధులున్నాయి. మనిషికి మానసిక వత్తిడి అధికమైనప్పుడు మామూలు కంటే ఎక్కువగా పాదాలలోని స్వేద గ్రంధులు స్వేదాన్ని విడుదల చేస్తాయి. అరిచేతులు, అరి పాదాలు చెమట పట్టటమంటాము దీన్నే.

మామూలు సమయాల్లో కూడా అరిపాదాలు చెమరుస్తాయిగాని అది మనం గుర్తించలేనంతగా ఉంటుంది. పాదాలు చెమరించే వాసన మనం తొడుక్కున్న సాక్స్‌నీ, షూస్‌నీ కూడా ఛేదించుకుని బయటికి వెలువడుతుంటుంది. ఈ వాసన నిజానికి ఎంత ఘాటైనది అంటే ఆ పాదాలు ఆనిన చోటున రెండు వారాల తరాత కూడా



పూర్వం చైనాలో చిన్ని పాదాల పట్ల మోజుతో స్త్రీల పాదాల్ని బూట్లలో బంధించడంవల్ల ఆఖరుకు అవి బొమ్మలో చూపించబడ్డట్లుగా తయారయ్యేవి. వివరాలకు టెక్స్ట్ చూడండి.. .

[illegible]

[illegible] తన శత్రువులు, మిత్రుల రాకపోకల్ని పసిగట్టటానికి [illegible] దురదృష్టవశాత్తూ ఈ రోజుల్లో మనం పాదాలు [illegible] నుంచి వచ్చే వాసనను) చీదరించుకుంటున్నాము.

అరిచేతులు, అరిపాదాలు ఎండకు రంగు మారవు, కములవు

[illegible] ముద్రల లాగానే కాలివేళ్ళ ముద్రలు కూడా విలక్షణంగా [illegible] జారిపడకుండా ఉండటానికి ఉపకరించిన కాలివేళ్ళ గీతలు [illegible] బూట్లు ధరించే అలవాటు కావటంతో తమ ప్రాముఖ్యతను [illegible]

[illegible] భాగమైనా ఎండకు కములుతుంది గాని అరిచేతులు అరికాళ్ళు [illegible] ఎండకు కములదు. ఇలా అన్నప్పుడు అరిచేతులు అరికాళ్ళు ఎండ [illegible] ఉంటాయి కదా అని ఎవరైనా అనవచ్చు. కాని ఎండ సోకినా [illegible] రంగు మారవు అన్నది శాస్త్రీయమైన వాస్తవం. నల్లజాతి [illegible] అరిపాదాలు మనలా తెల్లగా ఉండటాన్ని దీనికి ఉదాహరణ కింద [illegible]

[illegible] మన పాదాలు చిన్నగా మెత్తగా ముద్దొస్తూ ఉంటాయి. [illegible] వచ్చేసరికి ఇవే పాదాలు మూడింతల సైజుకు పెరుగుతాయి. [illegible] యేళ్ళ కాలంలో అవి కేవలం రెండింతలు మాత్రమే పెరుగుతాయన్న [illegible] విచిత్రమైన ఎదుగుదల ఇది.



తల్లిదండ్రులు తమ పిల్లల్ని నడవగలిగే వయస్సుకంటే ముందే నడవమని ప్రోత్సహించటం వల్ల ఆ చిట్టి పాదాలకు అపకారం చేస్తున్నారనే అనుకోవాలి

పిల్లలకు ఇరుకుగా ఉండే షూస్, సాక్స్‌ని ధరింపజేయటం కూడా వాళ్ళకు చెరుపునే కలగ జేస్తుంది. పిల్లలకు షూస్ పాడైపోయాయా లేదా అనేది చూడకుండా ఎప్పటికప్పుడు పెరుగుతున్న వయస్సుతోపాటు వాటి సైజుల్ని కూడా మార్చటం అవసరం

ఏదైనా వస్తువును పట్టుకునే విషయంలో పిల్లల పాదాలు పెద్దవాళ్ళ పాదాలకంటే ఇరవై రెట్లు అధిక సామర్ధ్యాన్ని కలిగివుంటాయి.

ఆడవారి పాదాలు అతి సుకుమారం

పాదాల సైజు స్త్రీ పురుషులకు వేరువేరుగా ఉంటుంది. లేక పాదాలు స్త్రీ పురుష భేదాలకు చిహ్నంగా ఉంటాయన్నా వప్పుకోవచ్చు. ఆడవాళ్ళ పాదాలు మగవాళ్ళ పాదాలకంటే కొంచెం పొట్టిగా సన్నగా ఉంటాయి.

కోమలంగా ఉండే స్త్రీ పాదాలు పురుషుడిలో ఆకర్షణను రేకెత్తిస్తాయి. ఇందుకు తగ్గట్టుగానే ఎత్తుగా ఉండే హీల్స్, ముందు వేపున కోసుగా ఉండే స్త్రీ తాలూకు హైహీల్స్ షూస్, వాళ్ళ పాదాల్నిమరింత చిన్నగా ఉన్నట్లు కనిపింపజేస్తాయి

దురదృష్టవశాత్తూ హైహీల్స్ షూస్ అవి ధరించిన వాళ్ళ నడకలో బాలెన్సును చెడగొట్టటమే కాక కాళ్ళ నొప్పులు, నడుం నొప్పి, తలనొప్పులకు కారణభూతమవుతుంటాయి. అయితే తమ పాదాలు అందంగా కనిపించాలన్న తాపత్రయంతో (ఎత్తు పట్ల మోజుతో కూడా) ఆధునిక ఆడవాళ్ళు ఈ హైహీల్స్ షూస్‌కే అంటిపెట్టుకుని ఉండటానికి ఇష్టపడుతుంటారు.

సిండరిల్లా పాదాలు

పూర్వం కొన్ని కొన్ని దేశాలలో స్త్రీలకు చిన్ని పాదాలుండటం సౌందర్య లక్షణంగా భావించబడేది. పాదాలు చిన్నగా కనిపించటం కోసం, సన్నటి పాదరక్షలలో ఇమడటం కోసం వీళ్ళు పాదం తాలూకు చివరి వేళ్ళను కత్తిరించే వాళ్ళని కూడా ప్రతీతి. ఇందుకు ఉదాహరణ సిండరిల్లా కథ!


ఒకప్పుడు ఒక రాకుమారుడు పెళ్ళి చేసుకోతలచి అందమైన అమ్మాయి కోసం వెతకనారంభించాడట. అతని దృష్టిలో అందమైన అమ్మాయి అంటే అతి చిన్న పాదాలు కల అమ్మాయి. రాజుగారు తల్చుకుంటే దెబ్బలకు కొదువేముందన్నట్లు ఈ ప్రకారంగానే దండోరా వేయించుతాడు. ఇందుకోసం అతను 'ఫర్'తో చేయబడ్డ అతి చిన్ని పాదరక్షను సిద్ధం చేయించి ఏ అమ్మాయి పాదం ఆ పాద రక్షకు సరిపోతుందో ఆ అమ్మాయిని వివాహ మాడతానని ప్రకటించుతాడు

ఒక స్త్రీ తన ఇద్దరు కూతుళ్ళలో ఒక పిల్లను రాకుమారుడు చేసుకుంటే బాగుండునని అనుకుని అందుకు మొదట తన పెద్ద కూతురును ప్రోత్సహించుతుంది.

పెద్ద కూతురు తన పాదాన్ని పాదరక్షలో పెట్టబోతే పాదం పెద్దదయి పట్టలేదు. అప్పుడు తల్లి కూతురుతో కాలి బొటన వ్రేలును కత్తిరించుకుకొమ్మని సలహా ఇస్తుంది. రాజకుమారుడు పెళ్ళాడితే ఇంక నడవాల్సిన పనే ఉండదని చెబుతుంది.

తల్లి చెప్పినట్లుగానే ఆ పిల్ల కాలి బొటనవ్రేలును కత్తిరించుకుని నెత్తురోడుతున్న పాదాన్ని షూలో ఉంచితే అది సరిపోతుంది. రాకుమారుడామెను షికారుకు తీసుకువెళ్తాడు. దారిలో నెత్తురోడుతున్న ఆమె సాక్స్‌ని చూసి సంగతి గ్రహించి ఆ పిల్లను తిరస్కరిస్తాడు.

ఈసారి తల్లి తన రెండో కూతురును సిద్ధం చేస్తుంది. ఈ పిల్లకు కాలి పాదం మడమ వద్ద ఇరుకవటంతో షూకి సరిపడేట్లుగా మడమను కోసుకుని రాకుమారుడి వద్దకు వెళ్తుంది. రాకుమారుడు ఈ పిల్లకు కూడా మడమవేపు నుంచి సాక్స్ నెత్తురోడటం గమనించి ఆమెనూ తిరస్కరిస్తాడు.



అప్పుడు షూస్‌కి సరిపడా బుల్లి పాదాలు కల సిండరిల్లా బయట పడుతుంది. రాజకుమారుడు ఆమెనే పెళ్ళాడటమూ జరుగుతుంది. ఇది పూర్వపు ఒరిజినల్ కథ.

తర్వాత తర్వాత ఆధునిక పాఠకుల కోసం ఈ కథ కొంత సుతారాన్ని దిద్దుకుంది. కథలో ఈ అక్కాచెల్లెళ్ళిద్దరూ కురూపులు కిందా సిండరిల్లా అద్భుత కోమలరాసి కిందా చెప్పబడింది. కాని అసలు కథలో వాళ్ళ పాదాల ప్రస్తావన మాత్రమే ఉంటుంది.

ఈ కథకు మూలాగాధ చైనాలో పుట్టిందంటే వాస్తవం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అసలు సంగతి ఏమిటంటే చైనాలో స్త్రీకి పాదాలు ఎంత చిన్నగా ఉంటే ఆమె అంత సౌందర్యవతిగా పరిగణించ

బడుతుంది!

చైనాలో చిన్నిపాదాల పట్ల మోజు

చైనాలో స్త్రీలకు చిన్న పాదాల పట్ల ఎంత మోజుందో [illegible]
చాలా చిన్నప్పుటి నుంచే పాదాలను ఇరుకు బూట్లలో [illegible]
ఎదగకుండా చేసేవారు ఆ కార్యక్రమం ఈ రకంగా ఉంటుంది.

ఆడపిల్లకు ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల [illegible]
మొదలవుతుంది. రెండంగుళాల వెడల్పు, పదడుగుల [illegible]
పిల్లకాలి బొటనవేలు తప్ప మిగతా నాలుగువేళ్ళనూ [illegible]
కడతారు.

తర్వాత ఆ బిగించిన నాలుగువేళ్ళనూ మడమవైపుకు [illegible]
లాగి బాండేజితో చుట్లు చుట్టి కడతారు. ఒక్క బొటనవేలు [illegible]
నుంచి తప్పించుకుని బయటపడగలుగు తుంది.

ఈ సందర్భంలో ఆ పిల్ల ఎంత బాధకు గురవుతుందో [illegible]
ఈ బాధ తట్టుకోలేక పిల్ల విలవిలలా డుతూ గొంతు చించుకుంటుంది [illegible]
కూడా. ఇక బిగించబడ్డ ఆ పాదాలతోనే షూస్ వేసుకుని పిల్ల [illegible]

ప్రతి రెండు వారాలకీ అంతకు ముందు షూస్ కంటే [illegible]
నిడివి తక్కువ గల షూస్‌ని మారుస్తూ ఆమె పాదాలు [illegible]
వంతు సైజుకు తగ్గేదాకా కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఆ రకంగా [illegible]
మూడంగుళాల సైజుకు తగ్గించుకోగలిగితే ఆ పాదాల్ని '[illegible]
కమలం'గా మెచ్చుకుంటారు.

పెద్దయ్యేసరికి ఇలాంటి ఆడపిల్లలు సరిగ్గా నడవలేక [illegible]
మిగిలిపోతారు. ఏ పనినీ చేసుకోలేరు. సంప్రదాయిక సంపన్న [illegible]
ఎక్కువగా అమలు చేస్తుంటారు.

అప్పట్లో సంపన్న స్త్రీలు తమ పాదాల్ని ఇలా చిన్నగా చేసుకో[illegible]
తాలూకు స్టేటస్‌కి చిహ్నంగా ఉండేది. ఇప్పటి ఆధునిక చైనాలో ఈ [illegible]
పలకబడిందన్నది వేరే విషయం.

సెక్సు కార్యసందర్భంలో చిన్ని పాదాలు

స్త్రీల తాలూకు ప్రేమికులుగానీ భర్తలుగానీ సెక్సు కార్య[illegible]
పాదాల్ని రకరకాలుగా వినియోగించుకునే వాళ్ళట. కొందరు [illegible]
తమకంతో ముద్దాడితే మరికొందరు పాదం మొత్తాన్నీ నోటిలోకి [illegible]
వాళ్ళట. కొందరు మరీ క్రూర ప్రేమికులు రతి సందర్భంలో పాదాన్ని [illegible]
బాధతో ఆమె విలవిలలాడుతుంటే అది తమ సెక్సు ప్రతాపంగా [illegible]
పడేవాళ్ళట.

పాదాల్ని ఇలా అంగవైకల్యానికి గురిచేయటం వల్ల ఆమె [illegible]

దగ్గరగా ఉంచుకుని చిన్న చిన్న అడుగులు వేయాల్సి వచ్చేది శాశ్వతంగా అలా దగ్గరగా అడుగులు వేయాల్సి రావటంవల్ల ఆ స్త్రీ యోని చక్కటి షేపును సంతరించుకుంటుందని భావించబడేది 'స్త్రీ పాదాలు ఎంత చిన్నగా ఉంటే ఆమె యోని అంత అద్భుతంగా మడతల్ని ఏర్పరచుకుని ఉద్రేకాన్ని కలిగిస్తుంది' - అని నమ్మేవాళ్ళు చైనీయులు.

శతాబ్దాల తరబడీ చైనా స్త్రీలు ఈ రకమైన క్రూరత్వాన్ని చవిచూస్తూ తమ పురుషులకు బందీలుగా పడి ఉండే వాళ్ళంటే దారుణమే మరి?

పెద్ద పాదం పెద్ద పురుషాంగానికి సూచన?

చైనాను వదిలేస్తే ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల పాదాలకూ సెక్సు అవయవాలకూ పోలిక చెప్పుకునే నమ్మకం ఒకటి కనిపిస్తుంటుంది. పురుషుని పాదం ఎంత పెద్దగా ఉంటే అతని పురుషాంగం అంత పెద్దగా ఉంటుందనీ స్త్రీ పాదం ఎంత చిన్నగా ఉంటే ఆమె యోని అంత చిన్నగా ఇరుకుగా ఉంటుందనీ నమ్ముతుంటారు చాలా మంది. ఈ నమ్మకం వల్లే పురుషులు అలాంటి చిన్న పాదాల పట్ల మోజును ఏర్పరచుకున్నారేమో!!


పాత ఫ్రెంచి సంప్రదాయం ప్రకారం స్త్రీలు తమ వివాహంనాడు ధరించిన పాదరక్షలను దాచుకుంటారు. అవి తమ వద్ద భద్రంగా ఉన్నంతకాలం తమ మీద భర్త ప్రేమ తరగదని వాళ్ళ నమ్మకం!

సిసిలీలోని పెళ్ళికాని అమ్మాయిలు తమ పాదరక్షలను తలగడ కింద పెట్టుకుని నిదురిస్తారు. అలాచేస్తే త్వరలో మంచి భర్త దొరుకుతాడని వాళ్ళ నమ్మకం.

స్వేచ్ఛకు చిహ్నం పాదరక్షలు

పూర్వం పాదరక్షలు స్వేచ్ఛకు చిహ్నంగా ఉండేవి. బానిసలు పాదరక్షల్ని ధరించకూడదు. వాళ్ళు ఉత్తపాదాలతోనే నడుస్తారు. నడవాలి!

దేవాలయంలోకి ప్రవేశించబోయే ముందు మనం పాదరక్షల్ని బయట వదుల్తాము. 'నేను నా స్వేచ్ఛను వదులుకుంటున్నాను, నీకు దాసుణ్ణి (అంటే బానిసను) స్వామీ' అని చెప్పుకోవటానికి సూచన ఇది. ఎక్కడెక్కడో తిరిగి వచ్చిన కాళ్ళకు అంటిన అశుద్ధి దేవాలయంలోకి ప్రవేశించకూడదన్నది కూడా ఒక కారణమనుకోండి, అది



వేరే విషయం!

పాదాల భాష

మన భావల్ని వ్యక్తీకరించటంలో శరీరావయవాలన్నిటిలోకీ పాదాలు ఏ నటనా లేకుండా నిజాయితీగా స్పందిస్తాయి. పాదాల తాలూకు చిన్న చిన్న కదలికలు ఆ మనిషి మూడ్‌ని ప్రతిఫలిస్తుంటాయి ఆ సంగతి మనకు తెలియదు కూడా

ఒక మనిషితో మాట్లాడేటప్పుడు మన దృష్టి ఎంతసేపూ అతని మొహం వేపూ ఆ మొహంలో కనిపించే హావభావాల మీదా కేంద్రీకరించబడి ఉంటుంది. ఎదుటి మనిషి దృష్టి కూడా మనవేపు అలాగే ఎక్కు పెట్టబడి ఉంటుందన్న సంగతి మనకు తెలుసు.

అందుకే మాట్లాడుతున్నంతసేపూ మనం లోపలి భావాలు ఎలా ఉన్నా అవతలి మనిషికి ఇష్టమైన రీతిలో మొహాన్ని పెడతాము. అయితే ఈ సందర్భంలో మన శరీరానికి మరో చివర ఉండే పాదాలు మాత్రం మన మనస్సులోని భావాలకనుగుణంగా కదుల్తుంటాయి. అదెలా జరుగుతుందో చూద్దాము.

పాదాన్ని ఆడించటం పారిపోవటానికి చేసే ప్రయత్నం

ఒక వ్యక్తి ఇంటర్వ్యూకి హాజరయ్యాడనుకుందాము. చూడటానికి అతని మొహం ప్రశాంతంగా కనిపిస్తుంది. నిటారుగా కూర్చుంటాడు. చేతులు మృదువుగా కదుల్తుంటాయి. మొత్తం మీద అతను నెర్వస్‌గా లేకుండా ప్రశాంతంగా ఉన్నట్లు కనిపిస్తాడు పైకి

కాని బల్లకింద అతని పాదాల్ని గమనించండి, ఒక పాదం మీద మరో పాదం గట్టిగా కావిలించుకున్నట్లు నొక్కుకుని ఉంటుంది. ఏదో రక్షణకోసం తపిస్తున్నట్లుగా ఉంటుంది వాటి భంగిమ. నొక్కుకోవటం తర్వాత అతను పాదాల్ని రెంటినీ విడదీసి ఒక పాదాన్ని నేలమీద చిన్నగా దరువు వేస్తుంటాడు. కదలకుండానే అక్కడి నుంచి పారిపోవాలన్నట్లుగా ఉంటుందా ప్రయత్నం.

తర్వాత అతను కాలు మీద కాలు వేసుకుంటాడు. పైన ఉన్న కాలి తాలూకు పాదం గాలిలో పైకీ కిందికీ ఆడుతుంటుంది. ఇది కూడా అక్కడి నుంచి కదలకుండానే పారిపోవటానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు.



అసహనానికీ విసుగుకూ పాదం సాక్షి

పాదాల్ని నేలకేసి కొట్టటం ఆ వ్యక్తి తాలూకు అసహనాన్ని సూచిస్తుంది. అక్కడి నుంచి ఎప్పుడు పారిపోదామా అన్న కోర్కెకు రూపం అది!

చాతకాని ఉపన్యాసకులు తమ ప్రేక్షకుల ముందు నుంచి ఎప్పుడు పారిపోదామా అన్న కోర్కెను ఒకసారి పాదం ముందు భాగాన్ని పైకిలేపటం, మరోసారి మడమను పైకిలేపటం లేకపోతే మడమ మీద నిలబడి పాదం ముందు భాగాన్ని చిన్నగా అటూ ఇటూ ఆడించటం ద్వారా వ్యక్తం చేస్తుంటారు.

ఒకవ్యక్తి బాగా విసుగు చెంది ఉన్నప్పుడు కాలి మీద కాలు వేసుకుని పైకాలు తాలూకు పాదాన్ని ఉండి ఉండి గాలిలోకి పైకి విసురుతుంటాడు. ఈ విసరటంలో కొంచెం తీక్షణత కనిపిస్తుంది. కాలితో తన్నబోవటాన్ని మధ్యమార్గంలో ఆపేసినట్లుగా ఉంటుంది చర్య.

ప్రేయసీ ప్రియులు ఒకరి దేహాన్ని ఒకళ్ళు తమకంగా తడుముకుంటున్నప్పుడు పాదాల్నీ, పాదం వేళ్ళనూ ముద్దు పెట్టుకోవటం కద్దు. ఇది అతి రసికులు మాత్రమే చేసేపని. చాలా మంది రతి సందర్భంలో పాదాల జోలికి అంతగా పోరు.

పాదాల్ని ముద్దు పెట్టించుకోవటం ఆ వ్యక్తి డామినేషన్‌ని సూచిస్తుంది. పూర్వం కొన్ని చోట్ల చక్రవర్తుల పాదాల్ని బానిసలు అలా ముద్దు పెట్టుకునేవారు.

పాదాన్ని మీద వెయ్యటం అధికార ప్రదర్శన

పాదంతో మరొకరి దేహం తొక్కటం డామినేషన్‌ని సూచిస్తుంది. ఇది వరకు వేటగాళ్ళు జంతువుని వేటాడినప్పుడు ఆ జంతువు దేహం మీద పాదాన్ని ఆనించి గర్వంగా నిలబడి ఫోటో తీయించుకునేవాళ్ళు. ఆ జంతువు మీద తన అధికారాన్నీ ఆధిక్యాన్నీ సూచించుకోవటం అది!

కొన్ని కొన్ని వివాహాలలో పురోహితులు వధువు పాదాల్ని వరుడి పాదం చేత తొక్కిస్తారు. ఆ పెళ్ళికూతురు మీద పెళ్ళి కొడుకు తాలూకు అధికారాన్ని సింబాలిక్‌గా చూపించటం అది! ఈ ఆచారమే పోలిష్ యూదుల వివాహాలలో కూడా కనిపిస్తుంది.

కుడికాలుతో గడపదాటటం శుభసూచకం ఎలా అయింది?


ఎవరైనా వ్యక్తి కొత్తగా ఇంట్లోకి ప్రవేశిస్తున్నప్పుడు ముందు కుడికాలితో గడప దాటమంటారు. దీనిని మన వివాహ సందర్భాలలో కూడా చూస్తుంటాము.


పెళ్ళి కూతురు పెళ్ళి కొడుకు ఇంట్లోకి మొదటిసారిగా ప్రవేశిస్తున్నప్పుడు వాళ్ళను కుడికాలితో గడప దాటమంటారు. అలాచేస్తే కోడలితోపాటు శుభం వాళ్ళ ఇంట్లోకి లోపలికి ప్రవేశిస్తుందన్నమాట! ఈ ఆచారానికి ఒక మూఢవిశ్వాసం కారణంగా ఉంటోంది. అదేమిటంటే :

మానవుడి తాలూకు కుడిపాదం ద్వారా భగవంతుడూ ఎడమ పాదం ద్వారా దుష్టశక్తులూ తమ ప్రభావాన్ని ప్రదర్శిస్తుంటాయని ఒక నమ్మకం వుంది. ఈ నమ్మకం

వల్లే కుడిపాదం మంచితనానికీ, శుభసూచకానికీ గుర్తుగానూ ఎడమ పాదం దుష్టత్వానికీ శుభ సూచకానికీ గుర్తుగానూ భావించటం జరుగుతోంది. అందువల్లే మొదటిసారిగా ఒక ఇంట్లోకి ప్రవేశిస్తున్నప్పుడు కుడికాలు ముందు లోపలికి వేయాలంటారు. ఈ నమ్మకం కారణంగానే కొన్ని సమాజాలలో సంపన్నులు తమ భవనంలోకి ప్రవేశించే అతిథులు మొదట ఎడమపాదం లోపలికి పెట్టకుండా కుడిపాదంతో లోపలికి ప్రవేశించేట్లు చూడటానికి పరిచారకులను నియమించుకుంటారు కూడా.

కుడిపాదం ఎడమపాదం పట్ల మూఢనమ్మకం మిలటరీలలో కూడా కనిపిస్తుంది. మిలటరీ వాళ్ళ 'మార్చ్' నిగమనించండి, 'లెఫ్ట్‌రైట్', 'లెఫ్ట్‌రైట్' అంటూ మొదలుగా ఎడమ పాదంతో అడుగులు వేస్తారు తప్ప 'రైట్ లెఫ్ట్' అంటూ అడుగులు వేయరు. ఎడమ పాదాన్ని ముందు కదిపించటం శత్రువుల పాలిట అశుభంగా లేక మృత్యు సూచకంగా ఉంటుందని వాళ్ళ నమ్మకం. ఒకప్పటి ఆ నమ్మకమే నేటి మార్చింగ్ పద్ధతిగా, అలవాటుగా రూపుదిద్దుకుంది.....





21
శరీర గడియారం

మీలో ఆలోచనలు సృజనాత్మకంగా ఎప్పుడు కదులుతుంటాయి?

ముఖ్యమైన నిర్ణయాలను మీరు ఏ సమయాన తీసుకుంటారు ??

రోజులో ఏ సమయాన మీ జ్ఞాపకశక్తి షార్ప్‌గా ఉంటుంది??

తెల్లవారుజామునా? మధ్యాహ్నమా? సాయంత్రమా, లేక రాత్రి పడుకోబోయేముందా??

ఇలాంటి ఇంకా అనేకానేక విచిత్ర విషయాలను తెలుసుకోవాలంటే మన శరీర గడియారం ఎలా పని చేస్తోందో తెలుసుకోవాలి -

మనలో చాలా మంది అర్ధరాత్రి రెండు నుంచి తెల్లారి 6 గంటల మధ్య పుట్టి వుంటాము. చనిపోవటం ఎప్పుడు జరుగుతుందో తెలుసా? సాయంత్రం 4 నుంచి రాత్రి 10 మధ్య !

ఈ చావు పుట్టుకల మధ్యకాలంలో శారీరకంగానూ, మానసికంగానూ మన జీవితానికి సంబంధించి అనేక సంఘటనలను రాత్రి, పగలుకు సంబంధించిన **'కాలం'** నిర్దేశిస్తుంటుంది.

ఆఖరికి తల్లి గర్భంలో వుండే పాపాయి కూడా సాయంత్రం వేళల్లోనే తన చిట్టిచిట్టి పాదాలతో తల్లికడుపును తన్నుతుంటుం దంటే మన జీవితాన్ని కాలం ఎంతగా కంట్రోల్ చేస్తుంటుందో అర్థం చేసుకోవచ్చు!

క్లుప్తంగా చెప్పాలంటే మనం పుట్టటం, బతకటం, చనిపోవటం, ఇత్యాదివన్నీ కూడా ప్రకృతి గడియారానుగుణంగా నడుస్తుంటాయంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

మన భూమండలం హమేషా ఒకవేపు సగభాగం సూర్యరశ్మిలో తడుస్తోంటే మరో వేపు సగభాగమూ చీకటిలో మునిగి వుంటుంది. సృష్ట్యాది నుంచీ జరుగుతూ వస్తోందిది

8 AM తాత్కాలిక జ్ఞాపకం



కొద్దిసేపు మాత్రమే వుండే తాత్కాలిక జ్ఞాపకం (Short Term Memory) అర్ధరాత్రి సమయాన (Peak) స్థాయిలో వుంటుంది. ఎందుకంటే ఆ సమయాన మన శరీర ఉష్ణోగ్రత అతి తక్కువ స్థాయిలో వుంటుంది. ప్రశాంతంగా, Coolగా వుండే మనస్సు సమర్థవంతంగా జ్ఞాపకాల్ని నెమరు వేసుకో గలుగుతుంది.

అదృష్టం ఏమిటంటే ఈ జ్ఞాపకం ఉదయాన తొమ్మిదింటి దాకా వుంటుంది. పరీక్షల కోసం చదివే విద్యార్థులు తెల్లవారుజామున 3 నుంచి ఉదయం తొమ్మిది వరకూ చదివితే ఆ చదువు ఆ రోజుకు అంటే పరీక్ష అయిపోయేదాక గుర్తుంటుంది. ఎక్కువ కాలం గుర్తుండేట్లు నేర్చుకోవటానికి చదవాలంటే ఉదయాన 9 నుంచి మధ్యాహ్నం 1.00 వరకూ అనువైన సమయం.

ఏక కణజీవి నుంచి మానవుడి దాకా లోకంలోని ప్రతి జీవీ భూమి మీద పడే సూర్యరశ్మికి అనుగుణంగా 24 గంటల భ్రమణ కాలంలో Biologicalగా ప్రేరణ చెందుతూ బతుకుతుంటుంది.

రోజూ రాత్రి అయేసరికి మన శరీరానికి సంబంధించిన ప్రధాన విభాగాలన్నీ తమ పనిని నిదాన పరుస్తాయి. ఉదాహరణకు

- మన శరీరపు ఉష్ణోగ్రత తగ్గుతుంది.
- జీవకణ పునర్నిర్మాణపు వేగం (Metabolic Rate) మందకొడిస్తుంది.
- మూత్రపు ఉత్పత్తి పడిపోతుంది.

ముఖ్యంగా అర్ధరాత్రి రెండు ఆ ప్రాంతాల నుంచి ఉదయం 6 లోపల ఇవి అతి తక్కువ స్థాయికి వచ్చేస్తాయి. ఆకలి, దప్పిక, మూత్ర విసర్జన లాంటివి మాటిమాటికీ జరిగి మధ్యలో మనం నిద్ర నుంచి మేల్కొనకుండా వుండటానికి ప్రకృతి చేత ఏర్పరచబడ్డ చర్యలివి.

స్ట్రెస్ హార్మోనులు

తెల్లారేసరికి మన శరీరంలో పైన చెప్పిన పనులన్నీ మళ్ళీ తమ వేగాన్ని పుంజుకుంటాయి. రాత్రి అయ్యేసరికి మన శరీరంలో Cortisol అనబడే వొత్తిడిని తట్టుకునే హార్మోను (Stress Hormone) ఉత్పత్తి అధికమై తెల్లారేసరికి తగ్గిపోతుంది.

అందుకనే మనం నిద్రలో వున్నప్పుడు కంటే మెలకువలో వున్నప్పుడు వొత్తిడిని అధికంగా ఫీలవుతాము.

శరీర గడియారపు తీరుకు వ్యతిరేకంగా కూడా మనం ప్రయత్నపూర్వకంగా బతకగలంగాని అందుకు తగ్గ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వుంటుంది. షిఫ్టు డ్యూటీలలో పనిచేసే వాళ్ళను ఇందుకు ఉదాహరణగా తీసుకోవచ్చు.

శరీర గడియారం శరీరపు ఎదుగుదలకు సంబంధించిన హార్మోనులను కూడా రెగ్యులేట్ చేస్తుంటుంది. ఈ హార్మోనులు రాత్రి అయ్యేసరికి తమ పనిని ఉధృతం చేస్తాయి, శరీర కణాలు రిపేర్ అయి పునరుజ్జీవం జరిగేందుకు వీలుగా.

ఉదయమయ్యేసరికి పగటి పోరాటానికి సిద్ధపడేందుకు వీలుగా మన శరీరంలో అడ్రెనలిన్ (Adrenaline) ఉత్పత్తి అధికమవుతుంది. దాని ఫలితంగానే పగలు గడిచిన కొద్దీ మన శరీరంలో హృదయ చలనం, బీపీలు పెరిగిపోతుంటాయి.


ఎక్కడ ఉందీ గడియారం?

ఇంతదాకా చదివాక మన శరీరాన్ని క్రమబద్ధీకరిస్తున్న ఈ గడియారం శరీరంలో ఎక్కడ ఉందన్న సందేహం కలగవచ్చు. సైంటిస్టులు ఈ విషయం మీద ఏళ్ళ తరబడీ పరిశోధించి ఈ కింది విధంగా తేల్చి చెప్పారు.

మన మెదడు అంతర్భాగంలో ఇసకరేణువు పరిమాణంలో Supra-Chiasmatic Nuclei అనబడే జంట భాగాలుంటాయి. మన రెండు కళ్ళ నుంచీ ఈ Nucleiకి నరాల అనుసంధానం వుంటుంది.

11 AM

ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేయటం



ఉదయాన 9 నుంచి 11 గంటల మధ్య సమయం ప్రాబ్లెమ్స్‌ని సాల్వ్ చేయటానికి అనువుగా వుంటుంది. ఆ తర్వాత నుంచీ శరీరం అలసటకు గురవుతుంటుంది కాబట్టి అక్కడి నుంచీ ఈ సామర్థ్యం సన్నగిల్లుతుంటుంది. గణితాన్ని చేయటం, క్రాస్‌వర్డ్ పజిల్స్‌ని చేయటానికి ఉదయాన 9 నుంచి 11 దాకా మంచిది. 

కళ్ళ ద్వారా లోపలికి ప్రవేశించిన పగటి కాంతి (Day Light) ఈ నరాల ద్వారా Nuclei వద్దకు చేరుకుని శరీర గడియారాన్ని పని చేయిస్తుంటుంది. (ఈ కారణం వల్లే మనలో చాలా మంది రాత్రి పడుకోబోయే ముందుకంటే ఉదయాన లేచినప్పుడు చాలా సంతోషంగా వుంటారు!)

ఈసారి ఉదయాన లే(ద్రలేచినప్పుడు మీకు బద్ధకంగా అనిపిస్తే మొహాన చల్లటినీళ్ళను చిలకరించుకుని మొహం మీద ప్రకాశవంతమైన వెల్తురు పడేట్లు చూడండి, ఆ కాంతి మీ మెదడులోని Nuclei మీద పడి, గడియారం వేగంగా పనిచేసేట్లు చేస్తుంది. దెబ్బకు మీ నిద్రమత్తంతా వదిలిపోయి ధణధణా ఇంజను స్టార్ట్ చేసినట్లుగా మీ శరీరపు పనులన్నీ వేగాన్ని పుంజుకుంటాయి. దీనివల్ల మనస్సుకు Pleasantగా అనిపించకపోయినా శరీరం మట్టుకు గేర్‌లోకి వచ్చేస్తుంది.

పగలు ప్రారంభమైందని ఒకసారి మీ శరీరగడియారం నిర్ణయించుకున్నదంటే ఆ వెంటనే మేలుకొమ్మంటూ మీ శరీర యంత్రాంగానికంతటికీ పిలుపు నిస్తుంది. ఇంక అవయవాలన్నీ తమ బాధ్యతలను బుద్ధిగా సక్రమంగా నిర్వర్తించటానికి

7 PM

మందులెప్పుడు పని చేస్తాయి.?


మన శరీరపు జీవన పునర్నిర్మాణ కార్యక్రమం (Metabolism) సాయంత్రం చీకటి పడుతుండే సమయానికి చురుకువంతమై రాత్రి గడిచిన కొద్దీ నిదానవంతమవుతుంది. కాబట్టి డిన్నర్ సమయాన మీరు కొద్దిపాటి డ్రింకును తీసుకోవచ్చు గాని 12 దాటాక తీసుకోకుండా వుండటం ఉత్తమం.

అర్ధరాత్రి సమయాన శరీర కణాల పని మందగిస్తుంది. క్యాన్సరుతో బాధ పడే పేషెంటులు ఈ సమయాన యాంటీక్యాన్సర్ డ్రగ్స్‌ని తీసుకుంటే అవి శరీర కణజాలానికి హాని కలగజేయకుండా క్యాన్సర్ కణాల్ని నాశనం చేయగలుగుతాయి. సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఏమీ ఉండవు.

సాయంత్రం చీకటి పడుతున్న సమయాన ఉబ్బసం మందులు, పెయిన్ కిల్లర్స్ (Pain killers) లాంటి మందులు Effectiveగా పనిచేస్తాయి. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మరీ.



తెల్లవారుజామున పెళ్ళాలు ఎప్పుడు పోట్లాడుకోవాలి?



ఉదయం దాటుతున్న కొద్దీ మనలో హృదయ చలనము, బీపీ పెరిగి పోతుంటాయి. రక్తం కూడా చిక్కనవుతుంటుంది. గుండెపోటు మూలంగా మనుషులు చనిపోవటం ఎక్కువగా ఈ సమయంలోనే జరుగు తుంటుంది కాబట్టి ఈ సమయంలో భార్యాభర్తలు పోట్లాడుకోకుండా వుండటం మంచిది. వాదన కొద్దిగా ఎక్కువయినా కూడా బీపీ పెరిగిపోతుంది.

ఒకవేళ పోట్లాడు కోవాల్సి వస్తే మధ్యాహ్నం పోట్లాడు కోవచ్చు. ఇంకా కాలేదను కుంటే మరో రౌండ్ రేపటి పడే లోపల సాయంత్రాన పోట్లా డుకుని సంతృప్తి చెందవచ్చు!



పూనుకుంటాయి.

ఆ వెంటనే శరీరం లోపల జీవన పోరాటానికవసరమైన హార్మోనులన్నీ బయట విడుదల కావటం మొదలెడతాయి. రోగ నిరోధక యంత్రాంగమూ హృదయ ప్రసరణ యంత్రాంగమూ, పురుష లైంగిక యంత్రాంగమూ ఈ సమయంలోనే పుంజుకుంటాయి.

పురుషులలో ఉదయాన 7 అయ్యేసరికి టెస్టోస్టిరోన్ (Testosterone) అనబడే పురుష హార్మోను గరిష్ఠస్థాయిలో ఉత్పత్తి కావటం మొదలవుతుంది

రాత్రి, పగలు

రాత్రికీ పగలుకూ మధ్య మన శరీరం పనిచేసే తీరులో తేడా ఎంతో వుంటుందంటే -

- శరీరం బరువు మార్పు చెందుతుంటుంది.
- బీపీ 20 శాతం పడిపోవచ్చు 20 శాతం పెరగవచ్చు.
- శరీర ఉష్ణోగ్రత 2 డిగ్రీలు ఎక్కువ తక్కువ కావచ్చు, 2 డిగ్రీలు తక్కువ కావచ్చు.
- వ్యాధులతో పోరాడే తెల్ల రక్తకణాలు రక్తప్రవాహంలో 50 శాతం ఎక్కువ తక్కువ అవుతుంటాయి.
- నిర్ణయాలు తీసుకునే శక్తి మధ్యాహ్న సమయానికి పదునవుతుంది.

షాపింగ్ మధ్యాహ్నంలోపే చేసేయాలి!





మధ్యాహ్న సమయాన చక్కటి నిర్ణాయక శక్తిని కలిగి వుంటారు. కాబట్టి ఏదన్నా షాపింగ్ చేయాల్సివున్నప్పుడు మధ్యాహ్నంలోపే చేసేయాలి.

సాయంత్రాన తీసుకునే నిర్ణయాలలో ఆలోచించటం అంతగా వుండదు. చాలా ఇంపల్సివ్ (Impul sive)గా నిర్ణయాలు తీసుకుంటాము. కాబట్టి సాయంత్రం సమయాన షాపింగ్ చేయటం అంతగా మంచిది కాదు, తేలికగా షాపువాడి బుట్టలో పడిపోతాము!



○ శరీరంలో నొప్పిని తట్టుకునేశక్తి మధ్యాహ్న సమయానికి రెట్టింపవుతుంది.
- ఈ రకంగా ...

ఉదయం హడావుడి

మనం నిద్రలేచాక మాత్రమే శరీరం హడావుడి పడుతుందనుకోవటానికి వీల్లేదు. నిజానికి నిద్ర లేవటానికి కొద్ది ముందు నుంచే మన శరీరం జాగృతం కావటానికి సన్నద్ధమవుతుంటుంది.

నిద్ర లేవటానికి ముందు, అంటే తెల్లవారుజామున మనం కలత నిద్రలోకి చేరతాము. కలత నిద్ర అంటే కలల నిద్ర. ఈ సమయానికి గుండెను ప్రేరేపించి బీపీని పెంచగలిగే Dopamine అనబడే రసాయనం (Neuro Transmitter) విడుదల కావటం మొదలవుతుంది. పగటి కార్యక్రమాలకు సన్నద్ధం కావటానికి దీనిని సూచనగా తీసుకోవచ్చు.

ఇంక మనం పూర్తిగా మేలుకున్నాక మనలోని Metabolism, Peak స్థాయిలో పనిచేయటం మొదలౌతుంది. మనం తీసుకునే ఆహారంలోని కాలరీలు అత్యంత గా burn కావటం మొదలౌతాయి. రోజు గడుస్తున్న కొద్దీ కాలరీలు burn కావటం

నిదానవంతమవుతుంది.

ఈ కారణవల్లే ఉదయాన మనం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్ ఆరోగ్యకరమైనదిగా వుండాలి. దినం గడుస్తూ రాత్రి సమీపిస్తున్న కొద్దీ ఆహారం లైట్‌గా వుండాలి. లేకుంటే కొవ్వెక్కిపోతాము.

సాయంత్రం సందడి

మధ్యాహ్నం వచ్చేసరికి మనలో గణితానికి సంబంధించిన నేర్పరితనం (Skills) Peak స్థాయిలో వుంటుంది. ఇంక ఆ తర్వాత సాయంత్రం వస్తున్న కొద్దీ ఈ (Skills) తగ్గిపోతుంటాయి.

నెలనెలా మార్పులు

శరీర గడియారం అనేది ఒకటి పని చేస్తోందని చెప్పటానికి స్త్రీలకు నెలనెలా క్రమబద్ధంగా అయ్యే బహిష్టులను ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈ క్రమంలో చూసినప్పుడు -

బహిష్టుకీ బహిష్టుకీ మధ్యకాలంలో అండం విడుదలవుతుంది. ఈ అండం విడుదల కాలంలో స్త్రీ శరీరంలో ఈస్ట్రోజన్ (Estrogen) అనబడే హార్మోను ఉత్పత్తి అధికంగా వుంటుంది.

ఈస్ట్రోజన్ మెదడులోని ఎడమ గోళార్థం మీద ప్రభావాన్ని చూపుతుంది. ఎడమ గోళార్థం కుడిచేతిని పనిచేయించటం, మాటలు, వేలి రాత, గణితం విశ్లేషణాత్మక ఆలోచనలకు ఆధారభూతంగా వుంటుంది. ఈస్ట్రోజన్ అధికంగా విడుదలయ్యే ఈ రోజుల్లో ఎడమ గోళార్థం తేజోవంతంగా పనిచేస్తూ ఈ పని

2-5 PM నొప్పికి తట్టుకోవటం



పంటి నొప్పితో బాధపడే వ్యక్తికి అర్ధరాత్రి అయ్యేసరికి ఆ నొప్పి ఒకటే వేధిస్తుంది. కాని అదే నొప్పి మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం అయిదు మధ్య అంతగా వేధించదు. ఈ మధ్యకాలంలో శరీరం నొప్పికి అంతగా స్పందించకపోవటం అందుకు కారణం! సాయంత్రం 5 నుంచీ శరీరం మళ్ళీ నొప్పికి లొంగిపోవటం మొదలెడుతుంది.

సో.... డెంటిస్టుని కలవదల్చుకున్నప్పుడు సాయంత్రం 2 నుంచి 5 మధ్య అపాయింట్‌మెంట్‌ని తీసుకోండి!

లన్నిటిలోనూ ప్రతిభావంతాన్ని చూపుతుంది.

బహిష్టు దగ్గర పడుతున్న రోజులకి ఈస్ట్రోజన్ ఉత్పత్తి పడిపోయి స్త్రీ మెదడులోని కుడి గోళార్థం చురుకు చెందుతుంది. కుడి గోళార్థం ఎడమచేతిని పనిచేయించటం, సంగీతం, ఊహాజనితమైన ఆలోచనలకు ఆధార భూతంగా వుండటంతో ఈ రోజుల్లో ఆమెలోని ఈ విభాగాలు నేర్పరితనాన్ని సంతరించుకుంటాయి.

మొత్తం మీద ఒకటి -


మన శరీరంలోని గడియారాన్ని మనకు అనుకూలమైన రీతిలో పనిచేయించుకోలేము. కాకపోతే ఆ గడియారం ఎలా పనిచేస్తుందో తెలుసుకోవటంవల్ల జీవితంలోని అనేకానేక క్షణాల్ని మనం సమర్ధవంతంగా ఉపయోగించుకోవటానికి వీలవుతుంది!

రోజు పొడుగూతా మన శరీర గడియారంలో జరిగే ఆటుపోట్లు మనం చేసే వివిధ పనులకు సంబంధించి మన సామర్ధ్యం మీద ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాగే ఎమోషనల్‌గానూ మేధోపరంగానూ శారీరకంగానూ కూడా శరీర గడి యారం ప్రభావం మన మీద తప్పకుండా ఉంటుంది.

ఒక రోజులో వివిధ సమయాలలో మీలోని బెస్ట్‌ని ఏ విధంగా ప్రదర్శించగలరో ఇక్కడ ఇచ్చిన పట్టికను బట్టి తెలుసుకోవచ్చు. అయితే ఇందులో ఇచ్చిన సమయాలు ఆయా వ్యక్తులను బట్టి కొద్దిగా అటూ ఇటూగా మారుతుండవచ్చునన్నది మర్చిపోవద్దు.

సమయం	ఏ పనిలో విధంగా (Activity)
9.00 AM నుంచి మధ్యాహ్నం దాకా	ఉదయాన మీ ఆలోచనా శక్తి Peak స్థాయిలో ఉంటుంది. మధ్యాహ్నం దాకా మీరు సంక్లిష్టమైన ఆలోచనలతో కుస్తీ పట్టవచ్చు. సమంజస నిర్ణయాలను తీసుకోగలుగుతారు.
1.00 PM	మిట్ట మధ్యాహ్నానికి మీలోని చురుకుదనం సడన్‌గా పడిపోతుంది. అయితే ప్రొటీన్లు అధికంగా ఉండి, కొవ్వు, కాలరీలు తక్కువగా ఉండే మధ్యాహ్న భోజనం (లంచ్) పడిపోతున్న మీ చురుకుతనానికి జవసత్వాలను అందించుతుంది. ఈ సమయాన ఆల్కహాల్‌ని మాత్రం తీసుకోకూడదు.
2.00 PM	మీ శరరీంలోని flexibility ఈ సమయాన Peak స్థాయిలో ఉంటుంది. యోగాసనాలు వేయటానికీ, ఎక్సర్‌సైజులు చేయటానికీ ఇక్కడి నుంచీ మంచి సమయం.


5.00 PM	సాయంత్రం సమయానికి మీలోని జ్ఞానేంద్రియాలు (Senses) చాలా నిశిత స్థాయిలో పనిచేస్తుంటాయి. పరిమళాన్ని ఆఘ్రాణించటానికీ, సంగీతాన్ని ఆస్వాదించటానికీ ఇది చక్కటి సమయం.
6.00 PM to 10 AM	శారీరక సామర్థ్యాన్ని ప్రదర్శించటానికి ఇది అనువైన సమయం.
11.00 PM to 4 AM	నిద్రపోవటానికి ఇది చక్కటి సమయం.
4.00 AM to 6 AM	మానసికంగానూ శారీరకంగానూ చురుకుదనం ఈ సమయాన అతి తక్కువ స్థాయిలో ఉంటుంది.
6.00 AM to 8 AM	ప్రేమించుకోవటానికి ఇది అద్భుతమైన సమయం. సెక్సు హార్మోనులు ఈ సమయాన పతాకస్థాయిలో పని చేస్తుంటాయి.



జబ్బుపడే వేళలు ఈవిధంగా ఉంటాయి!!!

మీరు ఏంచేస్తే ఆరోగ్యంగా ఉంటారనేదే కాకుండా ఏఏ వేళల్లో మీరు అనారోగ్యంగా ఉంటారనే విషయాన్ని తెలుసుకోవడం కూడా ముఖ్యమేనంటున్నారు సైంటిస్టులు. మన శరీరపు రిథమ్స్ మన ఆరోగ్యంమీద ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది తెలిపే సైన్సును Chronobiology అంటారు

ఒక రోజులోని ఏఏ వేళల్లో మన ఆరోగ్యం ఎలాంటి అటుపోట్లకు గురవు తుందోనన్నది తెలుసుకుంటే కొన్నికొన్ని జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా మనం మన జీవితానికి మరికొన్ని సంవత్సరాల ఆయుష్షును కలుపుకున్న వాళ్ళమవుతాము. అలాంటి పట్టిక ఒకటి ఈ కింద ఇవ్వబడింది గమనించండి -



హెల్త్‌రిస్క్ లేక యాక్టివిటీ	ఏ సమయంలో ఎక్కువ?	ఏ సమయంలో తక్కువ?	అందుకు కారణం
హార్ట్ అటాక్ / పక్షవాతం	6AM నుంచి మధ్యాహ్నం దాకా రావటానికి ఎక్కువ అవకాశాలున్నాయి	6PM నుంచి అర్ధరాత్రి దాకా రావటానికి తక్కువ అవకాశాలున్నాయి	నిద్ర నుంచి మేలుకున్న వెంటనే బీపీ ఒక్కసారిగా వేగవంతం కావటం, రక్తం గడ్డకట్టే (Blood-Clotting) అవకాశాలు ఎక్కువ కాబట్టి ఇలా జరుగుతుంది.
ఉబ్బసం రావటం	4 AM నుంచి ఎక్కువ	4 PM నుంచి తక్కువ	సాయంత్రంవేళ శ్వాసనాళాలు విశాలవంతమవుతాయి రోజుకొకసారిగా వేసుకునే ఆస్తమా మందుల్ని సాయంత్రం వేళ వేసుకోవడం మంచిది.

కారు యాక్సిడెంట్‌లు	30 ఏళ్ళలోపు డ్రైవరు- 2AM ఆపైబడ్డ డ్రైవర్లు- 2PM నుంచి 4 PM మధ్య	-------	కారు నడుపుతుండగా నిద్ర రావటమన్నది ఒకో వయస్సు వాళ్ళకు ఒకో రకంగా ఉంటుంది.
మెడికల్ చెకప్	ఉదయం వేళ మంచిది	సాయంత్రం వేళ మంచిది కాదు.	పగలంతా మనసు మీద పడే వివిధ మానసిక వొత్తిడి మూలంగా సాయంత్రంవేళ తీసుకునే బీపీ చెకప్ లాంటి ఇతర మెడికల్ చెకప్‌లు అసలు ఆరోగ్య ఫలితాల్ని తప్పుదారి పట్టిస్తాయి.
జలుబుకీ ఫ్లూకీ మందుల్ని తీసుకోవటం	Antihistamines - రాత్రి Decongestants - ఉదయాన తీసుకోవడం మంచిది.	Antihistamine - ఉదయాన తీసుకోకూడదు. Decongestants రాత్రివేళ తీసుకోకూడదు.	Decongestants మన శరీరాన్ని ప్రేరేపిస్తాయి. Antihistamines మనల్ని నిద్ర పుచ్చుతాయి కాబట్టి.
ఎక్సర్‌సైజులు	సాయంత్రంవేళ చేయటం మంచిది	ఉదయాన చేయక పోవటం మంచిది	ఉదయం వేళ హార్ట్ అటాక్స్ రావటానికి అవకాశాలు ఎక్కువ. అంతేకాక ఈ సమయానే మన శరీరంలో Burn అయ్యే ప్రతి కాలరీ నుంచీ మన శరీరం పొందే Cardiovascular Benefit స్వల్పాతిస్వల్పంగా ఉంటుంది.
కాన్సరు సర్జరీ (స్త్రీలకు) విజయం కావటం	మెన్సెస్ అయిన రోజు నుంచి 13-21 రోజులమధ్య	మెన్సెస్ రోజుల్లో	స్త్రీ శరీరంలో అండం విడుదల అయిన తర్వాతి రోజుల్లో సర్జరీ విజయవంతం కావటానికి అవకాశాలెక్కువ ఉంటాయి. రిస్కు తక్కువ ఉంటుంది



22

ఆడ I మగ

ప్రపంచవ్యాప్తంగా స్త్రీలను 'వీకర్ సెక్స్' కింద పేర్కొంటారు. ఇది ఎంతవరకూ నిజం?

ఒక సాధారణ పురుషుడు సాధారణ స్త్రీకంటే పొడుగుండవచ్చు. ఆమె కంటే బలంగా ఉండవచ్చు. అంతే, ఒక్క ఈ విషయంలో తప్ప మిగతా వేటిలోనూ అతను ఆమె కంటే అధికుడు కాడని సైంటిఫిక్ పరిశీలనలు చెబుతున్నాయి. అవి ఈ విధంగా వున్నాయి :

ఆయుష్షు

సగటున ఆడవారు మగవారి కంటే ఆరు సంవత్సరాలు ఎక్కువ బ్రతుకుతున్నారు. నూరవ పుట్టినరోజును జరుపుకుంటున్న మనుషుల్లో 80 శాతం మంది ఆడవాళ్ళే!

ఎమోషన్స్‌ని ప్రదర్శించటం

ఆడవాళ్ళు మగవాళ్ళకంటే త్వరగా ఎమోషన్స్ (రాగద్వేషాల)ను ప్రదర్శిస్తారు గభాల్న ఏడ్చేస్తారు. సహాయం అవసరమైనప్పుడు అడిగేస్తారు. ఈ అన్నింటిలోనూ మగవాళ్ళు మాత్రం గుంభనంగా ఉంటారు. ఫలితంగా మగవాళ్ళలో మానసిక వత్తిడి అదికమవుతుంది. వత్తిళ్ళు మూలంగా వచ్చే జబ్బులూ అధికంగానే ఉంటాయి.

స్థూలదేహం

లోకంలో లావుగా ఉండే ఆడవాళ్ళకంటే లావుగా ఉండే మగాళ్ళే ఎక్కువ ఇందుకు కారణం సుతారంగా, సన్నగా కనిపించాలనే తపన ఆడవారిలో అధికంగా ఉండటం.

రోగ నిరోధకశక్తి

రోగనిరోధక శక్తి మగవారిలో కంటే ఆడవారి

లోనే ఎక్కువ ఉంటుంది అందుకే బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి వచ్చే ఇన్‌ఫెక్షన్‌లు ఆడవాళ్ళకు కాస్త తక్కువగా ఉంటాయి

సమస్యల గురించి చెప్పుకోవటం

పురుషుల్లో ఎక్కువ మంది తమ సమస్యలు బాధల గురించి ఒక్క భార్యతో మాత్రమే చెప్పుకోవటానికి ఇష్టపడతారు అందుకే ఇంట్లో ఏవన్నా పొరపచ్చాలు వచ్చినా, అవి జటిలమై విడాకులదాకా వెళ్ళినా భార్యకంటే భర్తే ఎక్కువ తీవ్ర వేదనను అనుభవిస్తాడు చెప్పుకునే వాళ్ళు లేక దానిని దిగమింగాల్సి రావటం వల్ల.

డాక్టరును కలవటం

కొద్దిపాటి సుస్తీ చేసినా గాని మగవాళ్ళకంటే ఆడవాళ్ళే గభాల్న డాక్టరు వద్దకు వెళ్తారు అందుకే డాక్టర్లు కూడా ఆడవాళ్ళకు ఎక్కువ స్క్రీనింగ్ టెస్టుల్ని చేయించుతుంటారు. ఇలా ప్రారంభ దశలోనే డాక్టరుకు చూపించుకోవటం వల్ల ఆడవాళ్ళకు వ్యాధులు ముదరకుండా ఉండి దీర్ఘవ్యాధులు తక్కువగా ఉంటాయి.


దంతవ్యాధులు - చిగుళ్ళ వ్యాధులు

డెంటిస్టు వద్దకు వెళ్ళాలంటే మగవాళ్ళు ఎక్కువ భయపడతారు. అందువల్లే స్త్రీల కంటే పురుషులు ఎక్కువగా దంత వ్యాధులు, చిగుళ్ళ వ్యాధులతో బాధపడుతుంటారు.



శరీరంలో కొవ్వు

పురుషుల శరీరంలో కంటే స్త్రీ శరీరంలో కొవ్వు అధికంగా ఉంటుంది. పురుషుల కంటే స్త్రీల శరీరాలు చిన్నగా ఉండటం వల్ల వాళ్ళ శరీరానికి ఉష్ణము, ఆహారము, ఆక్సిజన్‌ల అవసరం తక్కువగా ఉంటుంది. అందువల్ల విమాన ప్రమాదం, ఓడ ప్రమాదం లాంటి అత్యవసర సందర్భాలలో పురుషులకంటే స్త్రీలు ఎక్కువ బతికి బట్టకట్టటానికి అవకాశాలుంటాయి.



పరీక్షల్లో ఎవరు ఫస్ట్?

పురుషుల్లో ఉత్పత్తి అయ్యే 'టెస్టో స్టెరోన్' అనబడే పురుష హార్మోను మెదడులో నేర్చుకోవటానికి సంబంధించిన భాగపు అభివృద్ధిని కుంటుబరుస్తుంది పరీక్షలలో మగ పిల్లల కంటే ఆడపిల్లలు ముందుండటానికి ఇదొక కారణం.

కామ సామర్థ్యం

ఒక రాత్రిలో పురుషుడు మూడు నుంచి అయిదు సార్లు మాత్రమే కామ సామర్థ్యాన్ని ప్రదర్శించగలడు అదీ ప్రత్యేకమైన సందర్భాలలో మాత్రమే కాని స్త్రీ మాత్రం ఒక రాత్రిలో ఎన్నిసార్లైనా సంతృప్తి (ఆర్గాజం) పొందగలదని ప్రయోగాలలో తేలింది.

కలర్ బ్లైండ్‌నెస్

ఆడువారిలో కంటే మగవారిలో కలర్ బ్లైండ్‌నెస్ (కొన్ని రంగుల్ని చూడలేని సాక్షిక గుడ్డితనం) ఎక్కువ

బట్టతల

బట్టతల మగవాళ్ళకే ఎక్కువ. ఆడవారిలో అంతగా కనిపించదు.

రేచీకటి

రేచీకటి ఆడవాళ్ళకు తక్కువ.

వినికిడి - స్పర్శ

మగవాళ్ళలో కంటే ఆడవాళ్ళలో వినికిడి సామర్థ్యం ఎక్కువ. స్పర్శజ్ఞానమూ ఎక్కువే.

నగ్నంగా నిదరపోవటం

మనవాళ్ళకు అలవాటుండదు గాని పాశ్చాత్య దేశాలలో బట్టలు లేకుండా నిద్రపోవటం అలవాటుంటుంది. దానికి సంబంధించి అమెరికాలో జరిపిన ఒక సర్వేలో 26 శాతం మంది మగవాళ్ళు నగ్నంగా నిద్దరోతోంటే స్త్రీలు మాత్రం 6 శాతం మంది మాత్రమే అలా నిద్రోతున్నట్లుగా వెల్లడైందట!

సెక్సు వికాసం

స్త్రీలలో సెక్సు సామర్థ్యం 35 సంవత్సరాల ప్రాంతంలో పూర్తి వికాసానికి చేరుకుంటుంది. ఆ స్థాయి మరో పదేళ్ళ దాకా అలాగే వుంటుంది.

ఆత్మవిశ్వాసం

ఆడవారిలో కంటే మగవారిలో ఆత్మవిశ్వాసం తక్కువ. ముఖ్యంగా తమ లైంగికావయవం సైజు విషయంలో ఒకటే వర్రీ అవుతుంటారు. దానిని ఉపయోగించే నేర్పరితనం విషయంలో కూడా అంతే.

టెలిఫోను - శృంగారం



స్త్రీ పురుషులిరువురూ శృంగారంలో మునిగితేలుతున్న వేళ టెలిఫోను మ్రోగితే 60 శాతం మంది పురుషులూ, 65 శాతం మంది స్త్రీలూ దానినలాగే మోగనిమ్మంటూ విసుగుకుంటారట 12 శాతం మంది పురుషులు, 20 శాతం మంది స్త్రీలూ మాత్రం తమ పని తాము చేసుకుపోతూనే రిసీవరు నెత్తి సమాధానాలు చెబుతారట.



నత్తి

నత్తి, తడబాటు ఆడవాళ్ళలో కంటే మగవాళ్ళలో ఎక్కువ.

దీర్ఘవ్యాధులు

దీర్ఘవ్యాధులతో బాధపడటం మగవాళ్ళలో ఎక్కువ. క్యాన్సర్‌తో చనిపోయే మగవాళ్ళు క్యాన్సర్‌తో చనిపోయే ఆడవాళ్ళ కంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువ.

స్త్రీల కంటే రెండింతల మంది పురుషులు గుండెజబ్బులతో చనిపోతుంటారు.

ఇంట్యూషన్

ఊహాశక్తి మగవారిలో కంటే ఆడవాళ్ళలో ఎక్కువ. ఎదుటివాళ్ళ మనస్సును పసిగట్టటంలో స్త్రీలు మరీ దిట్టలు. సగటు పురుషునిలో ఇది బాగా తక్కువ.

దయారాహిత్యం

పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ నిర్దయను ప్రదర్శిస్తారు!

ఎత్తు - బరువు

మగవాళ్ళు తమ అసలు ఎత్తు కంటే అంగుళం ఎక్కువ ఎత్తును చెప్పుకుంటారు. ఆడవాళ్ళు తమ అసలు బరువు కంటే రెండు నుంచి నాలుగు కిలోల దాకా తక్కువ బరువును చెప్పుకుంటారు.



రిమోట్ కంట్రోల్‌ని వాడటం

టీవీని చూస్తున్నప్పుడు రిమోట్ కంట్రోల్‌ని వాడుతూ మాటిమాటికీ ఛానెల్స్‌ని మార్చటాన్ని స్త్రీలకంటే పురుషులు 14 శాతం ఎక్కువగా చేస్తుంటారు!



జ్ఞాపకశక్తి

ఆడవాళ్ళలో మగవాళ్ళలో కంటే జ్ఞాపకశక్తి ఎక్కువ. వయస్సు పెరుగుతున్న కొద్దీ ఈ తేడా మరింత అధికమవుతుంటుంది

భాగస్వామి ఎంపిక

మగవాళ్ళు అందమైన అమ్మాయిని భార్యగా తెచ్చుకోవాలనుకుంటారు. ఆడవాళ్ళు అందం కంటే డబ్బు, హోదా కల పురుషుడిని భర్తగా పొందాలని అభిలషిస్తారు

చెమట

చెప్పుకోకూడదు గాని ఆడవాళ్ళ చెమట మగవాళ్ళ చెమకంటే ఘాటుగా ఉంటుంది. మగవాళ్ళకు చెమట ఛాతీ మీద అధికంగా పోస్తే ఆడవాళ్ళకు బాహుమూలాలలో భారీగా పడుతుంది.

నిద్ర

వృద్ధులయిపోతున్న కొద్దీ మగవాళ్ళు రాత్రులు తేలికపాటి నిద్రపోతూ ఒకోసారి గాఢనిద్ర అసలంటూ లేకుండా కూడా కాలాన్ని వెళ్ళదీస్తారు. కాని స్త్రీలు అలా కాదు, వృద్ధులయిపోతున్నా కూడా వాళ్ళ నిద్రలో ఏమంత తేడా ఉండదు. గాఢంగానే నిద్రపోతారు. ఇందుకు కారణం ఏమిటో మాత్రం తెలియదు.

సెక్సు - డబ్బు



మగవాళ్ళ దృష్టిలో సెక్సు, డబ్బు - రెండూ సమ ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. కాని ఆడవాళ్ళు అట్లా కాదు, వాళ్ళ మైండ్‌లో సెక్సు కంటే డబ్బే ఎక్కువ మెదులుతుంటుంది. 'Money' అన్న పత్రిక వాళ్ళు నిర్వహించిన ఒక సర్వేలో ఈ సంగతి వెల్లడైంది. ఇదే సర్వేలో చాలా మంది స్త్రీలు తాము సెక్సుకంటే డబ్బునే ఎక్కువ ఎంజాయ్ చేస్తామని కూడా చెప్పారట.





కబుర్లు - కాలక్షేపం

కాలక్షేపం కోసం చేసే కబుర్లలో మగవాళ్ళు ఎక్కువగా వార్తలు, రాజకీయాల గురించీ, తమ ఉద్యోగ జీవితం గురించీ మాట్లాడు కుంటారు. ఆడవాళ్ళు ఆరోగ్యం , ఆహారం గురించీ తమ సాటి స్త్రీల లోసుగుల గురించీ ఎక్కువ మాట్లాడతారు



గురక

మగవాళ్ళలో 53 శాతం మంది గురక పెడితే ఆడవాళ్ళలో 23 శాతం మంది మాత్రమే గురక పెడతారు

తనలో తను మాట్లాడుకోవటం

మగవాళ్ళలో 12 మందిలో ఒక వ్యక్తి మాత్రమే తనలో తను మాట్లాడుకుంటాడు కాని ఆడవాళ్ళు అలా కాదు ఏడుగురిలో ఒకామె తనలో తను మాట్లాడుతుంటుంది

శరీర ప్రేమ

మగవాళ్ళలో 68 శాతం మంది తమ శరీరాన్ని ఉన్నదున్నట్లుగా ప్రేమిస్తే ఆడవాళ్ళలో 22 శాతం మంది మాత్రమే ప్రేమిస్తారు. అంటే ఆడవాళ్ళకు తమ శరీరం పట్ల అసంతృప్తి ఎక్కువన్న మాట!

ప్రేమ పాట్లు

ఆడవాళ్ళ కంటే మగాళ్ళు ప్రేమలో త్వరగా పడిపోతారు. ఎక్కువకాలం పాటు ప్రేమలో మునిగితేలుతారు ప్రేమ విఫలమైతే గుండెలు బద్దలై ఏడ్చి చచ్చేది కూడా ఎక్కువగా మగవాళ్ళే. మరో మాటలో చెప్పాలంటే ప్రేమకు సంబంధించి మగవాళ్ళు ఆడవాళ్ళ మీద ఆధారపడినంతగా ఆడవాళ్ళు మగవాళ్ళ మీద ఆధారపడరు.

